సామవేద భాష్యమ్


సంస్కృతభాష్యం, ఆంధ్రటీకాతాత్పర్యం, ఆంగ్లభావార్థసహితం



ద్వితీయ సంపుటము

వేదధర్మ ప్రచార ట్రస్టు (రి)

హైదరాబాద్ - 500 060. ఆం.ప్ర.



ఓమ్
వేదమాత
ఋగ్వేదము
అగ్ని మహర్షి
వేదమాత
యజుర్వేదము
వాయు మహర్షి
వేదమాత
సామవేదము
ఆదిత్య మహర్షి
వేదమాత
అధర్వవేదము
అంగిరస మహర్షి





వేదమాత

గాయత్రీమహామంత్రము - గురుమంత్రము

ఋషి: - విశ్వామిత్ర:, దేవతా - సవితా, ఛంద: - గాయత్రీ, స్వర: - షడ్జ: ॥





ఓం భూర్భువస్స్వః । తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥

ఋ.3.62.10., యజు.3.35, 22.9, 30.2, 36.3, సామ.1462.

భావార్థము:- ఓ సచ్చిదానంద స్వరూపా! నీ దివ్యము వరేణ్యమునైన శుద్ధవిజ్ఞాన స్వరూపమును మేము నిత్యము మా హృదయమున ధ్యానింతుము. మాకు సద్బుద్ధినిచ్చి సత్కర్మల నాచరించునట్లు అనుగ్రహింపుము.

సకల జ్ఞాన-వర ప్రదాయిని 'వేదమాత' ప్రార్థన

ఓం స్తుతా మయా వరదా వేదమాతా ప్రచోదయన్తాం। పావమానీ ద్విజానాం ఆయుః ప్రాణం
ప్రజాం పశుం కీర్తిం ద్రవిణం బ్రహ్మవర్చసం మహ్యం దత్త్వా వ్రజత బ్రహ్మలోకమ్ ॥ అథర్వ 19-71-1

భావార్థము:- వరములనిచ్చు ఓ వేదమాతా! మేము నిన్ను ప్రతినిత్యము మా హృదయమునందు ధ్యానించెదముగాక! నీవు మాకు దివ్యజీవనమగు ఆయువును, ప్రాణమును, సత్సంతానమును, పాడిపంటలను, కీర్తిని, ధనమును మరియు బ్రహ్మవర్చస్సును ఇచ్చి తదనంతరము శాశ్వతమగు బ్రహ్మలోకమును అనగా మోక్షానందమును ప్రసాదించుము.

వేదం - జీవన నాదం

మానవులందరూ వేదమును చదువవచ్చును

ఓం యథేమాం వాచం కల్యాణీ మావదాని జనేభ్యః ।
బ్రహ్మరాజన్యాభ్యాం శూద్రాయ చార్యాయ చ స్వాయ చారణాయ ॥ యజు. 26-2

పరమేశ్వరుడు ఇట్లు ఉపదేశించుచున్నాడు. ఓ మానవులారా! నేను ఎట్లు ఈ సమస్త మానవులకొరకు సంసార సుఖమును, ముక్తిజ్ఞానమును ప్రసాదించునట్టి కళ్యాణప్రదమగు ఋగ్వేదాది చతుర్వేదవాణిని ఉపదేశించుచున్నానో అటులనే మీరును ఈ చతుర్వేదములను సంపూర్ణముగా అధ్యయనం చేసి అందరికీ ఉపదేశింపుడు. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, అతిశూద్రులకును, వారి సేవకులకును, అన్ని వర్ణముల స్త్రీలకును అనగా మానవులందరికిని ఈ నాలుగు వేదములను ప్రసాదించితిని. అనగా మానవులందరు కుల, మత, ప్రాంత, వర్ణ, వర్గాది భేదములు లేకుండా వేదములను చదువుచు - చదివించుచు, వినుచు - వినిపించుచు జ్ఞానవిజ్ఞానములను వృద్ధిపరచుకొంటూ సదా దుఃఖములనుండి దూరులై అమృతానందమును పొందవలయునని అర్థము.

ओ३म्

विद्यामार्तण्डेन आचार्य रामनाथवेदालङ्कारेण निर्मितम्

सामवेद भाष्यम्

संस्कृतान्ध्राङ्गलभाषासमन्वितम्

द्वितीयो भागः

आन्ध्रानुवादकः

'चतुर्वेदभाष्यानुवादभास्करः'

श्री वेदानन्द सरस्वती स्वामी

परिष्कर्ता - सम्पादकश्च

सिद्धान्तालङ्कारः, विद्याभूषणः, आर्षविद्याविनोदः

आचार्य मर्रि कृष्णारेड्डी, M.A., M.Ed., Ph.D.

वेदधर्म प्रचार ट्रस्ट, हैदराबाद-60.

2012



THE

SAMAVEDA BHASHYAM

with

Vidyamartanda Ramanatha Vedalankara's
Commentary

VOLUME - 2

Translated in English by:

Acharya DHARMA DEVA VIDYAMARTANDA
VIDYA VACHASPATI

Translated in to Telugu
By
Shri VEDANANDA SARASWATI SWAMI

Editor
Acharya MARRI KRISHNA REDDY, M.A; M.Ed, Ph.D

Veda Dharma Prachara Trust, Hyderabad-60.

2012



విద్యామార్తండేన ఆచార్య రామనాథవేదాలంకారేణ నిర్మితమ్

సామవేద భాష్యమ్

(సంస్కృతభాష్యం, ఆంధ్రటీకాతాత్పర్యం, ఆంగ్లభావార్థసహితం)

ద్వితీయ సంపుటము

అనువాదకర్త

'చతుర్వేదభాష్యానువాదభాస్కర' - శతాధికగ్రంథకర్త

శ్రీ వేదానంద సరస్వతీస్వామి

(పండిత లోక మలహరి సిద్ధాంతాచార్యులు)

పరిష్కర్త - సంపాదకులు

సిద్ధాంతాలంకార, విద్యాభూషణ, ఆర్షవిద్యావినోద

ఆచార్య మట్టి కృష్ణారెడ్డి M.A., M.Ed., Ph.D.

తిరుమల-తిరుపతి దేవస్థానముల వారి పేపరు సహాయముతో ముద్రించబడినది

వేదధర్మ ప్రచార ట్రస్టు (రి), హైదరాబాద్-60

2012

వేదధర్మ ప్రచార ట్రస్టు ప్రచురణలు

సంపూర్ణ 'సామవేద భాష్యమ్' : 6 సంపుటములు (3000 పుటలు)

ప్రథమ ముద్రణ :

శాలివాహన శకం	: 1934 శ్రీ నందననామ సం॥ర కార్తీక మాసం
క్రీ.శ.	: డిసెంబర్, 2012
విక్రమాబ్దము	: 2070
దయానందాబ్దము	: 189
ప్రథమ ముద్రణ ప్రతులు	: 2012 (5000 సెట్లు)
సర్వ హక్కులు	: వేద ధర్మ ప్రచార ట్రస్టు (రి), హైదరాబాద్
ముద్రణ	: దత్తసాయి గ్రాఫిక్స్, లకిడికాపూల్, హైదరాబాద్ - 4. ఫోన్ : 040-23305235, సెల్ : 9849500235.
బైండింగ్	: కోరుడు సంపత్, స్వప్న బైండింగ్ వర్క్స్, దిల్‌సుఖ్‌నగర్, 9949302259
వెల	: రూ॥ 1500/- (6 సంపుటములకు కలిపి) (పోస్టేజి అదనము)

తిరుమల-తిరుపతి దేవస్థానముల వారి పేపరు సహాయముతో ముద్రించబడినది

ప్రతులకు :

1. **వేదధర్మ ప్రచార ట్రస్టు (రి),**
ఆర్యసమాజమందిరం, 2-127, బాదం కాంప్లెక్స్ చైతన్యపురి క్రాస్‌రోడ్డు,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500060. సెల్ : 94412 00322; 98495 83929

2. **విశాలాంధ్ర బుక్ హౌస్** (అన్ని బ్రాంచిలలో) హైదరాబాద్,
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, అనంతపురం, హన్మకొండ,
కాకినాడ, తిరుపతి. ఫోన్ : 040-24744580

సామవేద భాష్యమ్

ద్వితీయ సంపుటము

౧౯౬. ఋషిః - వామదేవః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - గాయత్రీ। స్వరః - షడ్జః.

అథ పరమేశ్వరస్య నృపతేశ్చ వర్ణవిషయమాహ.

౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ఉ ౩ ౧ ౨ర ౩ ౨
౧౯౬. సదావ ఇన్ద్రశ్చర్కృషదా ఉపో నుస స పర్యన్।

౨ ౩ ౨ ౩ ౨ఉ ౩ ౧ ౨
న దేవో వృతః శూర ఇన్ద్రః ॥౩॥

౧ ౨ర ౩ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౩ ౨ర ౩ ౨
ప.వి:- సదా । వః । ఇన్ద్రః । చర్కృషత్ । ఆ । ఉప - ఉ । ను । సః । సపర్యన్ । న । దేవః।
౩ ౨ ౧ ౨ర ౧ ౨ర
వృతః । శూరః । ఇన్ద్రః ॥౩॥

పదార్థః-హే జనాః! **సదా** సర్వదా **వః** యుష్మాన్ యః **ఇన్ద్రః** పరమేశ్వరః సుయోగ్యో జనో వా **ఆ చ కృషత్** అతిశయేన పునః పునః కర్మసు ప్రేరయేత్. కృష విలేఖనే ధాతోర్యఙ్లుగన్తాల్లేటి రూపమ్. యద్వా 'డుకృఞ్ కరణే ధాతోర్ణిజన్తాద్ యఙ్లుగన్తాల్లేటి 'సిబ్బహులం లేటి. అ. ౩ . ౧ . ౩౪' ఇతి సిబాగమే రూపమ్. **ఉప ఉ** ఉపేత్య చ **ను** క్షిప్రమ్. ను ఇతి క్షిప్రనామ. నిఘం. ౨ . ౧౫. **సః** అసౌ **సపర్యన్** యుష్మాన్ సత్కుర్వన్, ప్రేమ్ణా యుష్మభ్యం శుభకర్మార్థం సాధువాదం ప్రోత్సాహనం చ ప్రయచ్ఛన్ భవేత్, తాదృశః **దేవః** దివ్యగుణకర్మస్వభావః **శూరః** వీరః **ఇన్ద్రః** పరమేశ్వరః సుయోగ్యో జనో వా **వృతః న** యుష్మాభిర్నేతృత్వేన రాజత్వేన వా స్వీకృతో న? వరణాభావే కథం పూర్వోక్తా లాభాః స్యుః? అతోఽవశ్యం స వరణీయ ఇతి భావః. ॥౩॥

అత్ర అర్థశ్లేషాలఙ్కారః. ॥౩॥

భావార్థః-యథావృతః పరమేశ్వరో జనాన్ పురుషార్థే ప్రవర్తయతి, శుభకర్మకారిణశ్చ సాధువాదేన సముత్సాహయతి, తథైవ ప్రజాభిర్నిర్వాచితో రాజా ప్రజాభ్యః కుర్యాత్. ॥౩॥

౧౯౬. ఈ మంత్రములో పరమాత్మ మరియు రాజుయొక్క వర్ణన యొనర్చబడినది.

పదార్థము :- ఓ మానవులారా! (సదా) ఎల్లప్పుడును (వః) మిమ్ము ఏ (ఇంద్రః) పరమేశ్వరుడు లేక సుయోగ్యులగు వ్యక్తులు (ఆ చర్కృషత్) అతిగొప్పగా మాటిమాటికి కర్మలయందు ప్రేరితులనొనర్చుచుందురో మరియు (ఉప ఉ) సమీపమునకు వచ్చి (ను) శీఘ్రముగనే (సః) వారు (సపర్యన్) మిము సత్కారమొనర్చుచుందురో, ప్రేమతో మిమ్ము

శుభకర్మలకొరకు సాధువాదములు, ప్రోత్సాహము నొనర్చుదురో అటులనే (దేవః) దివ్య గుణ కర్మ స్వభావములుగల (శూరః) వీరుడగు (ఇన్ద్రః) పరమేశ్వరుడు, లేక యోగ్యులగు మనుష్యులు (వృత్రః న) మీరింతవరకు నాయకుని రూపములో, లేక రాజురూపములో వరించకుంటిరా? వరించకుండినచో పూర్వోక్త లాభమెట్లు లభించగలదు? కావున అవశ్యముగా వారిని వరించుడు. ॥3॥

ఈ మంత్రములో అర్థశ్లేషాలంకారము గలదు. ॥3॥

భావార్థము :- ఎటుల వరించబడిన పరమేశ్వరుడు మనుష్యులను పురుషార్థమునందు ప్రవృత్తులనొనర్చునో మరియు శుభకర్మలనొనర్చువారికి సాధువాదములనిచ్చి ఉత్సాహవంతులనుగ నొనర్చునో అటులనే ప్రజలద్వారా ఎన్నుకొనబడిన రాజు ప్రజలకొరకు అలాగే చేయవలెను. ॥3॥

196. The Lord always attracts you to wards Himself. He tends you with care. The Almighty God, Giver of bliss is not really hidden. He is with you always. II3II

౧౯౭. ఋషిః - శ్రుతకక్షః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - గాయత్రీ। స్వరః - షడ్జః.

అథ పరమాత్మ స్తుతి విషయమాహ.

౧ ౨ ౩౧ ౨ ౩ ౧౨ ౩ ౧౨
౧౯౭. ఆ త్వా విశన్త్విన్దవః సముద్రమివ సిన్ధవః।

౨ఉ ౩ ౧౨
న త్వామిన్ద్రాతి రిచ్యతే ॥4॥

౨ ౩ ౧౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౧౨ర
ప. వి:- ఆ। త్వా। విశన్తు। ఇన్దవః। సముద్రమ్ - సమ్ - ఉద్రమ్। ఇవ। సిన్ధ వః। న।

౩ ౧౨ర ౩
త్వామ్। ఇన్ద్ర। అతి - రిచ్యతే ॥4॥

పదార్థః- **ఇన్దవః** చన్ద్రకిరణవదాహ్లాదకః మదీయాః స్తుతిరూపాః సోమాః **త్వా** త్వాం పరమేశ్వరమ్ **ఆ విశన్తు** ప్రవిశన్తు, ప్రాప్నువన్తు, **సిన్ధవః** స్యన్దమానాః నద్యః **సముద్రమ్ ఇవ** యథా సముద్రమ్ ఆ విశన్తి ప్రాప్నువన్తి. హే **ఇన్ద్ర** పరమైశ్వర్యశాలిన్ దుఃఖవిదారక సుఖప్రదాయక పరమాత్మన్! **త్వామ్** అనుపమం భవన్తమ్ కశ్చిత్ **న అతిరిచ్యతే** న తిశేతే, మహిమ్నా త్వత్తోఽధికతరో న భవతీత్యర్థః. ॥4॥

అత్రోపమాలఙ్కారః. ॥4॥

భావార్థః-యథా నద్యో రత్నాకరం ప్రాప్య రత్నమణ్డితా జాయన్తే, తథా సర్వాః ప్రజాః స్తుత్యా గుణరత్ననిధానం పరమేశ్వరం ప్రాప్య గుణానాం నిధయో భవన్తు. ॥౪॥

౧౯౭. ఈ మంత్రములో పరమాత్మ స్తుతి విషయము కలదు.

పదార్థము :- (ఇన్దవః) చంద్రకిరణములవంటి ఆహ్లాదకరమైన నా స్తుతిరూప సోమము (త్వా) పరమాత్మవగు నీకు (ఆ విశన్తు) సమర్పించుకొందుము (సిన్ధవః) నదులు (సముద్రమ్ ఇవ) సముద్రమునకు చేరునట్లు (ఇన్ద్ర) పరమైశ్వర్యశాలివి, దుఃఖనివారకుడవు, సుఖదాతవునగు ఓ పరమాత్మా! (త్వామ్) నీ కన్న మరెవ్వరును (న అతిరిచ్యతే) అధిక మహిమాన్వితుడు లేడు. ॥౪॥

ఈ మంత్రములో ఉపమాలంకారము గలదు. ॥౪॥

భావార్థము :- నదులేవిధముగ రత్నాకరుడగు సముద్రమునందు చేరి రత్నములచే అలంకృతులగునో అటులనే ప్రజలందరును తమ స్తుతుల ద్వారా గుణరూప రత్నముల కోశములు పరమేశ్వరుని చేరి గుణముల నిధియగుట సమంజసముగ నుండును. ॥౪॥

197. (1) Let all our sacrifices, enter into Thee, as the rivers flow into the sea; O Lord! naught excellent Thee.

(2) Let all devotees be absorbed in Thee during meditation. II4II

౧౯౮. ఋషిః -మధుచ్ఛన్దాః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - గాయత్రీ। స్వరః -షడ్జః.

అథ సర్వేషామిన్ద్ర స్తోతృత్వమాహ.

౨ ३ ౨ ३ ౧ ౨ ३ ౧ ౨ర ३ ౧ ౨ ३ ౧ ౨
౧౯౮. ఇన్ద్రమిద్గాథినో బృహదిన్ద్ర మర్కేభిరర్కిణః ।

౨ ३ ౧ ౨
ఇన్ద్రం వాణీరనూషత ॥౫॥

౧ ౨ర ३ ౧ ౨ ३ ౨ ౧ ౨ర ३ ౧ ౨ ३ ౧ ౨ ౧ ౨ర
ప. వి:- ఇన్ద్రమ్ । ఇత్ । గాథినః । బృహత్ । ఇన్ద్రమ్ । అర్కేభిః । అర్కిణః । ఇన్ద్రమ్ ।
౧ ౨ర ३
వాణీః । అనూషత ॥౫॥

పదార్థః- **ఇన్ద్రమ్** మహాన్తం పరమేశ్వరమ్ ఇత్ ఏవ **గాథినః** సామగానకర్తారః ఉద్గాతారః. గై శబ్దే ధాతోః 'ఉషికుషిగార్తిభ్యస్థన్. ఉ. ౨ । ౪' ఇతి థన్ ప్రత్యయే గాథః. గాథః సామగానం యేషామస్తీతి తే గాథినః. **ఇన్ద్రమ్** తమేవ మహాన్తం పరమేశ్వరమ్ **అర్కేభిః** అర్కైః వేదమన్త్రైః. అర్కో మన్త్రో భవతి యదేనేన అర్చన్తి. నిరు. ౫ । ౪. అర్కైః ఇతి ప్రాప్తే 'బహులం ఛన్దసి. అ. ౭ । ౧ । ౧౦' ఇతి భిస ఐసాదేశో న. **అర్కిణః** మన్త్రపాఠినో హోతారః, **ఇన్ద్రమ్** తమేవ చ మహాన్తం పరమేశ్వరమ్ **వాణీః** అన్యేషామపి జనానాం వాణ్యః **బృహత్** బహు **అనూషత** అనావిషుః స్తువన్తి. ణు స్తుతౌ ధాతోః కాలసామాన్యే లుఙ్. వ్యత్యయేనాత్మనేపదమ్. ఛాన్దసం రూపమ్. ।౫॥

భావార్థః- పరమైశ్వర్యవాన్, దుఃఖదారిద్ర్యవిదారకః సుఖసమ్పత్ప్రదాతా, ధార్మికాణాం ప్రశంసకః, కుకర్మణాం విద్రావకః, సకలగుణనిధిః, సద్గుణాధాయకః పరమాత్మైవ సర్వజనవన్దనీయోఽస్తి. స ఏవ సామగానేన మన్త్రపాఠాదినా చ స్తోతవ్యః. ।౫॥

౧౯౮. ఈ మంత్రము ద్వారా ఇంద్రుని స్తుతి యొనర్చబడుచున్నది.

పదార్థము :-(ఇన్ద్రమ్) మహాన్ పరమేశ్వరుని (ఇత్) మాత్రమే (గాథినః) సామగానమొనర్చువారగు ఉద్గాతలు (ఇన్ద్రమ్) ఆ మహాన్ పరమేశ్వరునే (అర్కేభిః) వేదమంత్రముల ద్వారా (అర్కిణః) మంత్రపాఠకులగు హోతలు స్తుతియొనర్చుచుందురు. మరియు (వాణీః) ఇతరుల వాణులుకూడ (ఇన్ద్రమ్) ఆ మహామహుండగు పరమేశ్వరునే (బృహత్) అధికముగ (అనూషత) స్తుతి యొనర్చుచుందురు. ।౫॥

భావార్థము :-పరమైశ్వర్యవంతుడు, దుఃఖ దారిద్ర్యములను తొలగించువాడు, సుఖసంపదల ప్రదాత, ధర్మాత్ముల ప్రశంసనీయుడు. దుష్కర్మిష్ఠుల విధ్వంసకుడు, సమస్త గుణగణముల మహానిధి, సద్గుణముల ఆధానమొనర్చువాడగు ఆ పరమాత్మయే మానవులందరచే పూజించదగినవాడు. ఆయననే సామగానములచే మరియు వేదమంత్రముల పాఠము మున్నగువానిచే స్తుతియొనర్చుచుండవలెను. ।౫॥

198. The singers.of the Sama Veda glorify the Lord with their praise, reciters of the Rigveda glorify Him with the mantras; Other devotees also worship Him with the hymns of Yajurveda and their noble utterances. II5II

౧౮౯. ఋషిః - శ్రుతకక్షః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - గాయత్రీ। స్వరః - షడ్జః.

అథేన్ద్రోఽస్మభ్యం కిం కిం దదాత్వితి ప్రార్థ్యతే.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨౩ ౨ ౩ ౨
౧౮౯. ఇన్ద్ర ఇషే దదాతు న ఋభుక్షణమృభుం రయిమ్।

౩ ౧ ౨ ౩ ౧ ౨
వాజీ దదాతు వాజినమ్ ।౬॥

౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨
ప. వి:– ఇన్ద్రః। ఇషే। దదాతు। నః। ఋభుక్షణమ్ – ఋభు – క్షణమ్। ఋభుమ్ –

౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨
ఋ – భుమ్। రయిమ్। వాజీ। దదాతు। వాజినమ్ ।౬॥

పదార్థః- **ఇన్ద్రః** సర్వైశ్వర్యనిధిః సర్వైశ్వర్యప్రదానక్షమః పరమేశ్వరః **ఇషే** రాష్ట్రస్య ప్రగతయే, అభ్యుదయాయ, అభీష్టసిద్ధయే, నిఃశ్రేయసస్య చ ప్రాప్తయే. ఇష గతౌ దివాదిః, ఇషు ఇచ్ఛాయామ్ తుదాదిః. భావే క్విప్ ప్రత్యయః. **నః** అస్మభ్యమ్ **ఋభుమ్** ఉరు భాన్తమ్, ఋతేన భాన్తమ్, ఋతేన భవన్తం వా మేధావినం విద్వాంసం బ్రాహ్మణమ్. ఋభుః ఇతి మేధావినామ. నిఘం.౩।౧౫. ఋభవః ఉరు భాన్తీతి వా, ఋతేన భాన్తీతి వా, ఋతేన భవన్తీతి వా. నిరు. ౧౧।౧. **ఋభుక్షణమ్** యః ఋభూన్ మేధావినః క్షాయయతి నివాసయతి తమ్, మహాన్తమ్. ఋభుపూర్వః క్షి నివాసగత్యోః తుదాదిః. ఋభుక్షా ఇతి మహన్నామ. నిఘం. ౩।౩. **రయిమ్** ధనం చ. రయిః ఇతి ధననామ. నిఘం.౨।౧౦. **దదాతు** ప్రయచ్ఛతు. **వాజీ** బలవాన్ సః. వాజ ఇతి బలనామ. నిఘం.౨।౯. **వాజినమ్** బలవన్తం రాష్ట్రరక్షాకుశలం క్షత్రియమ్ **దదాతు** ప్రయచ్ఛతు. యథోక్తమన్యత్రాపి - **''ఆ బ్రహ్మన్ బ్రాహ్మణో బ్రహ్మవర్చసీ జాయంతావమా రాష్ట్రే రాజన్యః శూర ఇషవ్యో ఽతివ్యాధీ మహారథో జాయ తామ్''. యు. ౨౨।౨౨** ఇతి. ।౬॥

అత్ర ''దదాతు, ఋభు'' ఇత్యనయోః పునరుక్తౌ లాటానుప్రాసోఽలఙ్కారః. 'వాజీ, వాజి' ఇత్యత్ర చ ఛేకానుప్రాసః. ।౬॥

భావార్థః-పరమేశకృపయాఽస్మాకం రాష్ట్రే సత్యశీలా ఉపదేశకుశలా మేధావినో విజ్ఞానవన్తో బ్రహ్మవర్చస్వినో బ్రాహ్మణాః, బలవన్తో ధనుర్విద్యాపారంగతా అతివ్యాధయో మహారథా రాష్ట్రరక్షణక్షమా విజయశీలాః శూరాః క్షత్రియాః, కృషివ్యాపారప్రవీణా ధనవన్తో

దానశీలా వైశ్యాశ్చ జాయన్తామ్. సర్వే రాష్ట్రవాసినో రయీణాం పతయో భూత్వా ప్రగతిమభ్యుదయం చ ప్రాప్నువన్తః సానన్దం ధర్మపూర్వకం జీవనం యాపయన్తో నిఃశ్రేయసాయ ప్రయతేరన్.।౬॥

౧౯౯. ఈ మంత్రములో ఇంద్రుడు మన కేమేమి ఈయవలెనో వర్ణించబడినది.

పదార్థము :-(ఇన్ద్రః) సకలైశ్వర్యముల పెన్నిధి మరియు సకలైశ్వర్యముల ప్రదాతయగు పరమేశ్వరుడు (ఇషే) రాష్ట్రముయొక్క ప్రగతి, అభ్యుదయము, అభీష్టసిద్ధి మరియు మోక్షప్రాప్తికొరకు (నః) మమ్ము (ఋభుమ్) అతి తేజోవంతులు, సత్యముచే భాసించువారు, సత్యనిష్ఠులు, మేధావులు, విద్వాంసులగు బ్రాహ్మణులు మరియు (ఋభుక్షణమ్) మేధావుల నివాసకుడు మహా (రయిమ్) ధనములను (దదాతు) ప్రదానమొనర్చుగాక. (వాజీ) బలశాలియగు ఆయన (వాజినమ్) బలశాలురు, రాష్ట్రరక్షణ కుశలురగు క్షత్రియులను (దదాతు) ప్రదానమొనర్చుగాక!।౬॥

ఈ మంత్రములో 'దదాతు, మరియు ఋభు'ల పునరుక్తులందు లాటానుప్రాస అలంకారముగలదు. 'వాజీ, వాజీ'లలో ఛేకానుప్రాసము గలదు.।౬॥

భావార్థము :-పరమేశ్వర కృపవల్ల మా రాష్ట్రములో సత్యశీలురు, ఉపదేశకులు, మేధావులు, విజ్ఞానవేత్తలు, బ్రహ్మవర్చస్సుగల బ్రాహ్మణులు, బలశాలురు, ధనుర్విద్యాపారంగతులు, రోగములచే ఆక్రమించబడనివారు, మహారథులు, రాష్ట్రరక్షణ సమర్థులు, విజయశీలురు, శూరవీరులగు క్షత్రియులు, కృషి, వ్యాపారములలో ప్రవీణులు, ధనవంతులు మరియు దానశీలురగు వైశ్యులు ఉత్పన్నులుగావలెను. రాజ్యవాసులెల్లరును ధనశాలురై ప్రగతి మరియు అభ్యుదయమును పొందుచు ఆనందముతో గూడ ధర్మపూర్వక జీవితమును వ్యతీత మొనర్చుచు మోక్షముకొరకు ప్రయత్నించవలెను.।౬॥

199. May the Lord give us food for the satisfaction of our material desires; May He the Almighty Supreme, Omniscient God giver of peace and bliss grant us His Knowledge and realisation for the satisfaction of our spiritual aspirations. II6II

౨౦౦. ఋషిః –గృత్సమదః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – గాయత్రీ। స్వరః –షడ్జః.

అథేన్ద్రం భయాన్ముక్తిం ప్రార్థయతే.

౧ ౨ 3౨3 ౨ 3 ౨ 3 ౧ ౨ర
౨౦౦. ఇన్ద్రో అఙ్గ మహద్భయమభీషదప చుచ్యవత్।

౨ఉ 3౧ ౨ర
సహి స్థిరో విచర్షణిః ॥౭॥

౧ ౨ర 3 ౨ 3 ౨ 3 ౨ 3 ౨ ౧౨ర 3 ౨
ప.వి:-ఇన్ద్రః । అఙ్గ । మహత్। భయమ్। అభి-సత్। అప - చుచ్యవత్। సః। హి ।
3౨ ౧ ౨ర 3
స్థిరః। విచర్షణిః - వి - చర్షణిః ॥౭॥

పదార్థః- **ప్రథమః** పరమాత్మపరః. **అఙ్గ** హే భద్ర! **ఇన్ద్రః** విఘ్నవిదారకః సిద్ధిప్రదాతా పరమేశ్వరః **అభి సత్** అభిభవత్, **మహత్** విపులమ్ **భయమ్** విపజ్జన్యం, కామక్రోధాదిశత్రూత్పీడనజన్యం, జన్మ - మరణజన్యం వా త్రాసమ్ **అప చుచ్యవత్** భృశమ్ అపచ్యావయేత్. చ్యుఙ్ గతౌ ధాతోర్యఙ్లుగన్తస్య లేటి రూపమ్. **హి** యస్మాత్ **సః** పరమేశ్వరః **స్థిరః** భయైరనుద్విగ్నః స్థిరమతిః, **విచర్షణిః** భయనివారణోపాయానాం ద్రష్టా దర్శయితా చ, వర్తతే ఇతి శేషః. విచర్షణః ఇతి పశ్యతి కర్మసు పఠితమ్. నిఘం. 3।౧౧.

అథ **ద్వితీయః** సూర్యపరః. **అఙ్గ** హే భద్ర! **ఇన్ద్రః** తమోవిదారకః ప్రకాశప్రదాతా సూర్యః **అభిసత్** అభిభవత్ ఉద్వేజనకారి, **మహత్** విపులమ్ **భయమ్** రోగజన్యం, వ్యాఘ్రాదిహింస్రజన్తుజన్యమ్, ఆశంకితపృథివ్యాదిగ్రహోపగ్రహసఙ్ఘట్టజన్యమ్ ఏవమాదిప్రదారకం భీతిసమూహమ్ **అపచుచ్యవత్** అపచ్యావయతి, **హి** యస్మాత్ **సః** అసౌ సూర్యః **స్థిరః** ఆకర్షణద్వారా గగనే స్థిరః, స్వధురి ఏవ భ్రమణశీలత్వాత్ స్థానాన్తరగతిరహితః, **విచర్షణిః** ప్రకాశప్రదానేన సర్వేషాం దర్శయితా చాస్తి.

అథ **తృతీయః** రాష్ట్రపరః. **అఙ్గ** హే భద్ర! **ఇన్ద్రః** పరమైశ్వర్యవాన్, శత్రువిదారకః, ప్రజానాం సుఖసమ్పత్ప్రదాతా రాజా సేనాపతిర్వా **అభిసత్** రాష్ట్రేఽభివ్యాప్యమానమ్, **మహత్** విస్తీర్ణమ్ **భయమ్** ఆన్తరికబాహ్యశత్రుకర్తృకం ప్రతారణలుణ్ఠన బన్ధన హింసనవిప్లవరాజవిద్రోహాది జన్యం త్రాసమ్ **అపచుచ్యవత్** దూరీకుర్యాత్, **హి** యస్మాత్ **సః** అసౌ **స్థిరః** స్వపదే ధ్రువః, **విచర్షణిః** చారచక్షుర్భిస్స్వరాష్ట్రజాతస్య శత్రురాష్ట్రజాతస్య చ నిఖిలస్యాపి వృత్తస్య విశేషరూపేణ ద్రష్టా చ విద్యతే. ॥౭॥

అత్ర శ్లేషాలఙ్కారః. ॥౭॥

భావార్థః-కదాచిత్ కామక్రోధాదిరిపుజన్యం భయం, కదాచిద్ దుర్భిక్షనద్యాపూర-సంక్రామక రోగాదిజన్యం భయం, కదాచిన్మానవీయ విపజ్జన్యం భయం, కదాచిద్ వ్యాఘ్రాది హింస్రజన్తుజన్యం భయం, కదాచిత్ ప్రతివేశి శత్రురాష్ట్రజన్యం, భయం, కదాచిత్ స్తేనలుణ్టకవఞ్చకఘాతకాదిజన్యం భయం, కదాచిజ్జన్మమరణచక్రజన్యం భయం మనుష్యా- నుద్వేజయతి. స్థిరః సర్వద్రష్టా పరమాత్మా, స్థిరః ప్రకాశకః సూర్యః, స్థిరశ్చారచక్షుం రాజా చ తస్మాత్ సర్వవిధాదపి భయాద్ విమోచయేద్, యేన సర్వే జనాః సర్వతో నిర్భయాః సన్తోఽభ్యుదయం నిఃశ్రేయసం చ ప్రాప్తుం శక్నుయుః. ॥౭॥

౨౦౦. ఈ మంత్రములో భయవిముక్తికొరకు ఇంద్రుని ప్రార్థించబడినది.

పదార్థము :-మొదట పరమాత్మపక్షములో :- (అఙ్గ) ఓ సోదరా! (ఇన్ద్రః) విఘ్న విదారకుడు, సిద్ధి ప్రదాతయగు పరమేశ్వరుడు (అభి సత్) భయపరచునట్టి (మహత్) గొప్ప (భయమ్) విపత్తులచే ఉత్పన్నమగు కామక్రోధములు మున్నగు శత్రువుల పీడలనుండి ఉత్పన్నమగు, లేక జననమరణములనుండి ఉత్పన్నమగు భయములనుండి (అప చుచ్యవత్) పూర్ణముగ దూరమొనర్చును. (హి) ఏలన (సః) అవి పరమేశ్వరుని (స్థిరః) భయములనుండి ఉద్విగ్నముగానట్టి స్థిరమతి (విచర్షణిః) భయములను తొలగించు ఉపాయములను తెలుపు మరియు దర్శింపజేయునవియై యున్నవి.

రెండవది సూర్యుని పక్షములో :- (అఙ్గ) ఓ సోదరా! (ఇన్ద్రః) అంధకారమును తొలగించు, ప్రకాశదాతయగు సూర్యుడు (అభి సత్) భయమును గొలుపు, లేక కలవరపరచునట్టి (మహత్) మహా (భయమ్) వ్యాధులచే ఉత్పన్నమగు బాధలు మున్నగు హింసకజంతువులచే ఉత్పన్నమగు పృథివి మున్నగు గ్రహ ఉపగ్రహముల ఢీకొనునట్టి అంశములచే ఉత్పన్నమైన అనేక కారణములచే గలుగు అనేక భయములను (అప చుచ్యవత్) తొలగించును (హి) ఏలన (సః) ఆ సూర్యుని (స్థిరః) ఆకర్షణశక్తిద్వారా ఆకాశమున స్థిరమైన, అనగా కేవలము తన కక్షయందే భ్రమణమొనర్చు కారణమున స్థానాంతర నడకచే తొలగనట్టి మరియు (విచర్షణిః) ప్రకాశదానము ద్వార అందరకు పదార్థములను దర్శింపజేయువాడై యున్నాడు.

మూడవది రాష్ట్ర పక్షములో :- (అఙ్గ) ఓ సోదరా! (ఇన్ద్రః) పరమధనికుడు, శత్రువులను విదీర్ణపరచువాడు, ప్రజలకు సుఖ సంపదల నిచ్చువాడగు రాజు, లేక సేనాపతి (అభి సత్) రాష్ట్రమునందు వ్యాపించునట్టి (మహత్) మహాగొప్ప (భయమ్) రాష్ట్రములోని మరియు రాష్ట్రము బయటి శత్రువులచే ఉత్పన్నమొనర్చబడిన భయములను (అపచుచ్యవత్) దూరమొనర్చును. (హి) ఏలన (సః) అవి (స్థిరః)

తమ పదవులపై చలించకుండ మరియు (విచర్షణిః) గుప్తరూపములో తనకన్నులతో రాష్ట్రములో జరుగుచున్న మరియు శత్రు రాష్ట్రములలో జరుగుచున్న సంపూర్ణ సంగఠన చక్రమును విశేషముగ చూచుచుండవలెను. ॥౭॥

ఈ మంత్రములో శ్లేషాలంకారమున్నది. ॥౭॥

భావార్థము :- అప్పుడప్పుడు కామక్రోధములు మున్నగు శత్రువులచే ఉత్పన్నమగునట్టి భయము; ఎప్పుడైన దుర్భిక్షములు, నదులు, వరదలు, సంక్రమణ రోగములు మున్నగువాని భయము; అప్పుడప్పుడు మనుష్యులవల్ల ఉత్పన్నమగు భయము; ఎప్పుడైనను సింహములు, పులులు మున్నగు వానివల్ల గలుగు భయము; ఎప్పుడైన పొరుగు రాష్ట్రములచేగలుగు భయము; అప్పుడప్పుడు దొంగలు, దోపిడీ దారులు, హంతకులు, టక్కరులు మున్నగువారి భయము మరియు జనన, మరణ మృత్యుభయములు మున్నగునవి మనుష్యులను వ్యాకుల మొనర్చుచుండును. స్థిరమైన సర్వద్రష్టయగు పరమాత్మ, స్థిర ప్రకాశక సూర్యుడు మరియు స్థిర గుప్తచర దృష్టిగల రాజు ఆ సకల విధములగు భయములనుండి విముక్తమొనర్చవలెను. అందువల్ల సకల దిశలనుండి నిర్భయముగనుండి అభ్యుదయము మరియు నిఃశ్రేయసమును పొందగలుగుదుము. ॥౭॥

200. Verily the Lord, conquering all drives even mighty fear away, for firm is He and Omniscient. II7II

౨౦౧. ఋషిః - భరద్వాజః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - గాయత్రీ। స్వరః - షడ్జః.

అథ స్తోతారః పరమాత్మానమాహుః.

3 ౧ ౨ 3 ౧ ౨ 3 ౧ ౨ 3 ౧ ౨
౨౦౧. ఇమాఉ త్వా సుతేసుతే నక్షన్తే గిర్వణో గిరః।

౨ 3 3 ౨ఉ 3 ౧ ౨
గావో వత్సం న ధేనవః ॥౮॥

౧ ౨ 3 ౧ ౨ 3 ౨ 3 ౧ ౨ర 3
ప. వి:- ఇమాః। ఉ। త్వా। సుతేసుతే - సుతే - సుతే। నక్షన్తే। గిర్వణః - గిః - వణః।

౧ ౨ర ౧ ౨ర 3 ౨ 3 ౧ ౨
గిరః। గావః। వత్సమ్। న। ధేనవః ॥౮॥

పదార్థః-హే **గిర్వణః** గీర్భిః స్తుతివాగ్భిః వన్యతే సేవ్యతే యాచ్యతే వా యః స గిర్వణాః, తథావిధ హే ఇన్ద్ర పరమైశ్వర్యవన్ పరమాత్మన్! **ఇమాః ఉ** ఏతాః ఖలు అస్మదుచ్చార్యమాణాః **గిరః** వేదవాచః స్తుతివాచో వా **సుతేసుతే** ప్రతిజ్ఞానకర్మోపాసనావ్యవహారమ్ **త్వా** త్వామ్ **నక్షన్తే** ప్రాప్నువన్తి. నక్షతిః గతికర్మా వ్యాప్తికర్మా చ. నిఘం. ౨।౧౪, ౨।౧౮. **ధేనవః** స్వపయసః పాయయిత్ర్యః, దుగ్ధదానేన ప్రీణయిత్ర్యో వా. ధేనుః ధయతేర్వా ధినోతేర్వా. నిరు. ౧౧।౪౩. **గావః** పయస్విన్యః **వత్సం న** యథా వత్సం నక్షన్తే ప్రాప్నువన్తి. ।౮॥

అత్రోపమాలఙ్కారః. ।౮॥

భావార్థః-యథా ప్రస్నువత్పయోధరా నవప్రసూతా గావః పయః పాయయితుం త్వరయా వత్సం ప్రాప్నువన్తి, తథైవాస్మదీయాః ప్రస్నువద్రసా అర్థగర్భాః స్తుతివాచః ప్రతి-జ్ఞానయజ్ఞం, ప్రతి కర్మయజ్ఞం, ప్రత్యుపాసనాయజ్ఞం చ పరమాత్మానముపతిష్ఠేరన్. ।౮॥

౨౦౧. ఈ మంత్రములో స్తోతలు పరమాత్మతో ఇట్లనుచున్నారు.

పదార్థము :-(గిర్వణః) స్తుతివాణులచే సేవించదగిన లేక యాచించదగిన పరమైశ్వర్యదాతవగు ఓ పరమేశ్వరా! (ఇమాః ఉ) మాచే ఉచ్చరించబడుచున్న (గిరః) ఈ వేదవాణులు, లేక స్తుతివాణులు (సుతే సుతే) ప్రతి జ్ఞాన, కర్మ మరియు ఉపాసనారూప వ్యవహారములలో (త్వా) మిమ్ము (నక్షన్తే) చేరుచుండును. (ధేనవః) పాలిచ్చునట్టి, లేక తమ పాలచే తృప్తిపరచునట్టి (గావః) గోవులు (వత్సం న) తమ వత్సములను చేరునట్లు. ।౮॥

ఈ మంత్రములో ఉపమాలంకారము గలదు. ।౮॥

భావార్థము :- ఈనిన పాలధారలుగల నవప్రసూత గోవులు తమ దుగ్ధములను త్రాపుటకు శీఘ్రముగ ఎటుల తమ వత్సముల వద్దికి వెళ్లుచుండునో, అటులనే మన రసమును ప్రవహింపజేయునట్టి అర్థపూర్ణ స్తుతివాణులును ప్రతి జ్ఞాన యజ్ఞమునందు, ప్రతి కర్మయజ్ఞమునందును మరియు ప్రతి ఉపాసనాయజ్ఞమునందును పరమాత్మవద్దికి చేరుచుందురు. ।౮॥

201. These songs O Lord worthy of being worshipped with our utterances, with every draught of the juice (of devotion coupled with knowledge) we pour, come only to Thee, as milch kine hasten to their calves. II8II

౨౦౨. ఋషిః – భరద్వాజః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – గాయత్రీ। స్వరః – షడ్జః.

అథ స్వస్తయే వయం కమాహ్వాయేమేత్యాహ.

౨౦౨. ఇన్ద్రానుపూ షణావయం సఖ్యాయ స్వస్తయే ।
హువేమ వాజసాతయే ॥౬॥

ప.వి:- ఇన్ద్రా । ను । పూషణా । వయమ్ । సఖ్యాయ - స - ఖ్యాయ । స్వస్తయే - సు - అస్తయే । హువేమ । వాజ సాతయే - వాజ - సాతయే ॥౬॥

పదార్థః-వయమ్ ప్రజాజనాః **ఇన్ద్రా - పూషణా** పరమాత్మ - జీవాత్మానౌ, ప్రాణాపానౌ, నృపతి - సేనాపతీ, క్షత్రియవైశ్యౌ, విద్యుద్ - వాయూ వా. ద్వంద్వసమాసే 'దేవతా ద్వన్ద్వే చ. అ. ౬ । ౩ । ౨౬' ఇతి పూర్వపదస్య ఆనఙ్. మధ్యే ను ఇత్యనేన వ్యవధానం ఛాన్దసమ్. 'పూషణా' ఇత్యత్ర 'సుపాం సులుక్... అ. ౭ । ౧ । ౩౯' ఇతి ద్వితీయా ద్వివచనస్య ఆకారః. **ను** క్షిప్రమ్ **సఖ్యాయ** మైత్రీభావాయ, **స్వస్తయే** అవినాశాయ, అభిపూజితాయ అస్తిత్వాయ, కళ్యాణాయ వా. స్వస్తీత్యవినాశినామ. అస్తిరభిపూజితః స్వస్తి. నిరు. ౩ । ౨౨. కిఞ్చ **వాజసాతయే** సంగ్రామాయ, సంగ్రామే సాఫల్యాయ ఇత్యర్థః. వాజసాతిరితి సంగ్రామనామ. నిఘం. ౨ । ౧౭. వాజానామ్ అన్నధన బలవేగవిజ్ఞాన ప్రాణశక్త్యాత్మశక్త్యాదీనాం సాతిః ప్రాప్తిః యస్మిన్ స వాజసాతిః సంగ్రామః. బహు వ్రీహౌ పూర్వపదప్రకృతిస్వరః. **హువేమ** ఆహ్వాయేమ. ॥౬॥

అత్ర శ్లేషాలఙ్కారః. ॥౬॥

భావార్థః- మనుష్యస్య జీవనే ప్రతిక్షేత్రం మనోభూమౌ బహిర్భూమౌ చ దేవాసురసంగ్రామా జాయన్తే. తత్ర పరమాత్మ - జీవాత్మనోః, ప్రాణాపానయోః, నృపతి సేనాపత్యోః, క్షత్రియ విశోః, విద్యుద్ వాయ్వోశ్చ సఖ్యం యే వృణ్వన్తి తే విజయినో భవన్తి. ॥౬॥

౨౦౨. ఈ మంత్రములో మనము మన శుభములకొరకెవరినిపిలిచుకొనవలెనను విషయము గలదు.

పదార్థము :-(వయమ్) ప్రజలమగు మనము (ఇన్ద్రా పూషణా) పరమాత్మ జీవాత్మల, ప్రాణ అపానముల, రాజు సేనాపతుల, క్షత్రియ వైశ్యవర్గముల మరియు విద్యుత్తు వాయువులను (ను) శీఘ్రముగనే (సఖ్యాయ) మిత్రత్వముకొరకు (స్వస్తయే) అవినాశి, ఉత్తమ అస్తిత్వము మరియు శుభములకొరకు (వాజసాతయే) అన్నము, ధనము, బలము, వేగము, విజ్ఞానము, ప్రాణశక్తి మరియు ఆత్మశక్తిని పొందుటకొరకు [కలిగించు] ఆంతరిక మరియు బాహ్య సంగ్రామములలో సఫలతకొరకు (హువేమ) పిలుచుకొనవలెను. ॥౬॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. ॥౯॥

భావార్థము :- మనుష్యుల జీవితములో ప్రతి క్షేత్రమునందును, మనోక్షేత్రమునందును మరియు బయటి భూమియందును సంగ్రామములు జరుగుచుండును. వానిలో పరమాత్మ జీవాత్మల, ప్రాణ అపానముల, రాజు సేనాపతుల, క్షత్రియ వైశ్యుల మరియు విద్యుత్తు వాయువుల మిత్రత్వములను గురించి చేయబడు వర్ణన విజయకారియై యుండును. ॥౯॥

202. We call upon God in His two aspects of the Lord of wealth and Sustainer of the universe for friendship and prosperity and for the attainment of knowledge and strength. II9II

౨౦౩. ఋషిః – వామదేవః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – గాయత్రీ। స్వరః – షడ్జః.

అథేన్ద్రస్య పరమాత్మనో మహత్త్వం ప్రతిపాదయతి.

౧ ౨ ౩ ౧ర ౨ర౩ ౧ర ౨ర
౨౦౩. నకి ఇన్ద్ర త్వదుత్తరం న జ్యాయో అస్తి వృత్రహన్।

౨ ౩ ౨ఉ ౩ ౨
న క్యేవం యథా త్వమ్ ॥౧౦॥

౨ ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩
ప. వి: – న కి । ఇన్ద్ర । త్వత్ । ఉత్త రమ్ । న । జ్యాయః । అస్తి । వృత్రహన్ – వృత్ర – హన్।
౨ ౩ ౨ ౧ ౨ర
న కి – ఏవమ్ । యథా । త్వమ్ ॥౧౦॥

పదార్థః-హే **ఇన్ద్ర** పరమాత్మన్! **త్వత్** త్వామపేక్ష్య **ఉత్తరమ్** గుణైః ప్రశస్యతరమ్ **నకి** నైవ కిమపి అస్తి. హే **వృత్రహన్** విఘ్నవినాశక! **న** నైవ కిమపి **జ్యాయః** ఆయుషి వృద్ధతరమ్. అత్ర ఈయసున్ ప్రత్యయే వృద్ధస్య చ. అ. ౫ । ౩ । ౬౨' ఇత్యనేన వృద్ధస్య జ్య ఇత్యాదేశః. **న కి** నైవ **ఏవమ్** ఏతాదృశమ్ అస్తి **యథా** యాదృశః **త్వమ్** త్వమ్ అసి. ఉక్తం చ శ్వేతాశ్వతరేఽపి - న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే. శ్వేతా... ౬ । ౮' ఇతి. ॥౧౦॥

భావార్థః-సువిశాలేఽప్యస్మిన్ బ్రహ్మాణ్డే యస్మాద్ గుణవత్తరం వృద్ధతరం వా కిఞ్చిన్నాస్తి, స జగదీశ్వరః సర్వైః శ్రద్ధయా సంపూజనీయః. ॥౧౦॥

అత్రేన్ద్రం ప్రతి జ్ఞానకర్మోపాసనారూపసోమార్పణాత్, తత్ స్తుతిగానాత్, తతో రయియాచనాత్, తన్మహత్త్వవర్ణనాద్, ఇన్ద్రనామ్నాఽఽచార్యనృపతిసూర్యాణాం చాపి వర్ణనాదేతద్దశత్యర్థస్య పూర్వదశత్యర్థేన సహ సంగతిరస్తీతి వేద్యమ్.

ఇతి తృతీయే ప్రపాఠకే ప్రథమార్ధే ప్రథమా దశతిః.

ఇతి ద్వితీయాధ్యాయే నవమః ఖణ్డః.

౨౦౩. ఈ మంత్రములో ఇంద్ర పరమాత్మల మహత్వమును ప్రతిపాదించబడును.

పదార్థము :-(ఇంద్ర) ఓ పరమేశ్వరా! (త్వత్) నీ కన్న (ఉత్తరః) గుణములలో అధిక ప్రశస్తమైనవారు (న కి) ఎవ్వరును లేరు. (వృత్రహన్) ఓ విఘ్నవినాశకా! (న జ్యాయః) ఆయువులో నీ కన్న గొప్పవారెవ్వరును, ఏదియును (న అస్తి) లేదు (నకి ఏవమ్) లేరెవ్వరును (యథా, త్వమ్) ఎటులనీవున్నావో అటుల ఎవ్వరును లేరు.॥౧౦॥

భావార్థము :-అతి విశాలమైన ఈ బ్రహ్మాండములో ఆయనకన్న గొప్ప గుణవంతుడు మరియు అధిక వృద్ధుడు మరెవ్వరునులేరు. అట్టి ఆ జగదీశ్వరుని ఎల్లరును అధిక శ్రద్ధా భక్తులచే పూజించవలెను. ॥౧౦॥

ఈ దశతిలో ఇంద్రపరమాత్మయెడ జ్ఞాన కర్మ ఉపాసనరూప సోమమును సమర్పణ మొనర్చుట, ఆయన స్తుతిగాన మొనర్చుట, ఆయన ధనమును యాచించుట, ఆయన మహత్వమును వర్ణన మొనర్చుట, ఇంద్రనామముచే రాజు మరియు సూర్యుని వర్ణన కూడ యుండుకారణమున ఈ దశతియొక్క విషయముతో, పూర్వదశతికి సంబంధము గలదని ఎరుగవలెను.

తృతీయప్రపాఠకమందలి ప్రథమార్ధములో ప్రథమాదశతి సమాప్తము

ద్వితీయాధ్యాయములో నవమీఖణ్డము సమాప్తము

203. O Lord slayer of sin and ignorance, naught is better, and mightier than Thee; Verily there is none like Thee II10II



ద్వితీయా దశతిః

౨౦౪. ఋషిః - త్రిశోకః। దేవతా - ఇన్ద్రః। ఛన్దః - గాయత్రీ। స్వరః - షడ్జః.

తత్రాద్యే మన్త్రే పరమాత్మానం, జీవం, సూర్యం, రాజానం చ ప్రశంసతి.

౩౧౨ ౩ ౧౨ ౩౧ర ౨ర౩ ౧ ౨
౨౦౪. తరణిం వో జనానాం త్రదం వాజస్య గోమతః ।

౩ ౨ ౩ ౧ ౨
సమానము ప్ర శంసిషమ్ ॥౧॥

౩౧౨ ౩ ౧౨ర ౩౨ ౧౨ర ౧౨ర ౩ ౨
ప.వి:- తరణిమ్ । వః । జనానామ్ । త్రదమ్ । వాజస్య । గోమతః । సమానమ్-

౩ ౨ ౩ ౨౩
సమ్-ఆనమ్ । ఉ । ప్ర శꣳసిషమ్॥౧॥

పదార్థః-హే మనుష్యాః! **జనానాం వః** జన్మధారిణాం యుష్మాకమ్ **తరణిమ్** నావమ్, నౌవత్ తారకమ్, విపత్సరితః పారయితారమ్, **గోమతః** ప్రశస్తధేనుయుక్తస్య, ప్రశస్తభూమియుక్తస్య, ప్రశస్తవాణీయుక్తస్య, ప్రశస్తేన్ద్రియయుక్తస్య, ప్రశస్తకిరణయుక్తస్య, ప్రశస్తాన్తఃప్రకాశయుక్తస్య వా **వాజస్య** ఐశ్వర్యస్య **త్రదమ్** తర్దకం, ప్రదాతారమ్ ఇన్ద్రం పరమాత్మానం, రాజానం, సూర్యం వా. తృదిర హింసానాదరయోః. అత్ర దానార్థః. తృణత్తి దదాతీతి త్రదః. 'ఇగుపధజ్ఞాప్రీకిరః కః. అ. ౩।౧।౧౩౫' ఇతి కః ప్రత్యయః. ప్రత్యయస్వరేణాన్తోదాత్తత్వమ్. అహమ్ **సమానమ్ ఉ** సప్రాణమ్ సోత్సాహమ్ **ప్రశంసిషమ్** ప్రశంసామి ఉద్బోధయామి వా. శంసు స్తుతౌ, 'ఛన్దసి లుఙ్లఙ్లిటః' అ. ౩।౪।౬. ఇతి కాలసామాన్యే లుఙ్ 'బహులం ఛన్దస్యమాఙ్యోగేఽపి' అ. ౬।౪।౭౫ ఇత్యడభావః.

పణయ ఇన్ద్రస్య గా అపహృత్య పర్వతగుహాయాం ప్రచ్ఛాదయన్తి, ఇన్ద్రశ్చ సరమాం దూతీం విధాయ అఙ్గిరసాం సోమస్య, బృహస్పతేశ్చ సాహాయ్యేన గుహామాతృద్య తా విమోచయతీతి వృత్తం వేదే బహుశో వర్ణితమ్. అధ్యాత్మక్షేత్రే గావోఽన్తః ప్రకాశస్య కిరణాః మనసః సాత్త్వికవృత్తయో వా, ఇన్ద్రః పరమాత్మా జీవాత్మా వా, పణయశ్చ తాసాం గవామపహారికాస్తామస్యో మనోవృత్తయః. అధిదైవతక్షేత్రే గావః కిరణాః, ఇన్ద్రః సూర్యః, పణయశ్చ మేఘాః తమః పూర్ణా రాత్రయో వా. రాష్ట్రీయక్షేత్రే గావః ధేనుపృథివ్యాదయః సమ్పదః, ఇన్ద్రో రాష్ట్రపాలకో రాజా, పణయశ్చ తాసాం సమ్పదామపహర్తారో లుణ్ఠకాః శత్రవః సన్తి. ఇన్ద్రః పరమాత్మా, జీవాత్మా, సూర్యో, రాజా చ తాంస్తాన్

పణీన్ పరాజిత్యతద్గుహాం విభిద్య తా గాః పునః ప్రాప్య సత్పాత్రేభ్యో దదాతి. అస్మాదేవ ప్రసంగాదత్ర తృద ధాతుర్దానార్థః సఞ్జాతః. ॥౧॥

అత్ర శ్లేషాలఙ్కారః. ఇన్ద్రే తరణిత్వారోపాచ్చ రూపకమ్. ॥౧॥

భావార్థః-తరణివత్ పరమాత్మా సంసారసాగరాజ్జనానాం తారకః, జీవాత్మా కుమార్గాదిన్ద్రియాణాం తారకః, సూర్యోఽన్ధకారాద్ రోగాద్ వా మనుష్యాణాం తారకః, రాజా చ విపద్భ్యః ప్రజానాం తారకో భవతి. ఏతే స్వస్వక్షేత్రే యథాయోగ్యం దివ్యప్రకాశ-రూపాణాం, దివ్యేన్ద్రియరూపాణాం, కిరణరూపాణాం, ధేనురూపాణాం, పృథివీరూపాణాం వా గవాం శత్రుసకాశాదాహర్తారో భవన్తి. అత ఏతేషాం ప్రశంసా, గుణవర్ణనం సేవనం చ సర్వైః కార్యమ్. ॥౧॥

౨౦౪. ఈ మంత్రములో ఇంద్రనామముతో పరమాత్మ, జీవాత్మ, సూర్యుడు మరియు రాజునుగూర్చి ప్రశంసించబడినది.

పదార్థము :- ఓ మానవులారా! (జనానాం వః) మీరు జన్మధారులు (తరణిమ్) నౌకారూపము, అనగా నావవలె ఆపద లను నదులనుండి తరింపజేయువారు (గోమతః) ప్రశస్తమైన గోవులచే ప్రశస్తమగు భూములతో, ప్రశస్తమగు వాణులతో, ప్రశస్తమగు ఇంద్రియములతో, ప్రశస్తమగు కిరణములతో మరియు ప్రశస్తమగు అంతఃప్రకాశముతో కూడియుండి (వాజస్య) ఐశ్వర్యములను (తదమ్) ప్రాప్తింపజేయు ఇంద్రనామ పరమాత్మ, జీవాత్మ, రాజు మరియు సూర్యునివంటి (సమానమ్ ఉ)ప్రాణవంతులుగ ఉత్సాహముతో (ప్రశంసిషమ్) ఉండుటను ప్రశంసించుచున్నాము.

ప్రాణులను వారు ఇంద్రునిగోవులను దొంగిలించుకొనిపోయి పర్వతగుహయందు దాచియుంచుదురు. ఇంద్రుడు 'సరమా'యనుదానిని దూతగా అంగిరస, సోమ మరియు బృహస్పతుల సహాయముతో గుహను కూల్చివేసి వానిని విడిపించెదరు. ఈ వృత్తాంతము వేదములో అనేకసార్లు వర్ణించబడినది. అధ్యాత్మక్షేత్రములో గోవులు అంతఃప్రకాశముయొక్క కిరణములు, లేక మనస్సుయొక్క సాత్త్విక వృత్తులైయున్నవి. ఇంద్రుడనబడు పరమాత్మ, లేక జీవాత్మ ప్రాణులనగా ఆ గోవులను దొంగిలించు తామసిక మనోవృత్తులైయున్నవి. అధిదైవత క్షేత్రములో గోవు లను కిరణములు. ఇంద్రుడనగా సూర్యుడు, ప్రాణులనగా మేఘములు, లేక అంధకారముతో నిండిన రాత్రులు. రాష్ట్రీయ క్షేత్రములో గోవులు [పశువులు] లేక భూమిమున్నగు సంపదలు. ఇంద్రుడను రాష్ట్రపాలకుడగు రాజు మరియు ప్రాణులు అట్టి సంపదలను అపహరించునట్టి దొంగలు శత్రువులుగనై యున్నారు. ఇంద్రనామముగల పరమాత్మ, జీవాత్మ, సూర్యుడు మరియు రాజు ఆ యా ప్రాణులను పరాజయమొనర్చుటకు వారి గుహను పగులగొట్టి మరల గోవులను

స్వాధీనపరచుకొని వానిని సత్పాత్రులకు దానమొనర్చెదరు. ఈ ప్రసంగము వల్లనే 'తృద' ధాతువు దానార్థకమైపోయినది.॥౧॥

ఈ మంత్రములో శ్లేషాలంకారముగలదు. ఇంద్రునియందు తరణి (నౌక) యొక్క ఆరోపణముండుటవల్ల రూపకాలంకారమైనది.॥౧॥

భావార్థము :- నౌకవంటి పరమాత్మ సంసారసాగరమునుండి ప్రాణులను దాటించు నావ. జీవాత్మను ఇంద్రియము లను చెడుమార్గములనుండి దాటించు తారకము. సూర్యుడు అంధకారము, లేక రోగములనుండి మనుష్యులను తరింపజేయు నావ మరియు రాజు ఆపదలనుండి ప్రజలను తరింపజేయు తారకమైయున్నది. ఇవి తమ తమ క్షేత్రములలో యథాయోగ్యముగ దివ్య ప్రకాశరూప, దివ్య ఇంద్రియరూప, కిరణరూప మరియు భూమిరూప గోవులను శత్రువుల బంధములనుండి తిరిగి తెచ్చునవియై యున్నవి. కావుననే వీనిని ప్రశంస, గుణవర్ణన మరియు సేవలచే అందరి (అన్నిటి) ని సత్కారించవలెను.॥౧॥

204. I praise the Lord who takes us across the ocean of misery and sorrow, who is impartial giver of knowledge, strength and wealth full of kine. II1II

౨౦౫. ఋషిః -మధుచ్ఛన్దాః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - గాయత్రీ। స్వరః - షడ్జః.

అథ పరమాత్మనః స్తుతివిషయమాహ.

౧౨ ౩ ౨౩ ౨౩ ౧ర ౨ర
౨౦౫. అసృగ్రమిన్ద్ర తే గిరః ప్రతి త్వాము దహాసత।

౩ ౧౨ ౩ ౧ర ౨ర
సజోషా వృషభం పతిమ్ ॥౨॥

౧౨ర ౩ ౧౨ర ౧౨ర ౩ ౧ ౨ర ౩
ప.వి:- అసృగ్రమ్। ఇన్ద్ర। తే। గిరః। ప్రతి। త్వామ్। ఉత్ - అహాసత। సజోషాః - స-

౧ ౨ర ౩ ౨ ౧౨ర
జోషాః। వృషభమ్। పతిమ్ ॥౨॥

పదార్థః-హే **ఇన్ద్ర** మహనీయ జగదీశ్వర! అహమ్ **తే** తుభ్యమ్ **గిరః** వేదవాచః **అసృగ్రమ్** సృజామి, ప్రోచ్చారయామి. అసృజమ్ ఇతి ప్రాప్తే 'బహులం ఛన్దసి. అ. ౭।౧।౮' అనేన సృజ ధాతో

రుడాగమః. వర్ణవ్యత్యయేన జకారస్థానే గకారః, లడర్థే లఙ్ చ. **సజోషాః** జోషేణ ప్రీత్యా సహ వర్తమానాః, ప్రీతిపూర్వకమ్ ఉచ్చారితాస్తాః వేదవాచః. జోషణం జోషః. జుషీ ప్రీతిసేవనయోః ధాతోః 'ఇగుపధజ్ఞాప్రీకిరః కః. అ. ३।१।१३५' ఇతి కః. సహ - జోషపదయోః సమాసే 'వోపసర్జనస్య'. అ. ६।३।८२ ఇతి సహస్య సాదేశః. **వృషభమ్** సర్వాభీష్టవర్షకమ్ **పతిమ్** పాలకమ్ **త్వాం ప్రతి** త్వాముద్దిశ్య **ఉద్ - అహాసత** ఉద్గచ్ఛన్తి సోత్కణ్ఠం త్వాం ప్రాప్తుం యతన్తే. అత్ర 'ఓహాఙ్ గతౌ' ఇత్యస్మాల్లడర్థే లుఙ్. అత్ర ప్రీతిమతీ భార్యా యథా వర్షకం పతిం ప్రాప్తుం సోత్కం యాతీతి శబ్దశక్త్యా ధ్వన్యతే. తేన ప్రేమాతిశయో ద్యోత్యతే. ॥२॥

భావార్థః- యది పరమాత్మా ప్రీతిపూర్వకం వేదవాగ్భిః స్తూయతే తర్హి సోऽవశ్యం ప్రసీదతి, స్తోత్రే యథాయోగ్యమభీష్టాన్ ధర్మార్థకామమోక్షాంశ్చ వర్షతి. ॥२॥

२०५. ఈ మంత్రములో పరమాత్మ స్తుతి విషయము కలదు.

పదార్థము :- (ఇన్ద్ర) పూజనీయుడవగు ఓ జగదీశ్వరా! నేను (తే) నీకొరకు, నీ స్తుతికొరకు (గిరః) వేదవాణులను (అసృగ్రమ్) ఉచ్చరించుచుందును (సజోషాః) ప్రీతిపూర్వకముగ ఉచ్చరించబడిన ఆ వేదవాణులు (వృషభమ్) సమస్త అభీష్టములను వర్షింపజేయునవి (పతిమ్) పాలనకర్తలుగ (త్వాం ప్రతి) తమను లక్ష్యమున నుంచుకొని (ఉద్ అహాసత) లేచుచున్నవి. వేగిరపాటుతో నిన్ను పొందుటకు ప్రయత్నించుచున్నవి. ॥२॥

ఇచ్చట ప్రీతిమయమైన భార్య ఎటుల వర్షమువంటి పతినిచేరుటకు వేగిరపాటుతో వెళ్లుచుండునో ఈ ఉపమానము శబ్దశక్తిచే ధ్వనితమగుచున్నది. దానివల్ల ఉపాసకుని ప్రేమయొక్క ఆధిక్యత ద్యోతక మగుచున్నది. ॥२॥

భావార్థము :- ఒకవేళ పరమేశ్వరున్ని ప్రీతిపూర్వక వేదవాణులచే స్తుతియొనర్చ బడుచుండినచో ఆయన అవశ్యముగ ప్రసన్నము కాగలడు. మరియు స్తోతలకు యథాయోగ్యముగ కోరుకొనునట్టి ధర్మ అర్థ కామ మోక్షముల వర్షములను కురిపించగలడు. ॥२॥

205. Songs have out poured themselves to Thee O Lord, who art our lover, showerer of peace and bliss and protector. They have come to Thee as a loving wife comes to her virile husband. II2II

२०६. ఋషిః -వత్సః। దేవతా - ఇన్ద్రః। ఛన్దః - గాయత్రీ। స్వరః -షడ్జః.

అథ మిత్రమరుదర్యమ విషయమాహ.

౩ ౨ ౩ ౨ఉ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨
౨౦౬. సు నీథో ఘాస మర్త్యో యం మరుతో యమర్యమా।

౩ ౨ఉ ౩ ౧ ౨
మిత్రాస్పాన్త్యద్రుహః ॥౩॥

౩ ౨ ౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౨
ప. వి:- సునీథః - సు - నీథః । ఘ । సః । మర్త్యః । యమ్ । మరుతః । యమ్ । అర్యమా।

౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
మిత్రాః - మి - త్రాః । పాన్తి । అద్రుహః - అ - ద్రుహః ॥౩॥

పదార్థః- ప్రథమోఽధ్యాత్మపరః. హే ఇన్ద్ర పరమాత్మన్! **సః** అసౌ **మర్త్యః** మరణధర్మా మనుష్యః **ఘ** నిశ్చయేన. 'సంహితాయాం' 'ఋచితునుఘ' అ. ౬।౩।౧౩౩ ఇతి దీర్ఘః. **సునీథః** శుభనీతియుక్తః ప్రశస్యో వా జాయతే. ణీఞ్ ప్రాపణే ధాతోః 'హనికుషినీరమికాశిభ్యః క్థన్'. ఉ. ౨।౨ ఇతి క్థన్. శోభనః నీథః నయః అస్యాస్తీతి సునీథః. సునీథ ఇతి ప్రశస్యనామ. నిఘం .౩।౮. **యమ్** మర్త్యమ్ **మరుతః** ప్రాణాః, **యమ్** మర్త్యమ్ **అర్యమా** అర్యాణాం శ్రేష్ఠవిచారాణాం సంమానకర్తా ఆత్మా, **అద్రుహః** అద్రోగ్ధారః **మిత్రాః** సుహృద్ భూతా మనోబుద్ధిచిత్తాహంకారాశ్చక్షుః శ్రోత్రత్వగ్ ఘ్రాణరసనాశ్చ **పాన్తి** రక్షన్తి పాలయన్తి వా.

అథ ద్వితీయో రాష్ట్రపరః. హే ఇన్ద్రరాజన్! **సః** అసౌ **మర్త్యః** ప్రజాజనః **ఘ** నిశ్చయేన **సునీథః** సన్మార్గగన్తా సదాచారపరాయణః జాయతే. నయతి దేశాద్ దేశాన్తరమితి నీథో మార్గః. అత్ర నైతికో మార్గో గ్రాహ్యః. **యమ్ మరుతః** వీరాః క్షత్రియాః, **యమ్ అర్యమా** ధార్మికో న్యాయాధీశః, **అద్రుహః** రాజద్రోహం ప్రజాద్రోహం వాఽనాచరన్తః **మిత్రాః** మిత్రభూతాః అన్యేరాజ్యాధికారిణశ్చ **పాన్తి** విపద్భ్యో రక్షన్తి పాలయన్తి చ. ॥౩॥

అత్ర శ్లేషాలఙ్కారః. ॥౩॥

భావార్థః-అస్మిన్ జగతి రాష్ట్రే వా బహవో జనా యోగ్యమార్గదర్శనమలభమానాః సన్మార్గాచ్చ్యవన్తే. పరం జీవాత్మ ప్రాణాదయోఽధ్యాత్మమార్గే క్రమమాణం యం జనమనుగృహ్ణన్తి, రాష్ట్రే చ రాజ్యాధికారిణో యస్య సాహాయ్యం కుర్వన్తి, స నిరన్తరం ప్రగతి పథమనుధావన్ లక్ష్యసిద్ధిం ప్రాప్తుం క్షమతే. ॥౩॥

౨౦౬. ఈ మంత్రములో మిత్ర, మరుత్ మరియు ఆర్యమల విషయవర్ణన కలదు.

పదార్థము :-మొదట అధ్యాత్మపక్షములో :- ఓ ఇంద్ర పరమేశ్వరా! (సః) ఆ (మర్త్యః) మరణధర్మముగల మనుష్యులు (ఘ) నిశ్చయముగనే (సునీథః) శుభనీతిచేకూడిన, లేక ప్రశస్తవంతుడుగ నగును (యమ్) ఎటుల (మరుతః) ప్రాణములు (యమ్) ఎటుల (అర్యమా) శ్రేష్ఠమగు ఆలోచనల సమ్మానకారియగు ఆత్మ మరియు దేనిని (అద్రుహః) ద్రోహముచేయునట్టి (మిత్రాః) మిత్రులవంటి మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము, నేత్రములు, చెవులు, [త్వచ] చర్మము, నాసికము మరియు నాలుక (పాన్తి) పాలన, రక్షణ యొనర్చును.

రెండవది రాష్ట్రపక్షములో :- ఇంద్రనామకమగు ఓ రాజా! (సః) అట్టి (మర్త్యః) ప్రజలు (ఘ) నిశ్చయముగనే (సునీథః) సన్మార్గమున నడుచునట్టి, సదాచార పరాయణులుగ నైపోవుదురు. (యమ్) ఎవరిని (మరుతః) వీరక్షత్రియులు (యమ్) ఎవరిని (అర్యమా) ధార్మిక న్యాయాధీశులు మరియు (అద్రుహః) రాజద్రోహము, లేక ప్రజాద్రోహము చేయునట్టి (మిత్రాః) మిత్రులవంటి రాజ్యాధికారిగణము (పాన్తి) ఆపదలనుండి కాపాడుచు పాలన పోషణమొనర్చుచుందురు. ॥3॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. ॥3॥

భావార్థము :- ఈ ప్రపంచము లేక రాష్ట్రములో అనేకులు యోగ్యమగు మార్గదర్శనము పొందలేక సన్మార్గమునుండి పతితులైపోవుచుందురు. కాని జీవాత్మ, ప్రాణములు మున్నగు అధ్యాత్మమార్గముపై నడుచుచు ఏ మనుష్యులపై అనుగ్రహమును చూపుదురో మరియు రాష్ట్రమునందలి రాజ్యాధికారులు ఎవరికి సహాయమొనర్చుచుందురో, వారు నిరంతరము ప్రతి మార్గములో పరుగిడుచు లక్ష్యసిద్ధిని పొందుటలో సమర్థులగుచుందురు. ॥3॥

206. Good guidance hath the mortal man whom learned devotees, just and loving persons void of malice protect. II3II

౨౦౭. ఋషిః – త్రిశోకః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – గాయత్రీ। స్వరః – షడ్జః.

అథ కింప్రకారకం ధనమస్మాభిః ప్రాప్తవ్యమిత్యాహ.

౨ ౩ ౧ ౨ ౩ ౨౩ ౧ర ౨ర ౩ ౧ ౨
౨౦౭. యద్వీడావిన్ద్ర యత్స్థిరే యత్పర్శానే పరాభృతమ్।

౧ ౨ ౩ ౧ర ౨ర
వసుస్పార్హం తదా భర ॥౪॥

ప. వి:- యత్ । వీడౌ । ఇన్ద్ర । యత్ । స్థిరే । యత్ । పర్శానే । పరా భృతమ్ - పరా - భృతమ్ । వసు । స్పార్హమ్ । తత్ - ఆ । భర ॥౪॥

పదార్థః-హే **ఇన్ద్ర** పరమేశ్వర, రాజన్, ఆచార్య వా! **యత్** దృఢతారూపం ధనమ్ **వీడౌ** దృఢే లోహపాషాణహీరకాదౌ, **యత్** స్థిరతారూపం ధనమ్ **స్థిరే** అవిచలే సూర్యపర్వతాదౌ, **యత్** పరోపకారరూపం ధనమ్ **పర్శానే** సేచకే మేఘే. పృషు సేచనే ధాతోః శానచ్. మూర్ధన్యస్య తాలవ్యాదేశ శ్ఛాన్దసః. పర్శాన ఇతి మేఘనామ. నిఘం. ౧ । ౧౦. **పరాభృతమ్** నిహితం వర్తతే, **తత్ స్పార్హమ్** స్పృహణీయమ్ **వసు** ధనమ్, అస్మభ్యమ్ **ఆభర** ఆహర. ॥౪॥

భావార్థః-దృఢతారూపేణ గుణేనైవ లోహపాషాణహీరకాదయః పదార్థాః కీర్తివన్తః సన్తి. స్థిరతారూపేణ గుణే నైవ సూర్యపర్వతాదయో గర్వోన్నతా విద్యన్తే. సేచనవర్షణరూపేణ గుణే నైవ మేఘాః సర్వైః సం స్తూయన్తే. స దృఢతారూపః, స్థిరతారూపః, సేచనవర్షణరూపశ్చ గుణోఽస్మాభిరపి ప్రాప్తవ్యః. ॥౪॥

౨౦౭. ఈ మంత్రములో ఏ విధమగు ధనమును మనము సంపాదించవలెనను విషయము కలదు.

పదార్థము :- ఓ ఇన్ద్ర పరమాత్మా!, రాజా! ఆచార్య వరా! (యత్) ఏ దృఢరూపమగు ధనము (వీడౌ) దృఢమగు లోహము, రాయి, రత్నములు మున్నగువానియందు (యత్) ఏ స్థిరత్వరూప ధనము (స్థిరే) అవిచల సూర్యుడు, పర్వతములు మున్నగువానియందు మరియు (యత్) ఏ పరోపకారరూప ధనము (పర్శానే) వర్షించు మరియు తడుపునట్టి మేఘములలో (పరాభృతమ్) నిహితమై యుండునో (తత్) అట్టి (స్పార్హమ్) స్పృహించదగిన (వసు) ధనములను (ఆభర) మాకు ప్రాప్తింపజేయుము. ॥౪॥

భావార్థము :- దృఢత్వముగల గుణములతోనే లోహము, పాషాణములు, వజ్రములు మున్నగు పదార్థములు కీర్తివంతములైనవి. స్థిరత్వరూప గుణముల వల్లనే సూర్యుడు, పర్వతములు మున్నగునవి గర్వముచే శిరస్సు పైకెత్తి నిలిచినవి. తడుపుట మరియు వర్షించుటరూప గుణముల వల్లనే మేఘములను ఎల్లరును ప్రశంసించుచుందురు. అట్టి దృఢత్వ, స్థిరత్వ మరియు తడుపుట, వర్షించుట వంటి గుణములు మనము కూడ పొందుచుండవలెను. ॥౪॥

207. Grant us the wealth (spiritual and material) for which we long, O Lord, that which is possessed by the strong, firm and discreet persons. II4II

౨౦౮. ఋషిః - సుకక్షః। దేవతా - ఇన్ద్రః। ఛన్దః - గాయత్రీ। స్వరః - షడ్జః.

అథ వయం కీదృశం ఇన్ద్రం కస్మై ప్రయోజనాయ స్తువీ మహీత్యాహ.

౨౦౮. శ్రుతం వో వృత్రహన్తమం ప్ర శర్ధం చర్షణీనామ్।
ఆశిషే రాధసే మహే ॥౮॥

ప.విః- శ్రుతమ్ । వః । వృత్రహన్తమమ్ - వృత్ర - హన్తమమ్ । ప్ర । శర్ధమ్ । చర్షణీనామ్ । ఆశిషే - ఆ - శిషే । రాధసే । మహే॥౮॥

పదార్థః- హే సఖాయః! **శ్రుతమ్** సర్వత్ర ప్రఖ్యాతమ్ **వః** యుష్మాకమ్ **వృత్రహన్తమమ్** వృత్రాణాం పాపవిఘ్నావిద్యాదీనామ్ అతిశయేన హన్తారమ్, **చర్షణీనామ్** మనుష్యాణామ్. చర్షణయ ఇతి మనుష్యనామ. నిఘం. ౨।3. **ప్ర శర్ధమ్** ప్రకర్షేణ బలోత్సాహప్రదమ్, ఇన్ద్రం పరమాత్మానం రాజానమ్ ఆచార్యం వా. శర్ధతి ఉత్సాహయతీతి శర్ధస్తమ్. శర్ధతిః ఉత్సాహకర్మా. నిరు. ४।౧౯. **రాధసే** ఐశ్వర్యాయ కార్యసిద్ధ్యర్థం వా. రాధస్ ఇతి ధననామ. నిఘం. ౨।౧౦. సంసిద్ధ్యర్థకాద్ రాధ ధాతోర్నిష్పన్నత్వాత్ కార్యసిద్ధివాచకమపి. **మహే** మహత్త్వ పూజ్యత్వప్రాప్తయే చ. మహి వృద్ధౌ, మహ పూజాయాం వా ధాతోర్భావే క్విప్. అహమ్ **ఆశిషే** స్తౌమి. శిష అసర్వోపయోగే, శిష్లృ విశేషణ వా ధాతోర్లడర్థే లిటి ఉత్తమైకవచనే రూపమ్. అత్ర స్తుత్యర్థో జ్ఞేయః. ॥౮॥

భావార్థః-యే జనా జగదీశ్వరం నృపతిమాచార్యం వా తత్తద్ గుణకర్మవర్ణనపూర్వకం స్మరన్తి సేవన్తే చ తేऽవిద్యా పాపవిఘ్నవిపదాదిభ్యః పారం గత్వా సర్వశ్రేయోభాగినో జాయన్తే. ॥౮॥

౨౦౮. ఈ మంత్రములో 'మనమెట్టి' ఇంద్రుని, ఏ ప్రయోజనముకొరకు స్తుతించవలెనను విషయమున్నది.

పదార్థము :- ఓ మిత్రులారా! (శ్రుతమ్) సర్వత్ర ప్రఖ్యాతిచెందిన (వః) నీయొక్క (వృత్ర హన్తమమ్) పాపములు, విఘ్నములు, అజ్ఞానము మున్నగువానిని అధికముగ నష్టమొనర్చువాడు (చర్షణీనామ్) మనుష్యులకు (ప్ర శర్ధమ్) అత్యంత బలము మరియు ఉత్సాహములను ఇచ్చునట్టి పరమేశ్వరుడు, రాజు, లేక ఆచార్యుడు మున్నగువారిని (రాధసే) ఐశ్వర్యములకొరకు మరియు కార్యసిద్ధికొరకు (మహే) మహత్త్వము మరియు పూజ్యత్వముల ప్రాప్తికొరకు నేను (ఆశిషే) స్తుతియొనర్చెదను. ॥౮॥

భావార్థము :- ఏ మనుష్యులు జగదీశ్వరుడు రాజు మరియు ఆచార్యులను, వారి గుణ కర్మలను వర్ణన యొనర్చుచు స్మరణ మొనర్చుచుందురో, వారి సేవల నొనర్చుచుండెదరో వారు అవిద్య, అనగా అజ్ఞానము, పాపము, విఘ్నములు, విపత్తులు మున్నగువానిని నెట్టివేసి సకల కల్యాణములకు అధికారులగుదురు. ।౫॥

208. Him the Best Destroyer of sins and ignorance of mankind, Him the Mightiest, I pray for great munificence and fulfilment of noble desires. ll5ll

౨౦౯. ఋషిః - వామ దేవః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - గాయత్రీ। స్వరః - షడ్జః.

అథేన్ద్రం పరమాత్మానం ప్రార్థయతే.

౧ ౨ ౩ ౧౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౨౦౯. అరం త ఇన్ద్ర శ్రవసే గమేమ శూరత్వావతః ।

౧ ౨ ౩ ౧ ౨
అరం శక్ర పరేమణి ।౬॥

౧ ౨ర ౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౧ ౨ర ౩
ప. వి:- అరమ్ । తే । ఇన్ద్ర । శ్రవ సే । గమేమ । శూర । త్వావతః । అర మ్ । శక్ర ।
౧ ౨ర
పరే మణి ॥ ౬ ॥

పదార్థః- హే **శూర** విక్రమశాలిన్ **ఇన్ద్ర** ఐశ్వర్యవన్ పరమాత్మన్! వయమ్ **త్వావతః** త్వత్సదృశస్య **తే** తవ **శ్రవసే** యశసే, త్వదీయం యశః ప్రాప్తుం, త్వదీయం యశో గాతుం వేత్యర్థః. శ్రవః శ్రవణీయం యశః. నిరు. ౧౧ । ౯. **అరమ్** అలమ్ పర్యాప్తమ్, రలయోరభేదః. త్వామ్ **గమేమ** గచ్ఛేమ, ప్రాప్నుయామ. అత్ర గమ్లృధాతోర్లిజి 'బహులం ఛన్దసి. అ. ౨ । ౪ । ౭౩' ఇతి శపో లుకి గచ్ఛాదేశాభావః. హే **శక్ర** శక్తిశాలిన్ సర్వకర్మక్షమజగదీశ్వర! శక్లృ శక్తౌ ధాతోః 'స్ఫాయితఞ్చివఞ్చిశకి... ఉ. ౨ । ౧౩' ఇతి రక్ ప్రత్యయః. వయమ్ **పరేమణి** పరత్వే, 'అథ పరా యయా తదక్షరమధిగమ్యతే' ము... ఉప. ౨ । ౫ ఇతి లక్షణలక్షితాయాం పరావిద్యాయామిత్యర్థః. పరస్య భావః పరేమా తస్మిన్ పరేమణి. 'జనిమృఙ్భ్యామిమనిన్' ఉ. ౪ । ౧౫౦ ఇత్యత్ర పరశబ్దస్య పాఠాభావేఽపి బాహులకాద్ ఔణాదికః ఇమనిన్ ప్రత్యయః. నిత్వాదాద్యుదాత్తత్వమ్. **అరమ్** పర్యాప్తమ్, గమేమ పారంగతా భవేమ. ।౬॥

భావార్థః-అనుపమస్య పరమేశ్వరస్య కీర్తిం గాతుం పరమం స్వరూపం చ హస్తామలకవత్ సాక్షాత్కర్తుం సర్వైః ప్రవర్తితవ్యమ్, న కేవలమపరాఖ్యాయా విద్యాయాః ప్రాప్త్యా సన్తోష్టవ్యమ్, ప్రత్యుత పరావిద్యాప్యధిగన్తవ్యా. ॥౬॥

౨౦౯. ఈ మంత్రములో ఇంద్ర పరమేశ్వరుని గూర్చి ప్రార్థించబడినది.

పదార్థము :-(శూర) విక్రముడవు (ఇన్ద్ర) ఐశ్వర్యవంతుడవగు ఓ పరమేశ్వరా! మేము (త్వావతః) ఇతరులెవ్వరును నీవంటివారు లేకుండుటచే నీకు నీవే సాటియైయున్నావో, కావుననే (తే) నీయొక్క (శ్రవసే) యశస్సును పొందుటకు, లేక యశోగాన మొనర్చుటకొరకు (అరమ్) కావలసినంతరూపములో నిన్ను (గమేమ) చేరవలెను. (శక్ర) ఓ శక్తిశాలి, సకలకార్యములనొనర్చుటలో సమర్థుడవగు ఓ జగదీశ్వరా! మేము (పరేమణి) దేనివల్ల నీ సాక్షాత్కారమగునో అట్టి పరావిద్యయందు (అరమ్) పర్యాప్తరూపములో, (గమేమ) పారంగతుల మగుదుముగాక! ॥౬॥

భావార్థము :-అనుపమ పరమేశ్వరుని కీర్తిగానమొనర్చుటకు మరియు వారి స్వరూపమును హస్తామలకమువలె సాక్షాత్కారమొనర్చుకొనుటకు ఎల్లరును ప్రయత్నించుచుండవలెను. కేవలము 'అపరా' అను పేరుగల విద్యతోనే సంతుష్టులైయుండవలదు. కాని పరావిద్యనుకూడ అభ్యసించుట అత్యావసరము. ॥౬॥

209. O Lord! May we adorn Thy glory, the glory of one like Thee. May we be wrapt up in meditation of Thy Greatness O Almighty. May we fully realise Thee through deep meditation. II6II

౨౧౦. ఋషిః – విశ్వామిత్రః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – గాయత్రీ। స్వరః – షడ్జః.

అథేన్ద్ర నామ్నా పరమాత్మా విద్వానతిథిశ్చాహూయతే.

౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౨౧౦. ధానావన్తం కరమ్భిణమపూపవన్తముక్థినమ్।
౧ ౨ ౩ ౧ ౨
ఇన్ద్ర ప్రాతర్జుషస్వ నః ॥౭॥

౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౧ ౨ర ౩ ౨
ప.వి:- ధానావన్తమ్ । కరమ్భిణమ్ । అపూపవన్తమ్ । ఉక్థినమ్ । ఇన్ద్ర । ప్రాతః।
౩
జుషస్వ । నః ॥౭॥

పదార్థః-**ప్రథమః** విద్వత్పరః. హే **ఇన్ద్ర** విద్వన్! త్వమ్ **ప్రాతః** ప్రభాతకాలేఽస్మిన్ **నః** అస్మాకమ్ **ధానావన్తమ్** ధానాః భృష్టయవాః తద్వన్తమ్, **కరమ్భిణమ్** కరమ్భో ఘృతమిశ్రితాః సక్తవః తద్వన్తమ్, **అపూపవన్తమ్** అపూపః ఘృతమిశ్రో యవమయస్తణ్డులమయో వా పురోడాశః తద్వన్తమ్, **ఉక్థినమ్** స్తోత్రవన్తమ్ యజ్ఞమ్. ఉచ్యతే ఇతి ఉక్థః స్తోత్రమ్. తతో మత్వర్థే ఇనిః ప్రత్యయః. త్వమ్ **జుషస్వ** ప్రీతిపూర్వకం సేవస్వ. జుషీ ప్రీతిసేవనయోః, తుదాదిః.

అథ ద్వితీయోఽధ్యాత్మపరః. హే **ఇన్ద్ర** పరమాత్మన్! త్వమ్ **ప్రాతః** ప్రభాతవేలాయామ్ **నః** అస్మాకమ్ **ధానావన్తమ్** ధానాః ధారణాధ్యానసమాధయః తద్వన్తమ్, ఉపాసనాకాణ్డయుక్తమ్ ఇత్యర్థః. **కరమ్భిణమ్** కరమ్భః కర్మకాణ్డం తద్వన్తమ్. కరోతేర్బాహులకాద్ ఔణాదికోఽమ్భచ్ ప్రత్యయః. **అపూపవన్తమ్** అపూపో జ్ఞానకాణ్డం, తద్వన్తమ్. ఆప్నోతి వ్యాప్నోతి జిజ్ఞాసూన్ ఇత్యపూపో జ్ఞానమ్. **ఉక్థినమ్** సామగానయుక్తమ్ ఉపాసనాయజ్ఞమ్ **జుషస్వ** ప్రీతిపూర్వకం సేవస్వ. ॥౭॥

అత్ర శ్లేషాలఙ్కారః. ॥౭॥

భావార్థః-సర్వైర్మనుష్యైర్యవసక్త్వపూపాదీని సుగన్ధిమిష్టపుష్ట్య ఆరోగ్యకరాణి ద్రవ్యాణ్యగ్నౌ -హుత్వావాయుమణ్డలంస్వచ్ఛంవిధేయమ్. తథైవ జ్ఞానకర్మోపాసనా కాణ్డమాశ్రిత్య సామగానం కుర్వద్భిః పరమాత్మా పూజనీయః. ఏతేన చాభ్యుదయ నిఃశ్రేయసయోః సిద్ధిః సాధనీయా. ॥౭॥

౨౧౦. ఈ మంత్రములో ఇంద్రనామముచే పరమాత్మ మరియు విద్వాంసుడగు అతిథిని పిలుచుకొనబడుచున్నది.

పదార్థము :-మొదట విద్వాంసుడగు అతిథి పక్షములో :- (ఇన్ద్ర) ఓ విద్వాంసా! నీవు (ప్రాతః) ఈ ప్రభాతసమయములో (నః) మాయొక్క (ధానావన్తమ్) కాల్చినయవల పిసికిళ్లచేకూడిన (కరమ్భిణమ్) నేయికలిసిన సత్తువులచేకూడిన (అపూపవన్తమ్) నేయికలిసిన యవలు, లేక పూరీలతోగూడిన మరియు (ఉక్థినమ్) వేదమంత్రముల స్తోత్రములతో గూడిన యజ్ఞములో (జుషస్వ) ప్రీతిపూర్వకముగ పాల్గొనుడు.

రెండవది అధ్యాత్మపక్షములో :- (ఇన్ద్ర) ఓ పరమేశ్వరా! (ప్రాతః) ప్రాతఃకాల సమయములో (నః) మాయొక్క (ధానావన్తమ్) ధారణ, ధ్యాన, సమాధులతో గూడిన, అనగా, ఉపాసనకాండముతో గూడిన (కరమ్భిణమ్) కర్మకాండతో గూడిన (అపూపవన్తమ్) జ్ఞానకాండముతో గూడిన మరియు (ఉక్థినమ్) సామగానముతో గూడిన ఉపాసనాయజ్ఞమును (జుషస్వ) ప్రీతిపూర్వకముగ సేవించుచుండుము. ॥౭॥

ఈ మంత్రములో శ్లేషాలంకారముకలదు. ॥౭॥

భావార్థము :- మనుష్యులందరును యవలు, పిసికిళ్ళు, సత్తుపిండి, పూరీలు మున్నగు సుగంధిత, మధుర, పుష్టిప్రద మరియు ఆరోగ్యదాయక ద్రవ్యములను అగ్నియందు హోమమొనర్చి వాయుమండలమును స్వచ్ఛమొనర్చవలెను. ఇదేవిధముగ జ్ఞానకాండ, కర్మకాండ మరియు ఉపాసనాకాండముల ఆశ్రయమునుపొంది సామగానమొనర్చుచు పరమాత్మయొక్క పూజనొనర్చవలెను. ఇందువల్ల అభ్యుదయము మరియు మోక్షమును సాధించుకొనవలెను. ॥౭॥

210. O God! Kindly accept me-Thy devotee, engaged in meditation every morning, giving charity with hands and engaged in doing noble deeds, never turning away from my vows and sincerely praying to Thee. II7II

౨౧౧. ఋషిః – గోషూక్త్యశ్వసూక్తినౌ। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – గాయత్రీ। స్వరః – షడ్జః.

అథ పరమాత్మా, జీవాత్మా, భిషక్, రాజా చ కథం నముచిం ఘ్నన్తీత్యుచ్యతే.

౩ ౧ర ౨ర౩ ౧ ౨ ౩ ౧౨ ౩ ౧ ౨
౨౧౧. అపాం ఫేనేన నముచేః శిర ఇన్ద్రోదవర్తయః ।

౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨
విశ్వా యద జయ స్పృధః ॥౮॥

౩ ౨ ౧౨ర ౧౨ర ౩ ౧౨ర ౩ ౨ ౩
ప. వి: – అపామ్ । ఫేనేన । నముచేః – న – ముచేః । శిరః । ఇన్ద్ర । ఉత్ – అవర్తయః ।
౧౨ర ౧౨ర ౧ ౨ర
విశ్వాః । యత్ । అజయః । స్పృధః ॥౮॥

పదార్థః- ప్రథమో౾ధ్యాత్మపరః. హే **ఇన్ద్ర** పరమాత్మన్ జీవాత్మన్ వా! త్వమ్ **అపాం ఫేనేన** జలఫేనవత్ స్వచ్ఛేన సాత్త్వికచిత్తతరంగేణ **నముచేః** న ముఞ్చతి, కిన్తు సుదృఢం బధ్నాతీతి నముచిః పాప్మా తస్య. పాప్మా వై నముచిః. శ. ౧౨।౭।౩।౪. **శిరః** మూర్ధానమ్, మూర్ధవదున్నతం ప్రభావమ్ **ఉదవర్తయః** ఉచ్ఛినత్సి. ఉత్ పూర్వో వృతు వర్తనే ణిజన్తః, లడర్థే లఙ్. **యత్** యదా **విశ్వాః** సమస్తాః **స్పృధః** పాపాచరణస్య సహాయభూతాః కామక్రోధాది శత్రూణాం స్పర్ధమానాః సేనాః **అజయః** జయసి. జి జయే ధాతోః కాలసామాన్యే లఙ్.

అథ ద్వితీయః ఆయుర్వేదపరః. హే **ఇన్ద్ర** రోగవిదారక వైద్య ! త్వమ్ **అపాం ఫేనేన** సముద్రఫేన- రూపేణ భేషజేన **నముచేః** శరీరే దృఢమస్థితస్య రోగస్య **శిరః** హింసకం ప్రభావమ్.

శృణాతి హినస్తీతి శిరః, శ్మా హింసాయామ్ క్ర్యాదిః. **ఉదవర్తయః** ఉచ్ఛినత్సి, **యత్** యదా **విశ్వాః** సమస్తాః **స్పృధః** రోగసహచరాణాం వేదనావమనమూర్ఛాదీనాముత్పాతానాం స్పర్ధమానాః సేనాః **అజయః** జయసి.

అథ తృతీయో రాష్ట్రపరః. హే **ఇన్ద్ర** వీర రాజన్! త్వమ్ **అపాం** రాష్ట్రే వ్యాప్తానాం ప్రజానామ్, **ఫేనేన** కరరూపతయా ప్రాప్తేన చక్రవృద్ధ్యాదినా వర్ధితేన ధనేన. స్ఫాయీ వృద్ధౌ ధాతోః 'ఫేనమీనౌ ఉ. 3 । 3' ఇతి నక్ ప్రత్యయో ధాతోః ఫే ఆదేశశ్చ నిపాత్యతే. **నముచేః** రాష్ట్రం న ముఞ్చతః ప్రత్యుత వ్యాప్య స్థితస్య దుఃఖదారిద్ర్యదుర్భిక్షమహారోగాదేః **శిరః** మూర్ధానమ్, మూర్ధోపలక్షితమ్ ఉగ్రత్వమ్ **ఉదవర్తయః** ఉద్ వర్తయసి ఉచ్ఛినత్సి, **యత్** యదా **విశ్వాః** సమస్తాః **స్పృధః** హింసారక్తపాతలుణ్ఠనవఞ్చనతస్కరత్వాదీనాం వైరిణాం స్పర్ధమానాః సేనాః **అజయః** జయసి పరాభవసి.

అథ చతుర్థః సేనాధ్యక్షపరః. హే **ఇన్ద్ర** సూర్య ఇవ వర్తమాన శత్రువిదారక సేనేశ! త్వమ్ **అపాం ఫేనేన** జలానాం ఫేనవద్ విద్యమానేన ఉజ్జ్వలేన శస్త్రాస్త్రసమూహేన **నముచేః** ఆక్రమణం న ముఞ్చతః శత్రోః **శిరః** మూర్ధానమ్ **ఉదవర్తయః** కబన్ధాత్ పృథక్ కరోషి, **యత్** యదా **విశ్వాః** సర్వాః **స్పృధః** స్పర్ధమానాః రిపుసేనాః **అజయః** పరాజయసే. ।౮॥

అత్ర శ్లేషాలఙ్కారః. ఉపమానోపమేయభావశ్చ ధ్వన్యతే. ।౮॥

భావార్థః-యథా కశ్చిద్ వైద్యరాజః అపాం ఫేనేన భేషజేన రోగం హన్తి, యథా వా రాజా ప్రజాయాః సకాశాత్ కరరూపతయా ప్రాప్తేన వర్ధితేన చ ధనేన ప్రజాయా దుఃఖం దూరీ కరోతి, యథా వా సేనాధ్యక్షః శస్త్రాస్త్రజాలేన శత్రోః శిరః కర్తయతి, తథైవ పరమేశ్వరో జీవాత్మా వా మనుష్యస్య మనసః సాత్త్వికవృత్తిభిః పాప్మానముచ్ఛినత్తి. ।౮॥

అత్ర సాయణాచార్య ఇమమితిహాసం ప్రదర్శయతి-''పురాకిలేన్ద్రోఽసురాన్ జిత్వా నముచిమసురం గ్రహీతుం న శశాక. స చ యుధ్యమానస్తేనాసురేణ జగృహే. స చ గృహీతమి- న్ద్రమేవమువాచత్ 'త్వాం విసృజామి రాత్రావహ్ని చ శుష్కేణార్ద్రేణ చాయుధేన యది మాం మా హింసీరితి. స ఇన్ద్రస్తేన విసృష్టః సన్ అహోరాత్రయోః సన్ధౌ శుష్కార్ద్రవిలక్షణేన ఫేనేన తస్య శిరశ్చిచ్ఛేద. అయమర్థోఽస్యాం ప్రతిపాద్యతే' ఇతి వివరణకారేణాపి తాదృశ ఏవేతిహాసో వర్ణితః. వస్తుతస్తు కల్పితు కథానకమేతన్న సత్యమేవ ఘటితః కశ్చిదితిహాస ఇతి'' బోధ్యమ్. ।౮॥

౨౧౧. ఈ మంత్రములో పరమాత్మ, జీవాత్మ, వైద్యుడు, రాజు మరియు సేనాపతులు వెంట తగిలిన కీడులనెట్లు సంహరించెదరను విషయవర్ణనకలదు.

పదార్థము :-మొదట అధ్యాత్మపక్షములో :- (ఇన్ద్ర) ఓ పరమాత్మా! మరియు జీవాత్మలారా! మీరు (అపాం ఫేనేన) నీటినురుగువంటి స్వచ్ఛమగు సాత్విక చిత్తతరంగములచే (నముచేః) వదలకుండునట్టి, దృఢముగా తమ పాదములను దృఢపరచుకొనియున్న పాపముయొక్క (శిరః) శిరస్సును, అనగా పైకి లేచిన ప్రభావమును (ఉదవర్తయః) దూరమొనర్చెదవు. (యత్) అపుడు (విశ్వాః) సమస్త (స్పృధః) పాపరూప [నముచి] వెంటదగిలినవాని సహాయకములగు కామక్రోధములు మున్నగు శత్రువుల స్పర్ధలను గలిగించు సైన్యములను (అజయః) విధ్వంసమొనర్చెదరు.

రెండవది ఆయుర్వేద పక్షములో :- (ఇన్ద్ర) రోగములను తొలగించు ఓ వైద్యవరా! నీవు (అపాం ఫేనేన) సముద్ర ఫేనమువంటి ఔషధముచే (నముచేః) శరీరమును వదలకుండనున్న, దృఢముగ పట్టి విడువకున్న వ్యాధుల (శిరః) హానికారక ప్రభావములను (ఉదవర్తయః) తొలగించి వేయుదువు (యత్) ఎపుడు (విశ్వాః) సమస్త (స్పృధః) స్పర్ధలను గలిగించు, రోగసహచారులగు వేదనములు, వమనములు, మూర్ఛలు, ఉత్పాతములు మున్నగువానిని (అజయః) జయించెదవు.

మూడవది రాజ పక్షములో :- (ఇన్ద్ర) వీరుడవగు ఓ రాజా! నీవు (అపామ్) రాజ్యములో వ్యాపించిన ప్రజలయొక్క (ఫేనేన) కరరూప అనగా పన్నులవంటి వానిని పొందుట మరియు చక్రవడ్డీ మున్నగువానిచే వృద్ధియైన ధనముతో (నముచేః) రాష్ట్రమును వదలనట్టి, మీదు మిక్కిలి రాష్ట్రములో వ్యాపించియున్న స్థిరమైన దుఃఖములు, దారిద్ర్యములు మున్నగువాని (శిరః) శిరములను, వాని విస్తృతములను (ఉదవర్తయః) విచ్ఛిన్నమొనర్చివేయుదువు. (యత్) ఎపుడు (విశ్వాః) సమస్త (స్పృధః) హింసలు, రక్తపాతములు, దోపిడి, దొంగతనములు, టక్కరితనములు, చీకటి వ్యాపారములు మున్నగు స్పర్ధలను రేపునట్టి వైరులను (అజయః) నాశమొనర్తువు.

నాలుగవది సేనాపతి పక్షములో :- (ఇన్ద్ర) సూర్యుని ప్రకాశమువలె విద్యమానమై శత్రు విధ్వంసకుడవగు ఓ సేనాపతీ! నీవు (అపామ్ ఫేనేన) జలముల నురుగువంటి ఉజ్వలమగు శస్త్రాస్త్రముల సమూహముచే (నముచేః) వెంటబడి విడువనట్టి శత్రువుల (శిరః) శిరములను (ఉదవర్తయః) మొండెములనుండి వేరుచేయుదువు (యత్) ఎపుడు (విశ్వాః) సకల స్పర్ధలొనర్చు శత్రుసైన్యములను (అజయః) జయించెదవు. ।౮॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. ఉపమాన, ఉపమేయ భావములు ధ్వనించుచున్నవి. ।౮॥

భావార్థము :-సముద్రఫేన ఔషధముచే రోగములను తొలగించు వైద్యరాజువలె ప్రజలనుండి పన్నులను రాబట్టుకొని, అట్టి ధనములచే రాజు ప్రజలదుఃఖములను దూరమొనర్చుచుండునో మరియు సేనాధ్యక్షుడెటుల శస్త్రాస్త్రముల సమూహముచే శత్రువుల శిరములను ఖండించునో, అటులనే పరమేశ్వరుడు మరియు జీవాత్మలు మనుష్యులు సాత్త్వికవృత్తులచే పాపములను ఉన్మూలన మొనర్చివేయుదురు.

ఇచ్చట సాయణాచార్యుడొక కల్పిత ఇతిహాసమును ప్రదర్శించివేసినాడు. పూర్వమెపుడో ఇంద్రుడు అసురులను జయించియును 'నముచి' అను పేరుగల అసురుని పట్టుకొనుటలో అసమర్థుడైయుండెను. అందుకు విరుద్ధముగ 'నముచి'యే యుద్ధమొనర్చుచు ఇంద్రుని బంధించివేసినాడు. పట్టుబడిన ఇంద్రునితో నముచి 'నిన్ను ఒక శరతుపై వదలివేయగలను. అనగా నీవు నన్ను పగలుగాని, రాత్రులందుగాని మరియు ఎండిన ఆయుధముతోగాని, లేక తడిసిన అస్త్రములతోగాని చంపవలదని ఒక విధిని విధించినాడు. ఇంద్రుడు అట్టి శరతును అంగీకరించగా అప్పుడు ఆయనను నముచి వదలివేసినాడు. వాని బంధనమునుండి విడివడిన ఇంద్రుడు దివారాత్రముల సంధికాలము అనగా సంధికాలమున సముద్రఫేనము, అనగా నురుగుచే వాని శిరమును నరికివేసినాడు. [ఏలన దివారాత్రముల సంధి, దినముగాని, రాత్రిగాని యనబడదు. సముద్ర ఫేనము (నురుగు) ఎండినదిగ గాని, పచ్చిదిగాని ఐ యుండదు.] ఇట్టి కపోల కల్పిత ఇతిహాసమును చూపుచు సాయణుడు ' ఈ విషయమే ఈ ఋచయందు ప్రతిపాదించబడినదని' వ్రాసినాడు. వివరణకారుడగు మాధవుడుకూడ ఇట్టి ఇతిహాసమునే వర్ణించివేసినాడు. వాస్తవముగనైతే ఇది కల్పితకథయైయున్నది. నిజమునకు కల్పన ఒక చరిత్రకాజాలదు.।౮॥

211. O soul ! When thou overcomes all internal foes (lust, anger, greed etc.) then thou can tear off the head of sin with the growth of knowledge and pure actions. II8II

౨౧౨. ఋషిః – వామదేవః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – గాయత్రీ। స్వరః – షడ్జః.

అథేన్ద్రః సోమాన్ ప్రత్యాహూయతే.

3 1 2 3 1 2 3 2 3 2 3 1 2
౨౧౨. ఇమేత ఇన్ద్ర సోమాః సుతాసో యేచ సోత్వాః ।

1 2
తేషాం మత్స్వ ప్రభూవసో ।౯॥

3 2 3 1 2ర 3 1 2 3 1 2ర 1 2ర 3
ప. వి:– ఇమే । తే । ఇన్ద్ర । సోమాః । సుతాసః । యే । చ । సోత్వాః । తేషామ్। మత్స్వ ।

ప్రభూ వసో – ప్రభూ – వసో ।౯॥

పదార్థము :-(యః) ఏ (అభిశ్రిషః) అతికించు పదార్థములు జిగురు, సరచ్చు, ప్లాస్టర్ మున్నగువాని (ఋతే చిత్) అవసరములేకుండనే (జత్రుభ్యః) మెడ ఎముకలపైనుండి (ఆతృదః) నరకబడినందున (పురా) మొదటనే (సన్ధిమ్) అతకదగిన అవయవములను (సంఘాత) అతికి వేయబడును. అనగా శస్త్రములు మున్నగు వానిచే కంఠముయొక్క ఒకభాగము తెగిపోయినను కూడ రెండవ భాగమును ప్రాకృతిక రూపములో నింపివేసి మరల ఆరోగ్యవంతమొనర్చబడును. దానివల్ల శిరము తెగినను పడిపోజాలదు. అది (పురూవసుః) అనేక శరీరావయవములను యథాస్థానమున వసింపజేయునట్టి (మఘవా) చికిత్స విజ్ఞానరూప ధనముల నిధియగు పరమేశ్వరుడు, జీవాత్మ, ప్రాణము మరియు శల్యచికిత్సకుడు (విహ్రుతమ్) వంకరయైన అంగములనుకూడ (పునః) మరల ఆ (నిష్కర్తా) చక్కపరచగలడు.॥2॥

ఈ మంత్రములో అతికించునట్టి ద్రవ్యరూపకారణములేకుండనే అతుకుటవంటి, అతుకునట్టి కార్యముయొక్క ఉత్పత్తియొక్క వర్ణన యుండుటచే విభావనా అలంకారము గలదు. ౹౨॥

భావార్థము :- అయ్యారే! పరమేశ్వరుని ఈ శరీరరచన ఎంత అద్భుతముగనున్నది! ఒక వేళ ఆయన అతుకునట్టి పదార్థములు మున్నగునవి లేకుండనే అతికించి శిరమును మొండెముతో దృఢత్వపూర్వకముగ అతికించకుండినచో ఎప్పుడో, ఎచ్చటనో తల మొండెము నుండి వేరై పడిపోవుచుండెడిది. ఇదియును పరమేశ్వరుని కర్తృత్వమేకదా! శరీరమందలి ఏ యంగమైనను ఒకవేళ దెబ్బతినినను, వంకరయైపోయినను జీవాత్మ మరియు ప్రాణముయొక్క సహాయముచే మరియు శరీరముయొక్క స్వాభావిక క్రియచే మరల గాయము మాడిపోవును. మరియు వంగిపోయిన అంగము మరల చక్కగానైపోవును. నేర్పరి యగు శల్యచికిత్సకుడుకూడ ఈ కార్యమునందు పరమేశ్వరుని అనుకరించును. యుద్ధములలో ఒకవేళ శత్రువుల శస్త్రప్రహారముచే ఏ యోధుని మెడయొక్క ఒకభాగము తెగిపోయినచో చికిత్సకుడు తెగిన భాగమును కుట్టివేసి మరియు దానిపై ఔషధలేపనముచేసి మరల ఆరోగ్యవంతముగ నొనర్చివేయును. దుర్ఘటన మున్నగు వానిచే ఒకవేళ ఏ యోధుని ఏ యంగమైనను వికృతము, లేక వంకరగయైపోయినచో దానినికూడ ఆతడు ఉచితచికిత్సచే చక్కబరచగలడు. ౹౨॥

సూచన :- ఈ మంత్రము గర్భావస్థ రచన మరియు సృష్ట్యారంభ కాలపు శరీర రచన రెండింటికిని సరిపోవును.

244. He without ligature, before making incision in the neck, closes up the wound again, the Lord who health the dissevered parts. [One should always meditate upon the Glory of God and be devoted to Him]. II2II

౨౪౫. ఋషిః – మేధాతిథిర్మేధ్యాతిథిశ్చ। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అథ హరయః ఇన్ద్రమావహన్త్విత్యుచ్యతే.

౧ ౨ ౩౨ ౩౨ ౩౨ ౩ ౧ ౨ర ౩౧ ౨
౨౪౫. ఆ త్వా సహస్రమాశతం యుక్తా రథే హిరణ్యయే।
౩ ౨ ౩ ౧౨ ౩౨౩ ౧ ౨ ౩ ౧ ౨
బ్రహ్మయుజో హరయ ఇన్ద్ర కేశినో వహన్తు సోమపీతయే ॥౩॥

౨ ౩ ౧ ౨ ౩౨ ౩ ౨ ౧౨ర ౩ ౧ ౨ ౩ ౧
ప. వి:- ఆ । త్వా । సహస్రమ్ – ఆ । శతమ్ । యుక్తాః । రథే । హిరణ్యయే। బ్రహ్మయు
౨ ౩ ౧ ౨ర ౧ ౨ర ౩ ౧౨ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర
జః – బ్రహ్మ – యుజః । హరయః । ఇన్ద్ర । కేశినః । వహన్తు । సోమపీతయే – సోమ –
౩
పీతయే ॥౩॥

పదార్థః- ప్రథమో౽ధ్యాత్మపరః. హే **ఇన్ద్ర** పరమాత్మన్! **హిరణ్యయే** హిరణ్మయే హిరణ్యవజ్జ్యోతిర్మయే. జ్యోతిర్హిరణ్యమ్. శ. ౪ । 3 । ౪ । ౨౧. 'ఋత్వ్యవాస్త్వ్యవాస్త్వమాధ్వీ హిరణ్యయానిచ్ఛన్దసి' అ. ౬ । ౪ । ౧౭౫ ఇతి నిపాతనాద్ హిరణ్యశబ్దాద్ విహితస్య మయటో మశబ్దస్య లోపః. **రథే** శరీరరూపే స్యన్దనే **యుక్తాః** నియుక్తాః **బ్రహ్మయుజః** బ్రహ్మణా సహ యోజయన్తీతి తాదృశాః పరమేశ్వర సాక్షాత్కార సాధనభూతాః **కేశినః** ప్రకాశవన్తః ప్రకాశకాశ్చ. కేశీ, కేశా రశ్మయః తైస్తద్వాన్ భవతి, కాశనాద్ వా ప్రకాశనాద్ వా. నిరు. ౧౨ । ౨. **సహస్రమ్** సహస్రసఙ్ఖ్యాకాః **హరయః** ఆహరణశీలాః సాత్త్వికచిత్తవృత్తిరూపాః యద్వా ప్రాణరూపా అశ్వాః. ప్రాణానాం సహస్రత్వం. తావత్ 'సహస్రం ప్రాణా మయ్యా యతన్తామ్' అథ... ౧౭ । ౧ । 30 ఇతి శ్రుతేః. **సోమపీతయే** ఉపాసనాయజ్ఞాయ. సోమస్య శ్రద్ధారసస్య పీతిః పానం యస్మిన్ స సోమపీతిః ఉపాసనాయజ్ఞః తస్మై. బహువ్రీహౌ పూర్వపదప్రకృతి స్వరః. **త్వా** త్వామ్ **ఆవహన్తు** హృదయసదనే ఆనయన్తు ప్రకటీకుర్వన్తు. **శతమ్** శతసఙ్ఖ్యాకాః హరయః సాత్త్విక చిత్తవృత్తిరూపాః ప్రాణరూపా వా అశ్వాః త్వామ్ **ఆ** ఆవహన్తు ఆనయన్తు ప్రకటీకుర్వన్తు. పూర్వం సహస్రమిత్యుక్త్వా పశ్చాత్ శతమ్ ఇతి వచనేన బ్రహ్మప్రాప్త్యర్థం శనైః శనైః సాత్త్వికీనాం చిత్తవృత్తీనామపి నిరోధః సూచితో భవతి. ఏవమేవ పూర్వం శ్వాసోచ్ఛ్వాసా అధికా భవన్తి, క్రమేణ చాభ్యాసాత్ తత్సఙ్ఖ్యా న్యూనా భవతి. ॥3॥

అథ ద్వితీయో రాష్ట్రపరః. హే **ఇన్ద్ర** రాజన్! **హిరణ్యయే** జ్యోతిర్మయే **రథే** రాష్ట్రరూపే రథే **యుక్తాః** నియుక్తాః **బ్రహ్మయుజః** బ్రహ్మభిర్వేదవిద్భిః నిర్వాచనాధికారిభిః ప్రేరితాః **కేశినః** ప్రకాశవన్తో జ్ఞానినః **సహస్రమ్** సహస్రసఙ్ఖ్యాకాః **హరయః** మతదానాధికారిణో మనుష్యాః. హరయ ఇతి మనుష్యనామసు పఠితమ్. నిఘం. ౨ । 3. **సోమపీతయే** సోమస్య సోమోపలక్షితాయాః సుఖశాన్తేః పీతిః రక్షణం యస్మిన్ తస్మై రాష్ట్రసంచాలనయజ్ఞాయ (**త్వా**), త్వాం రాజానమ్ **ఆవహన్తు** నిర్వాచ్య రాజపదే ఆనయన్తు, **శతమ్** శతసంఖ్యాకాః హరయః నిర్వాచకా మనుష్యాః త్వాం రాజపదే **ఆ** ఆవహన్తు నిర్వాచ్య ఆనయన్తు. పూర్వం సహస్రైరధికైర్వా ప్రజాజనైర్మతదానేన కేచన విధాయకా నిర్వాచ్యన్తే, తదుత్తరం తైర్విధాయకైః రాజా నిర్వాచ్యతే ఇతి సహస్ర - శత - శబ్దాభ్యాం సూచ్యతే. ॥3॥

అత్ర శ్లేషాలఙ్కారః. ॥3॥

భావార్థః- యథా యోగిభిః ప్రకాశపూర్ణైః సాత్త్విక చిత్తభావైః పరమాత్మా ప్రాప్యతే, తథా వివేకశీలైః ప్రజాజనైర్మతదానేన సుయోగ్యో రాజా ప్రాప్తవ్యః. ॥3॥

౨౪౫. ఈ మంత్రములో హరుల ద్వారా ఇంద్రుని వహించు విషయము గలదు.

పదార్థము :- మొదట ఆధ్యాత్మపక్షములో:- ఓ (ఇంద్ర) పరమేశ్వరా! (హిరణ్యయే) సువర్ణమువంటి జ్యోతిర్మయ (రథే) శరీరరూప రథములో (యుక్తాః) నియుక్తమైన (బ్రహ్మయుజః) బ్రహ్మతో సంయోగమగునట్టి, అనగా బ్రహ్మసాక్షాత్కార సాధనరూప (కేశినః)

ప్రకాశమయము మరియు ప్రకాశించు (సహస్రమ్) వేలకొలది సంఖ్యలుగల (హరయః) సమీపించుగుణముగల, సాత్విక చిత్తవృత్తిరూప అశ్వము, లేక ప్రాణరూప అశ్వము (సోమపీతయే) శ్రద్ధారూప సోమరసమును దేనితో త్రాగబడునో, అట్టి ఉపాసనాయజ్ఞముకొరకు (త్వా) నిన్ను (ఆవహన్తు) హృదయమునకు తేవలెను. ప్రకటించవలెను. (శతమ్) నూరు సంఖ్యగల సాత్విక చిత్తవృత్తిరూప అశ్వములను ఆ హృదయములోనికి తేవలెను. ప్రకటించవలెను.

మొదట వేయిని చెప్పి తరువాత నూరును చెప్పుట ఈ విషయమును జ్ఞాపకము చేయుచున్నది. అనగా బ్రహ్మసాక్షాత్కారముకొరకు క్రమక్రమముగ సాత్విక చిత్తవృత్తులను కూడ నిరోధించవలసియుండును. ఇదేవిధముగా ప్రాణాయామమునందు మొదట శ్వాసల ఉచ్ఛ్వాస నిశ్వాసల సంఖ్య అధికముగ నుండును. క్రమముగ అభ్యాసమొనర్చు, సాధన మొనర్చుచుండగా వానిసంఖ్య తగ్గిపోవును.

రెండవది రాష్ట్రపక్షములో :- ఓ (ఇంద్ర) వీరుడవగు మానవా! (హిరణ్యయే) జ్యోతిర్మయ (రథే) రాష్ట్రరూప రథములో (యుక్తాః) నియుక్తుడవు (బ్రహ్మయుజః) వేదజ్ఞులగు ఎన్నికల అధికారులచే ప్రేరితుడవు (కోశినః) జ్ఞాన ప్రకాశముతో గూడినవాడవు (సహస్రమ్) వేలకొలది (హరయః) ఎన్నికల అధికారులగు మనుష్యుల (సోమపీతయే) సుఖశాంతుల రక్షణయుండునట్టి రాష్ట్రయజ్ఞముయొక్క సంచాలనముకొరకు (త్వా) నిన్ను (ఆవహన్తు) ఎన్నుకొని రాజపదవిపై కొనితెచ్చితిమి. (శతమ్ హరయః) వందలమంది వ్యక్తులు విధాన సభవారు నిన్ను ఎన్నుకొని(ఆ) రాజపీఠముపై ప్రతిష్ఠపరచెదరుగాక!

మొదట వేయి, లేక అధికమగు ప్రజలు మతదానము (ఓటు) నిచ్చికొందురు విధాయకులను ఎన్నుకొందురు. మరల ఆ తక్కువ సంఖ్యలోగల విధాయకులు రాజును ఎన్నుకొందురు. ఈ విషయమునే క్రమముగ వేయి మరియు నూరు అను శబ్దములతో సూచితమగుచున్నది. ॥3॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. ॥3॥

భావార్థము :- యోగిజనులెటుల ప్రకాశపూర్ణ సాత్త్వికవృత్తి భావనలచే పరమాత్మను పొందుచుండెదరో, అటులనే వివేకశీలురగు ప్రజలు తమ అభిప్రాయముల (ఓటు)ద్వార సంపూర్ణయోగ్యుడగు రాజును ఎన్నుకొనవలెను. ॥3॥

245. Let a thousand and a hundred (innumerable) wise devotees endowed with the Vedic knowledge,' glorious like the rays of the sun and full of light, possessing bodies full of splendour and vigour, meditate on Thee and preach about Thy Self to others in order to drink deep of the spiritual juice (of devotion combined with knowledge). II3II

౨౪౬. ఋషిః – విశ్వామిత్రః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అథేన్ద్రో నిర్బాధమస్మాకం సమీపే సమాగచ్ఛత్విత్యాహ.

౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨
౨౪౬. ఆ మన్ద్రై రిన్ద్ర హరిభిర్యాహి మయూర రోమభిః।

౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ఉ
మా త్వా కే చిన్ని యేమురిన్న

౩ ౨ఉ ౩ ౧ ౨ ౩ ౧ ౨
పాశినోఽతి ధన్వేవ తాꣳ ఇహి ॥౪॥

౨ ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
ప.వి: – ఆ। మన్ద్రైః। ఇన్ద్ర। హరిభిః। యాహి। మయూరరోమభిః – మయూర-

౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩
రోమభిః। మా। త్వా। కే। చిత్। ని। యేముః। ఇత్। న। పాశినః। అతి। ధన్వ – ఇవ।

౨ ౩
తాన్। ఇహి ॥౪॥

పదార్థః- ప్రథమోఽధ్యాత్మపరః. హే **ఇన్ద్ర** పరమైశ్వర్యవన్ పరమాత్మన్! త్వమ్ **మన్ద్రైః** ఆనన్దదాయకైః. మదిస్తుతిమోదమదస్వప్నకాన్తి గతిషు ఇతి ధాతోః 'స్ఫాయితఞ్చి...' ఉ. ౨।౧౩ ఇతి రక్ ప్రత్యయః. **మయూరరోమభిః** మయూరాణాం బర్హిణాం బర్హాణీవ రోమాణి యేషాం తైః మయూర బర్హవ న్మృదుభిరిత్యర్థః **హరిభిః** ప్రాణైః. ప్రాణో వై హరిః స హి హరతి. కౌ. బ్రా. ౧౭।౧. **ఆ యాహి** అస్మద్ధృదయసదనమ్ ఆగచ్ఛ. **త్వా** ఆగచ్ఛన్తం త్వామ్ **కేచిత్** కేఽపి యోగమార్గబాధకా వ్యాధిస్త్యానసంశయప్రమాదాలస్యావిరతి భ్రాన్తిదర్శనాలబ్ధభూమికత్వానవస్థితత్వరూపా అన్తరాయాః **మా నియేముః** న నియచ్ఛన్తు, నివారయితుం న శక్నుయుః. ని పూర్వాద్ యమ ఉపరమే ధాతోర్లోడర్థే లిట్. **న** యథా **పాశినః** పాశపాణయో వ్యాధాః **ఇత్** గతిమత్, భూమౌ గచ్ఛత్ గగనే ఉడ్డయమానం వా పశుపక్ష్యాదికం నియచ్ఛన్తి. ఏతి గచ్ఛతీతి ఇత్. ఇణ్ గతౌ ధాతోః క్విపి నపుంసి ద్వితీయైకవచనే రూపమ్. త్వమ్ **తాన్** ప్రతిబన్ధకాన్ **ధన్వ ఇవ** అన్తరిక్షమివ. ధన్వ ఇత్యన్తరిక్షనామ. నిఘం...౧।౩. ధన్వ అన్తరిక్షం, ధన్వన్త్యస్మాదాపః. నిరు. ౫।౫. **అతి ఇహి** అతిక్రమ్య ఆగచ్ఛ. యథా విమానైరన్తరిక్షమతిక్రమ్య కశ్చిదాగచ్ఛతి తథైవ తాన్ బాధకానతిక్రమ్య త్వమస్మద్ధృదయమాగచ్ఛేతి భావః. యద్వా **ధన్వ ఇవ** ధనురివ, లక్షణయా ధనుర్ధర ఇవ, **తాన్** బాధకాన్ అతిక్రమ్య ఆగచ్ఛ.

అథ ద్వితీయో రాజపరః. హే **ఇన్ద్ర** శత్రువిదారక వీర రాజన్! త్వమ్ **మన్ద్రైః** స్తుత్యైః మన్ద్ర స్వరైర్వా **మయూరరోమభిః** మయూరరోమవత్ మృదూని రోమాణి కేసరాః యేషాం తైః **హరిభిః** ప్రశస్తైః అశ్వైః రథే నియుక్తైః **ఆ యాహి** సంకటకాలే ప్రజారక్షణార్థమ్ ఆగచ్ఛ. న యథా **ఇత్** గచ్ఛత్ ఉడ్డయమానం వా పశుపక్ష్యాదికమ్ **పాశినః** పాశహస్తా వ్యాధా నియచ్ఛన్తి తథా **త్వా** త్వామ్ **కేచిత్** కేఽపి శత్రవః **మా నియేముః** న నివారయితుం శక్నుయుః. **ధన్వ ఇవ** ధనురివ త్వమ్ **తాన్** శత్రూన్ **అతి ఇహి** అతిక్రమస్వ ॥౮॥

అత్రోపమాలఙ్కారః శ్లేషశ్చ. రేఫస్య మకారవకారయోశ్చా సకృదావృత్తౌ వృత్త్యనుప్రాసః. 'న్ద్రై, న్ద్ర,' 'న్వి, న్వ' ఇతి ఛేకానుప్రాసః. ॥౮॥

భావార్థః- ప్రాణానాం స్వరూపం మయూరరోమవన్మృదువర్తతే. అత ఏవ ప్రాణవిద్యా మధువిద్యేతి నామ్నా ప్రసిద్ధా. ప్రాణాయామద్వారా వయం పరమాత్మానం స్వహృదయాభ్యన్తరే ప్రకటయితుం శక్నుమః. ప్రకటీకృతః సోఽస్మాకం యోగసాధనాయాం సమాగచ్ఛతో విఘ్నాన్ నిరస్యతి. తథైవ ప్రజాజనైరాహూతో రాజా సర్వాన్ శత్రూన్ పరాజిత్య రాష్ట్రమున్నయతి. ॥౮॥

౨౮౬. ఈ మంత్రములో ఇంద్రపాలకుడు ఎట్టి బాధలేకుండ మా వద్దకి రావలెనను విషయము కలదు.

పదార్థము :- మొదట అధ్యాత్మ పక్షములో :- (ఇన్ద్ర) పరమైశ్వర్యశాలివగు ఓ పరమాత్మా! నీవు (మన్ద్రైః) ఆనందదాయక (మయూరరోమభిః) నెమలిపింఛమువంటి మృదువగు (హరిభిః) ప్రాణములద్వార (ఆయాహి) విచ్చేయుము. అనగా మా హృదయములందు ప్రకాశింపుము (త్వా) ప్రకాశించుచున్న నిన్ను (కేచిత్) యోగమార్గమునందు బాధకమగు ఏదేని వ్యాధి, బాధ, సంశయము, ప్రమాదము, సోమరితనము, పిరికితనము, భ్రాంతి, నిరాశ, అస్థిరత్వము మున్నగు విఘ్నములు (మా నియేముః) ఆటంకములు కలిగించవలదు. (న) ఎటులన (పాశినః) వలను చేతబట్టుకొని కిరాతకుడు (ఇత్) భ్రమణమొనర్చుచుండు, అనగా భూమిపైనడచుచు లేక ఆకాశములో ఎగురుచుండు పశు, పక్ష్యాదులను వల ద్వార నిలుపుకొనునో (తాన్) అట్టి ప్రతిబంధకులను (ధన్వ ఇవ) అంతరిక్షమును (అతి ఇహి) దాటివెళ్లి ప్రకటమగుము. అనగా విమానములందే ఎటుల అంతరిక్షమును దాటి వెళ్లుదురో అలాగే అట్టి బాధల నధిగమించి తాము మా హృదయములలో ప్రకటమగుము. లేక (ధన్వ ఇవ) ధనుర్ధారివలె నీవు ఆ బాధక శత్రువులను పరాజయమొనర్చి ప్రత్యక్షమగుము.

రెండవది రాజపక్షములో :- (ఇన్ద్ర) శత్రువిదారకుడవు, వీరుడవునగు ఓ రాజా! నీవు (మన్ద్రైః) స్తుతింపదగిన, లేక గంభీరస్వరముగల (మయూరరోమభిః) నెమళ్లఈకలవంటి మృదువగు కేసరములుగల (హరిభిః) రథమునకు కట్టబడిన ఉత్కృష్టజాతి అశ్వముల ద్వార (ఆయాహి)

సంకటకాలములందు ప్రజల రక్షణకొరకు రమ్ము. (న) ఎటుల (ఇత్) భూమిపై నడుచు, లేక ఆకాశములో ఎగురుచుండు పశుపక్ష్యాదులను (పాశినః) పాశధారియగు కిరాతకుడు బంధించుకొనునో, అటులనే (త్వా) నిన్ను (కేచిత్) ఎవరైనను శత్రువులు (మా నియేముః) బంధించకుండవలెను. (ధన్వ ఇవ) ధనుస్సువలె నీవు (తాన్) అట్టి శత్రువులను (అతి ఇహి) అతిక్రాంతము, అనగా పరాస్తుల నొనర్చుము. ॥౪॥

ఈ మంత్రములో శ్లేష మరియు ఉపమాలంకారములుగలవు. రేఫము, మకారము మరియు నకారములు అనేకసార్లు ఆవృత్తులందు వృత్త్యానుప్రాసము కలదు. 'న్త్రై, న్ద్ర, న్ని, న్న'లయందు ఛేకానుప్రాసము గలదు. ॥౪॥

భావార్థము :- ప్రాణముల స్వరూపము నెమలియొక్క రోమములవలె మృదువుగనుండును. ఇందులకే ప్రాణవిద్య మధువిద్య అనుపేరుతో ప్రసిద్ధమైనది. ప్రాణాయామముద్వార మనము పరమాత్మను మన హృదయములో ప్రకటమొనర్చుకొనగలుగుదుము. ప్రకటమొనర్చుకొనబడిన అట్టి మన యోగ సాధనయందు వచ్చుచుండు విఘ్నములను దూరమొనర్చుచుండును. ఇదేవిధముగ ప్రజలచే ఆహ్వానించుకొనబడిన రాజు శత్రువులందరను పరాజితులనొనర్చి రాష్ట్రమును ఉన్నతపరచును. ॥౪॥

246. Like the cooing of peacocks, may the joyous prayers manifest Thy beautiful powers in our hearts. None can entrap Thee as Thou cuttest their networks like armed persons. II4II

౨౪౭. ఋషిః - గోతమః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

అథ పరమాత్మా రాజా చ ప్రార్థ్యతే.

౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨
౨౪౭. త్వమఙ్గ ప్రశంసిషో దేవః శవిష్ఠ మర్త్యమ్ ।

౨ఉ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
న త్వదన్యో మఘవన్నస్తి మర్డితేన్ద్ర బ్రవీమి తే వచః ॥౫॥

౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩
ప. వి:- త్వమ్ । అఙ్గ । ప్ర । శంసిషః । దేవః । శవిష్ఠ । మర్త్యమ్ । న । త్వత్- అన్యః- అన్-

౨ ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨ర
యః । మఘవన్ । అస్తి । మర్డితా। ఇన్ద్ర । బ్రవీమి । తే । వచః ॥౫॥

పదార్థః- అంగ హే **శవిష్ఠ** బలవత్తమ పరమాత్మన్ రాజన్ వా! శవస్ ఇతి బలనామ. నిఘం ...౨ ।౯. తతో భూమ్న్యర్థే మతుప్. తత ఇష్ఠన్. 'విన్మతో ర్లుక్. అ. ౫ ।3 ।౬౫' ఇతి మతుపో లుక్. **దేవః** దివ్యగుణయుక్తః **త్వమ్ మర్త్యమ్ ప్రశంసిషః** ప్రశంసాభాజనం కురు, ప్రశంసాం కుర్వన్నుత్సాహయ వా. ప్ర పూర్వాత్ శంసు స్తుతౌ ధాతోర్లేటి 'సిబ్బహులం లేటి అ. 3 ।౧ ।3౪' ఇతి సిబాగమః. హే **మఘవన్** ఐశ్వర్యశాలిన్! **త్వత్ అన్యః** త్వద్భిన్నః కోఽపి **మర్డితా** మమ సుఖయితా **న అస్తి** నో విద్యతే. హే **ఇన్ద్ర** విఘ్నవిదారక సిద్ధిదాయక పరమేశ్వర రాజన్ వా! **అహమ్ తే** తుభ్యమ్ **వచః** స్తుతివచనం బ్రవీమి వచ్మి.।౫॥

అత్ర అర్థ శ్లేషాలఙ్కారః. ।౫॥

భావార్థః-హే బలినాం బలిష్ఠ సకలదివ్య గుణాపారావార సకల సమ్పత్తిశాలిన్ న్యాయ-విద్యావివేకదయాద్యైశ్వర్యనిధే పరమాత్మన్ రాజన్ వా! కదా చిదధర్మాచరణే సంలగ్నా వయం జగతి నిన్దితా భవామః. త్వం కృపయాఽస్మాన్ ధర్మే నియుజ్య శుభకర్మసు సముత్సాహ్య చ ప్రశంసాభాజః కురు. ।౫॥

౨౪౭. ఈ మంత్రములో ఇంద్రనామముతో పరమాత్మ మరియు రాజుమహిమయొక్క వర్ణనగలదు.

పదార్థము :- (ఇన్ద్ర) ఓ పరమేశ్వరా! మరియు రాజా! (త్వమ్) మీరు (యశాః) యశోవంతులై (అసి) ఉన్నారు. (ఋజీషీ) సరళమగు ధర్మమార్గముపై నడచుటను కోరుచున్నారు. లేక సరళ గుణకర్మ స్వభావములు గలవారు మరియు (శవసః పతిః) బలవంతులును ఐయున్నారు (త్వమ్) మీరు (ఏకః ఇత్) ఒంటరిగనే (పురు) అనేకులగు (అప్రతీని) ప్రతిద్వంద్వ (వృత్రాణి) ఆంతరిక మరియు బాహ్య పాపశత్రువులను (హంసి) దండింతురు. లేక నష్టపరచెదరు. (త్వమ్) మీరు (అనుత్తః) ఎవ్వరితోను బలాత్కారముగ, ప్రేరేపించకుండనే (చర్షణీ ధృతిః) మనుష్యులను ధారణమొనర్చుదురు. ॥౫॥

ఈ మంత్రములో అర్థశ్లేషాలంకారము గలదు. ।౫॥

భావార్థము :- ఎటుల పరమేశ్వరుడు యశస్వి, ఋజుమార్గగామి, బలశాలి, పాపములు మున్నగువాని నాశకుడు, శుభకార్యములందు స్వయముగ ప్రవృత్తుడగువాడు మరియు మనుష్యుల ధారణకర్తయైయున్నాడో, అటులనే రాజు మరియు ప్రజలు కూడ ఉండవలయును. ॥౫॥

247. O dear friend, praise the Lord thus. O Almighty! Thou art giver of peace and bliss. There is no comforter to a mortal man but Thee. O Lord! I speak my words to Thee. I glorify Thee sincerely. II5II

౨౪౮. ఋషిః – నృమేధ పురుమేధౌ। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అథేన్ద్రస్య నామ్నా పరమాత్మనో నృపస్య చ మహిమానం వర్ణయతి.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨
౨౪౮. త్వమిన్ద్ర యశా అస్యృజీషీ శవసస్పతిః।

౨ ౩ ౧ ౨ ౩ ౨ఉ ౩
త్వం వృత్రాణి హంస్యప్రతీన్యేక

౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
ఇత్పుర్వనుత్తశ్చర్షణీధృతిః ॥౬॥

౨ ౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨
ప. వి: –త్వమ్। ఇన్ద్ర। యశాః। అసి। ఋజీషీ। శవసః – పతిః। త్వమ్। వృత్రాణి।
౩ ౧ ౨ ౩ ౧ ౨ ౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౩
హంసి। అప్రతీని – అ –ప్రతీని। ఏకః– ఇత్। పురు। అనుత్తః – అ –నుత్తః।
౧ ౨ ౩ ౧ ౨ర
చర్షణీధృతిః– చర్షణి –ధృతిః ॥౬॥

పదార్థః- హే **ఇన్ద్ర** పరమేశ్వర రాజన్ వా! త్వమ్ **యశాః** యశస్వీ **అసి** వర్తసే. **ఋజీషీ** ఋజు సరళం ధర్మమార్గమిచ్ఛతీతి ఋజీషీ సరళగుణకర్మస్వభావో వా **శవసః పతిః** బలస్య స్వామీ చ అసి. **త్వమ్ ఏకః ఇత్** ఏకాకీ ఏవ **పురు** పూరూణి బహూని. పురు ఇతి బహునామ. నిఘం...౩।౧. 'శేశ్ఛన్దసి బహులమ్. అ. ౬।౧।౭౦' ఇతి శిలోపః. **అప్రతీని** అప్రతిద్వన్ద్వీని **వృత్రాణి** ఆన్తరికాన్ బాహ్యాంశ్చ పాపాచారాన్ శత్రూన్ **హంసి** దణ్డయసి వినాశయసి వా. త్వమ్ **అనుత్తః** న కేనాపి నుత్తః బలాత్ ప్రేరితః సన్. నుత్తః ఇతి నుద ప్రేరణే ఇత్యస్య నిష్ఠాయాం రూపమ్. **చర్షణీధృతిః** మనుష్యాణాం ధారకశ్చాసి. చర్షణయ ఇతి మనుష్యనామ. నిఘం. ౨।౩. ॥౬॥

అత్ర అర్థశ్లేషాలఙ్కారః. ॥౬॥

భావార్థః-యథా పరమేశ్వరో యశస్వీ, ఋజుమార్గసేవీ, బలవాన్, పాపాదీనాం హన్తా, స్వయం శుభకార్యేషు ప్రవర్తమానో మానవానాం ధారకశ్చాస్తి తథైవ రాజభిః ప్రజాభిశ్చ భవితవ్యమ్ ॥౬॥

౨౪౮.ఈ మంత్రములో ఇంద్రనామముతో పరమాత్మ మరియు రాజుయొక్క మహిమను తెలుపబడినది.

పదార్థము :- ఓ (ఇన్ద్ర) పరమేశ్వరా మరియు రాజా! (త్వమ్) నీవు (యశాః) యశస్వివి (అసి) ఐయున్నావు (ఋజీషీ) సరళ ధర్మమార్గములో నడిచే ఇచ్ఛగలవారు లేక సరళ గుణకర్మ స్వభావము గలిగినవారు మరియు (శవసః పతిః) బలమునకు స్వామివైయున్నారు. (త్వమ్) నీవు (ఏకః ఇత్) ఒక్కరే (పురు) చాల (అప్రతీని) అప్రతిద్వంద్వములను (వృత్రాణి) ఆంతరిక మరియు బాహ్య పాపరూప శత్రువులను (హింస) దండన లేదా వినష్టము చేయుదువు. (త్వమ్) నీవు (అనుత్తః) ఎవరితోగూడ బలపూర్వకప్రేరణ లేకుండనే (చర్షణీధృతిః) మనుష్యులను ధారణచేయువాడవై యున్నావు. ॥౬॥

ఈ మంత్రములో అర్థ శ్లేషాలంకారము కలదు. ॥౬॥

భావార్థము:- ఎటుల పరమేశ్వరుడు యశస్వీ, ఋజుమార్గగామి, బలవంతుడు, పాపములను నశింపజేయువాడు, స్వయముగ శుభకార్యములలో ప్రవృత్తుడైనవాడు మరియు మనుష్యులను ధారణచేయువాడైయున్నాడో అటులనే రాజు కూడ ప్రజలను చూడవలెను. ॥౬॥

248. O God! Thou art far renowned, impetuous Lord of power and might, leading Thy devotees towards straight and righteous path. Alone, the never conquered Guardian of mankind, Thou smitest down mighty foes in the form of sins. II6II

౨౪౯. ఋషిః - మేధాతిథిర్మేధ్యాతిథిశ్చ। దేవతా - ఇన్ద్రః

ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

అథేన్ద్ర నామ్నా పరమేశ్వరో రాజా చాహూయతే.

౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩క ౨ర ౩ ౨
౨౪౯. ఇన్ద్రమిద్దేవతాతయ ఇన్ద్రం ప్రయత్యధ్వరే।

౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
ఇన్ద్రం సమీకే వనినో హవామహ ఇన్ద్రం ధనస్య సాతయే ॥౭॥

౧ ౨ ౩ ౧ ౨ ౧ ౨ర ౩ ౨ ౩ ౨
ప. వి:- ఇన్ద్రమ్ - ఇత్ । దేవతాతయే । ఇన్ద్రమ్ । ప్రయతి - ప్ర - యతి ।
౩ ౨ ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౧ ౨ర
అధ్వరే। ఇన్ద్రమ్ । సమీకే - సమ్ - ఈకే । వనినః । హవామహే । ఇన్ద్రమ్ । ధనస్య।
౩ ౧ ౨
సాతయే ॥౭॥

పదార్థః-ఇన్ద్రమ్ ఇత్ ఇన్ద్రాఖ్యం జగదీశ్వరమేవ, సభాపతిం రాజానమేవ వా **దేవతాతయే** దేవజన కల్యాణార్థం యద్వా విద్వజ్జనైః విస్తార్యమాణాయ యజ్ఞాయ. దేవశబ్దాత్ 'సర్వదేవాత్ తాతిల్' అ. ౪।౪।౧౪౨ ఇతి స్వార్థిక స్తాతిల్ ప్రత్యయః. తస్య లిత్వాత్ 'లితి' అ. ౬।౧।౧౯౩ ఇతి ప్రత్యయాత్ పూర్వముదాత్తః. యద్వా దేవై విద్వద్భిః తాతిః విస్తారో యస్య తస్మై యజ్ఞాయ. దేవతాతా ఇతి యజ్ఞనామసు పఠితమ్. నిఘం...౩।౧౭. బహువ్రీహిత్వాత్ పూర్వపదప్రకృతిస్వరః. **హవామహే** ఆహ్వయామః. **ఇన్ద్రమ్** ఇన్ద్రాఖ్యం జగదీశ్వరం రాజానం వా **ప్రయతి** ప్రవర్తమానే. ప్ర పూర్వాద్ ఇణ్ గతౌ ధాతోః శతరి సప్తమ్యేకవచనే రూపమ్. అధ్వరే హింసాది దోషరహితే యజ్ఞే **హవామహే** ఆహ్వయామః. **ఇన్ద్రమ్** ఇన్ద్రాఖ్యం జగదీశ్వరం రాజానం వా సమీకే దేవాసురసంగ్రామే. **సమీకే** సంగ్రామనామ. నిఘం...౨।౧౭. **వనినః** స్తుతిమన్తః ప్రార్థనావన్తః ప్రకాశవన్తశ్చ వయమ్. వనాని స్తుతయః ప్రార్థనాః రశ్మయో వా యేషాం సన్తీతి తే వనినః. వన శబ్దే, వన సమ్భక్తౌ, వను యాచనే. వనమ్ ఇతి రశ్మినామ. నిఘం...౧।౫. **హవామహే** ఆహ్వయామః. **ఇన్ద్రమ్** ఇన్ద్రాఖ్యం జగదీశ్వరం రాజానం వా **ధనస్య** ఆధ్యాత్మికస్య భౌతికస్య చ ఐశ్వర్యస్య **సాతయే** ప్రాప్తయే **హవామహే** ఆహ్వయామః. ॥౭॥

అత్ర శ్లేషాలఙ్కారః. 'ఇన్ద్ర' శబ్దస్య సకృదావృత్తౌ లాటానుప్రాసోఽలఙ్కారః.॥౭॥

భావార్థః-జగతి రాష్ట్రే వా వివిధ సత్కార్యాణాం సాఫల్యాయ, వివిధైశ్వర్యాణాం చ ప్రాప్తయే పరమాత్మా సభాపతీ రాజా చ భూయో భూయః సేవనీయః. ॥౭॥

౨౪౯. ఈ మంత్రములో ఇంద్రనామముతో పరమేశ్వరుని మరియు రాజును ఆహ్వానించబడినది.

పదార్థము :- (ఇన్ద్రమ్ ఇత్) ఇంద్రనామక జగదీశ్వరుని మరియు సభాపతియగు రాజుని (దేవతాతయే) విద్వాంసుల కల్యాణముకొరకు, లేక విద్వాంసులచే వ్యాపింపజేయు యజ్ఞముల పూర్తికొరకు (హవామహే) మేము పిలుచుచుందుము (ఇన్ద్రమ్) జగదీశ్వరుడు మరియు రాజును (ప్రయతి) ప్రయత్నపూర్వకముగా (అధ్వరే) హింసారహితయజ్ఞములలో (హవామహే) ఆహ్వానించుదుము. (ఇన్ద్రమ్) జగదీశ్వరుడు రాజును (సమీకే) దేవాసుర సంగ్రామములో (వనినః) స్తుతి, ప్రార్థన మరియు జ్ఞాన ప్రకాశముతో గూడియున్న మేము (హవామహే) పిలుచుచున్నాము (ఇన్ద్రమ్) జగదీశ్వరుడు మరియు రాజును (ధనస్య) ఆధ్యాత్మిక మరియు భౌతిక ఐశ్వర్యముల (సాతయే) ప్రాప్తికొరకు (హవామహే) మేము ఆహ్వానించుచున్నాము. ॥౭॥

ఈ మంత్రములో శ్లేషాలంకారముగలదు. అనేకసార్లు 'ఇంద్ర' శబ్దముయొక్క అవృత్తియందు లాటానుప్రాస అలంకారము గలదు. ॥౭॥

భావార్థము :- ప్రపంచములో, లేక రాష్ట్రములో వివిధ సత్కార్యముల సఫలతకొరకు మరియు వివిధ ఐశ్వర్యముల ప్రాప్తికొరకు పరమాత్మ మరియు సభాపతియగు రాజును పునః పునః శ్రద్ధా పూర్వకముగ సేవించుచుండవలెను. ||౭||

249. We invoke the Lord alone in order to perform a sacrifice. We invoke Him when a non-violent sacrifice is going on; We invoke the Lord while finishing the sacrifice or engaged in a battle against the wicked. We devotees invoke Him while distributing wealth of giving it in charity. II7II

౨౫౦. ఋషిః – మేధాతిథిర్మేధ్యాతిథిశ్చ। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అథోపాసకః పరమాత్మానమాహ.

౩౧ ౨ ౩ ౧౨ ౩ ౧ ౨ర
౨౫౦. ఇమా ఉ త్వా పురూవసో గిరో వర్ధన్తు యా మమ ।
౩ ౧౨౩ ౧౨ ౩౨౩ ౧ ౨ర
పావకవర్ణాః శుచయో విపశ్చితో ఽభి స్తోమైరనూషత ॥౮॥

౩౨ ౩ ౧౨ర ౩ ౨ ౧౨ర
ప. విః– ఇమాః । ఉ । త్వా । పురూవసో – పురు – వసో । గిరః । వర్ధన్తు । యాః । మమ ।
౩ ౧౨ ౩ ౨ ౩ ౧౨ర ౩ ౧ ౨ ౩ ౧౨ర ౩౨ ౧ ౨ర
పావకవర్ణాః – పావక – వర్ణాః । శుచయః । విపశ్చితః – విపః – చితః । అభి। స్తోమైః ।
౩
అనూషత ॥౮॥

పదార్థః- హే **పురూవసో** బహుధన బహువాసయితర్వా ఇన్ద్ర పరమేశ్వర! **ఇమాః ఉ** ఏతాః ఖలు **యాః మమ** మదీయాః **గిరః** వాచః సన్తి తాః **త్వా** త్వామ్ త్వన్మహిమానమ్ **వర్ధన్తు** వర్ధయన్తు. వృధు వృద్ధౌ సకర్మకోఽపి పరస్మైపదీ చాపి వేదే బాహుల్యేన ప్రాప్యత్యే, లోకే తు అకర్మక ఆత్మనేపదీ చ. **పావకవర్ణాః** అగ్నివర్ణాః, అగ్నివత్ తేజస్వినో బ్రహ్మవర్చస్వినః, **శుచయః** శుద్ధాన్తఃకరణాః, **విపశ్చితః** విద్వాంసః **స్తోమైః** స్తోత్రైః అభి అనూషత త్వామ్ అభిస్తువన్తి. యథా తే త్వాం స్తువన్తి తథాఽహమపి స్తుయామిత్యర్థః. ||౮||

భావార్థః-అస్మాభిః పరమాత్మనః స్తుతి ప్రార్థనోపాసనాసు పరమాత్మ విషయక భాషణోపదేశగుణ వర్ణనాదౌ చ స్వవాచముపయుజ్య లోకే పరమాత్మనః ప్రచారో విధేయో యేనాఽఽ- స్తికా భూత్వా సర్వే జనాః సదాచారిణః స్యుః. ॥౮॥

౨౫౦. ఈ మంత్రములో ఉపాసకుడు పరమేశ్వరునితో ఇట్లనుచున్నాడు.

పదార్థము :- (పురూవసో) గొప్ప ధనములుగల, లేక అనేకములను వసింపజేయునట్టి ఓ ఇంద్ర పరమేశ్వరా! (ఇమాః ఉ) ఈ (యాః) ఏ (మమ) నా (గిరః) వాణులుగలవో అవి (త్వా) మిమ్ము, అనగా మీయొక్క మహిమను (వర్ధన్తు) పెంపొందించుగాక (పావకవర్ణాః) అగ్నివంటి వర్ణముగల, అనగా తేజస్వి మరియు బ్రహ్మవర్చస్వి (శుచయః) శుద్ధ అంతఃకరణముగల (విపశ్చితః) విద్వాంసులు (స్తోమైః) స్తోత్రములచే (అభి అనూషత) మీ స్తుతియొనర్చుచునే యుందురు. ఎటుల వారు మీ సేవలనొనర్చుచుందురో, అటుల నేను కూడ చేయుదును. ॥౮॥

భావార్థము :- మనము పరమాత్మయొక్క స్తుతి, ప్రార్థన, ఉపాసనలయందు మరియు భాషణ, ఉపదేశము, గుణవర్ణనము మున్నగు హానియందు మన వాణులను ఉపయోగించుకొని ప్రపంచములో పరమాత్మయొక్క అస్తిత్వమును ప్రచారమొనర్చవలెను. అందువల్ల మనుష్యులెల్లరును ఆస్తికులై సదాచారులగుదురు. ॥౮॥

250. May these my songs of praise exalt Thee Lord, who hast abandant wealth. Learned men who are glorious like the fire and pure in word, mind and deed, purifying all glorify Thee with their hymns. II8II

౨౫౧. ఋషిః – మేధాతిథిర్మేధ్యాతిథిశ్చ। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అథ మదీయాః కీదృశాః స్తోమాః కథం పరమాత్మానం ప్రత్యుద్గచ్ఛన్తీత్యాహ.

౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨
౨౫౧. ఉదుత్యే మధుమత్తమా గిర స్తోమాస ఈరతే ।

౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨
సత్రాజితో ధనసా అక్షితోతయో వాజయన్తో రథా ఇవ ॥౯॥

౨ ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨
ప. వి: – ఉత్ – ఉ । త్యే । మధు మత్తమాః । గిరః । స్తోమాసః । ఈ రతే । సత్రాజితః –

౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩
సత్రా – జితః । ధనసాః – ధన – సాః । అక్షితోతయః – అక్షిత – ఊతయః ।

౧ ౨ ౧ ౨ర ౩
వాజయన్తః । రథాః – ఇవ ॥ ౯ ॥

పదార్థః-త్యే తే **మధుమత్తమాః** అతిశయేన మధురాః, **సత్రాజితః** సత్యజితః. సత్రా ఇతి సత్యనామ. నిఘం. ౩।౧౦. **ధనసాః** ధనం సద్గుణరూపం స్తోత్రే సనన్తి ప్రయచ్ఛన్తి ప్రాపయన్తి యే తే. షణు దానే ధాతోః 'జనసన ఖనక్రమగమో విట్' అ. ౩।౨।౬౭ ఇతి విట్. 'విడ్వనోరనునాసికస్యాత్' అ. ౬।౪।౪౧ ఇత్యాకారాన్తాదేశః. **అక్షితోతయః** అక్షితా అక్షీణా ఊతిః రక్షా యేషాం తే, **వాజయన్తః** స్తోతుః వాజమ్ ఆత్మబలం జనయన్తః. వాజ ఇతి బలనామ. నిఘం...౨।౯. వాజం బలం కుర్వన్తీతి వాజయన్తి, శతరి వాజయన్తః. **గిరః** అర్చనసాధనీభూతాః. గృణన్తి అర్చన్తి యైస్తే. గృణాతిః అర్చతికర్మా. నిఘం...౩।౧౪. **స్తోమాసః** మదీయాః స్తోమాః, మమ స్తోత్రాణి **రథాః ఇవ** విమానయానానీవ **ఉద్ - ఈరతే ఉ** ఉద్ గచ్ఛన్తి ఖలు. ఈర గతౌ కమ్పనే చ అదాదిః. విశేషణాని రథ పక్షేఽపి యోజనీయాని. రథా అపి కీదృశాః? **సత్రాజితః** సీదన్తి యే తే సత్రాః సమవేతాః శత్రవస్తాన్ జయన్తి ఏభిస్తే. షద్ల్ప ధాతో రౌణాదికే 'త్ర' ప్రత్యయే సత్రశబ్దః సిధ్యతి. 'అన్యేషామపి దృశ్యతే' అ. ౬।౩।౧౩౭ ఇతి పూర్వపదస్య దీర్ఘః. ధనసాః ధనం సన్వన్తి ఆహరన్తి యైస్తే, **అక్షితోతయః** అక్షితా అక్షీణా ఊతిః రక్షా యైస్తే అక్షీణరక్షాః, **వాజయన్తః** అన్నాదికం దేశాన్తరం ప్రాపయితుం చేష్టమానాః. వాజ ఇత్యన్ననామ. నిఘం...౨।౭. **మధుమత్తమాః** అతిశయమధురగతయః. ॥౯॥

అత్ర శ్లిష్టోపమాలఙ్కారః. ॥౯॥

భావార్థః-జగదీశ్వరస్య మహిమానం గాతుం మదీయా రసనా మధుర మధురాన్ స్తోమాన్ ఉదీరయతి, యథా విమానచాలకో మధురగతీని విమానయానా న్యూర్ధ్వం నయతి. ॥౯॥

౨౫౧. ఈ మంత్రములో నా స్తోత్రములు, ఏ విధముగ పరమాత్మను చేరుచుండు నను విషయముండును.

పదార్థము :-(త్యే) అట్టి (మధుమత్తమాః) అత్యంత మధురమగు (సత్రాజితః) సత్యవిజయశీలుడు (ధనసాః) స్తోతలకు సద్గుణరూప ధనములను ప్రసాదించువాడు, (అక్షితోతయః) అక్షయరక్షకుడు (వాజయన్తః) స్తోతలకు ఆత్మబలమును ప్రదానమొనర్చువాడు (గిరః) పరమేశ్వరుని అర్చనయందు సాధనరూపమగు (స్తోమాసః) నా స్తోత్రముల (రథాః ఇవ) అంతరిక్షములో నడుచునట్టి విమానరూప రథములవంటివి (ఉద్ ఈరతే ఉ) లేచుచున్నవి. ఆ విమానరూప రథముకూడ (సత్రాజితః) సమానమైన శత్రువులను జయించుటయందు సాధనరూపమగు (ధనసాః) ఇతరస్థానములనుండి ధనములను తెచ్చుటలో సాధనరూప (అక్షితోతయః) అక్షయమగు రక్షణకు సాధనభూతమగు (వాజయన్తః) అన్నాదులను దేశాంతరములకు చేర్చునట్టి మరియు (మధుమత్తమాః) అత్యంత మధురమగు నడకగలదిగ నుండును. ॥౯॥

ఈ మంత్రములో శ్లిష్టోపమాలంకారము గలదు.॥౯॥

భావార్థము :- జగదీశ్వరుని మహిమను గానమొనర్చుటకు నా జిహ్వ మధుర, మధురమగు స్తోత్రములను పలుకుచున్నది. విమాన చాలకుడు విమానమును మధురగతిలో పైకి లేపునటుల నా నాలుక మధురగీతములను పైకి లేపుచున్నది.॥౯॥

251. These songs of ours, exceedingly sweet, these hymns of praise ascend to Thee, like ever conquering chariots that display their strength, gain wealth and give unfailing help. II9II

౨౫౨. ఋషిః – దేవాతిథిః కాణ్వః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అథ గౌరమృగస్య దృష్టాన్తేన పరమాత్మానం ప్రీతిరసపానాయాహ్వయతి.

౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ఉ ౩ ౧ ౨ర
౨౫౨. యథా గౌరో అపాకృతం తృష్యన్నేత్యవేరిణమ్।

౩ ౧ ౨ ౩ ౨ఉ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ఉ ౩ ౧ ౨
ఆపిత్వే నః ప్రపిత్వే తూయమాగహికణ్వేషు సు సచాపిబ ॥౧౦॥

౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౩
ప. వి:- యథా । గౌరః । అపా । కృతమ్ । తృష్యన్ । ఏతి । అవ । ఇరిణమ్। ఆపిత్వే । నః ।

౨ ౧ ౨ర ౩ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర
ప్రపిత్వే । తూయమ్ । ఆ గహి । కణ్వేషు । సు । సచా । పిబ ॥౧౦॥

పదార్థః-యథా యేన ప్రకారేణ **గౌరః** గౌరమృగః **తృష్యన్** పిపాసితః సన్ **ఇరిణమ్** మరుప్రదేశమ్. ఇరిణమ్ అపరతా అస్మాద్దోషధయ ఇతి వా. నిరు. ౯।౬. **అవ** అవహాయ **అపా** జలేన. 'నిత్య బహువచనాన్తోఽపి' 'అప్' శబ్దః అత్రైకవచనే ప్రయుక్తః. 'అడిదంపదా ద్యప్... అ. ౬।౧।౧౬ ౫' ఇతి విభక్తిరుదాత్తా. **కృతమ్** పరిపూర్ణం జలాశయం జలప్రదేశం వా **ఏతి** గచ్ఛతి, తథైవ **ఆపిత్వే** బన్ధుత్వే ప్రీతిరసే ఇత్యర్థః **ప్రపిత్వే** ప్రాప్తే సతి. ప్రపిత్వే అభీకే ఇత్యాసన్నస్య. ప్రపిత్వే ప్రాప్తే, నిరు. ౩। ౨౦. త్వత్ప్రీతిజలేనాస్మాకం హృదయే పూర్ణే సతీత్యర్థః. త్వమ్ **తూయమ్** శీఘ్రమ్. తూయమితి క్షిప్రనామ. నిఘం. ౨।౧౫. **నః** అస్మాన్ **ఆగహి** ఆగచ్ఛ **కణ్వేషు**. మేధావిషు అస్మాసు. కణ్వ ఇతి మేధావినామ. నిఘం...౩।౧౫. **సచా** సహ, యుగపదిత్యర్థః. సచా సహ. నిఘం...౫।౫. **సు పిబ** సమ్యక్తయా ప్రీతిరసరూపం సోమమ్ ఆస్వాదయ. ॥౧౦॥

అత్రోపమాలఙ్కారః. పిత్వే, పిత్వే ఇతి యమకమ్.॥౧౦॥

భావార్థః- పిపాసితో గౌరమృగో యథా జలవిహీనం మరుం పరిత్యజ్య జలప్రచురం ప్రదేశం గచ్ఛతి తథైవ ప్రీతిరసపిపాసుః పరమాత్మాపి ప్రీతివిహీనాని హృదయాన్యపహాయ ప్రీతిరసనిర్భరహృదయాన్ మేధావినః ప్రతి పద్యతే. పరమాత్మనః సర్వవ్యాపిత్వాత్ తద్గమనా గమనా సంభవాద్ వేదేషు బహుశో వర్ణితం తద్గమనా గమన ప్రార్థనమాలఙ్కారిక మేవేతి విజ్ఞేయమ్. గమనేన తద్ విస్మరణమ్, ఆగమనేన చ తత్స్మరణం తదావిర్భావో వా లక్ష్యతే. ॥౧౦॥

అత్రేన్ద్రస్య అఙ్గసన్ధానాది కౌశలవర్ణనాత్, సోమపానాయ తస్యాహ్వానాత్, తస్య గుణకర్మాఖ్యానాద్, ఇన్ద్రనామ్నా జీవాత్మ - ప్రాణ - శల్యచికిత్సక - నృపత్యాదీనామపి చరిత్రవర్ణనాచ్చేతద్ దశత్యర్థస్య పూర్వ దశత్యర్థేన సహ సఙ్గతిరస్తీతి బోధ్యమ్.

ఇతి తృతీయ ప్రపాఠకే ద్వితీయార్ధే ప్రథమా దశతిః.

ఇతి తృతీయాధ్యాయే ద్వితీయః ఖణ్డః.

౨౫౨. ఈ మంత్రములో గౌరమృగముయొక్క దృష్టాంతముచే పరమాత్మను ప్రీతిరసపానమొనర్చుటకొరకు పిలుచుకొనబడుచున్నది.

పదార్థము :-(యథా) ఎటుల (గౌరః) గౌరమృగము (తృష్యన్) దప్పికనుగొని (ఇరిణమ్) మరుభూములు, అనగా ఎడారి భూములను (అవ) వదలివేసి (అపా) జలములతో (కృతమ్) నిండియున్న జలాశయము, లేక జలప్రపూర్ణ ప్రదేశములకు ఎటుల (ఏతి) చేరుకొనునో, అటులనే (ఆపిత్వే) బంధుభావము, అనగా ప్రీతిరసము (ప్రపిత్వే) లభించిన తరువాత, అనగా ప్రీతిరూప జలముచే మన హృదయములు పూర్ణమైన తరువాత మీరు(తూయమ్) శీఘ్రముగనే (నః) మా వద్దికి (ఆగహి) విచ్చేయుము మరియు (కణ్వేషు) మేధావులమగు మా వద్దికి వచ్చి (సచా) మాతోకలిసి (సు పిబ) చక్కగా మా ప్రీతిరసరూప సోమమును పానమొనర్చుము.॥౧౦॥

ఈ మంత్రములో ఉపమాలంకారముగలదు. 'పిత్వే, పిత్వే' యందు యమకముగలదు.॥౧౦॥

భావార్థము:- దప్పికగొనిన జింక జలములేని మరుభూములను వదలివేసి ఎటుల జలసమృద్ధ ప్రదేశములకు చేరుచుండునో, అటులనే ప్రీతిరసముయొక్క పిపాసకుడగు పరమాత్మకూడ ప్రీతిశూన్యమగు హృదయములను వదలివేసి ఎవరి హృదయములు ప్రీతి ప్రపూర్ణమైయుండునో. అట్టి మేధావుల వద్దికి చేరుచుండును. పరమేశ్వరుడు సర్వవ్యాపకుడగుటవల్ల ఆయనయందు రాకపోకల క్రియలు సంభవముగావు. కనుక వేదములలో అనేక స్థానములలో వర్ణించబడిన గమనాగమనమును గురించిన ప్రార్థన ఆలంకారికమని ఎంచవలెను. గమనముచే ఆయనను

మరచియుండుట మరియు ఆగమనముచే ఆయన స్మరణము, లేక ఆవిర్భావము లక్షితమగుచుండును. ॥౧౦॥

ఈ దశతిలో అంగములను శరీరమునందు యథాస్థానములో అతుకుటమున్నగు ఇంద్రుని కౌశల్యముల వర్ణన యుండుటవల్ల; ఆయన గుణకర్మల వర్ణనయుండుట వల్లను మరియు ఇంద్ర నామముచే జీవాత్మ, ప్రాణము, శల్యచికిత్సకుడు, రాజు మున్నగువారి చరిత్రయొక్క వర్ణనయుండుటవల్లను ఈ దశతియొక్క విషయములకు పూర్వదశతి విషయములతో సంబంధమున్నదని ఎరుగవలెను.

మూడవ ప్రపాఠకములోని రెండవఅర్ధము యొక్క మొదటిదశతి సమాప్తమైనది.

మూడవ అధ్యాయములో రెండవఖణ్డము సమాప్తమైనది.

252. As a deer when thirsty goes to the watery pool without grass, come to us quickly O soul desirous of acquiring knowledge and having formed friends hip with the wise, drink deep of spiritual juice (of peace and bliss) along with them. II10II



ద్వితీయాదశతిః

౨౫౩. ఋషిః - భర్గః। దేవతా - ఇన్ద్రః। ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

అథేన్ద్ర నామ్నా పరమాత్మా రాజా చ సమ్బోధ్యతే.

3 2 ౧ 2 3 2 3 ౧2 3 ౧2
౨౫౩. శగ్ధ్యూ౩షు శచీపత ఇన్ద్ర విశ్వాభిరూతిభిః।

2 3 ౧ 2ర 3 ౧2 3 2 3 ౧ 2 3 ౧2
భగం న హి త్వా యశసం వసువిదమను శూర చరామసి ॥౧॥

3 2 3 2 3 ౧ 2ర ౧ 2ర 3 ౧ 2 ౧ 2ర
ప.వి:- శగ్ధి । ఉ - సు । శచీపతే - శచీ - పతే । ఇన్ద్ర । విశ్వాభిః । ఊతిభిః । భగమ్ । న ।

3 ౧2 3 ౧ 2 3 ౧2ర ౧2ర 3 ౧2ర
హి । త్వా । యశసమ్ । వసువిదమ్ - వసు - విదమ్ । అను । శూర । చరా మసి ॥౧॥

పదార్థః-హే **శచీపతే ఇన్ద్ర** ప్రజ్ఞాపతే వాక్పతే కర్మపతే చ పరమాత్మన్ రాజన్ వా ! శచీ ఇతి వాఙ్నామ కర్మనామ ప్రజ్ఞానామ చ. నిఘం...౧।౧౧, ౨।౧, ౩।౯. త్వమ్ అస్మాన్ **విశ్వాభిః** సర్వాభిః **ఊతిభిః** రక్షాభిః **ఉ** ఖలు **సు** సమ్యక్తయా **శగ్ధి** శక్తాన్ కురు. శక్లృ శక్తౌ ధాతోః ణిజర్థ గర్భాల్లోటి ఛాన్దసో వికరణస్య లుక్. **భగం న** సూర్యమివ **హి** ఖలు **యశసమ్** యశస్వినమ్, **వసువిదమ్** ఐశ్వర్యస్య లమ్భయితారమ్ **త్వా అను** త్వదాజ్ఞానుకూలం హే **శూర** దానశూర, ధర్మశూర, విద్యాశూర, వీరతాశూర పరమాత్మన్ రాజన్ వా! వయమ్ **చరామసి** ఆచరామః.॥౧॥

అత్ర శ్లేష ఉపమాలఙ్కారశ్చ. ॥౧॥

భావార్థః-పరమాత్మవద్ రాజాపి వాగ్మీ, కర్మవాన్, ప్రజ్ఞావాన్, ప్రజారక్షణసమర్థః, సూర్యవత్ కీర్తిమాన్, ప్రజాభ్య ఐశ్వర్యస్య ప్రాపకః, దానవీరో, ధర్మవీరో, విద్యావీరో, యుద్ధవీరశ్చ భవేత్. ప్రజాశ్చ పరమాత్మనో ధర్మాత్మనో నృపస్యచాజ్ఞానుకూలం వర్తేరన్.॥౧॥

౨౫౩. ఈ మొదటి మంత్రములో ఇన్ద్రనామముచే పరమాత్మను మరియు రాజును గూర్చి సంబోధించబడినది.

పదార్థము :-(శచీపతే ఇన్ద్ర) శచీపతివగు ఓ ఇంద్ర! వాణి మరియు కర్మల స్వాములగు ఓ పరమాత్మా మరియు రాజా! మీరు (విశ్వాభిః) సకల (ఊతిభిః) రక్షణలతోగూడ (ఉ) నిశ్చయముగనే (సు) ఉత్తమరీతిలో (శగ్ధి) మమ్ము శక్తిశాలురుగ నొనర్చుడు (భగం న హి) సూర్యునివలె (యశసమ్) యశస్వి (వసువిదమ్) ఐశ్వర్యప్రాప్తిని గలిగించునట్టి (త్వా అను) మీ ఆజ్ఞకనుకూలముగ (శూర) దానశూరులు, ధర్మశూరులు, విద్యాశూరులు, వీరత్వ శూరులునగు ఓ పరమేశ్వరా మరియు రాజా! మేము (చరామసి) ఆచరించుచుండెదము.॥౧॥

ఈ మంత్రములో శ్లేష మరియు ఉపమాలంకారములు గలవు.॥౧॥

భావార్థము :- పరమాత్ముని వలెనే రాజుకూడ వాగ్మి, కర్మణ్యుడు, జ్ఞాని, ప్రజారక్షణకు సమర్థుడు, సూర్యునివంటి కీర్తిమంతుడు, ప్రజలను ఐశ్వర్యవంతులనొనర్చువాడు, దానశీలుడు, ధర్మవీరుడు, విద్యావీరుడు మరియు యుద్ధవీరుడైయుండవలెను. తోడ్తో ప్రజలుకూడ పరమాత్మ మరియు ధర్మాత్ముడగు రాజాజ్ఞల కనుకూలముగ వర్తించుచుండవలెను.॥౧॥

253. With all Thy saving helps assist us, O Lord of wisdom and action; We follow Thee as Giver of glorious bliss, Thee Hero, Finder out of wealth (material and spiritual). ll1ll

౨౫౪. ఋషిః – రేభః కాశ్యపః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అథ పరమాత్మానం రాజానం చ ప్రార్థయతే.

౧ ౨ 3 ౨ 3 ౧ ౨3క ౨ర 3 ౧ ౨
౨౫౪. యా ఇన్ద్ర భుజ ఆభరః స్వర్వాఁ అసురేభ్యః।

3 ౨ 3 ౧ ౨ 3 ౨ 3 ౨ 3 ౧ ౨
స్తోతారమిన్మఘవన్నస్య వర్ధయ యే చ త్వే వృక్తబర్హిషః ॥౨॥

౨ 3 ౧ ౨ర ౧ ౨ర 3 ౧ ౨ర ౧ ౨ ౧ ౨ర
ప. వి:– యాః । ఇన్ద్ర । భుజః । ఆభరః – ఆ – అభరః । స్వర్వాన్ । అసురేభ్యః – అ –
3 ౧ ౨ 3 ౨ 3 ౧ ౨ 3 ౧ ౨
సురేభ్యః । స్తోతారమ్ । ఇత్ । మఘవన్ । అస్య । వర్ధయ । యే । చ । త్వే ఇతి । వృక్తబర్హిషః –
3 ౨ 3
వృక్త – బర్హిషః ॥౨॥

పదార్థః-ప్రథమః పరమాత్మపరః. హే **ఇన్ద్ర** పరమేశ్వర! **స్వర్వాన్** ధనవాన్, ప్రకాశవాన్, ఆనన్దవాన్ వా త్వమ్ **అ - సురేభ్యః** న సురా మదిరా యేషాం తే అసురాః అమద్యపాః అనున్మత్తాః, ప్రత్యుత జాగరూకాః, తేభ్యః, తదర్థమితి భావః. చతుర్థ్యన్తమిదం బోధ్యమ్. **యాః భుజః** యాన్ అన్తః ప్రకాశరూపాన్, ఆనన్దరూపాన్ వా భోగాన్ **ఆ అభరః** ఆహరసి. ఆఙ్పూర్వో హృఞ్ హరణే, లఙ్, 'హృగ్రహోర్భశ్ఛన్దసి' ఇతి హస్యభః. తాభిః, హే **మఘవన్** దివ్యసమ్పత్తిశాలిన్! **అస్య** అధ్యాత్మయజ్ఞస్య **స్తోతారమ్** స్తుతికర్తారం యజమానమ్ **ఇత్** అవశ్యమ్ **వర్ధయ** సమర్ధయ, **యే చ** యే జనాశ్చ **త్వే** త్వయి త్వత్ప్రాప్తినిమిత్తే అధ్యాత్మ యజ్ఞే. యుష్మచ్ఛబ్దాత్ సప్తమ్యేకవచనే యుష్మదో మపర్యన్తస్య త్వాదేశః విభక్తేశ్చ 'సుపాం సులుక్', అ. ౭ । ౧ । 3౯ ఇతి శే ఆదేశః. **వృక్తబర్హిషః** మార్గదర్శకా ఋత్విజః సన్తి, తానపి వర్ధయ. వృక్తబర్హిషః ఇతి ఋత్విఙ్నామ. నిఘం...3 । ౧౮.

అథ ద్వితీయో రాజప్రజాపరః. హే **ఇన్ద్ర** శత్రువిదారక సమ్పత్తిప్రదాయక రాజన్! **స్వర్వాన్** రాజనీతి విద్యాప్రకాశయుక్తః త్వమ్ **అసురేభ్యః** సుష్ఠు రాన్తి దానం కుర్వన్తి యే తే సురాః, న సురాః అసురాః కృపణాః, కోష్ఠేష్వేవ రాష్ట్రసమ్పత్తేః సఞ్చేతారః, తేభ్యః తేషాం సకాశాత్. అత్ర పఞ్చమ్యన్తమిదం పదమ్. **యాః భుజః** యాః భోగ్య - సమ్పదః **ఆ అభరః** అపహృత్యానీతవానసి, తాభిః **మఘవన్** హే సమ్పత్తిశాలిన్! **అస్య** రాష్ట్రయజ్ఞస్య **స్తోతారమ్** స్తుతికర్తారం, రాష్ట్రగీతగాయకం న తు రాష్ట్రద్రోహిణమ్ **ఇత్** ఏవ **వర్ధయ** సమర్ధయ, **యే చ త్వే** తుభ్యమ్ త్వత్సాహాయ్యార్థమ్ **వృక్తబర్హిషః** అస్తీర్ణయజ్ఞాః రాజపురుషాః సన్తి, తానపి వర్ధయ. రాజా కృపణాన్

ధనపతీన్ నిర్ధనేభ్యో ధన దానాయ ప్రేరయేత్, తథాపి యే న దద్యుస్తేషాం ధనం బలాదపహరే దితి వైదికీ మర్యాదా ''అదిత్సన్తం చిదాఘృణే పూషన్ దానాయ చోదయ'' ఋ. ౬।౫౩।౩, ''అర్యో వేదో అదాశుషాం తేషాం నో వేద ఆ భర'' ఋ. ౧।౮౧।౯ ఇత్యాదిభిర్వేదవాక్యైః ప్రమాణితా భవతి. సైవాస్మిన్నపి మన్త్రే ప్రోక్తా.॥౨॥

అత్ర శ్లేషాలఙ్కారః. ॥౨॥

భావార్థః- యథా పరమేశ్వరః ధార్మికాన్ స్వోపాసకాన్ జ్ఞానప్రకాశేన దివ్యానన్దేన చ సమర్ధయతి, తథైవ రాజాపి రాష్ట్రభక్తాన్ సమర్ధయేత్ రాష్ట్రద్రోహిణశ్చ దణ్డయేత్. ॥౨॥

౨౫౪. ఈ మంత్రములో పరమాత్మ మరియు రాజును గూర్చి ప్రార్థించబడినది.

పదార్థము :-మొదట పరమాత్మ పక్షములో:- (ఇన్ద్ర) ఓ పరమేశ్వరా! (స్వర్వాన్) ప్రకాశవంతుడవు, ఆనందస్వరూపుడవగు నీవు (అ-సురేభ్యః) ఎవరు సురాపానమొనర్చి ఉన్మత్తులుగాకుండిరో, కాని జాగరూకులైయుండిరో, వారి కొరకు (యాః భుజః) ఎవరు సర్వప్రకాశరూప, లేక ఆనందరూప భోగములను (ఆ అ భరః) తెచ్చుదరో వారితో (మఘవన్) ఓ దివ్యసంపదల స్వామీ! (అస్య) ఈ ఆధ్యాత్మయజ్ఞమునకు (స్తోతారమ్) స్తోతయగు యజమానుని (ఇత్) అవశ్యముగనే (వర్ధయ)వర్ధిల్లజేయుము (యే చ) మరియు ఎవరు (త్వాయి) నిన్ను ప్రాప్తింపజేయునట్టి అధ్యాత్మ యజ్ఞములో (వృక్తబర్హిషః) మార్గదర్శక ఋత్విజులైయున్నారో వారిని కూడ వర్ధిల్లజేయుము.

రెండవది రాజుపక్షములో :- (ఇన్ద్ర) శత్రువిదారకుడవు, సంపదల ప్రదాతవునగు ఓ రాజా! (స్వర్వాన్) రాజనీతి విద్యాప్రకాశముతో గూడిన నీవు (అ-సురేభ్యః) దానహీనులు, తమ కోశములందే రాష్ట్ర సంపత్తులను నింపుకొను పిసినారుల వద్దినుండి (యాః భుజః) ఏ భోగ్య సంపదలను (ఆ అభరః) దోచుకొని నింపియుంచికొనినారో వారినుండి (మఘవన్) ధనికుడవగు ఓ రాజా! (అస్య) ఈ రాష్ట్రముయొక్క (స్తోతారమ్) రాష్ట్రగానమొనర్చునట్టి, రాష్ట్రద్రోహులుగానట్టి (ఇత్) వారిని మాత్రమే (వర్ధయ) సమృద్ధపరచుము (యే చ) మరియునెవరు (త్వే) నీకొరకు, నీ సహాయముకొరకు (వృక్తబర్హిషః) రాష్ట్రయజ్ఞమును విస్తారపరచునట్టి రాజవీరులైయున్నారో, వారినికూడ సమృద్ధవంతులనుగ నొనర్చుము.

తన రాజ్యమునందలి లోభులు, కుత్సితులైయున్న ధనవంతులను తమ ధనములతో, నిర్ధనులను ధర్మకార్యముల నొనర్చుటకు రాజు ప్రేరణ నీయవలెను. ఐనను కూడ ఎవరు ఇట్టి కార్యములకు దానము నీయకుందురో వారి ధనమును బలత్కారముగ వారినుండి తీసికొనవలెను అను ఈ వైదిక మర్యాద వారి వేద వాక్యములచే ప్రమాణీతమగుచున్నది. మరియు తేజోవంతమగు, పోషకుడవగు ఓ

రాజా! ధర్మకార్యములకొరకు తన ధనములను దానమొనర్చుదలచనివారిని నీవు దానమొనర్చుటకొరకు ప్రేరితుల నొనర్చుము. (ఋ.౬-౫౩-3) రాష్ట్ర ప్రకాశస్వామివగు ఓ రాజా! దానమునొనర్చినట్టి వారి ధనమును నీవు స్వాధీనపరచుకొనుము. (ఋ. ౨-౧౧-౯) ఈ విశేషమునే ఈ మంత్రములో కూడ చెప్పబడినది. ॥౨॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. ॥౨॥

భావార్థము :- పరమేశ్వరుడెటుల ధార్మిక ఉపాసకులను జ్ఞాన ప్రకాశముచే మరియు దివ్యమగు ఆనందముచే సమృద్ధవంతులనుగ చేయుచుండునో, అటులనే రాజుసైతము రాష్ట్ర భక్తులను సమృద్ధ వంతులనుగ మరియు రాష్ట్రద్రోహులను దండితులనుగ నొనర్చవలెను. ॥౨॥

254. O God, Lord of Happiness! What joys or means of enjoyment Thou takes away from selfish people (owing to their wicked deeds) prosper there with O Lord ! him who sincerely praises Thee and all those generous devotees who have dedicated their lives to Thee. [It is also applicable to a noble king who should take away wealth from the wicked]. II2II

౨౫౫. ఋషిః – జమదగ్నిః। దేవతా – ఆదిత్యాః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

ఇన్ద్రాతిరిక్తమ్ అన్యే కేకే గుణవర్ణనేన స్తోతవ్యా ఇత్యాహ.

౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨౩క ౨ర
౨౫౫. ప్ర మిత్రాయ ప్రార్యమ్ణే సచథ్యమృతావసో ।

౩ ౨ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
వరూథ్యే౩వరుణే ఛన్ద్యం వచః స్తోత్రం రాజసు గాయత ॥౩॥

౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩క ౨ ౩
ప. విః – ప్ర । మిత్రాయ – మి – త్రాయ । ప్ర । అర్యమ్ణే। సచథ్యమ్ । ఋతావసో – ఋతా –
౩క ౨ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౩
వసో । వరూథ్యే । వరు ణే । ఛన్ద్యమ్ । వచః । స్తోత్రమ్ । రాజసు । గాయత ॥౩॥

పదార్థః- ప్రథమేవా వాయ్వాదిపరః. హే **ఋతావసో** సత్యధన మానవ! పూర్వపదస్య దీర్ఘశ్ఛాన్దసః. త్వమ్ మిత్రాయ వాయవే. అయం వై వాయుర్మిత్రో యోఽయం పవతే. శ. ౬ । ౫ । ౭ । ౧౪. **అర్యమ్ణే** ఆదిత్యాయ. అర్యమా ఆదిత్యః, అరీన్ నియచ్ఛతి. నిరు. ౧౧ । ౨౩. అసౌ

వాఽఽదిత్యోఽర్యమా. తై. సం... ౨ । 3 । ౪ । ౧. అపి చ **వరూథ్యే** వరూథం శరీరరూపం గృహమ్, తస్మై హితాయ. వరూథమితి గృహనామ. నిఘం...3 । ౪. **వరుణే** వరుణాయ అగ్నయే. యో వై వరుణః, సోఽగ్నిః. శ. ౫ । ౨ । ౪ । ౧3. వరూథ్యే, వరుణే ఇత్యుభయత్ర చతుర్థ్యేకవచనస్య 'సుపాం సులుక్' అ. ౭ । ౧ । 3౯ ఇతి శే ఆదేశః. **సచథ్యమ్** సేవనార్థమ్. షచ సేచనే సేవనే చ. సచథః సేవనం, తదర్థమ్. అర్థార్థే యత్ ప్రత్యయః. **ఛన్ద్యమ్** ఛన్దోబద్ధమ్ **వచః** స్తుతివచనమ్ **(ప్ర ప్ర)** ప్రగాయ ప్రగాయ. పునరుక్తిర్దార్ఢ్యార్థా. గాయత ఇత్యుత్తరత్ర పాఠాత్ 'ఋతావసో' ఇత్యేకవచనానుసారేణ 'గాయ' ఇత్యూహనీయమ్. హే భ్రాతరః! యూయమపి **రాజసు** రాజమానేషు పూర్వోక్తేషు మిత్రార్యమవరుణేషు, తద్విషయే ఇత్యర్థః, **స్తోత్రమ్** స్తుతివచనమ్ **గాయత** గానవిషయీకురుత.

అథ ద్వితీయః ప్రాణపరః. హే **ఋతావసో** ఋతం ప్రాణాయామయజ్ఞ ఏవ వసు ధనం యస్య తాదృశ ప్రాణ సాధక! ఋతమితి యజ్ఞవాచకమ్ నిరుక్తే ప్రోక్తమ్. ఋతస్య యోగే యజ్ఞస్య యోగే ఇతి. నిరు. ౬ । ౨౨. త్వమ్ **మిత్రాయ** పూరకప్రాణాయ. ప్రాణో మిత్రమ్. జై. ఉ. 3 । 3 । ౬. **అర్యమ్ణే** కుమ్భకప్రాణాయ. పుప్ పుసయోః పూరితః యః అరీన్ రుధిరే విద్యమానాన్ రోగకృమీన్ నియచ్ఛతి తస్మై. కిఞ్చ, **వరూథ్యే** శరీరగృహస్య హితకరాయ **వరుణే** వరుణాయ రేచకప్రాణాయ. వారయతి బహిర్నిస్సారయతి శరీరస్థాని మలాని యః స వరుణః. **సచథ్యమ్** సహ పఠితుం యోగ్యమ్. షచ సమవాయే ధాతోర్బాహులకాదౌణాదికే 'అథ' ప్రత్యయే సచథః ఇతి, తదర్థమ్. **ఛన్ద్యమ్** ఛన్దోబద్ధమ్ **వచః** ప్రాణమహిమాత్మకం వచనమ్ **ప్ర ప్ర** ప్రకర్షేణ గాయ ఉచ్చారయ. హే ఇతరే ప్రాణసాధకాః! యూయమపి **రాజసు** ప్రదీప్తేషు పూర్వోక్తేషు పూరక - కుమ్భక - రేచకేషు ప్రాణేషు, తద్విషయే ఇత్యర్థః, **స్తోత్రమ్** ప్రాణమహత్వ ప్రతిపాదకం స్తోమమ్ **గాయత** మానపూర్వక ముచ్చారయత.

ప్రాణమహత్వ ప్రతిపాదక మన్త్రా అథర్వవేదే ౧౧ । ౪ ఇత్యత్ర ద్రష్టవ్యాః. యథా - నమస్తే ప్రాణ ప్రాణతే నమో అస్త్వపానతే. పరాచీనాయ తే నమః ప్రతీచీనాయ తే నమః సర్వస్మై త ఇదం నమః. అథ... ౧౧ । ౪ । ౮ ఇత్యాదికమ్.

అథ తృతీయః రాష్ట్రపరః. హే **ఋతావసో** ఋతం రాష్ట్రయజ్ఞ ఏవ వసు ధనం యస్య తాదృశ రాష్ట్ర భక్త! త్వమ్ ఇన్ద్రేణ సమ్రాజా సహ **మిత్రాయ** దేశే విదేశే చ మైత్రీ సన్దేశప్రసారకాయ రాజ్యాధికారిణే, **అర్యమ్ణే** న్యాయాధ్యక్షాయ రాజ్యాధికారిణే, **వరూథ్యే** వరూథం సైన్యం తస్మై హితాయ **వరుణే** శత్రునివారకాయ సేనాధ్యక్షాయ చ **సచథ్యమ్** సహగానయోగ్యమ్ **ఛన్ద్యమ్** ఛన్దోబద్ధం గీతమ్ **ప్ర ప్ర** ప్రకృష్టతయా ప్రగాయ. హే ఇతరే రాష్ట్రభక్తాః. యూయమపి **రాజసు** పూర్వోక్తానాం రాజ్యాధికారిణాం విషయే **స్తోత్రమ్** తత్తద్గుణవర్ణనపరం స్తుతిగీతం **గాయత** ప్రోచ్చారయత ॥3॥

అత్ర శ్లేషాలఙ్కారః. ॥3॥

భావార్థః-పరమాత్మనః సృష్టా యే వాయుసూర్యవహ్న్యాదయః, మనుష్యస్య శరీరే యే ప్రాణాదయః రాష్ట్రే చ యే విభిన్నా రాజ్యాధికారిణః సన్తి తేషాం గుణకర్మవర్ణనపూర్వకం తేభ్యో యథా యోగ్యం లాభాః సర్వైః ప్రాప్తవ్యాః. ॥3॥

ఎ.వి. ఈ మంత్రములో ఇంద్రుడేగాక ఇతర ఏ యే గుణధర్మములద్వార స్తుతించదగిన దేవతలుగలరో చెప్పబడినది. మంత్రముయొక్క దేవత ఆదిత్యుడు, అనగా అదితి పుత్రుడు మిత్రుడు, అర్యమా మరియు వరుణుడై యున్నారు.

పదార్థము :-మొదట వాయువు మున్నగు వాని పక్షములో :- (ఋతావసో) సత్యరూపధనాఢ్యులగు ఓ మానవులారా! మీరు (మిత్రాయ) వాయువుకొరకు (అర్యమ్ణే) ఆదిత్యుని కొరకు మరియు (వరూథ్యే) శరీరరూప గృహముయొక్క హితకారకమగు (వరుణే) అగ్నికొరకు (సచథ్యమ్) సేవించదగిన (ఛన్ద్యమ్) ఛన్దోబద్ధమగు (వచః) స్తుతివచనములను (ప్ర ప్ర) ఉత్తమ ప్రకారముగ గానమొనర్చుడు. మరీమరీ గానమొనర్చుడు. ఓ సోదరులారా! మీరుకూడ (రాజసు) ఉక్త శోభాయమానమగు వాయువు, ఆదిత్యుడు మరియు అగ్నిసంబంధములో (స్తోత్రమ్) స్తోత్రములను (గాయత) గానమొనర్చుడు.

రెండవది ప్రాణములపక్షములో :- (ఋతావసో) ప్రాణాయామరూప యజ్ఞమును ధనముగనెంచునట్టి ప్రాణ సాధకులారా! మీరు (మిత్రాయ) పూరకమగు ప్రాణముకొరకు (అర్యమ్ణే) కుంభక ప్రాణముకొరకు మరియు (వరూథ్యే) శరీరరూప గృహమున కహితకారకమగు (వరుణాయ) రేచక ప్రాణము సంబంధములో (సచథ్యమ్) కలసికట్టుగా చదవదగిన (ఛన్ద్యమ్) ఛన్దోబద్ధమగు (వచః) ప్రాణ మహిమనుగురించిన వచనములను (ప్ర ప్ర) ఉత్తమరీతిలో ఉచ్చరించుచుండుడు. మరియు ఇతర ప్రాణసాధకులారా! మీరుకూడ (రాజసు) ప్రదీప్తమగు పూరకరూప మరియు రేచకరూపప్రాణముల విషయములో (స్తోత్రమ్) ప్రాణముల మహిమను ప్రతిపాదితమొనర్చునట్టి స్తోత్రములను (గాయత) గానమొనర్చుడు.

ప్రాణముల మహత్వమును ప్రతిపాదించునట్టి ఛందోబద్ధమగు వేదమంత్రము (అథర్వ ౧౧-౪)లో చూడవలెను. అనగా లోపలకు చేరునట్టి పూరక ప్రాణములను మనము అనుకూలపరచుకొనవలెను. బయటకు వెళ్లునట్టి రేచక ప్రాణములను అనుకూలమొనర్చుకొనువలెను. మున్నగు అథర్వ ౧౧-౪-౦ మంత్రములను చూడవలెను.

మూడవది రాష్ట్ర పక్షములో :- (ఋతావసో) రాష్ట్రయజ్ఞమును ధనముగ నెంచునట్టి రాష్ట్రభక్తులారా! మీరు రాజురూప ఇంద్రునితో గూడ (మిత్రాయ) దేశవిదేశములలో మిత్రసందేశమును ప్రసారమొనర్చునట్టి రాజ్యాధికారికొరకు (అర్యమ్ణే) న్యాయాధ్యక్షునికొరకు మరియు (వరూథ్యే) సైన్యముల కొరకు హితకారకమగు (వరుణే) శత్రువినాశకుడగు సేనాపతికొరకు (సచథ్యమ్) కలిసి గానమొనర్చదగిన (ఛన్ద్యమ్) ఛన్దోబద్ధమగు గీతములను (ప్ర ప్ర) ఉత్తమ

రీతిలో గానమొనర్చుడు. ఇతర రాష్ట్రభక్తులారా! మీరుకూడ (రాజను) పూర్వోక్త రాజ్యాధికారుల విషయములో (స్తోత్రమ్) వాని వాని గుణవర్ణనల నొనర్చునట్టి స్తోత్రములను (గాయత) గానమొనర్చుడు. ॥౩॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. ॥౩॥

భావార్థము :- పరమేశ్వరుని సృష్టిలో ఏ వాయువు, సూర్యుడు మరియు అగ్నిమున్నగునవి మనుష్యుని శరీరములో ఏ ప్రాణములు మున్నగునవి మరియు రాష్ట్రములో ఏ యే విభిన్న రాజ్యాధికారులుగలరో వారి గుణకర్మలను వర్ణనయొనర్చుచు వానితో యోగ్యతానుసార లాభమును ఎల్లరును ప్రాప్తించుకొనుచుండవలెను. ॥౩॥

255. O wise man taking shelter in Truth! Sing a reverent song to God who is Friend of all, Dispenser of justice and the most acceptable Lord, our best Well wisher, pervading all luminous objects like the sun and the moon. Glorify according to the Vedic hymns that Lord and His devotees who arc friendly and just to all and who dispel all darkness, shedding light of knowledge every where and shining with their virtues. II3II

౨౫౬. ఋషిః – మేధాతిథిః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అథ కే కే పరమాత్మనం స్తువన్తీత్యాహ.

౩ ౧౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౨౫౬. అభిత్వా పూర్వపీతయ ఇన్ద్ర స్తోమేభిరాయవః।

౩ ౧౨ ౩ ౨ ౩ ౧ ౨
సమీచీనాస ఋభవః సమస్వరన్

౩ ౧ ౨ ౩ ౨
రుద్రా గృణన్త పూర్వ్యమ్ ॥౪॥

౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨
ప. వి: – అభి। త్వా। పూర్వపీతయే – పూర్వ – పీతయే। ఇన్ద్ర। స్తోమేభిః। ఆయవః।
౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧౨ ౩ ౧౨ర ౩ ౨
సమీచీనాసః – సమ్ – ఈచీనాసః। ఋభవః – ఋ – భవః। సమ్ – అస్వరన్। రుద్రాః।
౩ ౨
గృణన్త। పూర్వ్యమ్ ॥౪॥

పదార్థః-హే **ఇన్ద్ర** పరమేశ్వర! **పూర్వపీతయే** పూర్వా శ్రేష్ఠా పీతిః పానం రసాస్వాదో యస్య తస్మై ఆనన్దాయ. పూర్వశబ్దో మరుద్ వృధాదిత్వాదన్తోదాత్తః. బహువ్రీహౌ పూర్వపదప్రకృతి స్వరః. **ఆయవః** ఆయుష్మన్తో మనుష్యాః. ఆయవ ఇతి మనుష్యనామ. నిఘం...౨ । 3. **స్తోమేభిః** స్తోమైః స్తోత్రైః **త్వా** త్వామ్ **అభి** అభిష్టువన్తి. ఉపసర్గబలాద్ యోగ్య క్రియాధ్యాహారః. **సమీచీనాసః** సమీచీనాః సమ్యగ్ గతిమన్తః, శుభకర్మణి రతాః, పరస్పరం సఙ్గతా వా. సం పూర్వాద్ అఞ్చు గతౌ ఇత్యస్య రూపమ్. 'ఆజ్జసేరసుక్' అ. ౭ । ౧ । ౫౦ ఇతి జసోఽసుగాగమః. **ఋభవః** మేధావినః. ఋభురితి మేధావినామ. నిఘం. 3 । ౧౫. **సమస్వరన్** త్వాం సం స్తువన్తి. సం పూర్వాత్ స్వృ శబ్దో పతాపయోరితి ధాతోర్లడర్థే లఙ్. **రుద్రాః** సదుపదేశకాః ప్రాణసాధకాః స్తోతారః. రుద్ర ఇతి స్తోతృనామసు పఠితమ్. నిఘం...3 । ౧౬. ప్రాణా వై రుద్రాః. జై. ఉ. బ్రా. ౪ । ౨ । ౬. లక్షణయా ప్రాణవన్తః ప్రాణసాధకా వా. **పూర్వ్యమ్** పూర్వస్మిన్నపికాలే భవః పూర్వ్యః తమ్ సనాతనం త్వామ్ **గృణన్త** గృణన్తి అర్చన్తి. గృణాతిః అర్చతికర్మా. నిఘం. 3 । ౧౪. గౄశబ్దే, క్ర్యాదిః, లడర్థే లఙ్, ఆత్మనేపదం ఛాన్దసమ్. 'బహులం ఛన్దస్యమాఙ్యోగేఽపి' అ. ౬ । ౪ । ౭౫ ఇత్యడభావః॥౪॥

భావార్థః- ఆయుష్మన్తః సామాన్యజనాః, కర్మయోగినో మేధావిజనాః, సదుపదేశకాః స్తోతృ- జనాః, సర్వేఽపి యం పరమాత్మానమారాధ్నువన్తి సోఽస్మాభిరపికుతో నారాధనీయః.॥౪॥

౨౫౬. ఈ మంత్రములో ఎవరెవరు పరమాత్మను స్తుతించగలరను విషయము కలదు.

పదార్థము :-(ఇన్ద్ర) ఓ పరమేశ్వరా! (పూర్వపీతయే) దేనిచే దివ్యమగు రసాస్వాదన కలుగునో అట్టి ఆనందముకొరకు (ఆయవః) మనుష్యులు (స్తోమేభిః) స్తోత్రముల ద్వార (త్వా) తమ (అభి) నలువైపుల స్తుతియొనర్చుచుందురు (సమీచీనాసః) సమస్త శుభకార్యములలో సంలీనము అనగా పరస్పరము సంలగ్నమై (ఋభవః) మేధావులు (సమస్వరన్) మీ స్తుతి యొనర్చుచుందురు (రుద్రాః) ఉపదేశకులు, ప్రాణసాధకులు, స్తోతలగువారు (పూర్వ్యమ్) పూర్వకాలమందును విద్యమానమైయున్న అనగా సనాతనమగు తమ (గృణన్త) అర్చనలనొనర్చుచుందురు.॥౪॥

భావార్థము :- ఆయుష్మంతులు, సామాన్యప్రజలు, కర్మయోగులు, మేధావులు, సదుపదేశకులు, స్తోతలు మున్నగువారందరును ఏ పరమాత్మ నారాధించుచుండెదరో, ఆయన ఆరాధనయే మనముకూడ చేయుట శ్రేష్ఠము.॥౪॥

256. O Lord, wise devotees and all good people praise Thee sincerely with songs, in order to drink deep of the spiritual juice (of peace and bliss) before others. They glorify Thee as the First Cause, Eternal. II4II

౨౫౭. ఋషిః - నృమేధ పురుమేధౌ। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

అథ పరమేశ్వరః సేనాధ్యక్షశ్చ శత్రూన్ హన్యాదిత్యాహ.

౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౧౨
౨౫౭. ప్ర వ ఇన్ద్రాయ బృహతే మరుతో బ్రహ్మార్చత।
౩ ౧ ౨ ౩౨ ౩౧౨౩౧ ౨ ౩౧౨
వృత్రం హనతి వృత్రహా శతక్రతుర్వజ్రేణ శతపర్వణా ।౫॥

౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౧౨ర ౩ ౨
ప.వి:- ప్ర । వః । ఇన్ద్రా య । బృహతే । మరు తః । బ్రహ్మ-అర్చత । వృత్రమ్।
౩ ౩ ౨ ౩ ౨ ౩౧౨ ౩౨ ౩ ౧ ౨ర ౩౧౨
హనతి । వృత్రహా - వృత్ర -హా । శతక్రతుః - శత-క్రతుః । వజ్రే ణ । శతపర్వణా -
౩౨ ౩
శత- పర్వణా ।౫॥

పదార్థః-ప్రథమః పరమాత్మపరః. హే **మరుతః** మదీయాః ప్రాణాః ! **వః** యూయమ్ **బృహతే** మహతే **ఇన్ద్రాయ** పరమేశ్వరాయ **బ్రహ్మ** సామస్తోత్రమ్ **ప్ర అర్చత** ప్రేరయత. ధాతూనామనేకార్థత్వాద్ అర్చతిరత్ర ప్రేరణకర్మా. సః **వృత్రహా** పాపహన్తా **శతక్రతుః** బహుప్రజ్ఞః బహుకర్మా చ పరమేశ్వరః **శతపర్వణా** బహుముఖేన **వజ్రేణ** వీర్యేణ. వీర్యం వై వజ్రః. శ. ౭।౩।౧।౧౯. **వృత్రమ్** పాపమ్ **హనతి** హన్యాత్. 'హన్ హింసాగత్యోః, లేట్ ప్రయోగః, లేటోఽడాటౌ' అ. ౩।౪।౯౪ ఇత్యడాగమః.

అథ ద్వితీయో రాష్ట్రపరః. హే **మరుతః** రాష్ట్రవాసినః ప్రజాజనాః. **వః** యూయమ్ **బృహతే** మహతే **ఇన్ద్రాయ** వీరాయ నృపతయే సేనాధ్యక్షాయ వా **బ్రహ్మ** స్తోత్రమ్, ప్రార్థనావచనమ్ **అర్చత** ప్రేరయత. సః **వృత్రహా** అత్యాచారిణాం హన్తా **శతక్రతుః** అనేకేషాం శత్రువిధ్వంసకర్మణాం కర్తా సేనాధ్యక్షః **శతపర్వణా వజ్రేణ** శతకీలకయుక్తేన గదాదికేన వజ్రేణ, శతగోలకగోలికాధారకేణ శతఘ్నీభుశుణ్డ్యాదినా వా శస్త్రేణ **వృత్రమ్** రాష్ట్రోన్నతిప్రతిబన్ధకం మాయావినం శత్రుమ్ **హనతి** హన్యాత్ ।౫॥

అత్ర శ్లేషాలఙ్కారః. 'వృత్రం, వృత్ర' ఇత్యత్ర ఛేకానుప్రాసః, 'శత, శత' ఇత్యత్ర చ లాటానుప్రాసః. ॥౫॥

భావార్థః-యథా పరమేశ్వర ఉపాసకస్య కామక్రోధాదీన్ పాపాదీంశ్చ రిపూన్ హినస్తి, తథైవ సేనాధ్యక్షేణ రాష్ట్రస్య సర్వే శత్రవః సమూలమున్మూలనీయాః. ।౫॥

౨౫౭. ఈ మంత్రములో పరమాత్మ మరియు సేనాధిపతి మా శత్రువులను సంహరించవలెనను విషయము కలదు.

పదార్థము :-మొదట పరమాత్మ పక్షములో:- (మరుతః) నా ప్రాణములారా! (వః) మీరు (బృహతే) మహా (ఇన్ద్రాయ) పరమేశ్వరునకు (బ్రహ్మ) సామస్తోత్రములను (ప్ర అర్చత) అర్చననొనర్చుడు (వృత్రహా) పాపహంతకుడు (శతక్రతుః) అనంత సంతానముగల మరియు అనంతకర్మలుగల పరమేశ్వరుడు తన (శతపర్వణా) బహుముఖ (వజ్రేణ) వీర్యముచే (వృత్రమ్) పాపములను (హనతి) నష్టమొనర్చుగాక!

రెండవది రాష్ట్ర పక్షములో :- (మరుతః) రాష్ట్రవాసులగు ప్రజలారా! (వః) మీరు (బృహతే) మహా (ఇన్ద్రాయ) వీరుడగు సేనానాయకుని (బ్రహ్మ) స్తోత్రములు అనగా ప్రార్థన వచనములచే (అర్చత) ప్రేరితమొనర్చుడు (వృత్రహా) అత్యాచారుల నాతడు సంహారము (శతక్రతుః) శత్రు విధ్వంసక కార్యకర్తయగు సేనాధ్యక్షుడు (శతపర్వణా వజ్రేణ) వందలకొలది అస్త్ర శస్త్రములచే గూడ, గద మున్నగు వజ్రములచే, అనగా వందలకొలది గుండ్లు మరియు గోళీలచే సిద్ధముగనున్న తోపులు, తుపాకులు మున్నగు శస్త్రములచే (వృత్రమ్) రాష్ట్రోన్నతిలో ప్రతిబంధకులైయున్న మాయావులగు శత్రువులను (హనతి) హతమార్చెదరుగాక! ॥౫॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. 'వృత్రం, వృత్ర' ములలో ఛేకానుప్రాసము మరియు 'శత, శత' ములందు లాటానుప్రాసము గలదు. ॥౫॥

భావార్థము :-పరమశ్వరుడెటుల ఉపాసకుల కామక్రోధాదులు మరియు పాపములు మున్నగు శత్రువులను సంహరించునో అటులనే సేనాధ్యక్షుడు కూడ రాష్ట్రమునందలి శత్రు సమూహములను నిర్మూలనమొనర్చవలెను. ॥౫॥

257. O devotees! Sing to your Lofty Lord, a holy hymn of praise. The Almighty Lord, doer of innumerable wonderful deeds, slayer of ignorance and sins, destroys all evils with His might which protects noble people in a hundred ways. II5II

౨౫౮. ఋషిః - నృమేధ పురుమేధౌ। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

అథ మనుష్యా ఇన్ద్రస్య స్తుతిగీతాని గాతుం ప్రేర్యన్తే.

౨ ౧ ౨ర ౩ ౧ ౨ ౩౧ ౨
౨౫౮. బృహదిన్ద్రాయ గాయత మరుతో వృత్రహన్తమమ్ ।
౨ ౩ ౨ ౩౧౨ ౩ ౧ ౨
యేన జ్యోతిరజనయన్నృతావృధో
౩౨ ౩౨ ౩ ౧౨
దేవం దేవాయ జాగృవి ।౬॥

3 2 1 2ర 3 1 2ర 3 1 2ర 3
ప.వి:-బృహత్ । ఇన్ద్రాయ । గాయత । మరుతః । వృత్రహన్తమమ్ - వృత్ర -
1 2ర 1 2ర 1 2ర 1 2ర 3 1 2 3 1 2ర 3 2
హన్తమమ్ । యేన । జ్యోతిః । అజనయన్ । ఋతావృధః - ఋత - వృధః । దేవమ్ ।
3 1 2 1 2ర
దేవాయ । జాగృవి ॥౬॥

పదార్థః-హే **మరుతః** మనుష్యాః! యూయమ్ **ఇన్ద్రాయ** పరమైశ్వర్యవతే పరమాత్మనే **వృత్రహన్తమమ్** విఘ్నానాం పాపానాం చ అతిశయేన వినాశకం **బృహత్** 'త్వామిద్ధి హవామహే' (సామ ౨౩౪, ౮౦౯) ఇత్యస్యామృచి గీయమానం బృహదాఖ్యం సామగానమ్ **గాయత** గీతిపూర్వకం సలయముచ్చారయత, **యేన** గానేన **ఋతావృధః** సత్యస్య వర్ధయితారః సిద్ధా యోగినః, **దేవాయ** యోగాఙ్గేషు క్రీడతే సాధకాయ. దీవ్యతీతి దేవః. దివు క్రీడా విజిగీషాద్యర్థః, పచాద్యచ్. **దేవమ్** ప్రకాశమానమ్, **జాగృవి** జాగరణశీలమ్. జాగర్తీతి జాగృవిః. 'జశస్త్వాజాగృభ్యః క్విన్' ఉ. ౪ ।౫౫ ఇతి జాగృధాతోః క్విన్ ప్రత్యయః. తస్య నిత్వాద్ 'ఞ్నిత్యాదిర్నిత్యమ్' అ. ౬ ।౧ । ౧౯౧ ఇత్యాద్యుదాత్తత్వమ్. **జ్యోతిః** అన్తః ప్రకాశమ్ అజనయన్ జనయన్తి. అత్ర లడర్థే లఙ్.॥౬॥

భావార్థః-యేన సామగానేన సిద్ధా యోగినో యోగాభ్యాసినం శిష్యం యోగవిద్యాయాం నిష్ణాతం కుర్వన్తి తత్ సామగానమస్మాభిరపి గేయమ్. ॥౬॥

౨౫౮. ఈ మంత్రములో మనుష్యులకు పరమాత్మ స్తుతిగీతములగానమొనర్చు ప్రేరణ గలదు.

పదార్థము :-(మరుతః) ఓ మానవులారా! మీరు (ఇన్ద్రాయ) పరమైశ్వర్యవంతుడగు పరమాత్మకొరకు (వృత్రహన్తమమ్) విఘ్నములు మరియు పాపములను అతిశయముగ వినాశమొనర్చు (బృహత్) 'త్వామిన్ద్ర హవామహే' సామవేద ౨౩౪, ౮౦౯వ ఋచలపై గానమొనర్చబడు 'బృహత్' అనుపేరుగల సామగానములను (గాయత) గానమొనర్చుచుండును (యేన) ఏ గానములచే (ఋతావృధః) సత్యము నున్నతపరచునట్టి సిద్ధయోగులు (దేవాయ) యోగాంగములలో క్రీడల నొనర్చుచుండునట్టి సాధకులకు (దేవమ్) అట్టి ప్రకాశవంతము (జాగృవి) జాగరణశీలమగు (జ్యోతిః) అంతర్జ్యోతిని (అజనయన్) ఉత్పన్నమొనర్చి వేయుదురు.॥౬॥

భావార్థము :- ఏ సామగానముచే సిద్ధులైన యోగులు యోగాభ్యాసమొనర్చుచుండు శిష్యులను యోగవిద్యయందు నిష్ణాతుల నొనర్చుచుందురో అట్టి సామగానములను మనముకూడ గానమొనర్చుచుండవలెను. ॥౬॥

258. To the Almighty Lord sing the lofty hymn O devotees! that slays the sin best, whereby promoters of truth, create the light divine that ever wakes for the soul. II6II

౨౫౯. ఋషిః - వసిష్ఠః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

అథేన్ద్ర నామ్నా పరమేశ్వర ఆచార్యో నృపతిశ్చ ప్రార్థ్యతే.

౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨
౨౫౯. ఇన్ద్ర క్రతుం న ఆ భర పితా పుత్రేభ్యో యథా।

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
శిక్షా ణో అస్మిన్పురుహూత యామని

౩ ౧ ౨ర
జీవా జ్యోతి రశీమహి ॥౭॥

౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౧ ౨ర
ప. వి:- ఇన్ద్ర । క్రతుమ్ । నః । ఆ । భర । పితా । పుత్రేభ్యః - పుత్ - త్రేభ్యః । యథా ।
౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౧ ౨ర
శిక్ష । నః । అస్మిన్ । పురుహూత - పురు - హూత । యామ ని । జీవాః । జ్యోతిః ।
౩
అశీమహి ॥౭॥

భావార్థః-మనుష్యైర్విద్యావిస్తార -రిపు విజయ - చక్రవర్తిసామ్రాజ్య -మోక్షాదికం లక్ష్యం విధాయ మనోబుద్ధి ప్రాణజ్ఞానేన్ద్రియకర్మేన్ద్రియాదీని సాధనాని చోపయుజ్య కర్మణ్యతామంగీకృత్య పురుషార్థో విధేయో, యతోఽలసానాం పరమేశ్వరోఽపి సహాయకో న భవతి ।౬॥

౨౬౮. పురుషార్థియగు మనుష్యుడు మాత్రమే జీవితములో సఫలుడగుననునది ఈ మంత్రముయొక్క ఉద్దేశ్యము.

పదార్థము :-(దీర్ఘాయో) దీర్ఘాయుష్మంతుడవగు ఓ యజమానుడా! (అదేవః) దేవత, అనగా తేజోవంతులు మరియు మహత్వాకాంక్షలులేని (మర్త్యః) మనుష్యులు (తత్) అట్టి ప్రసిద్ధమగు (ఇషమ్) కోరుకొనునట్టి విజయము, సామ్రాజ్యము, మోక్షము మున్నగువానిని (న సీమ్ ఆప) పొందలేరు (యః) కాని ఏ యజమాని (ఏతశః) గతిశీలుడు మరియు కర్మణ్యుడై (ఏతగ్వా) జ్ఞానేంద్రియ, కర్మేంద్రియరూప లేక మనస్సు ప్రాణములవంటి అశ్వములను (చిత్) నిశ్చయముగనే (యుయోజతే) కార్యములలో నియుక్తమొనర్చుకొనునో, వారియెడ (ఇన్ద్రః) పరమేశ్వరుడుకూడ (హరీ) తన జ్ఞాన కర్మరూప అశ్వములను (యుయోజతే) నియుక్తమొనర్చును. అనగా జ్ఞాన కర్మలచే వారికి సహాయమొనర్చుచుండును. ।౬॥

భావార్థము :- మనుష్యులు విద్యావిస్తారము, శత్రువిజయము, చక్రవర్తిసామ్రాజ్యము, మోక్షము మున్నగువానిని లక్ష్యమున నుంచుకొని మనస్సు, బుద్ధి, ప్రాణము, జ్ఞానేంద్రియ, కర్మేంద్రియములు మున్నగు సాధనముల నుపయోగించుకొని కర్మణ్యత్వమును స్వీకరించి పురుషార్థమొనర్చవలెను. ఏలన సోమరులకు పరమేశ్వరుడు సైతము సహాయము చేయలేడు.।౬॥

268. O ever-enduring soul, the man who does not believe in God and is miserly, can not receive spiritual food and can not attain the desired goal, as it is only a man who possesses horses can yoke them and it is the sun that yokes horses in the form of the rays of various kinds, so it is only a yogi who can control his senses of perception and action. He can do so with the help of knowledge and devotion which are like his two steeds. II6II

౨౬౯. ఋషిః - నృమేధ పురుమేధౌ। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

అథ సర్వత్ర సమరేషు పరమేశ్వరో హవ్యోఽస్తీత్యాహ.

౨ ౩ ౧౨ ౩ ౨౩ ౧౨ ౩౧౨
౨౬౯. ఆ నో విశ్వాసు హవ్యమిన్ద్రం సమత్సు భూషత।

౨౩ ౧౨ ౩ ౧౨ ౩౧ ౨
ఉప బ్రహ్మాణి సవనాని వృత్రహన్పరమజ్యా ఋచీషమ ॥౯॥

౨ ౩ ౧౨ర ౧౨ర ౧౨ర ౩౧౨ ౩ ౧౨ర ౩
ప. వి: - ఆ । నః । విశ్వాసు । హవ్యమ్ । ఇన్ద్రమ్ । సమత్సు - స - మత్సు । భూషత ।
౧౨ర ౧౨ర ౧౨ర ౩ ౨ ౩ ౨
ఉప । బ్రహ్మాణి । సవనాని । వృత్రహన్ - వృత్ర - హన్ । పరమజ్యాః - పరమ - జ్యాః ।
౩
ఋచీషమ ॥౯॥

పదార్థః- హే మనుష్యాః! యూయమ్ **విశ్వాసు సమత్సు** సర్వేషు దేవాసుర సంగ్రామేషు. సమత్ ఇతి సంగ్రామనామ. నిఘం. ౨।౧౭. **నః** అస్మాకమ్ యుష్మాకం చ **హవ్యమ్** ఆహ్వాతుం యోగ్యమ్ **ఇన్ద్రమ్** శత్రువిదారకం పరమాత్మానమ్ **ఆ భూషత** నేతృపదే అలంకురుత. భూష అలఙ్కారే, భ్వాదిః. హే **వృత్రహన్** పాపాదీనామ్ అసురాణాం హన్తః ! హే **ఋచీషమ** వేదజ్ఞానాం సత్కర్తః !

ఋక్షు ఈషా గతిర్యేషాం తే ఋగీషాః, చకారస్య ప్రకృతిభావే ఋచీషాః, తాన్ మానయతీతి ఋచీషమః. మాన పూజాయామ్ ధాతోర్డ ప్రత్యయః' డిత్వాట్టిలోపః. యద్వా, హే స్తోతౄణాం మానప్రద! ఋచన్తి స్తువన్తీతి ఋచీషాః. ఋచ స్తుతౌ ధాతోర్బాహులకాదౌణాదిక ఈశన్ ప్రత్యయః. తాన్ మానయతీతి ఋచీషమః. యద్వా, ఋచీషమ స్తుత్యనురూప పరమాత్మన్! ఋచీషమః ఋచాసమః. నిరు. ౬ । ౨౩. **పరమజ్యాః** పరమాన్ ప్రబలాన్ కామక్రోధాదీన్ రిపూన్ జినాతి వినాశయతీతి తాదృశః. పరమోపపదాత్ జ్యా వయోహానౌ ఇతి ధాతోః క్విపి రూపమ్. త్వమ్ **బ్రహ్మాణి** అస్మాకం స్తోత్రాణి **సవనాని** జీవనయజ్ఞస్య బాల్య - యౌవన - వార్ధక్య - రూపాణి ప్రాతర్మాధ్యన్దినసాయంసవనాని **ఉప** ఉపగచ్ఛ ప్రాప్నుహి. ఉపసర్గశ్రుతేర్యోగ్య క్రియాధ్యాహారః ॥౭॥

భావార్థః-మనుష్యస్య జీవనే యే బాహ్యా ఆన్తరికాశ్చ దేవాసురసంగ్రామా ఉపతిష్ఠన్తి తేషు యది స పరమేశ్వరం స్మృత్వా తతో బలం యాచేత తర్హి సర్వానపి ప్రతిపక్షిణో జేతుమర్హతి. ॥౭॥

౨౬౯. ఈ మంత్రములో సకల యుద్ధములలో పరమేశ్వరుడు ఆహ్వానించదగినవాడను విషయము గలదు.

పదార్థము :- ఓ మానవులారా! మీరు (విశ్వాసు సమత్సు) సమస్త దేవాసుర సంగ్రామములందు (నః) మేము మరియు మీరెల్లరును (హవ్యమ్) పిలుచుకొనదగిన (ఇన్ద్రమ్) శత్రువిదారకుడగు పరమాత్మను (ఆభూషత) నాయక పదవిపై అలంకృతునిగ నొనర్చుకొనవలెను. (వృత్రహన్) పాపములు మున్నగు అసురులను నశింపజేయునట్టి (ఋచీషమ) వేదజ్ఞులను సత్కారమొనర్చునట్టి స్తోతలను మన్నించునట్టి, స్తుతికి అనురూపమగు ఓ పరమాత్మా! (పరమజ్యాః) ప్రబలమగు కామక్రోధాది శత్రువులను విధ్వంసమొనర్చు నీవు (బ్రహ్మాణి) మా స్తోత్రములను మరియు (సవనాని) జీవనరూప యజ్ఞముయొక్క బాల్యము, యవ్వనము, వృద్ధాప్యము వంటి; ప్రాతః కాలయజ్ఞము, మాధ్యందినసవనము మరియు సాయంకాలహవనములను (ఉప) ప్రాప్తించుకొనుచుండుడు. ॥౭॥

భావార్థము :- మానవుడు జీవితములో ఏ యే బాహ్య మరియు ఆంతరిక దేవాసుర యుద్ధములు సంభవించుచుండునో వానియందు పరమేశ్వరుని స్మరించుచు దానిచే లాభము, బలమును పొందుచుండినచో ప్రతి ప్రతిద్వంద్వి (శత్రువు) లను పరాజయమొనర్చుకొనుచుండగలడు. ॥౭॥

269. Put on as your ornament, in every field of battle (external as well as internal) the Adorable Lord. O Slayer of sins, Ever Victorious, Worthy of the highest praise, come within our hearts to listen to the praises and prayers offered to Thee in our daily sacrifices. Let our songs glorify Thee. II7II

౨౭౦. ఋషిః – వసిష్ఠః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అథ జగతి విద్యమానం సర్వం ధనం పరమాత్మన ఏవేత్యాహ.

౧ ౨ర ౩౨ఉ ౩ ౧ ౨ ౩ ౨
౨౭౦. తవేదిన్ద్రావమం వసుత్వం పుష్యసి మధ్యమమ్ ।

౩ ౨ ౨ర ౩౧౨ ౩౧౨౩ ౧౨
సత్రా విశ్వస్య పరమస్య రాజసి న కిష్ట్వా గోషు వృణ్వతే ।౮॥

౧౨ర ౩ ౨ ౧౨ర ౩ ౨ ౩౨
ప. విః – తవ – ఇత్ । ఇన్ద్ర । అవమమ్ । వసు । త్వమ్ । పుష్యసి । మధ్యమమ్ । సత్రా।

౧౨ర ౩౧౨ ౩ ౨౩ ౧ ౨ర ౩
విశ్వస్య । పరమస్య। రాజసి । న కిః । త్వా । గో షు । వృణ్వతే ।౮॥

పదార్థః- హే **ఇన్ద్ర** పరమైశ్వర్యవన్ జగదీశ్వర! **అవమమ్** అవరం పృథివీస్థం శరీరస్థం వా **వసు** ధనమ్ **తవ ఇత్** తవైవ అస్తి. **త్వమ్** త్వమేవ **మధ్యమమ్** మధ్యలోకేఽన్తరిక్షే మనోలోకే వా విద్యమానమ్ ధనమ్ **పుష్యసి** పరి పుష్ణాసి. **సత్రా** సత్యమేవ సర్వదా వా, త్వమ్ **విశ్వస్య** సర్వస్య **పరమస్య** పరమే ద్యులోకే ఆత్మలోకే వా విద్యమానస్య ధనస్యాపి **రాజసి** రాజా వర్తసే. **త్వా** త్వామ్ **గోషు** పృథివ్యాదిలోకేషు, యద్వా గవాద్యైశ్వర్యాణాం దానేషు, **నకిః** నైవ కేచిత్ **వృణ్వతే** వారయితుం శక్నువన్తి. వృఞ్ వరణే స్వాదిః, అత్ర వారణార్థః. ॥౮॥

భావార్థః- అవమే పృథివీలోకే యద్ రజత - హిరణ్య - మణి - ముక్తా - హీరక - కన్ద - ఫల - రస - ధేను - తురగ సన్తానాదికం వసు విద్యతే, మధ్యేఽన్తరిక్షలోకే యద్ విద్యున్మేఘగ్రహచన్ద్రాదికమ్ ఐశ్వర్యం వర్తతే, పరమే ద్యులోకే చ యత్ సూర్యరశ్మితారామణ్డలాదికం విత్తం వర్వర్తి, తస్య సర్వస్య పరమేశ్వర ఏవ రాజాఽస్తి. తథైవాస్మాకమధ్యాత్మ జగతి స్థూలశరీరస్య త్వగస్థిమజ్జావీర్యజ్ఞానేన్ద్రియకర్మేన్ద్రియాదిరూపం యద్ వసు విద్యతే, మధ్యమస్య మనోలోకస్య యన్మనోబుద్ధి చిత్తాహఙ్కారరూపం తత్తత్సంకల్పబలాదిరూపం చ యద్ వసు వర్తతే, పరమలోకస్య ఆత్మనశ్చ యద్ జ్ఞానాదికమైశ్వర్యం విద్యతే తస్యాపి పరమేశ్వర ఏవ శాసకః పోషకశ్చాస్తి. తస్య పరమేశ్వరస్య పృథివ్యాదిలోకేషు కుత్రాపి గతిర్న విహన్యతే. స స్వకీయాదైశ్వర్యాత్ యత్కిఞ్చిదపి గవాదికం యస్మై కస్మైచిద్ దాతుమిచ్ఛతి తస్మై తస్య దానమపి న కశ్చిద్ వారయితుం శక్నోతి. ।౮॥

౨౭౦. ప్రపంచమునందలి సమస్తధనము పరమాత్మదేయని ఈ మంత్రమున వర్ణించబడినది.

పదార్థము :- (ఇన్ద్ర) పరమైశ్వర్యవంతుడవగు ఓ జగదీశ్వరా! (అవమమ్) దిగువది, అనగా పృథివి, లేక శరీరమునందుగల (వసు) ధనము (తవ ఇత్) నీదే. (త్వమ్) నీవు మాత్రమే

(మధ్యమమ్) మధ్యలోకము అనగా అంతరిక్షములో లేక మనోరూప లోకములో గల ధనమును (పుష్యసి) పరిపుష్టియొనర్చుదువు. (సత్రా) వాస్తవముగనే నీవు (విశ్వస్య) సమస్త (పరమస్య) ఉన్నత ద్యోలోకములో, లేక ఆత్మలోకములో నున్న ధనమునకు గూడ (రాజసి) రాజువై యున్నావు. (త్వా) నిన్ను (గోషు) పృథివి మున్నగు లోకములలో, లేక గోవులు మున్నగు ధనముల దానములందు (న కిః) ఎవ్వరుకూడ (వృణ్వతే) నిలుపలేరు, ఆపజాలరు.।౮॥

భావార్థము :- దిగువదగు భూలోకములో వెండి, బంగారము, మణులు మాణిక్యములు, మరకత, మౌక్తికములు, కందమూలములు, రసములు, గోవులు, అశ్వములు, సంతానము మున్నగునవి ఐశ్వర్యములు. మధ్యనగల అంతరిక్షమునందు విద్యుత్తు, మేఘములు, గ్రహములు, సూర్యచంద్రాదులు ఐశ్వర్యములు. మరియు ఊర్ధ్వలోకమగు ద్యోలోకములో ఏ సూర్యకిరణములు, తారామండలము మున్నగు ధనములు గలవో అవియన్నిటికి రాజు పరమేశ్వరుడే. అదేవిధముగ మన ఆధ్యాత్మ జగములో స్థూలశరీరముయొక్క త్వచ, ఎముకలు, మజ్జ, వీర్యము, జ్ఞానేంద్రియములు, కర్మేంద్రియములు మున్నగు ఏ ధనముగలదో; మధ్యలోకమగు ఏ మనస్సు బుద్ధి, చిత్తము, అహంకారరూప ధనముగలదో మరియు పరమలోకమగు ఆత్మయొక్క ఏ జ్ఞానము మున్నగు ఐశ్వర్యములు గలవో వానికికూడ రాజు పరమేశ్వరుడే య్యై యున్నాడు. ఈ యన్నిటికి ఆయనయే శాసకుడు మరియు పోషకుడైయున్నాడు. అట్టి పరమేశ్వరుని నడకను పృథివి మున్నగు లోకములందెవ్వరును నిలుపజాలరు. ఆయన తన ఐశ్వర్యములనుండి ఏవైనను గోవులు మున్నగు ధనములను ఎవ్వరికైనను ఈయదలచినను అట్టి దానమునందును ఎవ్వరును ఏ విధమగు విఘ్నములను గలిగించజాలరు.।౮॥

270. O Lord! This earth is Thy wealth. It is Thou that supportest the middle region. Thou art truly the Sovereign of the highest region. There is none in all these regions who can withstand Thee or resist Thee, as Thou art the Almighty Omnipresent Supreme Being. II8II

౨౭౧. ఋషిః - మేధాతిథిర్మేధ్యాతిథిశ్చ। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

అథ పరమాత్మానం రాజానం వా౽౽హ్వయతి.

౨ర ౩ ౧ ౨ ౩ ౨ ౩౨ ౩ ౧౨
౨౭౧. క్వేయథ క్వేదసి పురుత్రా చిద్ధి తే మనః।

౧౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
అలర్షి యుధ్మ ఖజకృత్పురన్దర ప్ర గాయత్రా అగాసిషుః ।౯॥

ప. వి:- క్వ - ఇయథ । క్వ - ఇత్ । అసి । పురుత్రా । చిత్ - హి । తే । మనః । అలర్షి । యుధ్మ । ఖజకృత్ - ఖజ - కృత్ । పురన్దర - పురమ్ - దర । ప్ర । గాయత్రాః । అగాసిషుః ॥౯॥

పదార్థః- హే ఇన్ద్ర జగదీశ్వర రాజన్ వా! త్వమ్ **క్వ** కుత్ర **ఇయథ** ఇయేథ గతోఽసి. ఇణ్ గతౌ ధాతోర్లిటి మధ్యమైకవచనే 'ఇయయిథ, ఇయేథ' ఇత్యస్య స్థానే ఛాన్దసం రూపమ్. **క్వ ఇత్** కుత్ర ఖలు **అసి** విద్యసే? **పురుత్రాచిత్** బహుషు ఏవ, బహూనామ్ ఉద్ధారే ఇత్యర్థః. పురు ఇతి బహునామ. నిఘం...౩।౧. 'దేవమనుష్య పురుష పురుమర్త్యేభ్యో ద్వితీయాసప్తమ్యోర్బహులమ్. అ. ౫।౪।౫౬' ఇతి సప్తమ్యర్థే త్రా ప్రత్యయః. **తే** తవ **మనః** చిత్తమ్, తిష్ఠతీతి శేషః. హే **యుధ్మ** యుద్ధ కుశల! యోద్ధుం శీలం యస్య స యుధ్మః. యుధ సమ్ప్రహారే ధాతోః 'ఇషియుధీన్ధి... ఉ. ౧।౧౪౫' ఇతి మక్ ప్రత్యయః. హే **ఖజకృత్** శత్రుమన్థనకర్తః! ఖజ మన్థే. శత్రుమన్థనకారణాదేవ ఖజ ఇతి సంగ్రామనామ. నిఘం...౨।౧౭. హే **పురన్దర** శత్రుపురాం విదారయితః! త్వమ్ **అలర్షి** ఇయర్షి, కర్మవ్యాపృతోఽసి. ఋ గతౌ ధాతోర్లటి, సిపి 'దాధర్తి దర్ధర్తి. అ. ౭।౪।౬౫' ఇత్యభ్యాసస్య హలాదిశేషాభావః, రేఫస్య లత్వమ్ ఇత్వాభావశ్చ నిపాత్యతే. **గాయత్రాః** ప్రభుస్తుతేః రాష్ట్రగానస్య వా గాయకా జనాః **ప్ర అగాసిషుః** ప్రకర్షేణ తవ యశోగానం కుర్వన్తి.

వస్తుతః పరమాత్మాఽస్మాన్ పరిత్యజ్య న కుత్రాపి గచ్ఛతి, వయమేవ తం పరిత్యజామః. భాషాశైలీయం యత్ స్వాత్మన ఉపాలమ్భస్థానే పరమాత్మోపాలభ్యతే. క్వచిత్ పరమాత్మని నిరనుగ్రహే సతి స్వాత్మైవోపాలబ్ధః. యథా - "కిమాగ ఆస వరుణ జ్యేష్ఠం యత్ స్తోతారం జిఘాంససి సఖాయమ్. ప్ర తన్మే వోచో దూళభ స్వధావోఽవ త్వానేనా నమసా తుర ఇయామ్" ఋ. ౭।౮౬।౪ ఇతి. సేయం ద్వివిధాపి శైలీ వేదేషు సమ్ప్రయుక్తా. నృపతిపక్షే తు శత్రుపీడితైః ప్రజాజనైర్ నృపతిరాహూయతే సముద్ బోధ్యతే చేతి జ్ఞేయమ్. ॥౯॥

అత్రార్థ శ్లేషోఽలఙ్కారః. 'క్వే, క్వే' ఇతి ఛేకానుప్రాసః. 'యుధ్మ, ఖజకృత్, పురన్దర' ఇత్య- త్ర చ పునరుక్తవదాభాసః.॥౯॥

భావార్థః-యథా కామక్రోధాదిభిః శత్రుభిః పీడితా జనాః సహాయతార్థం పరమాత్మాన- మాహ్వయన్తి, తథైవ మానవశత్రుభి ర్దైవీభిర్విపత్తిభిశ్చ సముద్వేజితా ఆర్తాః ప్రజాజనా రాజానమాకారయన్తి.॥౯॥

౨౭౧. ఈ మంత్రములో పరమాత్మను మరియు రాజును ఆహ్వానించబడినది.

పదార్థము :- ఓ ఇన్ద్ర జగదీశ్వరా! లేక రాజా! నీవు (క్వ) ఎచ్చటికి (ఇయథ) వెళ్లితివి? (క్వ ఇత్) ఎచ్చట(అసి) ఉన్నావు? (పురుత్రా చిత్) అందరిలో, అనగా అందరినుద్ధరించుటయందు (తే) నీయొక్క (మనః) మనస్సు చేరియున్నది. (యుధ్మ) ఓ యుద్ధకుశలుడా! (ఖజకృత్) శత్రు విధ్వంసకా! (పురన్దర) శత్రువుల నగరములను విదీర్ణమొనర్చువాడా! (అలర్షి) నీవు గతిశీలుడవు, అనగా కర్మణ్యుడవు (గాయత్రాః) పరమాత్మ స్తుతులను, అనగా రాష్ట్రకీర్తనలను గానమొనర్చువారు (అగాసిషుః) నీ యశోగానమొనర్చుచున్నారు.।౯॥

వాస్తవమునకు పరమేశ్వరుడు మనను వదలి ఎచ్చటికిని వెళ్లిపోడు, మనమే ఆయనను వదలివేయుచుందుము. ఇది భాషాశైలియై యున్నది. స్వయమునకు దూషణ అనగా ఎత్తిపొడుపు స్థానమున పరమాత్మకు ఉపాలంభనమొనర్చబడుచున్నది. అచ్చటచ్చట పరమాత్మ అనుగ్రహించనపుడు స్వయమునకే ఉపాలంభనమొనర్చుకొనబడుచున్నది. ఎట్లన, ' ఓ వరుణ పరమాత్మా! నా నుండి ఎట్టి అపరాధముజరిగినదని నీవు నీ భక్తులలో గొప్ప స్తోతను వధించదలచినావు? అట్టి నా అపరాధమేదియో, నా స్మరణకు తెమ్ము. దానివల్ల నేను అట్టి అపరాధమును నమస్కారపూర్వకముగ నీ శరణమునకు రాగలుగుదును. (ఋ.౭.౮౬-౪.) ఇట్టి రెండువిధములగు శైలి వేదములందు ప్రయుక్తమైయున్నది. రాజు పరక అర్థములో శత్రుపీడితులైన ప్రజలు రాజును మొరలిడుకొనుచున్నారు. మరియు వారికి ఉద్బోధన నిచ్చుచున్నారని తెలిసికొనవలసినది.।౯॥

ఈ మంత్రములో అర్థశ్లేషాలంకారము గలదు. 'క్వే క్వే' లో ఛేకానుప్రాసము మరియు 'యుధ్మ, ఖజకృత్, పురన్దర' లలో పునరుక్తవదాభాసము గలదు.।౯॥

భావార్థము :- ఎటుల కామక్రోధములు మున్నగు శత్రువులచే పీడితులైనవారు సహాయముకొరకు పరమాత్మను పిలిచెదరో, అటులనే మానవశత్రువులచే మరియు దైవీ విపత్తులచే వ్యాకుల మొనర్చబడిన ఆర్తజనులు రాజును పిలిచెదరు.।౯॥

271. What regions art Thou traversing and where art Thou to be found? The answer to these question is Thy knowing power is everywhere. O Creator of the World! O Destroyer of bondage, O Great Hero! Thou art everywhere. Devotees always sing Thy songs. II9II

౨౭౨. ఋషిః - కలిః। దేవతా - ఇన్ద్రః। ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

అథ పరమాత్మవిషయో రాజవిషయశ్చోచ్యతే.

౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨
౨౭౨. వయమేనమిదా హ్యోఽపీపేమేహ వజ్రిణమ్।
౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨
తస్మా ఉ అద్య సవనే సుతం
౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨
భరా నూనం భూషత శ్రుతే ॥౧౦॥

౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౧ ౨ర ౩
ప. వి:- వయమ్ - ఏనమ్। ఇదా। హ్యః। అపీపేమ। ఇహ। వజ్రిణమ్। తస్మై। ఉ।
౨ ౩ ౨ ౩ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨
అద్య- అ - ద్య। సవనే। సుతమ్। భర - ఆ। నూనమ్। భూషత। శ్రుతే ॥౧౦॥

పదార్థః- ప్రథమోఽధ్యాత్మపరః. **వయమ్** ఉపాసకాః **ఏనమ్** ఏతం విశ్రుతగుణమ్ **వజ్రిణమ్** దుర్జనేషు దుర్గుణేషు వా వజ్రధారిణం, స్వశక్త్యా తేషాం వినాశక మిత్యర్థః, ఇన్ద్రం పరమేశ్వరమ్ **ఇదా** ఇదానీమ్. 'తయోర్దార్హిలౌ చ ఛన్దసి.' అ. ౫।౩।౨౦ ఇతి ఇదమ్ శబ్దాత్ కాలేఽర్థే సప్తమ్యా దా ఆదేశః. **హ్యః** గతదివసే చ **ఇహ** అస్మిన్ ఉపాసనాయజ్ఞే **అపీపేమ** స్తుతిగానేన స్వహృది అవర్ధయామ, ప్రసాదితవన్తః ఇత్యర్థః. ఓప్యాయీ వృద్ధౌ ధాతోర్ణిజన్తాత్ యఙ్ లుకి ప్యాయః పీ ఆదేశే రూపమ్. హే భ్రాతః! త్వమపి తస్మై **ఉ** తస్మై ఇన్ద్రాయ పరమేశ్వరాయ ఖలు **అద్య** అస్మిన్ దినే **సవనే** జీవనయజ్ఞే **సుతమ్** శ్రద్ధారూపం సోమరసమ్ **భర** హృదయే ధారయ అర్పయవా. భృఞ్ భరణే భ్వాదేః హృఞ్ హరణే ఇత్యస్య వా రూపమ్. హే సఖాయః! యూయమ్ సర్వేఽపి **నూనమ్** నిశ్చయేన **శ్రుతే** వేదాదిద్వారా తన్మహిమ్ని శ్రుతే సతి ఆభూషత తం స్తోత్రరూపైరుపహారైరలఙ్కురుత తేన స్వహృదయం వా అలంకురుత. భూష అలఙ్కారే, భ్వాదిః.

అథ ద్వితీయో రాష్ట్రపరః. **వయమ్** జనాః **వజ్రిణమ్** దుష్టేషు శత్రుషు తస్కరవఞ్చకలుణ్ఠకాదిషు చ వజ్రహస్తం, దణ్డధారిణమ్ **ఏనమ్** ఇన్ద్రం సమ్రాజమ్ **ఇదా** ఇదానీం వర్తమానకాలే **హ్యః** గతే చ కాలే **ఇహ** అస్మిన్ రాష్ట్రయజ్ఞే **అపీపేమ** కరప్రదానేన వర్ధితవన్తః. హే భ్రాతః! త్వమపి **తస్మై ఉ** తస్మై సమ్రాజే **అద్య** అద్యతనే కాలే **సవనే** రాష్ట్రయజ్ఞే **సుతమ్** స్వకీయాత్ ఆయరాశేరభిషుతం పృథక్ కృతం రాజదేయం కరమ్ **భర** ప్రదేహి. హే ఇతరే ప్రజాజనాః! యూయమపి **నూనమ్** నిశ్చయేన **శ్రుతే** తదాదేశే ఆకర్ణితే సతి, తమ్ **ఆభూషత** స్వస్వదేయాదేయాంశదానేన అలఙ్కురుత. ॥౧౦॥

అత్ర శ్లేషాలఙ్కారః. ॥౧౦॥

భావార్థః-సర్వైర్మనుష్యైర్దుర్జనానాం దుర్గునానాం చ వినాశకః సజ్జనానాం సద్గుణానాం చ పోషకఃపరమేశ్వర ఉపాసనీయః. తథైవదుష్టానాంరిపూణాం, చౌరలమ్పటప్రతారకలుణ్ఠకాదీనామ్, అశాన్తి ప్రసారకాణాం చ దణ్డయితా సజ్జనానాం శాన్తి ప్రియాణాం చ నివాసకః సమ్రాడపి సర్వైః కరపద్రానేన సమ్మానసీయః.॥౧౦॥

అత్రేన్ద్రస్య గుణానుపవర్ణ్య తన్మహిమానం గాతుం ప్రేరణాత్, తతో గృహాదికస్య యాచనాత్, తస్యాహ్వానాద్, ఇన్ద్రనామ్నా నృపాదీనాంచాపి వర్ణనాదేతత్దశత్యర్థస్య పూర్వదశత్యర్థేన సంగతిరస్తి.

ఇతి తృతీయే ప్రపాఠకే ద్వితీయార్ధే తృతీయా దశతిః.

ఇతి తృతీయాధ్యాయే చతుర్థః ఖణ్డః.

౨౭౨. ఈ మంత్రములో పరమాత్మ మరియు రాజు విషయము కలదు.

పదార్థము :- మొదట అధ్యాత్మపక్షములో :- (వయమ్) ఉపాసకులమగు మేము (వజ్రిణమ్) దుర్జనుల మరియు దుర్గుణముల యెడ వజ్రధారి, అనగా వానిని నష్టపరచు (ఏనమ్) ప్రసిద్ధ గుణములుగల ఈ ఇంద్ర పరమేశ్వరుని (ఇదా) ఈ సమయమున మరియు (హ్యః) రేపు (ఇహ) ఈ ఉపాసనా యజ్ఞములో (అపీపేమ) స్తుతిగానముచే సంతోషపరచబడినాము. ఓ సోదరా! నీవుకూడ (తస్మై ఉ) అట్టి ఇంద్ర పరమాత్మకొరకు (అద్య) నేడు (సవనే) నీ జీవనయజ్ఞములో (సుతమ్) శ్రద్ధారూపసోమరసమును (భర)హృదయమున ధారణమొనర్చుము. లేక అర్పణమొనర్చుము. ఓ స్నేహితులారా! మీరెల్లరును (నూనమ్) నిశ్చయముగనే (శ్రుతే) వేదములు మున్నగువానిద్వార ఆయన మహిమను ఆయనను (ఆభూషత) స్తోత్రరూప ఉపహారములచే అలంకృతునిగనొనర్చుడు.

రెండవది రాష్ట్రపక్షములో :- (వయమ్) మేము (వజ్రిణమ్) దుష్ట శత్రువులను మరియు చోరులు బందిపోటులు, దొంగలు మున్నగువారియెడ దండధారులము (ఏనమ్) ఇట్టి మా సమ్రాట్టును (ఇదా) వర్తమాన కాలములో మరియు (హ్యః) భూతకాలములో (ఇహ) ఈ రాష్ట్రయజ్ఞములో (అపీపేమ) కప్పము, లేక పన్నులను చెల్లించుట ద్వార పెంపొందించినాము. ఓ సోదరా! నీవుకూడ (తస్మై ఉ) ఆ సమ్రాట్టుకొరకు (అద్య) నేడు (సవనే) రాష్ట్రరూప యజ్ఞములో (సుతమ్) నీ రాబడి మొత్తమునుండి వేరుచేయబడిన రాష్ట్రపు పన్నును (భర) చెల్లించుము. మరియు ప్రజలారా! మీరుకూడ (నూనమ్) నిశ్చయపూర్వకముగ (శ్రుతే) రాజాజ్ఞను వినినతోడనే రాజుకు (ఆభూషత) ఈయవలసిన తమ తమ అంశములను చెల్లించి అలంకృతునిగ నొనర్చుడు.॥౧౦॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు.॥౧౦॥

భావార్థము :-మనుష్యులు దుర్జనులను, దుర్గుణములను నాశమొనర్చుచు సజ్జనులను, సద్గుణములను పోషించునట్టి పరమేశ్వరుని ఉపాసించవలెను. అదే విధముగ దుష్టశత్రువులు,

చోరులు, లంపటులు, బందిపోటులు, హంతకులు మున్నగువారిని మరియు అశాంతిని వ్యాప్తపరచువారిని దండించువారగు సజ్జనులు శాంతి ప్రేమలను వసింపజేయుచుండు చక్రవర్తి పన్ను అనగా టాక్సునుకూడ సమయముపై చెల్లించుచు సమ్మానమొనర్చుచుండవలెను. ॥౧౦॥

ఈ దశతియందు ఇంద్రుని గుణములను వర్ణించి ఆయన మహిమను గానమొనర్చుప్రేరణ యుండుటవల్ల, దీనిచే గృహములు మున్నగువాని యాచనయుండుటవల్ల, ఆయన ఆహ్వానముండుటవల్లను మరియు ఇంద్ర నామముచే రాజు మున్నగువారి వర్ణనయునుండుటవల్ల ఈ దశతియొక్క విషయమునకు పూర్వదశతి విషయముతో సంబంధముగలదని ఎరుగవలెను.

మూడవ ప్రపాఠకములో ద్వితీయార్ధమునందలి మూడవ దశతి ముగిసినది.

మూడవ అధ్యాయములో నాల్గవఖణ్డము సమాప్తము.

272. We have pleased God The Destroyer of all sin and misery by our true devotion in the past. O devotees bring the juice of devotion combined with knowledge to day in this famous Vedic sacrifice and adorn Him in the shrine of your hearts. II10II



చతుర్థీదశతిః

౨౭౩. ఋషిః - పురుహన్మా। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

అథ పరమాత్మనో రాజ్ఞశ్చ గుణాన్ వర్ణయతి.

౧ ౨ర ౩ ౨ఉ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౨౭౩. యో రాజా చర్షణీనాం యాతా రథేభిరధ్రిగుః ।

౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩
విశ్వాసాం తరుతా పృతనానాం జ్యేష్ఠం

౧ ౨ ౩ ౨ ౩ ౨
యో వృత్రహా గృణే ॥౧॥

౨ ౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౧ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩
ప.వి:- యః । రాజా । చర్షణీనామ్ । యాతా । రథేభిః । అధ్రిగుః - అధ్రి - గుః।

౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨
విశ్వాసామ్ । తరుతా । పృతనానామ్ । జ్యేష్ఠమ్ । యః । వృత్రహా - వృత్ర - హా । గృణే ॥౧॥

పదార్థః-ప్రథమః పరమాత్మపరః. **యః** ఇన్ద్రః పరమేశ్వరః **చర్షణీనామ్** మనుష్యాణామ్ **రాజా** సమ్రాట్, **రథేభిః** రథైరివ ఇతి లుప్తోపమమ్, **యాతా** సజ్జనాన్ గన్తా, **అధ్రిగుః** అధృతగమనః, శత్రుభిరప్రతిరుద్ధగతిః, **విశ్వాసామ్** సమస్తానామ్ **పృతనానామ్** శత్రుసేనానామ్, కామజక్రోధజాదిగణానామ్ **తరుతా** ఉల్లఙ్ఘయితా, పరాజేతా వర్తతే. తౄ ప్లవనసంతరణయోః తృచి 'గ్రసితస్కభితస్తభిత... అ. ౭. ౨. ౩౪' ఇతి ఉడాగమో నిపాత్యతే. **యః** యశ్చ ఇన్ద్రః పరమేశ్వరః **వృత్రహా** పాపహన్తా విద్యతే, తమ్ **జ్యేష్ఠమ్** గుణైః ప్రశస్యతమమ్, అనాదిత్వాత్, వయసాఽపి చ వృద్ధతమమ్. అతిశయేన ప్రశస్యో వృద్ధో వేత్యర్థే ఇష్ఠని 'జ్య చ' 'వృద్ధస్య చ' అ. ౫। ౩। ౬౧, ౬౨ ఇతి క్రమశః ప్రశస్య వృద్ధాభ్యాం జ్యాదేశః. అహమ్ **గృణే** స్తౌమి అర్చామి వా. గౄ శబ్దే, క్ర్యాదిః, గృణాతిః అర్చతికర్మా. నిఘం...౩।౧౪. స్తుతికర్మా. నిరు. ౩।౫.

కామజక్రోధజగణాః మనునా ఏవం వర్ణితాః - మృగయాక్షో దివాస్వప్నః పరివాదః స్త్రియో మదః. తౌర్యత్రికం వృథాట్యా చ కామజో దశకో గణః. పైశున్యం సాహసం ద్రోహ ఇర్ష్యాసూయార్థ దూషణమ్. వాగ్దణ్డజం చ పారుష్యం క్రోధజోఽపి గణోఽష్టకః (మను. ౭। ౪౭, ౪౮). ఏవం లోభాదిగణా అపి విజ్ఞేయాః. ఉపాసనాప్రతిరోధకాన్ తాన్ శత్రుగణాన్ పరమేశ్వరః పరాజయతే.

అథ ద్వితీయః రాజపరః. **యః చర్షణీనామ్** మానుషీణాం ప్రజానామ్ **రాజా** సమ్రాట్, **రథేభిః** జలస్థలాన్తరిక్షయానైః **యాతా** గన్తా, **అధ్రిగుః** అప్రతిరుద్ధగమనః, కిఞ్చ **విశ్వాసామ్** సర్వాసామ్ **పృతనానామ్** రిపుసేనానామ్ **తరుతా** పరాజేతా విద్యతే, **యః** యశ్చ **వృత్రహా** విఘ్నకారిణాం శత్రూణాం హన్తాఽస్తి, తమ్ **జ్యేష్ఠమ్** వీరత్వాదిగుణైః ప్రశస్యతమమ్ ఇన్ద్రం రాజానమ్ **గృణే** ఆహ్వయామి, స్తౌమి, ప్రోత్సాహయామి, సత్కరోమి చ.॥౧॥

అత్ర శ్లేషాలఙ్కారః. పరమేశ్వరపక్షే 'యాతా రథేభిః' ఇత్యత్ర వ్యంగ్యోత్ప్రేక్షా.॥౧॥

భావార్థః-యథా బ్రహ్మాణ్డస్య రాజరాజేశ్వరః సంకటేభ్యస్త్రాతా కేనాప్యప్రతిహతోః విజయాయ ప్రయతమానానాం దివ్యగుణచమూనాం విజయప్రదాతా కామక్రోధాది సేనానాం ధ్వంసకో జ్యేష్ఠః శ్రేష్ఠశ్చ పరమాత్మా సర్వైరుపాసనీయః, తథైవ విద్యుదాదిభిశ్చాల్య మానైర్విమానాదిభిర్గ న్తాఽఽగన్తా సకల శత్రువిజేతా వీరో రాష్ట్ర నాయకోఽపి సంకటకాలే ప్రజాజనైరాహ్వాతవ్యో గుణకర్మ ప్రశంసనైః కీర్తనీయశ్చ.॥౧॥

౨౭౩. ఈ మొదటి మంత్రములో పరమాత్మ మరియు రాజుయొక్క గుణముల వర్ణన కలదు.

పదార్థము :-మొదట పరమాత్మ పక్షములో :- (యః) ఏ ఇంద్ర పరమేశ్వరుడు (చర్షణీనామ్) మనుష్యుల (రాజా) సమ్రాట్టు (రథేభిః యాతా) రథముల యాత్రనొనర్చు, అనగా రథయాత్రికులవలె శీఘ్రవ్యాపి (అధ్రిగుః) నిరాటంకముగ నడుచునట్టి మరియు (విశ్వాసామ్)

సమస్త (పృతనానామ్) శత్రుసైన్యములను, అనగా శత్రువులవంటి కామక్రోధములు మున్నగు అరిషడ్వర్గములవంటి గుణములను (తరుతా) పరాజయమొనర్చువాడైయున్నాడో (యః) మరియు ఎవడు (వృత్రహా) పాపులను సంహరించువాడో అట్టి (జ్యేష్ఠమ్) శ్రేష్ఠగుణములలో అందరికన్న జ్యేష్ఠుడు మరియు అనాదియగుటచే ఆయువునందును అందరకన్నను వృద్ధుడగు ఆ పరమేశ్వరుని నేను (గృణే) స్తుతి మరియు అర్చన యొనర్తును.

కామజ మరియు క్రోధజగుణములను మనుమహర్షివర్యు లీ విధముగ వర్ణించియున్నారు. వేటాడుట, జూదమాడుట, పగలు నిద్రించుట, ఇతరులను నిందించుట, ఇతరుల స్త్రీల ననుభవించుట, మాదక పదార్థములను సేవించుట, అనుచితరూపములో వాద్యములను వాయించుటలో రతులైయుండుట, వ్యర్థముగా అటునిటు తిరుగుచుండుట ఈ పది కామజగుణములు. చాడీలు చెప్పుట, దుస్సాహసము, ద్రోహము, ఈర్ష్య, అసూయ, అన్యాయార్జనము, వాణి మరియు దండనముయొక్క కాఠిన్యత ఈ యెనిమిది క్రోధజగుణములు (మను.౭,౪౭।౪౮).

సాధకుల ఉపాసనయందు విఘ్నములను గలిగించునట్టి ఈ శత్రుగణములను పరమేశ్వరుడు పరాజయమొనర్చివేయగలడు.

రెండవది రాజాపక్షములో :- (యః) ఎవరు (చర్షణీనామ్) మనుష్యులగు ప్రజల (రాజా) రాజు (రథేభిః) జలములు, పృథివి మరియు అంతరిక్షములందు నడుచునట్టి యానములచే (యాతా) రాకపోకలనొనర్చువాడు (అధ్రిగుః) నిలిపివేయ సాధ్యముగానంతటి నడకగల (విశ్వాసామ్) సమస్త (పృతనానామ్) రిపుసైన్యముల (తరుతా) పరాజయమొనర్చువారో (యః) మరియు నెవరు (వృత్రహా) విఘ్నకారులగు శత్రువులను సంహరించువారై యున్నారో, అట్టి (జ్యేష్ఠమ్) వీరత్వము మున్నగు గుణములలో శ్రేష్ఠుడగు రాజును నేను (గృణే) పిలుచుచున్నాను. ఆయనను స్తుతింతును, ఆయనను ప్రోత్సహింతును, ఆయనను సత్కరించెదను.॥౧॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. పరమేశ్వర పక్షములో 'యాతా రథేభిః' యందు వ్యంగ్యోత్ప్రేక్షము గలదు.॥౧॥

భావార్థము :- ఏ ప్రకారముగ రాజరాజేశ్వరుడు సంకటములనుండి కాపాడువాడు, ఎవరిచేతకూడ ఓడింపబడనివాడు, విజయముకొరకు ప్రయత్నశీలురగు దివ్యగుణములుగల సైన్యములకు విజయమును గలిగించువాడు, కామక్రోధములు మున్నగు శత్రువులను విధ్వంసమొనర్చువాడు, జ్యేష్ఠుడు మరియు శ్రేష్ఠుడునగు పరమాత్మ సకలజనుల ద్వారా ఉపాసించదగినవాడైయున్నాడో అటులనే విద్యుత్తు మున్నగువానిచే నడుపునట్టి విమానములు మున్నగు యానముల ఆవాగమనముల నొనర్చునట్టి సమస్త శత్రువులను జయించునట్టి వీరనాయకుడు కూడ సంకటకాలములందు ప్రజలద్వార

పిలుచుకొనదగినవాడు, ప్రోత్సాహమొనర్చదగినవాడు. మరియు గుణ కర్మలను ప్రశంసించి కీర్తించదగినవాడై యున్నాడు. ॥౧॥

273. I Praise the Lord who is the Sovereign of men, who is attained through the practice of Yoga and who is incomparable, Subduer of all armies of passions and Destroyer of all sin and ignorance. II1II

౨౭౪. ఋషిః – భర్గః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అథేన్ద్రనామ్నా పరమాత్మానం రాజానం చ నిర్భయత్వం ప్రార్థయతే.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౨౭౪. యత ఇన్ద్ర భయామహే తతో నో అభయం కృధి ।
౧ ౨ ౩ ౨ఉ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ఉ ౩ ౧ ౨ర
మఘవఞ్ఛగ్ధి తవ తన్న ఊతయే వి ద్విషో వి మృధో జహి ॥౨॥

౧ ౨ర ౩ ౧ ౨ర ౧౨ర ౩ ౧ ౨ర ౩
ప. వి: – యతః । ఇన్ద్ర । భయామహే । తతః । నః । అభ యమ్ – అ – భయమ్ । కృధి ।
౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౩ ౧ ౨ ౧ ౨ర ౧ ౨ర ౧
మఘ వన్ । శగ్ధి । తవ । తత్ । నః । ఊతయే । వి । ద్విషః । వి – మృధః । జహి ॥౨॥

పదార్థః- హే **ఇన్ద్ర** శత్రువిదారక నిర్భయ పరమేశ్వర రాజన్ వా! వయమ్ **యతః** యస్మాత్ **భయామహే** బిభీమః. ఞిభీ భయే జుహోత్యాదిర్వేదే భ్వాదిరపి ప్రయుజ్యతే. **తతః** తస్మాత్ **నః** అస్మాకమ్ **అభయమ్** నిర్భయత్వం **కృధి** కురు. డుకృఞ్ కరణే ధాతోః 'శ్రుశృణు పృకృవృభ్యశ్ఛన్దసి, అ. ౬ । ౪ । ౧౦౨' ఇతి హేర్ధిః. హే **మఘవన్** అభయరూపేణైశ్వర్యేణ ఐశ్వర్యవన్! త్వమ్ **శగ్ధి** అస్మాన్ శక్తాన్ కురు. శక్ ఌ శక్తౌ, స్వాదిః, ణిజర్థగర్భః, శ్నోర్లుక్ ఛాన్దసః. **తవ** త్వదీయమ్ **తత్** అభయప్రదానమ్ **నః** అస్మాకమ్ **ఊతయే** రక్షాయై, భవత్వితి శేషః. త్వమ్ **ద్విషః** ద్వేషవృత్తీః, ద్వేషకర్తౄన్ వా **వి** విజహి, **మృధః** హింసావృత్తీః పారస్పరిక సంగ్రామాన్ వా. మృధః ఇతి సంగ్రామనామ. నిఘం. ౨ । ౧౭. **విజహి** సమాపయ. ॥౨॥

అత్ర అర్థశ్లేషాలఙ్కారః. ''భయా, భయం'' ఇతి ఛేకానుప్రాసః, తకారావృత్తౌ వృత్త్యనుప్రాసః. ॥౨॥

భావార్థః- మహాబలం పరమాత్మానం హృది నిధాయ మహాపరాక్రమం పురుషం చ రాజపదేఽభిషిచ్య తద్ద్వారేణాభయం ప్రాప్య మహత్వాకాంక్షాముద్బోధ్య మహాన్తి కార్యాణి కృత్వా సంసారాద్ ద్వేషవృత్తయో హింసావృత్తయః సఙ్గ్రామాశ్చ సమాప్తవ్యాః, శాన్తిః సద్భావనా చ స్థాపనీయా. ॥౨॥

౨౭౪. ఈ మంత్రములో ఇంద్రనామముచే పరమాత్మ మరియు రాజుతో నిర్భయత్వమును యాచించబడినది.

పదార్థము :- (ఇన్ద్ర) శత్రువిదారకులగు పరమాత్మా! లేక రాజా! మేము (యతః) దేనిచే (భయామహే) భయపడుచుందుమో (తతః) దానినుండి (నః) మమ్ము (అభయమ్) నిర్భయులనుగ (కృధి) చేసివేయుము (మఘవన్) నిర్భయత్వరూప ధనములకు ధనికుడవగునీవు (శగ్ధి) మమ్ము శక్తిశాలురనుగ నొనర్చుము (తవ) నీయొక్క (తత్) అట్టి అభయప్రదానము (నః) మాయొక్క (ఊతయే) రక్షణకొరకై యుండవలెను. నీవు (ద్విషః) ద్వేషవృత్తులను, లేక ద్వేషించువారిని (విజహి) పూర్తిగనష్టమొనర్చివేయుము. (మృధః) హింసావృత్తులను, లేక పరస్పర యుద్ధములను (విజహి) సమాప్తమొనర్చివేయుము. ॥౨॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. 'భయా, భయం' లలో ఛేకానుప్రాసము గలదు. త కారముయొక్క ఆవృత్తియందు వృత్త్యనుప్రాసము గలదు. ॥౨॥

భావార్థము :- మహాబలియగు పరమాత్మను హృదయమునందు ధారణమొనర్చి మరియు మహా పరాక్రమశాలియగు వ్యక్తిని రాజసింహాసనముపై అభిషిక్తునిగ నొనర్చి, ఆయునచే అభయమునుపొంది, మహత్వాకాంక్షను జాగృతపరచి, మహాకార్యములనొనర్చి ప్రపంచమునుండి ద్వేషవృత్తులను, హింసావృత్తులను, యుద్ధములను సమాప్తమొనర్చివేయువలెను. మరియు రాష్ట్రములందు శాంతి, సద్భావమును స్థాపనమొనర్చవలెను. ॥౨॥

274. O Lord! Make us fearless from that where of we are afraid; Help us, O Possesser of all wealth, it is for our preservation we ask this. Drive away from us all hatred and external as well as internal enemies, in the form of lust, anger jealousy, pride etc. II2II

౨౭౫. ఋషిః – ఇరిమ్బిఠిః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అథ పరమాత్మనో రాజ్ఞః శిల్పినశ్చ గుణకర్మాణి వర్ణ్యన్తే.

౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨
౨౭౫. వాస్తోష్పతే ధ్రువా స్థూణాంసత్రం సోమ్యానామ్ ।

౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
ద్రప్సః పురాంభేత్తా శశ్వతీనామింద్రో మునీనాం సఖా ॥౩॥

౧౨ర 3 ౨ ౧ ౨ర ౧ ౨ర 3 ౧ ౨ 3 ౨ 3 ౨
ప. వి:- వాస్తోః- పతే । ధ్రువా । స్థూణా । అంసత్రమ్ । సోమ్యానామ్ । ద్రప్సః । పురామ్ ।
3 ౨ ౧౨ర ౧౨ర ౧ ౨ర ౧౨ర 3
భేత్తా । శశ్వతీనామ్ । ఇన్ద్రః । మునీనామ్ । సఖా - స - ఖా ॥3॥

పదార్థః- **ప్రథమః** పరమాత్మపరః. హే **వాస్తోః పతే** బ్రహ్మాణ్డగృహస్య స్వామిన్ ఇన్ద్ర పరమేశ్వర! వాస్తోష్పతిః, వాస్తుః వసతేః నివాసకర్మణః, తస్య పాతా వా పాలయితా వా. నిరు. ౧౦ । ౧౭. 'షష్ఠ్యాః పతిపుత్ర పృష్ఠపారపదపయస్పోషేషు. అ. ౮ । 3 । ౫3' ఇతి విసర్గస్య సత్వే మూర్ధన్యాదేశః. త్వమ్ **సోమ్యానామ్** శాన్తిమయానాం శాన్తి సమ్పాదినాం బ్రహ్మానన్దరూపసోమాభిషవయోగ్యానాం వా త్వత్ స్తోతౄణామ్. సోమ్యం సోమమయమ్. నిరు. ౧౦ । 3౭. సోమ్యాః సోమసమ్పాదినః. నిరు. ౧౧ । ౧౮. యద్వా 'సోమమర్హతి యః. అ. ౪ । ౪ । ౧3౭' ఇతి అర్హార్థేయః ప్రత్యయః. **ధ్రువా స్థూణా** స్థిరః ఆధారస్తమ్భః అసి, ఆధారస్తమ్భ ఇవాశ్రయభూతోఽసీత్యర్థః. కిఞ్చ **అంసత్రమ్** ధనుః కవచం చ అసి, ధనుర్వద్ విఘ్నకారిషు ప్రహర్తా కవచ ఇవ రక్షకశ్చాసీత్యర్థః. అంసత్రమ్ అంహసస్త్రాణం ధనుర్వా కవచం వా. నిరు. ౫ । ౨౬. **ద్రప్సః** రసమయః ఆదిత్యజ్యోతిష్కో వా. ద్రప్సః రసః తద్వాన్ 'అర్శ - ఆదిభ్యోఽచ్, అ. ౫ । ౨ । ౧౨౭' ఇతి మతుబర్థే అచ్ ప్రత్యయః. యో వా అస్యాః పృథివ్యా రసః స ద్రప్సః. మై. ౪ । ౧ । ౧౦. రసో వై సః. తై. ఉ. ౨ । ౭. అసౌ వా ఆదిత్యో ద్రప్సః. శ. ౭. ౪ । ౧ । ౨౦. **శశ్వతీనామ్** చిరన్తనీనామ్ **పురామ్** కామక్రోధాదిరిపుకృతానాం దుర్గపరమ్పరాణామ్ **భేత్తా** భేదకః **ఇన్ద్రః** పరమేశ్వరస్త్వమ్ **మునీనామ్** మునిసాధనారతానామ్ **సఖా** మిత్రమ్ అసి.

అథ ద్వితీయో రాష్ట్రపరః. హే **వాస్తోః పతే** రాష్ట్రగృహస్య అధిపతే రాజన్! త్వమ్ **సోమ్యానామ్** రాష్ట్ర యజ్ఞరూపసోమయాగసమ్పాదినామ్ ప్రజాజనానామ్ **ధ్రువా స్థూణా** స్థిరః ఆధారస్తమ్భః, **అంసత్రమ్** ధనుః కవచం చ భవ, ఆధారస్తమ్భో భూత్వా ప్రజాజనేభ్య ఆశ్రయం ప్రదేహి, ధనుః కవచం చ భూత్వా శత్రునాక్రమస్వ ప్రజాశ్చ శత్రుజన్యాఘాతేభ్యః త్రాయస్వేత్యర్థః. **ద్రప్సః** ప్రేమరసాగారః, ఆదిత్యవద్ జ్యోతిష్మాన్ **శశ్వతీనామ్** చిరన్తనీనామ్ **పురామ్** శత్రునగరీణామ్ **భేత్తా** విదారయితా **ఇన్ద్రః** సమ్రాట్ త్వమ్ **మునీనామ్** మునివృత్త్యా వనేషు వసతాం వానప్రస్థానామ్ **సఖా** మిత్రం, మిత్రవద్ హితచిన్తకః, భవేతి శేషః.

అథ తృతీయః శిల్పిపరః. హే **వాస్తోః పతే** వాస్తుకలావిశేషజ్ఞ గృహనిర్మాణకుశల శిల్పిన్! అవధేహి, **సోమ్యానామ్** సోమం యజ్ఞమ్ ఐశ్వర్యం వా అర్హన్తీతి సోమ్యాః యాజ్ఞికా గృహస్థాః తేషామ్ **స్థూణా** గృహాధారభిత్తి స్తమ్భశ్రేణీ **ధ్రువా** సుదృఢా భవేత్. కిఞ్చ **అంసత్రమ్** అంసాన్ గృహస్కన్ధభూతాన్ భిత్త్యాదికాన్ త్రాయతే రక్షతి ఇతి అంసత్రమ్ ఛదిః అపి ధ్రువం సుదృఢం భవేత్. యతః కదాచిత్ **ద్రప్సః** వర్షోదకమ్. 'ద్రప్సః సంభృతః ప్సానీయో భవతి' ఇతి నిరుక్తమ్ ౫ । ౧3.

శశ్వతీనామ్ చిరాత్ స్థితానామ్ అపి **పురామ్** నగరీణామ్, తద్గతభవనానామిత్యర్థః. **భేత్తా** విదారయితా జాయతే. నను మునీనాం గృహవిషయే కుతో న ప్రార్థయసే ఇతి చేత్ ఉచ్యతే - **మునీనామ్** వానప్రస్థవృత్త్యా వనే వసతాం మునీనామ్ తు **ఇన్ద్రః** పరమేశ్వరః **సఖా** మిత్రమ్ అస్తి, తే తు పరమాత్మైకశరణా బాహ్యసుఖనిరపేక్షా వనే వృక్షమూలే కుటీరస్థా అపి స్వాత్మనః సుఖినో మన్యన్తే ఇతి భావః. ॥ 3 ॥

అత్ర శ్లేషాలఙ్కారః. ఆద్యే వ్యాఖ్యానద్వయే ఇన్ద్రే అంసత్రస్థూణయోరారోపాద్ రూపకమపి. ॥3॥

భావార్థః-స ఏవ రాజా శ్రేష్ఠోఽస్తి యః పరమేశ్వరగుణాననుసరన్ ప్రజాయా ఆధార- స్తమ్భః, శత్రుహన్తా, స్వజనరక్షకః, స్నేహరసాగారః, సూర్యజ్యోతిష్కః, మునీనాం మిత్రవర్ద్ధితకర్తా చ భవతి. వాస్తుకలావిదాం చ కర్తవ్యమస్తి యత్ తే రాష్ట్రే తథా సుదృఢాని గృహాణి కుశలైః శిల్పిభిర్నిర్మాపయేయుర్యథా తాని ధారాసారవృష్టిఝుఞ్ఝావాతాదిభిరపి న కామపి క్షతిం ప్రాప్నుయుః. ॥3॥

విశే. ఈ మంత్రములో పరమాత్మ, రాజు మరియు శిల్పియొక్క గుణకర్మల వర్ణన కలదు.

పదార్థము :-మొదట పరమాత్మ పక్షములో :- (వాస్తోః పతే) బ్రహ్మాండరూప గృహమునకు స్వామివగు ఓ ఇంద్రపరమాత్మా! నీవు (సోమ్యానామ్) శాంతిమయుడవు, ఇతరులకు శాంతినిచ్చువాడవు, లేక బ్రహ్మానందరూప సోమరసమును ప్రవహింపజేయదగిన స్తోతల (ధ్రువా స్థూణా) స్థిరమైన ఆధార స్తంభమువంటి ఆశ్రయము నిచ్చువాడవు మరియు (అంసత్రమ్) ధనుస్సు, కవచములవంటి వాడవు. అనగా ధనుస్సువలె విఘ్నకారులపై బాణముల ప్రహారణ మొనర్చువాడవు మరియు కవచమువలె రక్షకుడవు (ద్రప్సః) రసమయుడవు, లేక సూర్యుని వంటి జ్యోతిష్మయుడవు (శశ్వతీనామ్) చిరకాలమునుండి నడచివచ్చుచున్న (పురామ్) కామక్రోధములు మున్నగు శత్రువుల దుర్గములను (భేత్తా) కూల్చివేయునట్టి (ఇన్ద్రః) ఇంద్రనామకుడవగు నీవు (మునీనామ్) మునులకు (సఖా) మిత్రుడవు.

రెండవది రాష్ట్రపక్షములో :- (వాస్తోః పతే) రాష్ట్రరూప గృహాధిపతివగు ఇంద్ర నామకుడవగు ఓరాజా! నీవు రాష్ట్రయజ్ఞరూప సోమయాగము నొనర్చు ప్రజలకు (ధ్రువా స్థూణా) స్థిరమగు ఆధార స్తంభమువు మరియు (అంసత్రమ్) ధనుస్సు మరియు కవచమువంటి వాడవు. అనగా నీవు ఆధారస్తంభముగ నిలిచి ప్రజలకు ఆశ్రయమునిమ్ము. ధనువుగనై శత్రువులపై ఆక్రమణమొనర్చుము. మరియు కవచముగనై ప్రజలను శత్రువుల బాధలనుండి కాపాడుము. తోడ్తో (ద్రప్సః) ప్రేమరసముయొక్క భండారము మరియు సూర్యునివంటి తేజస్వివి (శశ్వతీనామ్) చిరకాలమునుండి దృఢరూపములో నిర్మించబడిన (పురామ్) శత్రువుల నగరములను (భేత్తా)

విదీర్ణము, అనగా ముక్క చెక్కలుగ నొనర్చునట్టి (ఇన్ద్రః) సమ్రాట్టువగు నీవు (మునీనామ్) మునులవలె వనములలో నివసించునట్టి వానప్రస్థులకు (సఖా) మిత్రునివలె వారి హితచింతకుడ వగును.

మూడవది వాస్తు కళావిశేషజ్ఞులగు శిల్పుల [ఇంజినీర్ల] పక్షములో :- (వాస్తోః పతే) ఓ వాస్తుకళా విశేషజ్ఞులారా! గృహనిర్మాణకుశలురగు శిల్పులారా! ధ్యానముంచుడు. (సోమ్యానామ్) యజ్ఞము, లేక ఐశ్వర్యముల అధికారులగు గృహస్థుల (స్థూణా) గృహములకు ఆధార భూతమగు స్తంభములు మరియు గోడలు (ధ్రువా) దృఢముగ నుండవలెను. మరియు (అంసత్రమ్) గృహములకు భుజములవంటి స్తంభములు, గోడలు మున్నగువానిని రక్షకములగు పై కప్పులుకూడ సుదృఢముగ నుండవలెను. ఏలన అప్పుడప్పుడు (ద్రప్సః) వర్షజలములు (శశ్వతీనామ్) చిరకాలమునుండికూడ స్థిరమైయున్న (పురామ్) నగరములను, వానియందు నిర్మించబడిన గృహములను (భేత్తా) పగలగొట్టి కూల్చివేయునవిగయగును. ఒకవేళ మీరు మునుల గృహముల విషయములో ఏల వివరించలేదని ప్రశ్నించినచో, దానికి సమాధానమేమన (మునీనామ్) వానప్రస్థ వృత్తితో వనములందు నివసించునట్టి మునులకైతే (ఇన్ద్రః) పరమేశ్వరుడే (సఖా) మిత్రుడైయుండును. అనగా వారైతే ఒక పరమేశ్వరుని శరణమునందే స్థిరమైయుండి, బాహ్య సుఖములను కోరకుండ వనములందు వృక్షములక్రింద పర్ణశాలలలో నివసించుచుకూడ స్వయముగ సుఖముననుభవించుచుందురు. ॥3॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. మొదటి రెండు వ్యాఖ్యలలో ఇంద్రుని యందు 'అంసత్ర మరియు స్థూణ' ల ఆరోపణముండుటవల్ల రూపకాలంకారములుకూడ కలవని ఎరుగవలెను. ॥3॥

భావార్థము :- పరమేశ్వరుని గుణముల ననుసరించి ప్రజలకు ఆధారస్తంభము, శత్రుసంహారకుడు, తన రాష్ట్రప్రజల రక్షకుడు, ప్రేమరసముల గృహము, సూర్యునివలె తేజోనిధి, ఋషి, మునుల వంటి మిత్రత, హితకారకుడై యుండు రాజు మాత్రమే శ్రేష్ఠుడు. మరియు వాస్తు కళల విశేషజ్ఞులగు ఇంజినీర్ల కర్తవ్యమేమన వారు రాష్ట్రములో సుదృఢగృహనిర్మాణకుశలురగు శిల్పుల ద్వార గృహములను నిర్మింపజేయవలెననిన అవి కుండపోతగా కురియుచుండు వర్షములు, తుఫానులు మున్నగువానియందుకూడ చెక్కుచెదరకుండ, క్షతి నొందకుండ నుండు గృహములనే నిర్మింపజేయవలెను. ॥3॥

275. O Lord of our homes and bodies! Thou art like a strong pillar and armour of devotees. Thy Divine and delightful nectar (of devotion combined with knowledge) breaketh all the strongholds of physical bondage down. Thou Lord, art the Friend of the sages. Thou art like the Sun, dispelling all darkness. II3II

౨౭౬. ఋషిః – జమదగ్నిః। దేవతా – సూర్యః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అథ సూర్యో దేవతా.

సూర్యనామ్నా పరమేశ్వరనృపత్యాచార్యాదయః స్తూయన్తే.

౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౨౭౬. బణ్మహాఀ అసి సూర్య బడాదిత్య మహాఀ అసి।

౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
మహస్తే సతో మహిమా పనిష్టమ

౩ ౧ ౨ ౩ ౧ ౨
మహ్నా దేవ మహాఀ అసి ॥౪॥

ప. వి:– బట్। మహాన్। అసి। సూర్య। బట్। ఆదిత్య – ఆ – దిత్య। మహాన్ – అసి। మహః। తే। సతః। మహిమా। పనిష్టమ। మహ్నా। దేవ। మహాన్ – అసి ॥౪॥

పదార్థః- **ప్రథమః** పరమాత్మపరః. **బట్** సత్యమ్. బట్ ఇతి సత్యనామ. నిఘం...౩।౧౦. హే **సూర్య** యః సరతి వ్యాప్నోతి జానాతి వా, సువతి ఉత్పాదయతి వా సర్వం జగత్, యద్వా సుష్ఠు ఈరయతి కమ్పయతి దుష్టజనాన్ స సూర్యః తాదృశ, యద్ వా సూర్య ఇవ ప్రకాశమాన సర్వప్రకాశక జగదీశ్వర! సూర్యః సర్తేర్వా సువతేర్వా స్వీర్యతేర్వా. నిరు. ౧౨।౧౪. త్వమ్ **మహాన్** సకల బ్రహ్మాణ్డవ్యాపిత్వాద్ సుమహాన్ **అసి** విద్యసే. **బట్** సత్యమ్, హే **ఆదిత్య** అదితేః పుత్ర! అవినాశిస్వరూప పరమాత్మన్! దితిర్వినష్టిః, దో అవఖణ్డనే, అదితిః అవినష్టిః, తస్యాః పుత్రః, అతిశయేన అవినశ్వరః ఇత్యర్థః. త్వమ్ **మహాన్** పరమమహిమోపేతః **అసి** వర్తసే. హే **పనిష్టమ** అతిశయస్తుతిపాత్ర పరబ్రహ్మ పరమేశ్వర! పన్యతే స్తూయతే ఇతి పనిః, పణ వ్యవహారే స్తుతౌ చ బాహులకాదౌణాదిక ఇసిన్ ప్రత్యయః, అతిశయేన పనిః పనిష్టమః. **మహః** మహతః **సతః** సత్యస్వరూపస్య **తే** తవ **మహిమా** మహత్త్వగుణః **మహాన్** అపారః అస్తి. హే **దేవ** దానాది గుణయుక్త! **మహ్నా** మహిమ్నా, త్వమ్ **మహాన్** సర్వాతిశాయీ **అసి** విద్యసే.

అథ ద్వితీయః నృపతిపరః. **బట్** సత్యమ్, హే **సూర్య** స్వరాష్ట్రే సూర్యవద్ విద్యాప్రకాశప్రసారక రాజన్! త్వమ్ **మహాన్** దిగ్విజేతా **అసి** విద్యసే. **బట్** సత్యమ్, హే **ఆదిత్య** అదితిః పృథివీ రాష్ట్రభూమిః, తస్యాః పుత్ర! రాష్ట్రవాసిభిర్మతప్రదానద్వారా రాష్ట్రభూమేర్గర్భాదేవ నిర్వాచితత్వాత్ తస్య రాష్ట్రభూమేః పుత్రత్వమ్. త్వమ్ **మహాన్** ప్రజాపాలనరూపమహాకర్మవాన్ **అసి** వర్తసే. హే **పనిష్టమ** అతిశయవ్యవహారవిత్! **మహః సతః** ప్రజాయాః పూజ్యస్య సతః. మహ

పూజాయామ్ ధాతోః క్విబన్తస్య మహ్ శబ్దస్య షష్ఠ్యేకవచనే రూపమ్. **తే** తవ **మహిమా** గరిమా **మహాన్** అభ్యధికః అస్తి, సకలదేవానాం గుణాంశభూతత్వాత్. యథాహ మనుః - ఇన్ద్రానిలయమార్కాణామగ్నేశ్చ వరుణస్య చ. చన్ద్రవిత్తేశయోశ్చైవ మాత్రా నిర్హృత్య శాశ్వతీః. (మను. ౭ । ౪) ఇత్యాది. హే **దేవ** ప్రజానాం సుఖదాతః. త్వమ్ **మహ్నా** గుణగౌరవేణ **మహాన్** మంహనీయ కీర్తిః **అసి** భవసి.

అథ తృతీయః ఆచార్యపరః. **బట్** సత్యమ్, హే **సూర్య** ప్రకాశమయః, సూర్యః ఇవ విద్యాప్రకాశపూర్ణ ఆచార్యప్రవర ! త్వమ్ **మహాన్** మహాపాణ్డిత్యయుక్తః **అసి** విద్యసే. **బట్** సత్యమ్, హే **ఆదిత్య** ఆదిత్యబ్రహ్మచారిన్! త్వమ్ **మహాన్** మహావ్రతః **అసి** వర్తసే. హే **పనిష్టమ** అతిశయేన విద్యావ్యవహార జ్ఞాతః! **మహః సతః** శిష్యాణాం పూజ్యస్య **తే** తవ **మహిమా** మాహాత్మ్యమ్ **మహాన్** అపారః అస్తి. హే **దేవ** దివ్యగుణ ఆచార్యప్రవర! త్వమ్ **మహ్నా** విద్యాశిక్షణ కలాదిమహిమ్నా **మహాన్** గౌరవోపేతః **అసి** విద్యసే.॥౪॥

అత్ర శ్లేషాలఙ్కారః.॥౪॥

భావార్థః-బ్రహ్మాణ్డే పరమేశ్వరః, రాష్ట్రే రాజా, గురుకులే చ గురుః త్రయోఽపి మహాన్తః పరోపకారిణః కీర్తిమన్తశ్చ సన్తి. తేభ్యో యథాయోగ్యముపకారః సర్వైర్గ్రాహ్యః.॥౪॥

౨౭౬. ఈ మంత్రమునకు సూర్యుడు దేవత. ఇట్టి సూర్యనామముతో పరమేశ్వరుడు, రాజు, ఆచార్యుడు మున్నగువారి స్తుతి యొనర్చబడినది.

పదార్థము :-మొదట పరమేశ్వరుని పక్షములో :- (బట్) వాస్తవముగనే(సూర్య) ఏ సూర్యుడు సర్వవ్యాపకుడు, సర్వజగత్తు నుత్పన్నమొనర్చువాడు, దుష్టులను కంపింపజేయువాడో, అట్టి సూర్యునివంటి ప్రకాశకుడవు, సర్వ ప్రకాశకుడవునగు ఓ జగదీశ్వరా! (మహాన్) నీవు అత్యంత గొప్పవాడవునై (అసి) ఉన్నావు. (బట్) వాస్తవముగనే (ఆదిత్య) అవినాశి స్వరూపుడవునగు ఓ పరమేశ్వరా! నీవు (మహాన్) మహా మహిమాన్వితుడవై (అసి) ఉన్నావు. (పనిష్టమ) అత్యంత స్తుతి పాత్రుడవగు ఓ పరబ్రహ్మ పరమేశ్వరా! (మహః) మహిమాన్వితుడవు (సతః) ఐయుండియును (తే) నీయొక్క (మహిమా) మహిమ (మహాన్) అపారమైయున్నది. (మహ్నా) అట్టి మహిమచే నీవు (మహాన్) అందరికన్న గొప్పవాడవై (అసి)యున్నావు.

రెండవది రాజు పక్షములో :- (బట్) వాస్తవముగా (సూర్య) నీ రాష్ట్రములో సూర్యునివలె విద్యను ప్రకాశపరచు ఓ రాజా! నీవు (మహాన్) మహా దిగ్విజేతవునై (అసి) ఉన్నావు. (బట్) నిజముగనే (ఆదిత్య) రాష్ట్ర భూమిపుత్రులు, అనగా రాష్ట్రవాసుల ద్వారా అభిప్రాయము అనగా ఓటుద్వారా రాజ్యమునుండియే ఎన్నుకొనబడిన ఓ రాజా! నీవు (మహాన్) ప్రజాపాలనరూప మహా

కర్మణ్యుడవై (అసి) ఉన్నావు. (పనిష్టమ) వ్యవహార దక్షుడవునగు ఓ రాజా! (మహః సతః) ప్రజలకు పూజనీయుడవై యుండియును (తే) నీయొక్క (మహిమా) గొప్పతనము (మహాన్) చాల గొప్పదైయున్నది. ఏలన నీయందు [మనుస్మృతి ౭-౪ ననుసరించి] ఇంద్రుడు, వాయువు, యముడు, సూర్యుడు మున్నగు సకల దేవతల గుణములు విద్యమానమైయున్నవి. (దేవ) ప్రజలకు సుఖముల నిచ్చునట్టి ఓ రాజా! నీవు (మహ్నా) గొప్ప గుణముల గౌరవకారణమున (మహాన్) కీర్తిశాలివై (అసి) ఉన్నావు.

మూడవది ఆచార్యుని పక్షములో :- (బట్) వాస్తవముగనే (సూర్య) ప్రకాశమయ సూర్యునివలె విద్యాప్రకాశముచే పరిపూర్ణుడవగు ఓ ఆచార్యవరా! నీవు (మహాన్) గొప్ప పాండిత్యముచేగూడినవాడవై (అసి) ఉన్నావు (బట్) సత్యముగా (ఆదిత్య) సూర్యునివంటి ఓ బ్రహ్మచారీ! నీవు (మహాన్) మహావ్రతములననుష్ఠించువాడవై (అసి) ఉన్నావు. (పనిష్ఠమ) అత్యధిక విద్యావ్యవహారముల నెరిగినవాడవు (మహః సతః) నీ శిష్యులకు పూజ్యుడవునగు (తే) మీ యొక్క (మహిమా) మహిమలు (మహాన్) అపారమైనవి. (దేవ) దివ్యగుణములు గలిగిన ఓ ఆచార్యా! నీవు (మహ్నా) విద్య, శిక్షణకళా మున్నగువాని మహిమలచే గొప్పగౌరవశాలివై (అసి) ఉన్నావు. ॥౪॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. ॥౪॥

భావార్థము :- బ్రహ్మాండములో పరమేశ్వరుడు, రాష్ట్రములో రాజు మరియు గురుకులములో గురువు. ఈ ముగ్గురు మాత్రమే మహనీయులు, పరోపకారులు మరియు కీర్తిమంతులై యున్నారు. వారితో యథాయోగ్యముగ ఎల్లరును ఉపకారమును పొందవలెను. ॥౪॥

276. Verily O Creator of the world, Thou art Great truly O self-resplendent Immortal Supreme Being, Thou at great. O most admired for greatness of Thy majesty, God, by Thy glory, Thou art Great. II4II

౨౭౭. ఋషిః - దేవాతిథిః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

అథ పరమాత్మనృపత్యాచార్యాణాం సఖ్యస్య ఫలమాహ.

౩౨ ౩౧ ౨ ౩ ౨ఉ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౨౭౭. అశ్వీరథీ సురూప ఇద్ గోమాం యదిన్ద్ర తే సఖా।

౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
శ్వాత్రభాజా వయసా సచతే సదా చన్ద్రైర్యాతి సభాముప ॥౫॥

విజ్ఞానశాలి, శీఘ్రముగ నొనర్చబడునట్టి కర్మలుగల (వయసా) ఆయువుతో (సచతే) కూడియుండువారగుదురు. మరియు అట్టివారు (చన్ద్రైః) చంద్రునివంటి ఆహ్లాదక గుణములతో గూడినవారై (సభామ్) ప్రజల సభ, విద్వాంసుల సభ మరియు రాజసభలందు (ఉపయాతి) వెళ్లదగినవారైయుందురు. ॥౫॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. ॥౫॥

భావార్థము :- ఏ మనుష్యులు పరమాత్మ, రాజు మరియు ఆచార్యులతో మైత్రినిగలిగియుందురో వారు పురుషార్థులు, బలశాలురు, ఉత్తమ వ్యాఖ్యాతలు, మేధావులు, రథములు, అశ్వములు, గోసంపదలు, ప్రాణవంతులు, ధనవంతులు విజ్ఞానవంతులు, కార్యశూరులు, గుణశాలురు, ఆయుష్మంతులుగానై ప్రజలనేతృత్వమును వహించుచు జనసభలు, విద్వత్సభలు మరియు రాజసభలలో ప్రతిష్ఠను పొందగలుగుదురు. ॥౫॥

277. O Lord! when a man becomes Thy friend of devotee, he being of fair form, full of knowledge and noble speech hath vital power that gives him strength and then he enters the assembly, in the company of brilliant learned men. II5II

౨౭౮. ఋషిః – పురుహన్మా। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అథ పరమేశ్వరస్య మహిమానమాహ.

౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౨

౨౭౮. యద్ద్యావ ఇన్ద్ర తే శతం శతం భూమీరుత స్యుః।

౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨

న త్వా వజ్రిన్త్సహస్రం సూర్యా అను న జాతమష్ట రోదసీ ।౬॥

౨ ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౩౨ ౩ ౨ ౩

ప. వి:–యత్। ద్యావః। ఇన్ద్ర। తే। శతమ్। శతమ్। భూమీః – ఉత। స్యుః। న। త్వా। వజ్రిన్।

౧ ౨ ౧ ౨ర ౧౨ర ౩ ౨ ౩ ౧ ౨ర౩౧ ౨

సహస్రమ్। సూర్యాః। అను। న। జాతమ్। అష్ట। రోద సీఇతి ।౬॥

పదార్థః- హే **వజ్రిన్** వజ్రధర ఇవ సర్వేషాం సూర్యచన్ద్రపర్జన్యాదీనాం యథానియమం సంచాలయితః **ఇన్ద్ర** మహామహిమ పరమేశ్వర! **యత్** యది **తే** తవ, త్వద్రచితా ఇత్యర్థః **ద్యావః**

[illegible] ॥౫॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు ॥౫॥

భావార్థము :- [illegible] ॥౫॥

277. O Lord! when a man becomes Thy friend of devotee, he being of fair form, full of knowledge and noble speech hath vital power that gives him strength and then he enters the assembly, in the company of brillant learned men. ॥5॥

౨౭౮. ఋషిః - పురుహన్మా। దేవతా - ఇన్ద్రః॥

ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః॥

అథ పరమేశ్వరస్య మహిమానమాహ.

౨౭౮. యద్ద్యావ ఇన్ద్ర తే శతం శతం భూమీరుత స్యుః ।
న త్వా వజ్రిన్త్సహస్రం సూర్యా అను న జాతమష్ట రోదసీ ॥౬॥

ప. పా:- యత్ । ద్యావః । ఇన్ద్ర । తే । శతమ్ । శతమ్ । భూమీః - ఉత । స్యుః । న । త్వా । వజ్రిన్ । సహస్రమ్ । సూర్యాః । అను । న । జాతమ్ । అష్ట । రోదసీ ఇతి ॥౬॥

పదార్థః- హే **వజ్రిన్** వజ్రధర ఇవ సర్వేషాం సూర్యచన్ద్రపృథివ్యాదీనాం [illegible] **ఇన్ద్ర** మహామహిమ పరమేశ్వర! **యత్** యది **తే** తవ, [illegible] **ద్యావః**

ద్యులోకాః **శతమ్** శతసంఖ్యకాః, **ఉత** అపి చ **భూమీః** భూమయః. భూమి శబ్దాజ్జసి భూమయః ఇతి ప్రాప్తే పూర్వసవర్ణదీర్ఘః. **శతమ్** శతసంఖ్యకాః **స్యుః** భవేయుః, కిం చ **సూర్యాః** ఆదిత్యాః **సహస్రమ్** సహస్రసంఖ్యకాః స్యుః, తథాపి **త్వా** త్వామ్ **న** నైవ **అను** అన్వశ్నువతే, **న** నైవ **రోదసీ** రోదస్యోః, ద్యావాపృథివ్యోర్మధ్యే. సప్తమీద్వివచనే 'సుపాం సులుక్...' అ. ౭ । ౧ । ౩౯ ఇతి పూర్వసవర్ణదీర్ఘాదేశః. **జాతమ్** ఉత్పన్నం వాయుపర్జన్యగిరినిర్ఝరసరిత్సాగరాదికం సర్వమపి **అష్ట** అష్ట, మహిమ్నా త్వామ్ అశ్నుతే. అశూ వ్యాప్తౌ ధాతోర్లఙర్థే లుఙి అనిట్పక్షే ఛన్దసి అడాగమాభావే ప్రథమపురుషైకవచనే రూపమ్. తవ మహిమా సర్వాతిశాయీ వర్తత ఇతి భావః. ఋషిరప్యాహ - జ్యాయాన్ పృథివ్యా జ్యాయానన్తరిక్షాద్ జ్యాయాన్ దివో జ్యాయానేభ్యో లోకేభ్యః. ఛాం. ఉ. 3 । ౧౪ । 3. ఇతి. ॥౬॥

అత్ర ద్యుభూమిసూర్యాణాం శతసహస్రసంఖ్యాఽసమ్బన్ధేఽపి తత్సమ్బన్ధవర్ణనాద్ అసమ్బన్ధే సమ్బన్ధరూపాఽతిశయోక్తిరలఙ్కారః. కిఞ్చ, ఉపమానేభ్య ఉపమేయస్యాధిక్యవర్ణనాద్ వ్యతిరేకోఽపి. 'శతం, శతం' ఇత్యత్ర చ లాటానుప్రాసః. ।౬॥

భావార్థః- ఉషాః సూర్యశ్చన్ద్రస్తారకా భూమిర్నద్యః పర్వతాః సముద్రా వృక్షా వనస్పతయోఽహోరాత్రా ఋతవః సంవత్సరః సర్వాణ్యేతాని శత - సహస్ర - లక్షసంఖ్యాన్యపి భూత్వా పరమేశ్వరస్య మహిమానం నాప్తుం శక్నువన్తి. ।౬॥

౨౭౮. ఈ మంత్రములో పరమేశ్వరుని మహిమ వర్ణించబడినది.

పదార్థము :-(వజ్రిన్) వజ్రధారివలె సకల సూర్యుడు, చంద్రుడు, మేఘములు మున్నగువానిని నియమములో నడుపునట్టి (ఇంద్ర) మహామహిమలుగల ఓ పరమేశ్వరా! (యత్) ఒకవేళ (తే) నీవు రచించినట్టి (ద్యావః) ద్యులోకములు (శతమ్) నూర్లకొలది (ఉత) మరియు (భూమీః) భూములుకూడ (శతమ్) వందలకొలది (స్యుః) యై పోవుగాక (సూర్యాః) సూర్యులు (సహస్రమ్) వేలకొలది యగునుగాక! ఐనను అవి (త్వా) నీకు (న అను) అణువుమాత్రమైనను సరికాజాలవు (న రోదసీ) భూమ్యాకాశముల మధ్య (జాతమ్) ఉత్పన్నమైన వాయువు, మేఘములు, పర్వతములు, చెరువులు, నదులు, సాగరములు మున్నగున వేవి కలవో అవియన్నియును (అష్ట) నీ మహిమయొక్క అంతు లేక చివరను పొందజాలవు, అనగా నీ మహిమ అపారమై యున్నది. ।౬॥

ఈ మంత్రములో ద్యౌ, భూమి మరియు సూర్యునితో 'శతం' మరియు 'సహస్రం'ల సంబంధములో వర్ణించబడియున్నది. అసంబంధములో సంబంధరూప అతిశయోక్తి అలంకారము గలదు. తోడ్తో ఉపమానములచే ఉపమేయముయొక్క ఆధిక్యవర్ణన యుండుటచే వ్యతిరేకాలంకారముకూడ కలదు. 'శతం, శత'లో లాటానుప్రాసము కలదు. ।౬॥

భావార్థము :- ఉష, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు, భూమి, నదులు, పర్వతములు, సముద్రములు, వృక్షములు, వనస్పతులు, దివారాత్రములు, ఋతువులు, సంవత్సరములన్నియును వందలు, వేలు మరియు లక్షలకొలదియై యున్నను అవన్నియును పరమేశ్వరుని మహిమను పొందజాలవు. ॥౬॥

278. O God, Destroyer of all evil and Punisher of the wicked! Were there a hundred heavens and a hundred earths, and in addition to them a thousand suns, they could not match Thee; for Thou encirelest heaven and earth. II6II

౨౭౯. ఋషిః – దేవాతిథిః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అథ దిశి దిశి పరమేశ్వరో నృభిరాహూయత ఇత్యాహ.

౧ ౨ 3 ౨ఉ 3 ౨3క ౨ర 3 ౨ 3 ౧ ౨
౨౭౯. యదిన్ద్ర ప్రాగపాగుదఙ్ న్యగ్వా హూయసే నృభిః ।

౧ ౨ 3 ౧ ౨ర 3 ౨ 3౧ ౨ 3 ౧ ౨
సిమా పురూ నృషూతో అస్యానవేఽసి ప్రశర్ధ తుర్వశే ॥౭॥

౨ 3 ౨ ౧ ౨ర ౧ ౨ర 3 ౧ ౨ర 3
ప. వి:–యత్ – ఇన్ద్ర । ప్రాక్ – అపాక్ – అప –అక్ । ఉదక్ – ఉత్ – అక్ ।
౧౨ 3 ౧ ౨ ౧ ౨ర ౧౨ర 3 ౨ ౧ ౨ర 3
న్యక్–ని – అక్ । వా । హూయసే । నృభిః । సిమా । పురు। నృషూతః – నృ – సూతః । అసి–
౧ ౨ర ౧ ౨ర 3 ౧ ౨
ఆన వే । అసి । ప్రశర్ధ – ప్ర – శర్ధ । తుర్వశే ॥౭॥

పదార్థః- **యత్** యస్మాత్, హే **ఇన్ద్ర** జగదీశ్వర! త్వమ్ **ప్రాక్** పూర్వస్యాం దిశి, **అపాక్** పశ్చిమాయాం దిశి, **ఉదక్** ఉత్తరస్యాం దిశి, **న్యక్ వా** దక్షిణస్యాం దిశి చ. వా ఇతి సముచ్చయార్థో నిరుక్తే ప్రోక్తః. నిరు. ౧ । ౪. **నృభిః** స్తోతృజనైః **హూయసే** ఆహూయసే, గీయసే ఇత్యర్థః, తత్ తస్మాత్ **నృషూతః** నృభిః తైః స్తోతృభిః సూతః ప్రేరితః ప్రచారితః త్వమ్. సూతః ఇతి షూ ప్రేరణే ఇత్యస్య రూపమ్. సంహితయాం 'పూర్వపదాత్. అ. ౮ । 3 । ౧౦౬' ఇతి మూర్ధన్యాదేశః. **పురు** బహుషు రూపేషు, సంహితాయాం ఛాన్దసో దీర్ఘః. **సిమా** సిమస్మిన్ సర్వత్ర. సిమ ఇతి సర్వనామ సర్వపర్యాయః. 'సుపాం సులుక్... అ. ౭ । ౧ । ౩౯' ఇతి సప్తమ్యా ఆకారాదేశః. **ఆనవే** అనితి ప్రాణితి ఇతి అనుః, ప్రశస్తప్రాణో జనః, తస్యాపత్యే మానవసన్తతౌ ఇత్యర్థః. అనురితి మనుష్యనామ. నిరు. ౨। 3. **అసి** విద్యసే, విదితో భవసి. కిఞ్చ, హే **ప్రశర్ధ** ప్రకర్షేణ శర్ధయితః పరాభిభావుక! ప్ర పూర్వస్య

శృధు ప్రసహనే ఇత్యస్య రూపమ్. త్వమ్ **తుర్వశే** యః తుర్వతి హినస్తి విఘ్నబాధాజాలం స తుర్వశః పురుషార్థీ జనః తస్మిన్, తత్సాహాయ్యార్థమిత్యర్థః. తుర్వశ ఇతి మనుష్యనామ. నిఘం...౨।3. తుర్వీ హింసార్థః తతః అశచ్ ప్రత్యయః, **అసి** తత్సాహాయ్యార్థం విద్యమానో భవసి.॥౭॥

భావార్థః-దిశి దిశి పరమాత్మనః ప్రచారోఽస్మాభిర్విధేయః, తదైవ మానవజాతేః కళ్యాణం భవితు మర్హతి.॥౭॥

అత్ర సాయణస్య 'అనవే అనుర్నామ రాజా తస్య పుత్రే రాజర్షౌ', 'తుర్వశే ఏతత్సంజ్ఞే చ రాజని' ఇతి వ్యాఖ్యానం న సమఞ్జసం, సృష్ట్యాదౌ ప్రాదుర్భూతేషు వేదేషు పశ్చాద్వర్తినో మానవేతిహాసస్యాసంభవాత్, నిఘణ్టౌ చ అను - తుర్వశయోః మనుష్యనామసు పాఠాత్.

౨౭౯. ఈ మంత్రములో సకలదిశలందును పరమేశ్వరుడు మానవులచే పిలుచుకొనబడుచుండును.

పదార్థము :-(యత్) ఏలన (ఇంద్ర) ఓ జగదీశ్వరా! నీవు (ప్రాక్) తూర్పుదిశయందు (అపాక్) పశ్చిమదిశయందు (ఉదక్) ఉత్తరదిశయందు (న్యక్ వా) మరియు దక్షిణ దిశలో (నృభిః) స్తోతల ద్వారా (హూయసే) పిలుచుకొనబడుదువు. మరియు మహిమాగానముల నొనర్చబడుచుందువు. ఈ కారణమున (నృషూతః) అట్టి స్తోతలద్వార ప్రేరితుడవు, ప్రచారితుడవుగనైన నీవు (పురు) అనేక రూపములుగనైనవాడవై (సిమా) సర్వత్ర (అనవే) మానవజాతియందు (అసి) విదితమగుచుందువు (ప్రశర్ధ) ప్రకృష్టరూపములో శత్రువులను పరాస్తమొనర్చువాడా! నీవు (తుర్వశే) మనుష్యుల మార్గములందు అడ్డుతగులుచుండువారిని దండించి పురుషార్థులందు వారి సహాయముకొరకు (అసి) సిద్ధముగనుందువు.॥౭॥

భావార్థము :-'దిశ దిశ'లందు మనము పరమేశ్వరుని ప్రచార మొనర్చవలసియుండును. అప్పుడే మానవ జాతికి శుభములు గలుగ గలవు.॥౭॥

ఈ మంత్రముపై సాయణుడిటుల వ్రాసినాడు. 'అను' అనుపేరుగల ఒకరాజుండెను. ఆతను రాజర్షి పుత్రుడు ఆనకుడనువా డుండెను. ఇంకను 'తుర్వశు'డను ఒక రాజుకూడయుండెను. సాయణుని ఈ వ్యాఖ్యానము అసంగతమైయున్నది. ఏలన సృష్ట్యాదిలో ప్రాదుర్భావమైన వేదముల పరివర్తిత మానవుల ఇతిహాసము అసంభవమైయున్నది. నిఘంటువులో 'అను' మరియు 'తుర్వశ' అను నామములు మనుష్యవాచకనామములలో పఠితమై యుండుటచే ఐతిహాసిక నామములు కాజాలవు.

279. O Lord! When Thou art invoked by the people residing in the East, the West, the North and the South or downwards, Thou art always near at hand in all places. O Destroyer of all evil! Thou being invoked by men in various ways, art present within all mankind. II7II

౨౮౦. ఋషిః – వసిష్ఠః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అథ పరమేశ్వరే శ్రద్ధయా కిం ప్రాప్యత ఇత్యాహ.

౧ ౨ర ౩౧ ౨ర
౨౮౦. కస్తమిన్ద్ర త్వా వసవా మర్త్యో దధర్షతి ।

౩౧ ౨ర ౩ ౧౨ ౩౨ ౩౧ ౨ర
శ్రద్ధా హి తే మఘవన్పార్యే దివి వాజీ వాజం సిషాసతి ॥౮॥

౨ ౩ ౨ ౧ ౨ర ౩ ౨ ౩
ప. వి: –కః। తమ్। ఇన్ద్ర। త్వావసో। త్వా – వసో। ఆ। మర్త్యః। దధర్షతి। శ్రద్ధా – శ్రత్ –
౨ ౩ ౧ ౨ర ౩౨ ౩౨ ౧౨ర ౩
ధా। హి। తే। మఘవన్। పార్యే। దివి। వాజీ। వాజమ్। సిషాసతి ॥౮॥

పదార్థః-హే **త్వావసో** అపరస్య కస్యచిద్ వాసకస్యాభావాత్ త్వమేవ వసుః వాసకో యస్య తథావిధ , స్వాత్మనిర్భర ఇత్యర్థః. **ఇన్ద్ర** పరమాత్మన్! **కః మర్త్యః** కః మనుష్యః, న కోఽపీత్యర్థః తమ్ **ఆదధర్షతి** తమ్ ఆధర్షితుమ్ ఉత్సహతే. ఆఙ్పూర్వస్య ధృష ప్రసహనే ఇత్యస్య సన్నన్తం రూపమిదమ్. యః హే **మఘవన్** ఐశ్వర్యవన్ **పార్యే దివి** పారయితవ్యే సమ్పూర్ణే దినే. దివా దివేదివే ఇతి దిన నామసు పఠితత్వాత్, నిఘం. ౧। ౯, దివ్ శబ్దః దినవాచకః. **తే** త్వాం ప్రతి **శ్రద్ధా హి**, శ్రద్ధయా శ్రద్ధా ధారణేన ఖలు. 'సుపాం సులుక్.... అ. ౭। ౧। ౩౯'. ఇతి తృతీయాయా ఆకారాదేశః. **వాజీ** అన్నధనవిద్యాధ్యాత్మబలాదిమాన్ సన్ **వాజమ్** అన్నధన విద్యాధ్యాత్మబలాదికమ్ **సిషాసతి** అన్యేభ్యః సనితుం దాతుమిచ్ఛతి. షణు దానే, తనాదేః సని రూపమ్.॥౮॥

భావార్థః-యో దివానిశం పరమేశ్వరే శ్రద్ధాం విధాయ తత్కృపయాఽన్నధనవిద్యా బలవేగాదికం ప్రాప్య సత్పాత్రేభ్యస్తద్ దదాతి తం పరోపకారిణం సర్వే జనా ఆద్రియన్తే.॥౮॥

౨౮౦. ఈ మంత్రములో పరమాత్మయందు శ్రద్ధయుంచుటవల్ల లాభమేమియను విషయముండును.

పదార్థము :-(త్వావసో) ఇతరనివాసకులెవ్వరును లేనందున స్వయముగ తానే నివాసకుడైనట్టి ఆత్మ నిర్భరుడవైన (ఇంద్ర) ఓ పరమేశ్వరా! (కః మర్త్యః) ఇంకెవ్వరు (తమ్ ఆ దధర్షతి) నీకు సాటిరాగలరు? (మఘవన్) ఐశ్వర్యశాలివగు ఓ పరమాత్మా! (పార్యే దివి) తరింపజేయదగినవాడు దినమంతయును (తే) నీ యెడ (శ్రద్ధా) శ్రద్ధ ద్వారానే నిశ్చయముగ (వాజీ) అన్నము, ధనము, విద్య, ఆత్మబలము మున్నగు వానితోగూడ (వాజమ్) అన్నము, ధనము, విద్య ఆత్మబలము మున్నగువానిని (సిషాసతి) ఇతరులకు గూడ ఈయవలయును.॥౮॥

భావార్థము :- రాత్రింబవళ్లు పరమేశ్వరునియందు శ్రద్ధగలిగియుండి, ఆయన కృపవల్ల అన్నము, ధనము, విద్య, బలము, వేగము మున్నగువానిని పొంది సత్పాత్రులకు వానిని దానమొనర్చు పరోపకారిని ఎల్లరును ఆదరణ మొనర్చుచుందురు. ॥౮॥

280. O Support of the universe! What man can overcome Thee that art Omnipresent? O Possessor of all wealth, a wise yogi endowed with truth and living in the Perfect Divine Light, always desires to defuse the knowledge. II8II

౨౮౧. ఋషిః - భరద్వాజః। దేవతా - ఇన్ద్రాగ్నీ।

ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

అథేన్ద్రాగ్నీ దేవతే. ప్రహేలికయా శ్రద్ధోషర్విద్యుదాదయో వర్ణ్యన్తే.

౨౮౧. ఇన్ద్రాగ్నీ అపాదియం పూర్వాగాత్పద్వతీభ్యః ।
హిత్వా శిరో జిహ్వయా రారపచ్చరత్త్రింశత్ పదాన్యక్రమీత్ ॥౯॥

ప. వి: - ఇన్ద్రాగ్నీ - ఇన్ద్ర - అగ్నీ ఇతి । అపాత్ - అ - పాత్ । ఇయమ్ । పూర్వా - ఆ । అగాత్ । పద్వతీభ్యః । హిత్వా । శిరః । జిహ్వయా । రారపత్ । చరత్ । త్రింశత్। పదాని - అక్రమీత్ ॥౯॥

పదార్థః- **ప్రథమః** శ్రద్ధాపక్షే. ఇన్ద్రాగ్నీ సమ్బోధ్య పూర్వస్మిన్ మన్త్రే ప్రోక్తా శ్రద్ధా వర్ణ్యతే. 'సా హి జననీవ యోగినం పాతి' ఇతి యోగభాష్యే (యోగ౧।౨౦) వేదవ్యాసః. అథ మన్త్రార్థః. హే **ఇన్ద్రాగ్నీ** పరమాత్మ జీవాత్మానౌ ! యువయోః సాన్నిధ్యాత్. ఆమన్త్రితత్వాత్ షాష్ఠేన 'ఆమన్త్రితస్య చ. అ. ౬।౧।౧౯౮' ఇతి సూత్రేణాద్యుదాత్తత్వమ్, న చాష్టమికః (అ. ౮।౧।౧౯) ప్రవర్తతే పాదా దిత్వాత్. **అపాత్** పాదరహితాపి సతీ **ఇయమ్** ఏషా పూర్వమన్త్రోక్తా శ్రద్ధా **పద్వతీభ్యః** పాదసహితాభ్యః ప్రజాభ్యః **పూర్వా** పూర్వగామినీ సతీ **ఆ అగాత్** సమాగతాస్తి. **శిరః** మూర్ధానమ్ **హిత్వా** త్యక్త్వాపి, శిరోరహితాపీత్యర్థః. ఓహాక్, త్యాగే, క్త్వాప్రత్యయే 'జహాతేశ్చ క్త్వి. అ. ౭।౪।౪౩' ఇతి ధాతోర్హిః ఆదేశః. ఇయమ్ **జిహ్వయా** రసనయా **రారపత్** లాలపత్ యథా స్యాత్ తథేవ, ఇతి లుప్తోపమమ్. స్వం సన్దేశం వదన్తీవేత్యర్థః. రప వ్యక్తాయాం వాచి ఇతి ధాతో ర్యఙ్లుగన్తస్య శతరి రూపమ్. చరత్ విచరతి. చర గతిభక్షణయోః, లేటి రూపమ్. సైషా **త్రింశత్పదాని** శరీరవర్తీని దశేన్ద్రియాణి, దశప్రాణాః, పఞ్చకోశాః, ఆత్మసహితమహఙ్కారచతుష్టయమ్ ఇత్యేతాని త్రింశదపి స్థానాని **అక్రమీత్** అభి వ్యాప్నోతి.

అథ ద్వితీయః ఉషః పక్షే. ఉషా వర్ణ్యతే. హే **ఇన్ద్రాగ్నీ** బ్రాహ్మణ క్షత్రియౌ! బ్రహ్మక్షత్రే వా ఇన్ద్రాగ్నీ. కౌ. ౧౧।౮. **అపాత్** పాదరహితాపి **ఇయమ్** ఏషా ఉషాః **పద్వతీభ్యః** పాదసహితాభ్యః సుప్తాభ్యః ప్రజాభ్యః **పూర్వా** జాగరితా సతీ **ఆ అగాత్** ఆగతాస్తి. ఏషా **శిరః హిత్వా** శిరస్త్యక్త్వా, శిరో వినాపి **జిహ్వయా** జిహ్వాసదృశ్యా ప్రభయా **రారపత్** జాగరణస్య సన్దేశం భూయో భూయో వదన్తీవ **చరత్** విచరతి. **త్రింశత్ పదాని** అహోరాత్రస్య త్రింశన్ముహూర్తాన్ **అక్రమీత్** వ్యతిక్రమ్య సమాయాతాస్తి. ఏకైకమహోరాత్రం వ్యతియాప్య పునరుషస ఆవిర్భావో భవతి, తస్మాదిదముచ్యతే.

అథ తృతీయో విద్యుత్పక్షే. విద్యుద్ వర్ణ్యతే. హే **ఇన్ద్రాగ్నీ** రాజప్రజాజనౌ! పశ్యతమ్, **అపాత్** పాదరహితాపి **ఇయమ్** ఏషా విద్యుత్ **పద్వతీభ్యః** పాదసహితాభ్యః మనుష్యమృగాదిప్రజాభ్యః **పూర్వా** తీవ్రగామినీ సతీ **ఆ అగాత్** అస్మదుపయోగాయ అస్మాన్ ప్రాప్తాస్తి. ఏషా **శిరః హిత్వా** శిరో వినాపి **జిహ్వయా** సన్దేశవాహక విద్యుత్తారయన్త్రకలయా **రారపత్** భూయో భూయః సన్దేశప్రేషకస్య సన్దేశం వదన్తీ **చరత్** చలతి. సైషా **త్రింశత్ పదాని** మాసస్య త్రింశదపి దినాన్యభివ్యాప్య **అక్రమీత్** ప్రకాశప్రదాన సన్దేశవహనయన్త్రచాలనాది వ్యాపారేషు పదం నిధత్తే. ॥౯॥

'అపాత్ సతీ పద్వతీభ్యః పూర్వాగాత్, శిరోరహితా సతీ జిహ్వయా రారపత్' ఇతి వినాహేతుం కార్యోత్పత్తివర్ణనాద్ విభావనాలఙ్కారః. నామగ్రాహం వినా సంకేతైః సూచనాత్ ప్రహేలికాలఙ్కారోఽపి.॥౯॥

భావార్థః-శ్రద్ధయా ధారణేన ధర్మే ప్రవృత్తిర్వ్యైయక్తికీసామాజికీ చోన్నతిర్భవతి. ఉషా జాగరణ సన్దేశం ప్రయచ్ఛతి. విద్యుతః ప్రయోగేణ రాత్రావపి దివసవత్ ప్రకాశః ప్రాప్యతే, దూరభాష - ఆకాశవాణీ - క్షకిరణ భారోత్తోలక - అస్త్రప్రక్షేపకాది వివిధయన్త్రాణి భూ-జలాన్తరిక్షయానాని చ సంచాల్యన్తే. ఏవం శ్రద్ధా, ఉషాః, విద్యుచ్చ సర్వేభ్యో జనేభ్యోఽతిలాభకర్యః సన్తీతి తాసాం యథోచితముపయోగః సర్వైర్విధేయః.॥౯॥

౨౧౧. ఈ మంత్రమునకు ఇన్ద్రాగ్నీ దేవతయై యున్నాడు. ప్రశ్నద్వార శ్రద్ధ, ఉష విద్యుత్తుమున్నగువాని వర్ణన గలదు.

పదార్థము :- మొదట శ్రద్ధపక్షములో :- (ఇన్ద్రాగ్నీ) పరమాత్మా మరియు జీవాత్మా! మీ సాన్నిధ్యముచే (అపాత్) పాదములులేనివారుకూడ (ఇయమ్) ఈ మొదటి మంత్రములో వర్ణించబడిన శ్రద్ధ (పద్వతీభ్యః) పాదములుగల ప్రజలకన్న (పూర్వా) ముందుగా నడుచువారైయుండియు (ఆ అగాత్) వచ్చిచేరినారు. (శిరః) శిరమును (హిత్వా) వదిలియును, అనగా శిరములేనివిగ యుండియును (జిహ్వయా) నాలుకచే (రారపత్) మరల మరల మాట్లాడుచున్నటులనే అనగా తన సందేశమును వినిపించుచున్నటుల (చరత్) విహరించుచుండును. మరియు నిది (త్రింశత్ పదాని) శరీరమునందలి పది ఇంద్రియములు, పదిప్రాణములు, ఐదు కోశములు మరియు ఆత్మతోగూడ అహంకార చతుష్టయము ఈ ముప్పది స్థానములను (అక్రమీత్) వ్యాప్తపరచుచున్నది.

రెండవది ఉషపక్షములో :- (ఇన్ద్రాగ్నీ) ఓ బ్రాహ్మణ మరియు క్షత్రియులారా! (అపాత్) కాళ్లులేనిదైయుండియును (ఇయమ్) ఈ ఉష (పద్వతీభ్యః) నిదురించుచున్న ఈ పాదములు గల ప్రజలను (పూర్వా) మొదట మేల్కొలుపుచు (ఆ అగాత్) వచ్చినది. ఈ ఉష (శిరః) శిరసును (హిత్వా) వదలివేసియును అనగా శిరములేకుండనే (జిహ్వయా) నాలుకవంటి తన ప్రకాశముచే (రారపత్) జాగరణ సందేశమును మరల మరల ఇచ్చుచు (చరత్) విచారించుచున్నది. (త్రింశత్ పదాని) అహోరాత్రముల ముప్పది ముహూర్తములను (అక్రమీత్) దాటివచ్చినది. ఏలన పూర్తిగా ఒక అహోరాత్రము తరువాత 'ఉష' మరల ప్రాదుర్భావమగుచుండును.

మూడవది విద్యుత్తు పక్షములో :- (ఇన్ద్రాగ్నీ) ఓ రాజా, ప్రజలారా! చూడుడు (అపాత్) పాదములు లేకుండియును (ఇయమ్) ఈ విద్యుత్తు (పద్వతీభ్యః) పాదములు గల మనుష్యులు, పశువులు మున్నగు వానికన్నను (పూర్వా) తీవ్రగమనము గలిగియుండియును (ఆ అగాత్) మన ఉపయోగముకొరకు మనకు ప్రాప్తించినది. ఈ విద్యుత్తు (శిరః హిత్వా) శిరస్సు లేకుండకూడ (జిహ్వయా) సందేశవాహక విద్యుత్తు తీగల యంత్రములద్వార (రారపత్) మరల మరల సందేశములను పంపించుచు సందేశములను వినిపించుచు (చరత్) తీగలలో నడుచును. (త్రింశత్ పదాని) నెలయందలి ముప్పది దినములనుకూడ వ్యాప్తపరచి (అక్రమీత్) ప్రకాశ ప్రదానము, సందేశవాహనము, యంత్రచాలనము మున్నగు కార్యములందు పాదముల నుంచును. అనగా ఈ కార్యములను పూర్తిచేయుచుండును.।౯॥

ఈ మంత్రములో పాదములు లేకుండ యుండియును పాదములు గలిగియుండినవారికంటె పూర్వమే చేరిపోవును. తల లేకుండ యుండియును నాలుక ద్వారా చెప్పుచుండును. ఇచ్చట కారణములేకుండనే కార్యోత్పత్తియొక్క వర్ణనయుండుటవల్ల 'విభావనా' అలంకారము గలదు. శ్రద్ధ, ఉష, విద్యుత్తు మున్నగువానియందు ఎద్దాని పేరైనను తీసికొనకుండా సంకేతములతో సూచననిచ్చుకారణమున ప్రహేళికాలంకారముకూడ కలదు.।౯॥

భావార్థము :- శ్రద్ధయొక్క ధారణముచే ధర్మమునందు ప్రవృత్తి, వైయక్తిక మరియు సామాజిక ఉన్నతియగును. 'ఉష' జాగరణసందేశమునిచ్చుచున్నది. విద్యుత్తుయొక్క ప్రయోగముండుటవల్ల రాత్రులందును పగలువలె ప్రకాశప్రాప్తి గలుగుచుండును. మరియు దూరభాషణయంత్రము, ఆకాశవాణి యంత్రము, ఎక్సరే యంత్రము, బరువులను పైకెత్తుట, అస్త్రములను ప్రయోగించుట మున్నగు వివిధ యంత్రములు; స్థలయానములు, జలయానములు మరియు విమానములు నడిపించబడును. ఈ ప్రకారముగ శ్రద్ధ, ఉష మరియు విద్యుత్తు మానవులందరకును అతిలాభదాయకములుగ నున్నవి. కావున వానిని యథోచితముగ ఎల్లరును ఉపయోగించుకొనవలెను.।౯॥

281. This my faith (Shraddha) has no feet, yet it can reach God known as Indra (Lord) and Agni-the Supreme (Leader) and earlier than the people having

feet. This love of God keeps the tongue engaged in repeating the names of the Lord, whether life remains or not. Through out all the 30 days of the month, it is engaged in doing noble deeds. II9II

౨౮౨. ఋషిః - బాలఖిల్యాః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

అథేన్ద్రనామ్నా పరమేశ్వర నృప విద్వాదాదయ ఆహూయన్తే.

౨ ౩ ౧౨ ౩ ౧౨ ౩౧౨ ౩ ౧౨
౨౮౨. ఇన్ద్ర నేదీయ ఏ దిహి మితమేధాభిరూతిభిః ।

౧ ౨ ౩ ౧౨ ౩౧౨౩౧ ౨ ౩ ౧౨
ఆ శన్తమ శన్తమాభిరభిష్టిభిరా స్వాపే స్వాపిభిః ॥౧౦॥

౧౨ర ౧౨ర ౩ ౧౨ ౩ ౨ ౩ ౧౨
ప. విః - ఇన్ద్ర। నేదీయః। ఆ - ఇత్। ఇహి। మితమేధాభిః - మిత - మేధాభిః। ఊతిభిః।

౩ ౧౨ర ౧౧౨ ౩ ౧౨ ౩ ౧౨
ఆ। శన్తమ। శన్తమాభిః। అభిష్టిభిః। ఆ। స్వాపే - సు - ఆపే। స్వాపిభిః - సు - ఆపిభిః ॥౧౦॥

పదార్థః-హే **ఇన్ద్ర** పరమేశ్వర రాజన్ విద్వన్ వా! త్వమ్ **మితమేధాభిః** పరిపూర్ణప్రజ్ఞాభిః **ఊతిభిః** రక్షాభిః సహ **నేదీయః** ఇత్ అస్మాకం నికటతరమ్ ఏవ. అన్తిక శబ్దాదీయసుని 'అన్తికబాఢయోర్నేదసాధౌ' అ. ౫। ౩। ౬౩ ఇతి అన్తికస్య నేదాదేశః. **ఆ ఇహి** ఆగచ్ఛ. హే **శన్తమ** అతిశయేన సుఖయితః ! త్వమ్ **శన్తమాభిః** అతిశయేన సుఖయిత్రీభిః **అభిష్టిభిః** ప్రాప్తిభిః సహ. ఇష్టిః ప్రాప్తిః, ఇషగతౌ. అభి పూర్వాత్ ' ఏమన్నాదిషు ఛన్దసి పరరూపం వాచ్యమ్'. అ. ౬।౧।౯౪ వా ఇతి పరరూపమ్. **ఆ** ఆ ఇహి ఆగచ్ఛ. హే **స్వాపే** సుబన్ధూభూత! త్వమ్ **స్వాపిభిః** సుబన్ధుత్వైః సహ **ఆ** ఆ ఇహి ఆగచ్ఛ. ఉపసర్గావృత్తేః క్రియాపదావృత్తిః స్వత ఏవ భవతీతి వైదికభాషాయాః శైలీ. ॥౧౦॥

అత్ర అర్థశ్లేషాలఙ్కారః. దకారతకారమకారాణామ్ 'భి' ఇత్యస్య చావృత్తౌ, 'రభి - భిరా' ఇత్యత్ర చ వృత్త్యనుప్రాసః. 'శన్తమ, శన్తమా', 'స్వాపే, స్వాపి' ఇత్యత్ర చ ఛేకానుప్రాసః. ॥౧౦॥

భావార్థః-యథా పరమేశ్వరస్య రక్షా మేధాపూర్ణా దానాని కళ్యాణకరాణి బన్ధుత్వాని చ శుభాని భవన్తి, తథైవ నృపతేర్విదుషోఽధ్యాపకస్య చాపి భవేయుః. ॥౧౦॥

అత్రేన్ద్రనామ్నా పరమేశ్వరనృపత్యాచార్యాదీనాం గుణకర్మస్వభావముపవర్ణ్య తతోఽభయాదియాచనాత్, సూర్యనామ్నాపి తత్స్తవనాత్, శ్రద్ధాదేరపి మహత్త్వ వర్ణనాదేతద్దశత్యర్థస్య పూర్వదశత్యర్థేన సహ సఙ్గతిరస్తీతి వేద్యమ్ ॥

ఇతి తృతీయా ప్రపాఠకే ద్వితీయార్ధే చతుర్థీ దశతిః.

ఇతి తృతీయాధ్యాయే పఞ్చమః ఖణ్డః. (తృతీయాధ్యాయష్ఠ)

౨౮౨. ఈ మంత్రములో ఇంద్రనామముచే పరమేశ్వరుడు, రాజు, విద్వాంసుడు మున్నగువారిని ఆహ్వానించబడినది.

పదార్థము :- (ఇన్ద్ర) ఓ పరమేశ్వరా, రాజా మరియు విద్వాంసులారా! మీరు (మితమేధాభిః) మేధా పరిపూర్ణులు (ఊతిభిః) రక్షణలతో గూడ (నేదీయః ఇత్) మాకు అధిక సమీపమునకు (ఆ ఇహి) రండు (శన్తమ) అత్యంత శుభములను గలిగించువారలారా! మీరు (శన్తమాభిః) అత్యంత కల్యాణములను గలిగించునట్టి (అభిష్టిభిః) అభీష్టములను గలగించుటతో పాటు (ఆ) రండు. (స్వాపే) ఓ బంధువులారా! మీరు (స్వాపిభిః) ఉత్కృష్టమగు బంధుభావముతో గూడ (ఆ) రండు. ॥౧౦॥

ఈ మంత్రములో అర్థ శ్లేషాలంకారమున్నది. దకార, తకార, మకారముల ఆవృత్తియందు 'భి' అనుదాని ఆవృత్తియందు, మరియు 'రభి, భిరా' లలో వృత్యనుప్రాసము గలదు. 'శన్తమ, శన్తమా' మరియు 'స్వాపే, స్వాపి' లలో ఛేకానుప్రాసము గలదు. ॥౧౦॥

భావార్థము :- పరమేశ్వరుని రక్షణ లెటుల బుద్ధిపూర్ణము, దానము, కల్యాణప్రదములు మరియు బంధుభావములతో శుభములైయుండునో అటులనే రాష్ట్రమునందు రాజు మరియు విద్వాంసులగు అధ్యాపకులవి గూడ అలాగే యుండవలెను. ॥౧౦॥

ఈ దశతిలో ఇన్ద్రనామముచే పరమేశ్వరుడు, రాజు, ఆచార్యులు మున్నగువారి గుణ, కర్మ, స్వభావములను వర్ణించి, వారిచే అభయము మున్నగువాని యాచనయుండుటవల్ల; సూర్యనామముతో గూడ వీరి స్తుతి యుండుటవల్ల మరియు శ్రద్ధ మున్నగువాని మహత్వముకూడ వర్ణించి యుండుటవల్ల ఈ దశతి విషయసంబంధము పూర్వదశతితో సంబంధమైయున్నదని తెలిసికొనవలెను.

మూడవ ప్రపాఠకములో రెండవ సగముయొక్క నాల్గవదశతి సమాప్తమైనది.

మూడవ అధ్యాయమునందలి ఐదవఖణ్డము సమాప్తము.

282. O Lord! Come very near to us (within our hearts to be realised) with Thy protective powers, strengthening our pure intellects. Come Most Auspicious, with Thy most auspicious help, O Good Friend, come to us with Thy pleasant powers. II10II



పఞ్చమీ దశతిః

౨౮౩. ఋషిః - నృమేధః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

తత్రాదౌ పరమేశ్వరస్య నృపతేశ్చ గుణా వర్ణ్యన్తే.

౩౨ ౩ ౧ ౨ ౩౧౨ ౩ ౨౩౧ ౨
౨౮౩. ఇత ఊ తీ వో అజరం ప్రహేతారమప్రహితమ్ ।

౩ ౧ ౨ర౩ ౧ ౨ ౩౧౨౩ ౧ ౨
ఆశుం జేతారం హేతారం రథీతమమతూర్తం

౩ ౧ ౨
తుగ్రియా వృధమ్ ॥౧॥

౧౨ ౩౨ ౩ ౧౨ ౩ ౧౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨
ప. వి:- ఇతః। ఊతీ । వః । అజరమ్ - అ-జరమ్ । ప్రహేతారమ్ - ప్ర - హేతారమ్।
౧ ౨ర ౩ ౨ ౧౨ర ౧ ౨ర ౩౧౨ ౧౨ర
అప్రహితమ్ - అ - ప్రహితమ్ । ఆశుమ్ । జేతారమ్ । హేతారమ్ । రథీతమమ్ । అతూ
౩ ౧ ౨ ౩ ౧ ౨ర
ర్తమ్- అ - తూర్తమ్ । తుగ్రియావృధమ్ - తుగ్రియా - వృధమ్ ॥౧॥

పదార్థః-హే మనుష్యాః **వః** యూయమ్ **ఊతీ** ఊతయే రక్షణాయ అవ రక్షణే ధాతోః క్తిన్నన్తాద్ ఊతి శబ్దాచ్చతుర్థ్యేకవచనే 'సుపాం సులుక్...' అ. ౭।౧।౩౯, ఇతి పూర్వసవర్ణ దీర్ఘః. **అజరమ్** జరావర్జితమ్, జీర్ణతారహితం వా **ప్రహేతారమ్** శుభకర్మసు ప్రేరకమ్. ప్ర-పూర్వో హి గతౌ వృద్ధౌ చ ఇతి ధాతోః తృచి రూపమ్. **అ - ప్రహితమ్** స్వయం కేనాపి అప్రేరితమ్, **ఆశుమ్** శీఘ్రకారిణమ్, న తు వ్యర్థమేవ కార్యాణి లమ్బయన్తమ్, **జేతారమ్** విజయినమ్, **హేతారమ్** వర్ధయితారమ్. అత్ర హి ధాతుర్వర్ధనార్థో బోధ్యః. **రథీతమమ్** రంహణశీలానాం సూర్యచన్ద్రాదీనాం బ్రహ్మాణ్డరథస్య వా శ్రేష్ఠం రథినమ్ యద్వా శ్రేష్ఠం రథారోహిణమ్. రథశబ్దాన్మత్వర్థే 'ఛన్దసీవనిపౌ చ వక్తవ్యౌ. అ. ౫।౨।౧౨౨' వా... ఇతి ఈ ప్రత్యయః. అతిశయేన రథీః రథీతమః. **అతూర్తమ్** అతూర్ణమ్, కేనాపి అహింసితమ్. తుర్వీ హింసాయామ్, క్త ప్రత్యయే ఛాన్దసం రూపమ్. **తుగ్రియావృధమ్** తుగ్రే అన్నే ఆకాశే యజ్ఞే వరిష్ఠజనే వా భవాః తుగ్రియాః, క్రమేణ అన్నరసాః, మేఘోదకాని వాయవో వా, ఫలసాధనత్వాని, ధర్మాచారాశ్చ, తేషాం వర్ధకమ్ **ఇన్ద్రం** పరమేశ్వరమ్, యద్వా తుగ్రే రాష్ట్రయజ్ఞే భవాః ప్రజాః తుగ్రియాః తాసాం వర్ధకమ్ ఇన్ద్రం రాజానమ్. 'తుగ్రాద్ ఘన్. అ. ౪।౪।౧౧౫' ఇతి తుగ్ర శబ్దాద్ భవార్థే ఘన్ ప్రత్యయః.

అన్నాకాశయజ్ఞవరిష్ఠేషు తుగ్రశబ్దః ఇతి కాశికావృత్తిః. తుగ్రియాన్ వర్ధయతీతి తుగ్రియావృత్ తమ్. పూర్వ పదాన్తస్య దీర్ఘశ్ఛాన్దసః. **ఇతః** స్వాభిముఖం కురుతేతి శేషః. ॥౧॥

అత్ర శ్లేషాలఙ్కారః. తకారస్య రేఫస్య చాసకృదావృత్త్యా, తారస్య త్రిధావృత్త్యా, 'తమ, మతూ' ఇత్యత్ర చ వృత్త్యనుప్రాసః. 'ప్రహేతా, ప్రహిత' ఇత్యత్ర ఛేకానుప్రాసః 'యేతారం' ఇత్యస్యావృత్త్యా యమకమ్. ॥౧॥

భావార్థః- మనుష్యైః సాంసారికవిషయవిలాసేష్వతి ప్రవృత్తిం పరిహాయ వివిధగుణగణ-విశిష్టం పరమేశ్వరముపాస్య రాజానం చ ప్రజానుకూలం విధాయాభ్యుదయనిః శ్రేయససిద్ధిః కార్యా. ॥౧॥

౨౮౩. ఈ మంత్రములో పరమేశ్వరుడు మరియు రాజు గుణములను గూర్చి వర్ణించబడినది.

పదార్థము :- ఓ మానవులారా! (వః) మీరు (ఊతీ) రక్షణకొరకు (అజరమ్) వృద్ధాప్యము, లేక జీర్ణత్వములేని (ప్రహేతారమ్) శుభకర్మలందు ప్రేరణనొనర్చుచు (అ ప్రహితమ్) స్వయముగనే, అనగా ఇతర ప్రేరణలేవియును లేకుండనే (ఆశుమ్) శీఘ్రకారి, అనగా వ్యర్థముగ కార్యములను పడవేసియుంచకుండ (జేతారమ్) విజయవంతముగ (హేతారమ్) వృద్ధినొందించునట్టి (రథీతమమ్) గతిశీలమగు సూర్యచంద్రులు మున్నగువానివంటి రథముల మరియు బ్రహ్మాండరూప రథమునకు శ్రేష్ఠరథికుడుగ, లేక శ్రేష్ఠరథారోహకుడుగ (అతూర్తమ్) ఎవ్వరితోను హింసింపబడనట్టి (తుగ్రియావృధమ్) అన్నమునందుండునట్టి అన్నరసము, ఆకాశమునందుండునట్టి మేఘజలము, లేక వాయువు, యజ్ఞములలో నుండునట్టి ఫలసాధనత్వము మరియు శ్రేష్ఠజనులయందుండునట్టి ధర్మాచారవర్ధకుడగు ఇంద్రపరమేశ్వరుని, లేక ప్రజలను వృద్ధిపరచునట్టి ఇంద్రరాజును (ఇతః) ఇటు మనకు అభిముఖులనుగ నొనర్చుకొనుడు. ॥౧॥

ఈ మంత్రములో శ్లేషాలంకారముగలదు. తకారము మరియు రేఫము అనేకసార్లు ఆవృత్తియందు (తార్) అనునవి మూడుసార్లు వచ్చుట మరియు 'తమ, మతూ' యందు వృత్యానుప్రాసము గలదు. 'ప్రహేతి, ప్రహిత'యందు ఛేకానుప్రాసము మరియు 'హేతార'ముయొక్క ఆవృత్తియందు యమకము గలదు. ॥౧॥

భావార్థము :- మనుష్యులు ప్రాపంచిక విషయ విలాసములలో అతి ప్రవృత్తులైయుండుటను వదలివేసి వివిధగుణములుగల పరమేశ్వరుని ఉపాసనయొనర్చి రాజును ప్రజలకు అనుకూలముగ నొనర్చి అభ్యుదయము మరియు నిఃశ్రేయసము అనబడు ముక్తిని సిద్ధిపరచుకొనవలెను. ॥౧॥

283. O Almighty God, We call Thee for protection from all evils as Thou art Undecaying Impeller and destroyer of our internal foes, the Un-changeable, the Fleet, the Victorious, the Giver of knowledge, the lord of the Chariots in the form of our bodies, the invulnerable and the increaser of our sun-like vigour. II1II

౨౮౪. ఋషిః - వసిష్ఠః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

అథ పరమాత్మానం రాజానం చ ప్రార్థయతే.

౧ ౨ర ౩ ౧ ౨౩ ౨ఉ ౩౧ ౨ర
౨౮౪. మోషు త్వా వాఘతశ్చ నారే అస్మన్ని రీరమన్।

౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨౩ ౨ ౩ ౧ ౨ర
ఆరాత్తాద్వా సధమాదం న ఆ గహీహవా సన్నుప శ్రుధి ॥౨॥

౩ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨
ప. వి:- మా - ఉ - సు । త్వా । వాఘతః । చ న । ఆరే । అస్మత్ । ని - రీరమన్ । ఆరాత్తాత్।
౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౩
వా । సధమాదమ్ - సధ - మాదమ్ । నః । ఆ । గహి । ఇహ । వా । సన్ - ఉప । శ్రుధి ॥౨॥

పదార్థః- **ప్రథమః** పరమాత్మపరః. హే ఇన్ద్ర పరమాత్మన్! **వాఘతః** అస్మాకం శరీరయజ్ఞస్య ఋత్విజః ఇన్ద్రియమనోబుద్ధ్యాదయః. వాఘతః ఇతి ఋత్విజ్‌నామ. నిఘం...౩।౧౮. **చ న హి త్వా** త్వామ్ **అస్మత్** అస్మత్తః **ఆరే** దూరమ్ **మా ఉ సు** నైవ ఖలు **నిరీరమన్** నితరాం రమయన్తు. ని పూర్వాద్ రము క్రీడాయామ్ ధాతోర్ణిజన్తాల్లుజి ఛాన్దసః అడభావః. ఇన్ద్రియాదిభిర్విషయేష్వాకృష్టోఽహం త్వాం స్వసకాశాద్ దూరం న కుర్యామిత్యర్థః. త్వమ్ **ఆరాత్తాత్** వా సుదూరాదపి **నః** అస్మాకమ్ **సధమాదమ్** జీవనయజ్ఞమ్ ఉపాసనాయజ్ఞం వా. సహ మాద్యన్తి హృష్యన్తి జనా అత్రేతి సధమాదో యజ్ఞః. 'సధమాదస్థయోశ్ఛన్దసి అ. ౬।౩।౯౬' ఇతి సహస్య సధాదేశః. **ఆగహి** ఆగచ్ఛ. **ఇహ వా సన్** అత్రైవాస్మాకం హృదయే చ సన్. వా ఇతి సముచ్చయార్థః నిరుక్తే ప్రోక్తః. నిరు. ౧।౫. **ఉప శ్రుధి** అస్మాకం స్తుతిం ప్రార్థనాం చ ఉపశ్రుణు.

అథ ద్వితీయః నృపతిపరః. హే ఇన్ద్ర రాజన్! **వాఘతః** మేధావినో రాజ్యాధికారిణో రాజమన్త్రినగరాధీశ ప్రభృతయః. వాఘతః ఇతి మేధావినామ. నిఘం...౩।౧౫. **చన** నూనమ్ **త్వా** త్వామ్ **అస్మత్** అస్మాకం సకాశాత్ **ఆరే** దూరే **మా ఉ సు** నైవ **నిరీరమన్** నియచ్ఛన్తు, రాజానం త్వామస్మభ్యం సులభం కుర్వన్త్వితి భావః. హే రాజన్. **ఆరాత్తాద్** వా సుదూరస్థాదపి రాజనగరాత్ త్వమ్ **నః** అస్మాకమ్ **సధమాదమ్** యజ్ఞసమారోహమ్ **ఆగహి** ఆగచ్ఛ. **ఇహ వా సన్** అత్రైవాస్మాకం మధ్యే విరాజమానస్త్వమ్ **ఉపశ్రుధి** అస్మాకం సుఖదుఃఖాదినివేదనం శృణు. ॥౨॥

అత్ర శ్లేషాలఙ్కారః. రేఫస్యాసకృదావృత్తౌ చ వృత్త్యనుప్రాసః. ॥౨॥

భావార్థః- రాజరాజేశ్వరః పరమాత్మా మానవో నృపతిశ్చాస్మాకం ప్రజాజనానాం సదా సులభః సన్నస్మాకం సుఖదుఃఖే విజానీయాత్.॥౨॥

౨౮౪. ఈ మంత్రములో పరమాత్మ మరియు రాజును గూర్చి ప్రార్థించబడినది.

పదార్థము :-మొదట పరమాత్మ పక్షములో :- ఓ ఇంద్ర పరమాత్మా! (వాఘతః) మా శరీర యజ్ఞమునకు ఋత్విజులు ఇంద్రియములు, మనస్సు మున్నగునవి (చ న) నిశ్చయముగనే (త్వా) నిన్ను (అస్మత్) మానుండి (ఆరే) దూరముచేయ (మా ఉ సు) వలదు (నిరీరమన్) రమించకుండ అనగా ఇంద్రియాదులగు విషయములలో ఆకృష్టమైయున్న నేను నిన్ను నా వద్దినుండి దూరము పోనీయను. నీవు (ఆరాత్తాత్ వా) దూరమునుండియును (నః) మాయొక్క (సధమాదమ్) జీవనయజ్ఞము లేక ఉపాసనా యజ్ఞమునందు (ఆ గహి) పాల్గొనుము (ఇహ వా సన్) మరియు ఇచ్చటనే హృదయములో ఉండియును (ఉపశ్రుధి) మా స్తుతి ప్రార్థనలను వినుము.

రెండవది రాజుపక్షములో :- ఓ ఇన్ద్ర రాజా! (వాఘతః) బుద్ధిశాలియగు రాజు మంత్రి నగరాధీశుడు మున్నగు రాజ్యాధికారులు (చ న) నిశ్చయముగనే (త్వా) నిన్ను (అస్మత్) మా నుండి (ఆరే) దూరము (మా ఉ సు నిరీరమన్) నిలిపి వేయవలదు. అనగా రాజగునిన్ను మాకొరకు సులభునిగ నొనర్చవలెను. ఓ రాజా! (ఆరాత్తాద్ వా) నీ రాజధానినుండి దూరప్రదేశమందున్నవారమైననుకూడ (నః) నీవు మాయొక్క (సధమాదమ్) యజ్ఞ సమారోహమునకు (ఆ గహి) రమ్ము (ఇహ వా సన్) మరియు ఇచ్చటనే మా మధ్య విరాజమానమైయుండుము. అటుల నుండి నీవు (ఉపశ్రుధి) మాయొక్క సుఖదుఃఖాదుల నివేదనను వినుము, చూడుము. ।౨॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము కలదు. రేఫము అనేకసార్లు ఆవృత్తియైనందువల్ల దీనియందు వృత్యనుప్రాసము గలదు. ।౨॥

భావార్థము :-రాజరాజేశ్వరుడగు పరమాత్మ మరియు మానవుల రాజు ప్రజలమగు మాకు నిరంతరము సులభుడైయుండి మా సుఖదుఃఖములను చూచుచుండవలెను. ।౨॥

284. Let not the wise keep us away from Thee, giving us True Knowledge. If Thou art far from us owing to ignorance, come and dwell within our hearts and listen to our prayers. II2II

౨౮౫. ఋషిః – వసిష్ఠః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అథేన్ద్రాయ సోమమభిషోతుం ప్రేరయతి.

౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౨ ౧ ౨
౨౮౫. సునోత సోమపావ్నే సోమ మిన్ద్రాయ వజ్రిణే ।

౧ ౨ ౩ ౧ ౨ ర ౩ ౨ఉ ౩ ౧ ౨ ర ౩ ౧ ౨ ర
పచతా పక్తీరవసే కృణుధ్వమిత్పృణన్నిత్పృణతే మయః ॥౩॥

౩ ౧ ౩ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨
ప. వి:- సునోత । సోమపావ్నే- సోమ - పావ్నే । సోమమ్ । ఇన్ద్రాయ । వజ్రిణే ।
౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౧ ౨ర
పచత । పక్తీః । అవసే । కృణుధ్వమ్ । ఇత్ । పృణన్ । ఇత్ । పృణతే । మయః ॥౩॥

పదార్థః-హే మర్త్యాః ! యూయమ్ **సోమపావ్నే** సోమమ్ ఉపాసకానాం శ్రద్ధారసం పిబతీతి సోమపావా తస్మై. పా పానే ధాతోః - 'ఛన్దసీవనిపౌ చ వక్తవ్యౌ, అ. ౫ । ౨ । ౧౨౨' వా... ఇతి వనిప్ ప్రత్యయః. **వజ్రిణే** పాపాచారిణాముపరి దణ్డధారిణే **ఇన్ద్రాయ** జగదీశ్వరాయ **సోమమ్** శ్రద్ధారసం **సునోత** అభిషుణుత. షుఞ్ అభిషవే, లోటి 'తప్తనప్తనథనాశ్చ, అ. ౭ । ౧ । ౪౫' ఇతి తస్య తప్, తస్య చ పిత్త్వాన్ జిద్ వత్త్వాభావే గుణనిషేధోఽపి న భవతి. **పక్తీః** జ్ఞాన కర్మాదీనాం పరిపాకాన్ **పచత** పక్వాన్ సజ్జీకురుత, **అవసే** జగదీశ్వరస్య ప్రీత్యై. అవతిరత్ర ప్రీతి కర్మా. అవ రక్షణగతికాన్తిప్రీతితృప్త్యాదిషు. **కృణుధ్వమ్ ఇత్** తాన్ శ్రద్ధారసాన్ జ్ఞానకర్మాదీనాం పరిపాకాంశ్చ తస్మై సమర్పయత ఏవ. **పృణతే** సమర్పయతే దానశీలాయ జనాయ. పృణాతిః దానకర్మా. నిఘం...౩ । ౨౦. శతరి 'శతురనుమోనద్యజాదీ, అ. ౬ । ౧ । ౧౭౩' ఇతి విభక్తిరుదాత్తా. స జగదీశ్వరః **మయః** సుఖమ్. మయస్ ఇతి సుఖనామ. నిఘం...౩ । ౬. **పృణన్ ఇత్** ప్రయచ్ఛన్నేవ భవతీతి శేషః. ॥ ౩ ॥

అత్ర 'పృణన్నిత్ పృణతే మయః' ఇతి కారణేన సోమసవన - పక్తిపరిపాక - సమర్పణరూపస్య కార్యస్య సమర్థనాదర్థాన్తరన్యాసోఽలఙ్కారః. 'సోమ, సోమ' ఇతి లాటానుప్రాసః 'పృణ పృణ' ఇతి చ ఛేకానుప్రాసః. ॥౩॥

భావార్థః-సుఖార్థిభిర్జనైః పరమేశ్వరే శ్రద్ధా, స్వాత్మని జ్ఞానకర్మసత్యాహింసాబ్రహ్మచర్యాదీనాం పరిపాకశ్చావశ్యం కర్తవ్యః. ॥౩॥

౨౧౫. ఈ మంత్రములో ఇంద్రునికొరకు సోమమును పులియబెట్టు ప్రేరణ నీయబడినది.

పదార్థము :-మరణధర్మముగల ఓ మానవులారా! మీరు (సోమపావ్నే) ఉపాసకుల శ్రద్ధారసమును పానమొనర్చునట్టి (వజ్రిణే) పాపాచారుల యెడ దండధారివి (ఇన్ద్రాయ) జగదీశ్వరునికొరకు (సోమమ్) శ్రద్ధారసమును (సునోత) అభిషుతమొనర్చుము (పక్తీః) జ్ఞానకర్మలు మున్నగువాని పరిపక్వమును (పచత) పాకమొనర్చి సిద్ధపరచుము. (అవసే) జగదీశ్వరుని ప్రీతికొరకు (కృణుధ్వం ఇత్) అట్టి శ్రద్ధారసములను మరియు జ్ఞానకర్మములు మున్నగువాని పరిపాకములను ఆయనకు సమర్పించుడు. (పృణతే) సమర్పించునట్టి మనుష్యులకొరకు ఆ జగదీశ్వరుడు (మయః) సుఖములను (పృణన్ ఇత్) అవశ్యముగ ఇచ్చుచుండును. ॥౩॥

ఈ మంత్రములో సమర్పణమొనర్చువారికి సుఖము ప్రాప్తించును. దీనిచే సోమసవనము, అనగా సోమయజ్ఞము మరియు పాకముల పరిపక్వ సమర్పణరూప కార్యముయొక్క సమర్థనమగు చున్నది. కావున దీనిలో అర్థాంతరన్యాసాలంకారము గలదు. 'సోమ, సోమ' మునందు లాటానుప్రాసము మరియు 'పృణ, పృణ' ల యందు ఛేకానుప్రాసము గలదు. ॥౩॥

భావార్థము :- సుఖములను గోరు ప్రజలు పరమేశ్వరునియందు శ్రద్ధ మరియు తమ అంతరాత్మలలో జ్ఞానము, కర్మ, సత్యము, అహింస, బ్రహ్మచర్యము మున్నగువానిని అవశ్యముగ పరిపక్వమొనర్చుకొనవలెను.॥3॥

285. For God who drinks the Juice of devotion and who is the destroyer of all sin and misery, offer the nectar of devotion and peace. Prepare the sacrificial viands in the form of beneficent acts and mature knowledge, in order to please Him. The Giver of peace blesses him who gives Him his own self and acts un - selfishly. ll3ll

౨౮౬. ఋషిః – భరద్వాజః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అథ కీదృశం పరమేశ్వరం రాజానం చ వయమాహ్వాయేమ కిం చ తం యాచేమహీత్యాహ.

౨౮౬. యః సత్రాహా విచర్షణిరిన్ద్రం తం హూమహే వయమ్।

సహస్రమన్యో తువిన్నృమ్ణ సత్పతే భవా సమత్సు నో వృధే ॥౪॥

ప.వి:–యః । సత్రాహా – సత్రా – హా । విచర్షణిః – వి – చర్షణిః । ఇన్ద్రమ్ । తమ్ । హూమహే । వయమ్ । సహస్రమన్యో – సహస్ర – మన్యో । తువిన్నృమ్ణ – తువి – నృమ్ణ। సత్పతే – సత్ – పతే । భవ । సమత్సు – స – మత్సు । నః । వృధే ॥౪॥

పదార్థః-యః పరమాత్మా రాజా వా **సత్రాహా** సత్రా సత్యేన అసత్యం హన్తి ఇతి తథావిధః యద్వా, సత్రా సత్యేన హన్తి గచ్ఛతి వ్యవహరతీతి సః. సత్రా ఇతి సత్యనామ. నిఘం. 3 ।౧౦. హన్ హింసాగత్యోః. **విచర్షణిః** విశేషేణ ద్రష్టా చ అస్తి. విచర్షణిః ఇతి పశ్యతికర్మసు పఠితమ్. నిఘం...3 । ౧౧. **తమ్ ఇన్ద్రమ్** విఘ్నదుఃఖాదివిదారకం సుఖైశ్వర్యప్రదం చ పరమాత్మానం రాజానం వా **వయమ్** ప్రజాజనాః **హూమహే** ఆహ్వయామః. హ్వేఞ్ ధాతోః 'బహులం ఛన్దసి, అ. ౨ । ౪ । ౭3' ఇతి శపో లుకి 'బహులం ఛన్దసి' అ. ౬ ।౧ । 3౪ ఇతి సమ్ప్రసారణే, పూర్వరూపే 'హలః' అ. ౬ । ౪ ।౨ ఇతి దీర్ఘత్వే రూపమిదమ్. అథ ప్రత్యక్షకృతమాహ. హే **సహస్రమన్యో** పాపానాం పాపినాం చోత్పాదనార్థమ్ అనన్తోత్సాహయుక్త! **తువిన్నృమ్ణ** బహుబల! బహుధన! తువి ఇతి బహునామ.

నిఘం...3।౧. నృమ్ణమ్ ఇతి బలనామ ధననామ చ. నిఘం...౨।౯, ౨।౧౦. **సత్పతే** సతాం పాలక! త్వమ్ **సమత్సు** జీవన సంఘర్షేషు దేవాసుర సంగ్రామేషు వా. సమత్సు ఇతి సంగ్రామనామసు పఠితమ్ నిఘం...౨।౧౭. 'సమదః సమదోః వాఽత్తేః, సమ్మదో వా మదతేః' ఇతి నిరుక్తమ్. ౯।౧. యాః ప్రాప్య క్షత్రియాః సంమాద్యన్తి హృష్యన్తి తాః సమదః యుద్ధాని. **నః** అస్మాకమ్ **వృధే** వర్ధనాయ **భవ** వర్తస్వ ॥4॥

అత్రార్థశ్లేషాలఙ్కారః. ॥4॥

భావార్థః-యథా బ్రహ్మాణ్డే పరమేశ్వరోఽసత్యస్య హన్తా, సర్వద్రష్టా, పాపానామసహనో, బహుబలో, బహుధనః, సతాం పాలకో, దేవాసురసంగ్రామేషు దేవానాం విజయప్రదః వర్ధయితా చ వర్తతే తథైవ రాష్ట్రే రాజా భవేత్. ॥4॥

౨౮౬. ఈ మంత్రములో మనమెటుల పరమేశ్వరుని మరియు రాజును ఆహ్వానించుకొనవలెను? వారితో ఏమియాచించవలెనను విషయము వర్ణించబడినది.

పదార్థము :- (యః) ఏ పరమేశ్వరుడు మరియు రాజు (సత్రాహా) సత్యమునుండి అసత్యమును హననమొనర్చునట్టివారు, లేక సత్యవ్యవహారముల నొనర్చువారు మరియు (విచర్షణిః) విశేషరూపమున ద్రష్టయైనవారు (తమ్) అట్టి (ఇన్ద్రమ్) దుఃఖములు, విఘ్నములు మున్నగువానిని చూర్ణమొనర్చువారు, సుఖములు ఐశ్వర్యములు మున్నగువాని నిచ్చునట్టి పరమాత్మ మరియు రాజును (వయమ్) ప్రజలమగు మేము (హూమహే) పిలుచుచున్నాము (సహస్రమన్యో) పాపముల మరియు పాపాత్ముల వినాశముకొరకు అనంత ఉత్సాహమును ధారణమొనర్చునట్టి (తువినృమ్ణ) గొప్ప బలశాలి మరియు అనంత ధనశాలివగు (సత్పతే) ఓ సజ్జన పాలకా! నీవు (సమత్సు) జీవన సంఘర్షములలో మరియు దేవాసుర సంగ్రామములలో (నః) మాయొక్క (వృధే) వృద్ధికొరకు (భవ) ఉండుము.॥4॥

ఈ మంత్రములో అర్థశ్లేషాలంకరాము గలదు.॥4॥

భావార్థము :- ఏ విధముగ పరమేశ్వరుడు సత్యముయొక్క నియంత, సర్వద్రష్ట, పాపములను సహించనివాడు, అపరిమిత బలశాలి, ధనశాలి, దేవాసుర సంగ్రామములందు దేవపురుషులకు విజయప్రాప్తిని గలిగించువాడు మరియు వృద్ధిపరచువాడై యున్నాడో అట్టివాడే రాష్ట్రమునందు రాజైయుండవలెను.॥4॥

286. We call upon God who is the Killer of our internal foes and being Omniscient who surveys all creation. O Lord, Mighty in splendour, of surpassing might and Protector of the righteous, help us and make us prosperous in every conflict. ll4ll

౨౮౭. ఋషిః - పురుచ్ఛేపః। దేవతా - అశ్వినౌ।

ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

అథాశ్వినౌ దేవతే. తౌ ప్రార్థ్యతే.

౨౮౭. శచీభిర్నః శచీవసూ దివా నక్తం దిశస్యతమ్।
మా వాం రాతిరుపదసత్ కదా చనాస్మద్రాతిః కదా చన ।౭॥

ప. వి:- శచీభిః। నః। శచీవసూ - శచీ - వసూఇతి। దివా। నక్తమ్। దిశస్యతమ్। మా। వామ్। రాతిః। ఉప - దసత్। కదా। చ న। అస్మత్ - రాతిః। కదా - చ। న ।౭॥

పదార్థః- హే **శచీవసూ** కర్మధనౌ అశ్వినౌ పరమాత్మజీవాత్మానౌ, గురుశిష్యౌ, అధ్యాపకోపదేశకౌ, వైద్యశల్యచికిత్సకౌ, రాజామాత్యౌ, సభాసేనేశౌ చ! యువామ్ **శచీభిః** స్వైః స్వైః కర్మభిః శచీ ఇతి కర్మనామ. నిఘం...౨।౧. **నః** అస్మభ్యమ్ **దివా నక్తమ్** అహని రాత్రౌ చాపి **దిశస్యతమ్** దాన ప్రయచ్ఛతమ్. అయం దానార్థః దిశస్ శబ్దః కణ్డ్వాదిషు పఠితవ్యః. 'కణ్డ్వాదిభ్యో యక్, అ. ౩।౧।౨౭' ఇతి యక్. **వామ్** యువయోః **రాతిః** దానమ్ **కదా చ న** కదాచిత్ **మా ఉపదసత్ న** సమాప్యేత. ఉపపూర్వాద్ దసు ఉపక్షయే ధాతోర్లేటి రూపమ్. తథైవ **అస్మత్** అస్మత్సకాశాత్ **రాతిః** దానగుణః **కదా చ న** కదాచిత్, మా ఉపదసత్ న నశ్యేత్. వయమపి సతతం దానరతాః భవేమేత్యర్థః ।౭॥

అత్ర 'శచీ, శచీ' 'రాతి, రాతిః', 'కదా చ న, కదా చ న' ఇతి లాటానుప్రాసః. ।౭॥

భావార్థః- ఉక్తౌ అశ్వినౌ యథా స్వేన స్వేనాధ్యాత్మికేన వా, వైయక్తికేన వా, సామాజికేన వా, రాష్ట్రియేణ వా, శిల్పాత్మకేన వా, చికిత్సాత్మకేన వా దానేనాస్మానుపకుర్యుః, తథైవ వయ- మపి స్వస్వయోగ్యతాను సారమన్యానుపకుర్యామ. ।౭॥

౨౮౭. ఈ మంత్రమునకు అశ్వియుగళ దేవతలు వారితో యాచన చేయబడినది.

పదార్థము :- (శచీవసూ) కర్మరూప ధనవంతులగు పరమాత్మ జీవాత్మలారా! గురుశిష్యులారా! అధ్యాపక ఉపదేశకులారా! వైద్య శల్యచికిత్సకులారా! రాజా రాజమంత్రులారా! సభాపతి సేనాపతి మున్నగు ఓ అశ్వినీదేవతలారా! మీరు (శచీభిః) మీ మీ కర్మలచే (నః) మాకు (దివా-నక్తమ్) రాత్రింబగళ్లు (దిశస్యతమ్) మీ మీ దానములను ప్రదానమొనర్చుడు (వామ్)

మీయొక్క (రాతిః) దానము (కదా చ న) ఎప్పుడును (న ఉపదసత్) సమాప్తము కావలదు. అటులనే (అస్మత్) మా లోపలినుండి (రాతిః) దానగుణము (కదా చ న) ఎప్పుడును (న ఉపదసత్) సమాప్తము కారాదు. అనగా మేము కూడ నిరంతరము దానమొనర్చుచునే యుందుముగాక! ।౫॥

ఈ మంత్రములో 'శచీ, శచీ', రాతి, రాతిః మరియు 'కదా చ న'లయందు లాటానుప్రాస అలంకారము కలదు. ।౫॥

భావార్థము :- ఉక్త అశ్వీ యుగళము ఎటుల తమ తమ ఆధ్యాత్మిక, వై యక్తిక, సామాజిక, రాష్ట్రీయ, శిల్పాత్మక, చికిత్సాత్మక మున్నగువాని నిచ్చుట ద్వార ఎటుల మనకు ఉపకారము నొనర్చుచున్నారో అటులనే మనముకూడ మనయోగ్యతల ననుసరించి ఇతరులకు ఉపకారమొనర్చుచుండవలెను. ।౫॥

287. O preceptor and preacher! Ye wealthy through meritorious acts, grant to us as the fruit of our noble sacrifices, day and night, all that we desire. The offerings which you bring to us shall never fail, gifts brought by us shall never fail. II5II

౨౮౮. ఋషిః - వామదేవః । దేవతా - వరుణః।

ఛన్దః- బృహతీ। స్వరః - మధ్యమః.

అథ వరుణో దేవతా. తముపాసితుం ప్రేరయతి.

3 2 3 1 2 3 1 2 3 1 2 3 1 2
౨౮౮. యదా కదా చ మీఢుషే స్తోతా జరేత మర్త్యః ।

3 2ర 3 1 2 3 2 3 2 3 2 3 1 2
ఆదిద్వన్దేత వరుణం విపా గిరా ధర్తారం వివ్రతానామ్ ।౬॥

3 2 3 2 3 1 2 3 2 3 1 2ర 3
ప. విః- యదా । కదా । చ । మీఢుషే । స్తోతా । జరేత । మర్త్యః । ఆత్ - ఇత్ । వన్దేత ।
1 2ర 3 2 3 2 3 1 2 1 2ర 3
వరుణమ్ । విపా । గిరా । ధర్తారమ్ । వివ్రతానామ్ - వి - వ్రతానామ్ ।౬॥

పదార్థః-యదా కదా చ యస్మిన్ కస్మిన్నపి కాలే **స్తోతా** స్తుతికర్తా **మర్త్యః** మనుష్యః **మీఢుషే** పర్జన్యవత్ ఐశ్వర్యవర్షకాయ ఇన్ద్రాయ పరమైశ్వర్యవతే పరమాత్మనే, తమనుకూలయితుమిత్యర్థః **జరేత** అర్చనాం కుర్యాత్. జరతే అర్చతికర్మా. నిఘం...3 । ౧౪.

ఆత్ ఇత్ తదనన్తరమేవ సః **వి్రవ్రతానామ్** విగతా వ్రతేభ్య ఇతి వివ్రతాస్తేషామ్ వ్రతహీనానామ్. తత్పురుషే అవ్యయపూర్వపదప్రకృతిస్వరః. **ధర్త్తారమ్** కర్మపాశైః నిగ్రహీతారమ్ **వరుణమ్** కర్మానుసారం దణ్డయిత్వా పాపేభ్యో నివారకం పరమాత్మానమ్ అపి **విపా** మేధావత్యా. విప ఇతి మేధావినామ. నిఘం...3 ।౧౫. **గిరా** వాచా **వన్దేత** పూజయేత్.।౬॥

భావార్థః-ఇన్ద్రో వరుణశ్చోభే అపి పరమేశ్వరస్య నామ్నీ స్తః. ఇన్ద్రనామ్నా తస్య పరమై-శ్వర్యవత్త్వమైశ్వర్యవర్షకత్వం చ సూచ్యతే, వరుణనామ్నా తస్య పాశిత్వం కర్మపాశైర్బద్ధ్వా దణ్డయిత్వా పాపనివారకత్వం చ సూచ్యతే. పరమేశ్వరస్యోభయోరపి స్వరూపయోశ్చిన్తనేన, స్మరణేన, సదా స్వసమ్ముఖం ధారణేన చ మనుష్యో జీవనే సన్మార్గగామీ భూత్వా సాఫల్య-మధిగన్తుమర్హతి. ఐశ్వర్యం ప్రాప్య జనః కుమార్గే ప్రవృత్తో న భవేదిత్యేతదర్థం పరమేశ్వరస్య వరుణస్వరూపస్యాపి ధ్యానమావశ్యకమ్.।౬॥

౨౮౮. ఈ మంత్రమునకు వరుణుడు దేవత. ఆతని ఉపాసనకొరకు ప్రేరణ నీయబడినది.

పదార్థము :- (యదా కదా చ) ఎప్పుడైనను (స్తోతా) స్తోత్రపాఠకులగు (మర్త్యః) మనుష్యులు (మీఢుషే) మేఘములవలె ఐశ్వర్యవర్షకుడగు పరమైశ్వర్యశాలి ఇంద్ర పరమాత్మను అనుకూలపరచుకొనుటకు (జరేత) ఆయన నర్చించుకొనవలెను. (ఆత్ ఇత్) ఆ పిదపనే ఆయన (వివ్రతానామ్) వ్రతహీనులను (ధర్త్తారమ్) కర్మపాశములచే బంధించునట్టి (వరుణమ్) కర్మానుసారము ఫలములనిచ్చి పాపములనుండి విముక్తులనొనర్చు వరుణపరమాత్మనుకూడ (విపా) మేధావంతమైన (గిరా) వాణులచే (వన్దేత) వందనములనొనర్చుచుండవలెను.।౬॥

భావార్థము :- ఇంద్ర మరియు వరుణ యను రెండును పరమేశ్వరుని నామములే. ఇంద్ర నామముచే ఆయన పరమైశ్వర్యవంతత్వము, ఐశ్వర్యవర్షకతను సూచించుచున్నది. మరియు వరుణ నామముచే ఆయన పాశధారియగుట, కర్మపాశములచే బంధించి మరియు దండించి పాపనివారకుడగుటను సూచించుచున్నవి. పరమేశ్వరుని ఈ రెండు గుణములు మాత్రమే స్వరూపమును చింతనమొనర్చుటను, స్మరణమొనర్చుట మరియు నిరంతరము తనయెదుట ధారణమొనర్చుటచే మనుష్యులు తమ జీవితములో సన్మార్గగాములై సఫలతను పొందగలుగుదురు. ఐశ్వర్యములను పొంది మనుష్యులు చెడుమార్గములను త్యజించగలుగుదురు. ఇందుకొరకు పరమేశ్వరుని వరుణ స్వరూపమును గూడ ధ్యానమునందుంచుకొనుట అత్యావశ్యకము.।౬॥

288. Whenever mortal worshipper will sing a Bounteous Giver's praise, let him celebrate his praises in a highly laudatory tone to the Lord. Who is the supporter of various duties and Subduer of the ignoble. II6II

౨౮౯. ఋషిః – మేధ్యాతిథిః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అథేన్ద్రస్యాతిథ్యాయ ప్రేరయతి.

౩ ౧ ౨ర౩ ౨ ౩ ౧ ౨
౨౮౯. పాహిగా అన్ధసో మద ఇన్ద్రాయ మేధ్యాతిథే।

౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩
యః సంమిశ్లో హర్యోర్యో హిర ణ్యయ

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
ఇన్ద్రో వజ్రీ హిరణ్యయః ॥౭॥

౩ ౨ ౧౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨
ప. వి: – పాహి। గాః। అన్ధసః। మదే। ఇన్ద్రాయ। మేధ్యాతిథే – మేధా – అతిథే। యః।
౧ ౨ర ౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨
సమ్మిశ్లః – సమ్–మిశ్లః। హర్యోః। యః। హిరణ్యయః। ఇన్ద్రః। వజ్రీ। హిరణ్యయః॥౭॥

పదార్థః-హే **మేధ్యాతిథే** మేధ్యః పవిత్రః ఇన్ద్రః అతిథిర్యస్య తథాభూత స్తోతః త్వమ్ **అన్ధసః** శ్రద్ధారసస్య **మదే** ఆనన్దే మగ్నః సన్ **ఇన్ద్రాయ** పరమేశ్వరాయ, తస్య ఆతిథ్యార్థమ్ ఇత్యర్థః **గాః** స్తుతివాచః **పాహి** పాలయ! **యః** ఇన్ద్రః పరమేశ్వరః **హర్యోః** మనః ప్రాణరూపయోః అశ్వయోః **సంమిశ్లః** సంమిశ్రః తవ శరీరే నియోక్తాఽస్తి, **యః** యశ్చ పరమేశ్వరః **హిరణ్యయః** జ్యోతిర్మయః యశోమయశ్చాస్తి. 'జ్యోతిర్వై హిరణ్యమ్' తాం. బ్రా...౬।౬।౧౦. 'యశో వై హిరణ్యమ్' ఐ. బ్రా. ౭।౧౮. యః **ఇన్ద్రః** పరమేశ్వరః **వజ్రీ** వజ్రధరః, వజ్రవద్ విద్యమానేన ఆక్రామకేణరక్షకేణ చ బలేన యుక్తః సన్ దుర్జనానాం దణ్డయితా సజ్జనానాం చ రక్షకః, **హిరణ్యయః** సత్యరూపస్వర్ణాలఙ్కారాలఙ్కృతశ్చ వర్తతే. సత్యం వై హిరణ్యమ్. గో. ఉ. ౩।౧౭. ॥ ౭ ॥

అత్ర 'ఇన్ద్రాయ గాః పాహి' ఇత్యనేన యథా కశ్చిద్ గృహస్థః విదుషామతిథీనాం సత్కారాయ ధేనూః పాలయతి తథేతి ఉపమాలంకారో ధ్వన్యతే. ' ఇన్ద్రా, ఇన్ద్రో' ఇత్యత్ర ఛేకానుప్రాసః, 'హర్యో ర్యోహి' ఇత్యత్ర వృత్త్యనుప్రాసః, 'హిరణ్యయ' హిరణ్యయ ఇతి చ యమకమ్.॥౭॥

భావార్థః- **అతిథిసత్కారో మనుష్యస్య పరమో ధర్మః. ఇన్ద్రః పరమేశ్వరోఽపి మనుష్యస్య హృదయగృహస్యాతిథిః. తస్యాతిథ్యాయ తేన శ్రద్ధారసనిర్భరేణ సతా స్తుతివాగ్రూపోఽర్ఘ్యః ప్రదేయః. స ఖలు విలక్షణోఽతిథిర్య ఆతిథేయాయ జ్యోతిర్యశః**

సత్యాదిరూపం హిరణ్యం ప్రయచ్ఛతి, స్వబలేన తస్య రక్షాం కరోతి, తచ్ఛరీరే మనః ప్రాణం చ సంయోజ్య తస్మై దీర్ఘమాయుః సామర్థ్యం చ దదాతి.॥౭॥

౨౮౯. ఈ మంత్రములో ఇంద్రుని ఆతిథ్యమునకు ప్రేరణ నీయబడినది.

పదార్థము :-(మేధ్యాతిథే) పవిత్ర ఇంద్రరూప అతిథిగల ఓ స్తోతా! (అన్ధసః) నీవు భక్తిరసమున (మదే) ఆనందమునందు విహ్వలుడవై (ఇన్ద్రాయ) ఇంద్ర పరమేశ్వరునికొరకు అనగా ఆయన ఆతిథ్యముకొరకు (గాః) స్తుతి వాణులను (పాహి) పాలన, పోషణమొనర్చి ప్రచారమొనర్చుము (యః) ఎవరు ఇన్ద్ర పరమేశ్వరుని (హర్యోః) మనస్సుయను ప్రాణరూప అశ్వములను (సంమిశ్లః) శరీరములో నియుక్తమొనర్చుకొనువారో (యః) ఎవరు (హిరణ్యయః) జ్యోతిర్మయుము, యశోమయులైయుందురో మరియు ఎవరు (ఇన్ద్రః) పరమేశ్వరుడు (వజ్రీ) వజ్రమువంటి ఆక్రమణ మరియు రక్షకబలముతోగూడి దుర్జనుల దండించి సజ్జనులను రక్షించునట్టి (హిరణ్యయః) సత్యరూప స్వర్ణాలంకారములచే అలంకృతమై సిద్ధముగ నుంచినాడని తెలియవలెను.॥౭॥

ఈ మంత్రములో 'ఇన్ద్రాయ గాః పాహి' అనుదానిచే ఈ ఉపమాలంకారము ధ్వనితమగుచున్నది. అనగా ఒక గృహస్థుడు విద్వాంసులగు అతిథుల సత్కారముకొరకు కెటుల గోవులను పెంచునో, అటులనే. 'ఇన్ద్ర, ఇన్ద్రే'లో ఛేకానుప్రాసము, హర్యో, ర్యోహి' యందు వృత్యనుప్రాసము మరియు 'హిరణ్యయ, హిరణ్యయః'లలో యమక అలంకారము గలదు.॥౭॥

భావార్థము :- అతిథిసత్కారము మనుష్యుల పరమధర్మమైయున్నది. ఇంద్ర పరమేశ్వరుడు కూడ మనుష్యుల హృదయగృహములకు అతిథియైయున్నాడు. ఆయన ఆతిథ్యముకొరకు ఆయనకు శ్రద్ధారసమున స్నానమాడి, స్తుతి వాణులరూప అర్ఘ్య పాద్యములనీయవలెను. ఇంద్ర పరమేశ్వరుడొక విలక్షణ అతిథియైయున్నాడు. ఆయన తనకు ఆతిథ్యము నిచ్చినవారికి జ్యోతి, యశస్సు, సత్యమువంటి సువర్ణమును ప్రదానమొనర్చును. తన బలముచే వారి రక్షణ మొనర్చుచుండును. వారి శరీరములలో మనస్సు, ప్రాణములను నియుక్తమొనర్చి వారికి దీర్ఘాయువు మరియు సామర్థ్యములను ప్రసాదించుచుండును.॥౭॥

289. O Lord, Thou Who art adorable like a guest at our sacrifice and absolutely pure, protect our knowledge and speech. O devotee! enjoying the bliss of God who is worthy of being worshipped, sing His glory. The Lord unites husband and wife, as well as preceptor and disciple. He is full of splendour and vigour. Oh. The lord is the wieldier of thunder bolt in the form of true knowledge which destroys all ignorance and sin. He is also the Punisher of the wicked, being the Dispenser of Justice. II7II

౨౯౦. ఋషిః - భర్గః । దేవతా - ఇన్ద్రః ।

ఛన్దః - బృహతీ । స్వరః - మధ్యమః.

అథ పరమేశ్వరో నృపశ్చాస్మాకం వచః శృణుయాదిత్యాహ.

3 ౧ ౨ 3 ౧ ౨ 3 ౧ ౨ 3 ౨ 3 ౧
౨౯౦. ఉభయం శృణవచ్చ న ఇన్ద్రో అర్వాగిదం

౨ర 3 ౧ ౨ 3 ౨ 3 ౧ ౨
వచః । సత్రాచ్యా మఘవాన్త్సోమపీతయే

3 ౧ ౨ర3 ౧ ౨
ధియా శవిష్ఠ ఆ గమత్ ।౮॥

3 ౧ ౨ 3 ౧ ౨ 3 ౧ ౨ర 3 ౨ 3 ౨ ౧ ౨ర 3 ౧
ప. పా:- ఉభయమ్ । శృణవత్ । చ । నః । ఇన్ద్రః । అర్వాక్ । ఇదమ్ । వచః । సత్రా

౨ 3 ౨ 3 ౧ ౨ ౧ ౨ర ౧ ౨ర 3 ౨ ౧ ౨ర
చ్యా- సత్రా- చ్యా । మఘవాన్ । సోమపీతయే - సోమ - పీతయే । ధియా । శవిష్ఠః ।

3
ఆ-గమత్ ।౮॥

పదార్థః- **ఇన్ద్రః** సుఖప్రదాతా దుఃఖహర్తా జగదీశ్వరః నృపతిశ్చ **అర్వాక్** అస్మదభిముఖం భవేత్, **చ** కిం చ **నః** అస్మాకమ్ **ఇదమ్** ఏతత్ **ఉభయమ్** మానసం వాచికం చ యద్వా లిఖితం మౌఖికం చోభయాత్మకమ్ **వచః** నివేదనమ్ **శృణవత్** శృణుయాత్. శృ శ్రవణే ధాతోర్లేటి రూపమ్. అపి చ **మఘవాన్** సకలైశ్వర్యవాన్ **శవిష్ఠః** సర్వాధిక బలశాలీ స పరమేశ్వరో నృపతిశ్చ **సోమపీతయే** సోమస్య మానసశాన్తేర్బాహ్యశాన్తేశ్చ పీతిః రక్షా తదర్థమ్ **సత్రాచ్యా** సత్యానుగామిన్యా. సత్రా సత్యమ్ అఞ్చతి ప్రాప్నోతీతి సత్రాచీ తయా. సత్రా ఇతి సత్యనామ. నిఘం...3 । ౧౦, అఞ్చూ గతౌ. **ధియాః** విచారశృంఖలయా సహ **ఆ గతమ్** అస్మదన్తికం సమాగచ్ఛేత్. ఆఙ్ పూర్వాద్ గమేర్లిఙర్థే లుఙ్ 'బహులం ఛన్దస్యమాఙ్ యోగేఽపి' అ. ౬ । ౪ । ౭౫ ఇత్యడభావః ।౮॥

అత్ర శ్లేషాలఙ్కారః. ।౮॥

భావార్థః-యథా పరమాత్మా మనుష్యాణామన్తఃకరణే భ్రాతృభావస్య శాన్తేశ్చ విచారాన్ ప్రేరయతి తథైవ రాజానః రాష్ట్రేషు సంసారే చ పారస్పరికం విద్వేషం సమాప్య శాన్తి వితను- యుః. ।౮॥

౨౯౦. ఈ మంత్రములో పరమాత్మ మరియు రాజు మన మొరలను వినవలెనను విషయముండును.

పదార్థము :-(ఇన్ద్రః) సుఖప్రదాతలు, దుఃఖహర్తలగు ఓ జగదీశ్వరా! మరియు రాజా! (అర్వాక్) మా యెదుట నుండుడు. (చ) మరియు (నః) మాయొక్క (ఇదమ్) ఈ (ఉభయమ్) మానసిక, వాచిక లేక లిఖిత మరియు మౌఖిక రెండు విధములగు (వచః) నివేదనలను (శృణవత్) వినుడు. తోడ్తో (మఘవాన్) సకల ఐశ్వర్యముల స్వామి (శవిష్ఠః) సర్వశక్తిమంతుడగు ఆ జగదీశ్వరుడు మరియు రాజు (సోమపీతయే) మానసిక మరియు బాహ్యశాంతుల రక్షణకొరకు (సత్రాచ్యా) సత్యముననుసరించునట్టి (ధియా) ఆలోచనా శృంఖలతోగూడ (ఆ గమత్) మా వద్దికి రావలెను.।౮॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు.।౮॥

భావార్థము :-పరమేశ్వరుడెటుల మనుష్యుల అంతఃకరణములందు సోదరభావము, శాంతియుక్త ఆలోచనలను ప్రేరణమొనర్చుచుండునో అటులనే రాజులు రాష్ట్రములందు ప్రపంచములో పారంపరిక విద్వేషములను సమాప్తమొనర్చి శాంతిని విస్తరింపజేయవలెను.।౮॥

290. May God who being Omnipresent is always close at hand, listen to both our praises and our prayers. May He grant our desires. May the Lord who is Almighty, Possessor of all wealth, come to us here in our hearts with truthful speech and action, for protecting peace and devotion. II8II

౨౯౧. ఋషిః – మేధాతిథిర్మేధ్యాతిథిశ్చ। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – బృహతీ। స్వరః – మధ్యమః.

అఙ్గీకృతం పరమేశ్వరం మహతాఽపి మూల్యేన న పరాదద్మ ఇత్యాహ.

3 2 3 1 2 3 1 2 3 1 2
౨౯౧. మహే చ న త్వాద్రివః పరా శుల్కాయ దీయసే ।

2 3 1 2 3 1 2ర
న సహస్రాయ నాయుతాయ

3 2 3 1 2
వజ్రివో న శతాయ శతామఘ ।౯॥

3 ౨ 3 ౨ 3 ౧౨ర 3 ౧ ౨ 3 ౨
ప. వి:-మహే । చ । న । త్వా । అద్రివః - అ -ద్రివః । పరా । శుల్కాయ । దీయసే । న ।
3 ౧ ౨ 3 ౧ ౨ 3 ౧ ౨ర 3 ౨ 3౧ ౨
సహస్రాయ । న - అయుతాయ - అ -యుతాయ । వజ్రివః । న - శతాయ ।
3
శతామఘ - శత -మఘ ।౯॥

పదార్థః-హే **అద్రివః** ఆనన్దమేఘానాం స్వామిన్, ఆనన్దరసవర్షక పరమాత్మన్! అద్రిరితి మేఘనామ. నిఘం...౧।౧౦ **త్వా** త్వమ్. యుష్మచ్ఛబ్దాత్ ప్రథమైకవచనే 'సుపాం సులుక్...', అ. ౭।౧।౩౯ ఇతి విభక్తేరాకారాదేశః. **మహే** మహతేఽపి **శుల్కాయ** మూల్యాయ **న** నైవ **పరాదీయసే** పరిత్యజ్యసే. హే **వజ్రివః** ప్రశస్త విజ్ఞాననీతియుక్త! **న** నైవ **సహస్రాయ** సహస్రముద్రాదిమూల్యాయ, **న** నాపి **అయుతాయ** దశసహస్రముద్రాదిమూల్యాయ పరాదీయసే. హే **శతామఘ** అనన్త ధన! పూర్వపదస్య దీర్ఘశ్ఛాన్దసః. **న** నైవ **శతాయ** తతోఽపి శతగుణితాయ దశలక్షముద్రాదిమూల్యాయేత్యర్థః, పరాదీయసే.।౯॥

అత్ర 'అద్రివః, వజ్రివః, శతామఘ' ఇత్యేతేషాం విశేషణానాం సాభిప్రాయత్వాత్ పరికరాలఙ్కారః. యో హి సుఖవర్షకః, శుభనీతిమాన్, అపరిమిత సమ్పత్తియుక్తశ్చ వర్తతే స కేనాపి మూల్యేన కథం పరిత్యజ్యేత.।౯॥

భావార్థః-హే రాజరాజేశ్వర పరమాత్మన్! త్వమస్మాభిః ప్రేమ్ణా వశీకృతోఽసి. సామ్ప్రతం త్వాం శతసహస్ర లక్ష - దశలక్ష - కోటి - దశకోటి - మూల్యేనాపి పరిహర్తుం నోద్యతాః స్మః.।౯॥

౨౯౧. ఈ మంత్రములో పరమేశ్వరున్ని మనము మహాగొప్పమూల్యముపైనైనను వదలగూడదను విషయవర్ణన గలదు.

పదార్థము :-(అద్రివః) ఆనందరూప మేఘముల స్వామివి, ఆనందరస వర్షకుడవగు ఓ ఇంద్రపరమేశ్వరా! (త్వా) నీవు (మహే చ) ఎంతగొప్ప (శుల్కాయ) వెలపైనను మానుండి (న పరాదీయసే) విడువదగినవాడవు కావు. (వజ్రివః) ప్రశస్త విజ్ఞానవంతమగు నీతిననుసరించి నడుచువారు (న సహస్రాయ) వేలకొలది స్వర్ణముద్రలను తీసికొని మరియు (న అయుతాయ) లక్షలకొలది స్వర్ణముద్రలను మూల్యమును గొనియైనను వదలివేయదగినవాడవు కావు. (శతామఘ) ఓ అనంతైశ్వర్యవంతుడా! (న శతాయ) పదివేలకన్న నూరంతలు అధికముగ, అనగా పదిలక్షల ముద్రలు మున్నగు మూల్య-వెలను తీసికొనియైనను నీవు విడువదగినవాడవు కావు.।౯॥

ఈ మంత్రములో అద్రివః, వజ్రివః మరియు శతామఘ విశేషణములు సాభిప్రాయముగ నుండుటవల్ల పరికర అలంకారమైనది. ఆయన మేఘములవలె సుఖవర్షకము, ప్రశస్తనీతిచే నడుచునట్టి మరియు అనంత ధనవంతుడైయున్నాడు. కావున ఆయన ఎంతగొప్ప మూల్యముపైనను ఎట్లు వదలివేయగలడు? ॥౯॥

భావార్థము :- రాజరాజేశ్వరుడవగు ఓ పరమేశ్వరా! నిన్ను మేము మా ప్రేమతో వశపరచుకొనియున్నాము. ఇపుడు నిన్ను నూరు, వేయి, పదివేలు, లక్ష, పదిలక్షలు, కోటి, పదికోట్లు మూల్యముపైనను వదలివేయుటకు సిద్ధముగలేము. ॥౯॥

291. O Indestructible God, I would not sell Thee for a surprisingly splendid gift, not for one of a thousand pieces'. Value, no, nor for one of ten thousand; not even, Lord of limitless wealth, for such a gift a hundred time repeated.

[One must not betray God or His command, however great may be the temptation.] II9II

౨౯౨. ఋషిః - మేధాతిథిర్మేధ్యాతిథిశ్చ। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

అథ పరమాత్మనో జ్యైష్ఠ్యం శ్రైష్ఠ్యం చాహ.

౧ ౨ ౩ ౨ ౩ ౨ఉ ౩ ౧ ౨
౨౯౨. వస్యా౩ ఇన్ద్రాసి మే పితురుత భ్రాతురభుఞ్జతః ।

౩ ౧ ౨ ౩ ౧ ౨
మాతా చ మే ఛదయథః సమా వసో

౩ ౨ ౩ ౧ ౨
వసుత్వనాయ రాధసే ॥౧౦॥

౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర
ప. విః-వస్యాన్ । ఇన్ద్ర । అసి । మే । పితుః -ఉత । భ్రాతుః । అభుఞ్జతః - అ -

౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨
భుఞ్జతః । మాతా । చ । మే ఛదయథః । సమా - స - మా । వసో । వసుత్వనాయ ।

౧ ౨ర
రాధసే ॥౧౦॥

పదార్థః- హే **ఇన్ద్ర** పరమేశ్వర! త్వమ్ **అభుఞ్జతః** అపాలయతః. భుజ పాలనాభ్యవహారయోః, పరస్మైపదీ పాలనార్థః. **మే** మమ **పితుః** జనకాత్, **ఉత** అపి చ **భ్రాతుః** సహోదరాత్ **వస్యాన్** వసీయాన్, అధికతరం నివాసప్రదః. ణిజర్థగర్భాద్ వస్తృ శబ్దాద్ ఈయసుని, 'తురిష్ఠేమేయస్సు'. అ. ౬ । ౪ । ౧౫౪' ఇతి తృచో లోపే ఈకారలోపశ్ఛాన్దసః. **అసి** విద్యసే. హే **వసో** నివాసక జగదీశ్వర! త్వమ్ **మే మాతా చ** మదీయా జననీ చ **సమా** సమౌ స్థః. 'సుపాం సులుక్...'. అ. ౭ । ౧ । ౩౯ ఇతి ప్రథమా ద్వివచనస్యాకారాదేశః. యతః ఉభావపి యువామ్ **వసుత్వనాయ** వసుత్వాయ వసుప్రదానాయ. నకారోపజనశ్ఛాన్దసః. యద్వా బాహులకాదౌణాదికః త్వన ప్రత్యయః. **రాధసే** సాఫల్యాయ చ. రాధ సంసిద్ధౌ, ఔణాదికః అసున్ ప్రత్యయః. **ఛదయథః** శరణప్రదానేన సత్కురుథః. ఛదయతిః అర్చనాకర్మా. నిఘం...౩ । ౧౪. ॥౧౦॥

అత్ర 'అభుఞ్జతః' ఇతి పదస్యార్థః పితృభ్రాత్రపేక్షయా ఇన్ద్రస్య వసీయస్త్వే హేతుః, 'వసుత్వనాయ రాధసే ఛదయథః' ఇతి వాక్యస్యార్థశ్చ ఇన్ద్రస్య మాతుశ్చ సమత్వే హేతురితి కావ్యలింగమలఙ్కారః. 'తురు, తుర', 'వసో, వసు ఇత్యత్ర ఛేకానుప్రాసః. ॥౧౦॥

భావార్థః- జగదీశ్వరః సర్వేభ్యోఽపి సంసారికేభ్యో బన్ధుబాన్ధవేభ్యః ప్రేష్ఠః శ్రేష్ఠశ్చ విద్యతే. కేవలం మాతా తస్య కామపి తులామర్హతి, మాతా భూమేర్గరీయసీతి స్మరణాత్.

అత్రేన్ద్రస్య గుణవర్ణనాద్, ఆహ్వానాత్, తతో వృద్ధ్యాదిప్రార్థనాత్, తత్సమ్బద్ధ-యోరశ్వినోరపి సకాశాత్ తద్ధానస్య యాచనాద్, ఇన్ద్రశబ్దేన రాజాదీనామపి చరితవర్ణనాచ్చ తద్దశత్యర్థస్య పూర్వదశత్యర్థేన సహ సఙ్గతిరస్తి.॥౧౦॥

ఇతి తృతీయే ప్రపాఠకే ద్వితీయార్ధే పఞ్చమీ దశతిః.

సమాప్తశ్చాయం తృతీయః ప్రపాఠకః.

ఇతి తృతీయాధ్యాయే షష్ఠః ఖణ్డః.

౨౯౨. ఈ మంత్రములో పరమాత్మయొక్క జ్యేష్ఠత్వము మరియు శ్రేష్ఠత్వములు వర్ణించబడినవి.

పదార్థము :- ఓ (ఇంద్ర) పరమేశ్వరా! (అభుఞ్జతః) నీవు పాలనమొనర్చునట్టి (మే) నాయొక్క (పితుః) తండ్రికంటె (ఉత) మరియు (భ్రాతుః) తోబుట్టువగు సోదరునికన్న (వస్యాన్) అధిక నివాసప్రదుడవై (అసి) ఉన్నావు. (వసో) నివాసకుడవగు ఓ జగదీశ్వరా! నీవు (మే మాతా చ) మరియు నా తల్లివలె (సమా) ఇరువురవలెనున్నావు. ఏలన వీరిరువురును

(వసుత్వనాయ) ధనముకొరకు మరియు (రాధసే) సాఫల్యతకొరకు (ఛదయథః) మమ్ము మీ శరణముచే సత్కృతమొనర్చుచుండెదరు. ॥౧౦॥

ఈ మంత్రములో 'అభుఞ్జతః' అను పదమునకు తండ్రి మరియు సోదరులకన్న అధిక నివాసకుడగుటయందు మరియు 'వసుత్వనాయ రాధసే ఛదయథః' అను వాక్యముయొక్క అర్థము ఇంద్రుడు మరియు మాతకు సమానమగుటలో హేతువుగ నుండుటచే కావ్యలింగ అలంకారమగును. 'తరు, తర' వసో, వసు లలో ఛేకానుప్రాసము గలదు. ॥౧౦॥

భావార్థము :- జగదీశ్వరుడు సమస్త ప్రాపంచిక బంధువులకన్నను సర్వాధిక ప్రియతముడు మరియు శ్రేష్ఠుడునైయున్నాడు. కేవలము తల్లితో మాత్రము ఆయన కొంత తులనమొనర్చగలుగును. ఏలన తల్లి భూమికన్నను అధికగౌరవనీయమైయున్నదని శాస్త్రకారులు చెప్పుచుందురు. ॥౧౦॥

ఈ దశతిలో ఇంద్రుని గుణముల వర్ణన మరియు ఆహ్వానముండుటచే, ఆయనచే వృద్ధి మున్నగువాని ప్రార్థన యుండుటచే, దానికి సంబంధించిన అశ్వినులచే దానముయొక్క యాచనయుండుటచే మరియు ఇంద్ర నామముచే 'రాజు' మున్నగువాని చరిత్రకూడ వర్ణితమైయుండుటచే ఈ దశతి విషయమునకు పూర్వదశతి విషయముతో సంబంధముగలదని ఎరుగవలెను.

మూడవ ప్రపాఠకములో ద్వితీయార్ధముయొక్క ఐదవదశతి సమాప్తము.

ఈ మూడవ ప్రపాఠకము సమాప్తమైనది.

మూడవ అధ్యాయములో ఆరవఖణ్డము సమాప్తమైనది.

292. O Lord, Thou abidest more closely by me than a father or a generous brother. Thou protectest me like a tender mother; therefore as Thou hast taken up Thy abode with us, being Omnipresent, do Thou surround us with all Thy Wealth of Knowledge and Love. II10II



అథ చతుర్థః ప్రపాఠకః

నాలుగవ ప్రపాఠకము

ప్రథమాదశతిః

౨౯౩. ఋషిః - వసిష్ఠః। దేవతా - ఇన్ద్రః।
ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.
అథేన్ద్రః సోమపానాయాహూయతే.

౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨
౨౯౩. ఇమ ఇన్ద్రాయ సున్విరే సోమాసో దధ్యాశిరః ।
౧ ౨ర ౩ ౨ ౩
తాఀ ఆ మదాయ వజ్రహస్త పీతయే
౧ ౨ ౩ ౨ ౩ ౨
హరిభ్యాం యాహ్యోక ఆ ॥౧॥

౩ ౨ ౧ ౨ర ౩ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨
ప. వి:- ఇమే । ఇన్ద్రాయ । సున్విరే । సోమాసః । దధ్యాశిరః - దధి - ఆశిరః । తాన్। ఆ।
౧ ౨ర ౩ ౧ ౨ ౧ ౨ర ౩ ౧ ౨ర
మదాయ । వజ్రహస్త - వజ్ర - హస్త । పీతయే । హరి భ్యామ్ । యాహి - ఓకః । ఆ ॥౧॥

పదార్థః- **ప్రథమః** అతిథిపరః. **ఇమే** ఏతే **దధ్యాశిరః** దధ్నా సహ మిశ్రితాః **సోమాసః** సోమాద్యోషధీనాం రసాః **ఇన్ద్రాయ** విదుషే అతిథయే తుభ్యమ్ **సున్విరే** అభిషుతాః సజ్జీకృతాః సన్తి. హే **వజ్రహస్త** అస్మద్ దోషాన్ నాశయితుం వాగ్రూపవజ్రధర విద్వన్! వాగ్ హి వజ్రః. ఐ. బ్రా. ౪ ।౧. **వజ్రః** ఉపదేశవాగ్ హస్తే పాణౌ ఇవ సమీపే యస్య స వజ్రహస్తః. **తాన్** దధిమిశ్రితాన్ సోమరసాన్ **మదాయ** తృప్తయే **పీతయే** పానాయ **హరిభ్యామ్** ఋక్సామభ్యామ్ సహ. ఋక్సామే వా ఇన్ద్రస్య హరీ. షడ్వింశ... ౧ ।౧, యద్వా **హరిభ్యామ్** యానహారకాభ్యామ్ అశ్వాభ్యామ్, అశ్వద్వయనియుక్తం రథమారుహ్యేత్యర్థః. **ఓకః** గృహస్థస్య మమ గృహమ్ **ఆయాహి** ఆగచ్ఛ. ॥౧॥

అథ ద్వితీయః పరమాత్మపరః. **ఇమే** ఏతే **దధ్యాశిరః** కర్మరూపేణ దధ్నా ఆశిరః మిశ్రితాః పరిపక్వా వా. దధాతి పుష్ణాతీతి దధి కర్మ ఘనీభూతం పయో వా. డుధాఞ్ ధాతోః 'ఆదృగమహనజనః కికినౌ లిట్ చ. అ. 3 ।౨।౧౭౧' ఇతి కిః. 'ఆశీః ఆశ్రయణాద్వా ఆశ్రపణాద్ వా' ఇతి నిరుక్తమ్ (౬ ।౮). **సోమాసః** అస్మాకం శ్రద్ధారసాః **ఇన్ద్రాయ** జగదీశ్వరాయ తుభ్యమ్ **సున్విరే** అభిషుతాః సన్తి. హే **వజ్రహస్త** వజ్రపాణిః ఇవ అస్మద్దోషాణాం నాశక పరమేశ్వర! **తాన్**

కర్మమిశ్రితాన్ కర్మభిః పరిపక్వాన్ వా శ్రద్ధారసాన్ **మదాయ** తృప్త్యర్థమ్ **పీతయే** పానాయ **హరిభ్యామ్** అశ్వాభ్యామివ ఇతి లుప్తోపమమ్, యథా రథే అశ్వౌ నియుజ్య వేగేన కశ్చిదాగచ్ఛతి తథేత్యర్థః. **ఓకః** అస్మదీయం హృదయరూపం సదనమ్ **ఆయాహి** ఆగచ్ఛ. ॥౧॥

అత్ర శ్లేషాలఙ్కారః. పరమాత్మ పక్షే లుప్తోపమాపి. ॥౧॥

భావార్థః- యథా దధ్నా సంమిశ్ర్య సోమాద్యోషధిరసోఽతిథిభ్యః సమర్ప్యతే తథైవ శ్రద్ధారసః కర్మణా సంమిశ్ర్య పరమేశ్వరాయ సమర్పణీయః, యతః కర్మహీనా భక్తిరకి- ఞ్చిత్కరీ ఖలు. ॥౧॥

౨౯౩. దీనిమొదటి మంత్రములో ఇంద్రుని సోమపానముకొరకు పిలుచుకొనబడుచున్నది.

పదార్థము :-మొదట అతిథి పక్షములో:-(ఇమే) ఈ (దధ్యాశిరః) పెరుగుతో కలిపియున్న (సోమాసః) సోమమున్నగు ఓషధుల రసము (ఇన్ద్రాయ) విద్వాంసుడవగు నీ వంటి అతిథికొరకు (సున్విరే) సిద్ధముగ నుంచబడినది. (వజ్రహస్త) మా దోషములను నష్టమొనర్చుటకొరకు ఉపదేశవాణులవంటి వజ్రమును ధరించునట్టి ఓ విద్వాంసా! (తాన్) అట్టి దధి, అనగా పెరుగు కలిపిన సోమరసమును (మదాయ) తృప్తికొరకు (పీతయే) త్రాగుటకొరకు (హరిభ్యామ్) ఋగ్వేద మరియు సామవేదముల జ్ఞానముతోగూడ, లేక రెండు గుఱ్ఱములచే వేగముగ నడుచునట్టి రథముపై కూర్చుండిన గృహస్థుడనగు (ఓకః) నా గృహమునకు (ఆయాహి) రమ్ము.

రెండవది పరమాత్మ పక్షములో:- (ఇమే) ఈ (దధ్యాశిరః) కర్మరూప, పెరుగురూపముతో కలిపిన, లేక పాకమొనర్చిన (సోమాసః) మాయొక్క శ్రద్ధారసము (ఇన్ద్రాయ) జగదీశ్వరుడవగు నీకొరకు (సున్విరే) సిద్ధపరచి యుంచినాము (వజ్రహస్త) వజ్రధారివలె దోషములను నాశమొనర్చునట్టి ఓ పరమేశ్వరా! (తాన్) అట్టి కర్మమిశ్రిత శ్రద్ధారసమును (మదాయ) తృప్త్యర్థము (పీతయే) పానమొనర్చుటకొరకు (హరిభ్యామ్) రథమునకు గుఱ్ఱముల నమర్చి వేగవంతముగ వచ్చువారివలె (ఓకః) మా హృదయసదనమునకు (ఆయాహి) రమ్ము. ॥౧॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. పరమాత్మపక్షములో లుప్తోపమాలంకారము కూడ యున్నది. ॥౧॥

భావార్థము :- ఏ విధముగ పెరుగుయందు కలిపి సోమము మున్నగు ఓషధుల రసమును అతిథులకు సమర్పించబడుచుండునో అదేవిధముగ శ్రద్ధారసమును కర్మతోగూడ కలిపివేసియే పరమేశ్వరునకు సమర్పించవలెను. ఏలన కర్మహీనమగు భక్తి ఏమాత్రమైనను లాభము కలిగించ జాలదు. ॥౧॥

293. These well pressed devotional Juices belonging to the Upholder of the universe have been prepared for the benefit of the soul. O Lord, Holder of the thunderbolt (in the form of knowledge) come to the devotee's heart, for giving him joy and protection with Thy Grace and kindness that drive away all sin. II1II

౨౯౪. ఋషిః - వామదేవః। దేవతా - ఇన్ద్రః॥

ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

అథేన్ద్రం ప్రార్థయతే.

౨౯౪. ఇమ ఇన్ద్ర మదాయ తే సోమాశ్చికిత్ర ఉక్థినః।
మధోః పపాన ఉప నో గిరః శృణు
రాస్వ స్తోత్రాయ గిర్వణః ॥౨॥

ప. విః-ఇమే। ఇన్ద్ర। మదాయ। తే। సోమాః। చికిత్రే। ఉక్థినః। మధోః। పపానః॥ ఉప। నః। గిరః। శృణు। రాస్వ। స్తోత్రాయ। గిర్వణః - గిః - వనః ॥౨॥

పదార్థః- ఇమే ఏతే పరిదృశ్యమానాః **ఉక్థినః** ఉక్థవన్తః స్తోత్రయుక్తాః **సోమాః** అస్మాకం శ్రద్ధారసాః, హే **ఇన్ద్ర** పరమేశ్వర! **తే** తవ **మదాయ** తృప్త్యర్థమ్ **చికిత్రే** చికితిరే, సర్వైః జ్ఞాయన్తే, సర్వవిదితాః సన్తీత్యర్థః. కిత జ్ఞానే, లిటి 'ఇరయో రే. అ. ౬।౪।౭౬' అనేన ఇరే ఇత్యస్య రేభావః. **మధోః** మధురస్య శ్రద్ధారసస్య **పపానః** పానం కుర్వన్. పా పానే ధాతోః, లిటః కానచ్. **నః** అస్మాకమ్ **గిరః** ప్రార్థనావాచః **ఉప శృణు** సామీప్యేన ఆకర్ణయ. హే **గిర్వణః** గీర్భిః సేవనీయ యాచనీయ వా దేవ! వన సంభక్తౌ, వను యాచనే. గిర్వణా దేవో భవతి, గీర్భిరేనం వనయన్తి. నిరు. ౬ । ౧౪. త్వమ్ **స్తోత్రాయ** స్తుతికర్త్రే మహ్యమ్. అత్ర ష్టుఞ్ స్తుతౌ ధాతోః 'దామ్నీశసయుయుజస్తు... అ. ౩।౩।౧౮౨' ఇతి కరణే విహితః ష్ట్రన్ ప్రత్యయః కర్తరి జ్ఞాతవ్యః. **రాస్వ** అభిలషితం ఫలం ప్రదేహి. రా దానే, ఆత్మనేపదం ఛాన్దసమ్.

అతిథి పక్షేఽపి యోజ్యమ్. తత్ర ఉక్థినః ప్రశంసితాః సోమాః సోమాద్యోషధీనాం రసాః, తైః సత్కృతః స గృహస్థానాం ప్రార్థనాం శ్రుత్వాఽభీష్టముపదేశాదికం ప్రయచ్ఛేదితి దిక్.॥౨॥

భావార్థః-పరమేశ్వరోఽతిథిశ్చాఽస్మాకం ప్రార్థనామువశ్రుత్యాభీష్టం ఫలం నః ప్రయ- చ్ఛేతామ్.॥౨॥

౨౯౪. ఈ మంత్రములో ఇంద్రునిగూర్చి ప్రార్థించబడినది.

పదార్థము :-(ఇమే) ఇట్టి (ఉక్థినః) స్తోత్రములతో గూడిన (సోమాః) మా శ్రద్ధారసమును ఓ (ఇంద్ర) పరమేశ్వరా! (తే) నీయొక్క (మదాయ) తృప్తికొరకు (చికిత్రే) తెలిసికొనబడినదని

సర్వవిదితమైనది. మాయొక్క (మధోః) మధురమగు శ్రద్ధారసమును (పపానః) పానమొనర్చుచు (నః) మాయొక్క (గిరః) ప్రార్థన వాణులను (ఉప శృణు) సమీపమునుండి వినుము (గిర్వణః) వాణులద్వార సేవించుటకు, అనగా యాచనయొనర్చదగిన ఓ పరమేశ్వరా! నీవు (స్తోత్రాయ) స్తుతికర్తనగు నాకు (రాస్వ) అభీష్టఫలమును ప్రదానమొనర్చుము.॥౨॥

అతిథి పక్షమునందును అర్థయోజన నొనర్చుకొనవలెను. ఆ పక్షములో ' ఉక్తినః సోమాః'చే ప్రశంసించబడిన ఓషధరసములు అభిప్రాయమునైయున్నది. వానిచే సత్కారమునుపొంది ఆయన గృహస్థుల ప్రార్థనలను విని వారు కోరిన ఉపదేశములు మున్నగువానిని ప్రదానమొనర్చవలెను.॥౨॥

భావార్థము :-పరమేశ్వరుడు మరియు అతిథి మా ప్రార్థనలను విని కోరిన ఫలమును మాకు ప్రదానమొనర్చుచుందురుగాక!॥౨॥

294. These devotional Juices accompained with sacred hymns are prepared to please Thee O Source of Peace. O Adorable Lord! Taking delight in or accepting this sweet spiritual present, listen, to our songs and grant the request of the singers for peace and bliss. II2II

౨౯౫. ఋషిః - మేధాతిథిర్మేధ్యాతిథీః ; విశ్వామిత్ర ఇత్యేకే।

దేవతా - ఇన్ద్రః। ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

'అథేన్ద్రం ధేనురూపేణ స్తౌతి.

౧ ౨ ౧ ౨౩౧౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౨౯౫. ఆ త్వా౩ద్య సబర్దుఘాం హువే గాయత్ర వేపసమ్।
౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩
ఇన్ద్రం ధేనుం సు దుఘామన్యా
౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
మిషమురుధారామరఙ్కృతమ్ ॥౩॥

౧ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨
ప. వి:-ఆ । తు । అద్య- అ-ద్య। సబర్దుఘామ్ - సబః-దుఘామ్ । హువే।
౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩
గాయత్రవేపసమ్ - గాయత్ర-వేపసమ్ । ఇన్ద్రమ్ । ధేనుమ్ । సుదుఘామ్ - సు-
౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౩ ౧
దుఘామ్ । అన్యామ్ । ఇషమ్ । ఉరుధారామ్ - ఉరు-ధారామ్ । అరఙ్కృ
౨ ౩ ౧ ౨ర
తమ్-అరమ్ -కృతమ్ ॥౩॥

పదార్థః-అద్య అస్మిన్ దినే **తు** క్షిప్రమ్ **సబర్దుఘామ్** జ్ఞానరూపస్య పయసో దోగ్ధ్రీమ్ **గాయత్రవేపసమ్** గీయమానకర్మాణమ్. గాయత్రం గాయతేః స్తుతికర్మణః. నిరు. ౧।౮. వేపస్ ఇతి కర్మనామ. నిఘం...౨. ౧. **సుదుఘామ్** సుష్ఠు కామస్య ప్రపూరికామ్. సు పూర్వాద్ దుహ ప్రపూరణే ధాతోః 'దుహః కబ్ ఘశ్చ. అ. 3 । ౨ । ౭౦' ఇతి కప్ ఘాదేశశ్చ. **అన్యామ్** సామాన్యవిలక్షణామ్ **ఇషమ్** ఏషణీయామ్. ఇషు ఇచ్ఛాయామ్ ధాతోః క్విపి రూపమ్. **ఉరుధారామ్** విస్తీర్ణధారామ్ **అరఙ్కృతమ్** అలఙ్కరోతీతి అలఙ్కృత్, రలయోరభేదాత్ అరఙ్కృత్ తామ్ **ఇన్ద్రం ధేనుమ్** పరమేశ్వరరూపాంగామ్, అహమ్ **ఆహువే** ఆహ్వయామి. ॥ 3 ॥

అత్ర పరమేశ్వరే ధేన్వారోపాద్ రూపకాలఙ్కారః. ॥ 3 ॥

భావార్థః-యథా ధేనుర్యజ్ఞియం పయో దోగ్ధి తథా పరమేశ్వరో జ్ఞానరసం దోగ్ధి. ధేనోః పరమేశ్వరస్య చోభయోరపి యజ్ఞసాధకత్వరూపం కర్మ గీయతే ఉభావపి మనోరథప్రపూరకౌ. గౌరితరపశువిలక్షణా, పరమేశ్వర ఇతరచేతనాచేతనవిలక్షణః. గౌర్దుగ్ధస్య విస్తీర్ణా ధారాః ప్రయచ్ఛతి, పరమేశ్వర ఆనన్దధారా వర్షతి. గౌః పుష్ట్యారోగ్యదానేన జనాన్ శోభయతి, పరమేశ్వరోఽధ్యాత్మశక్త్యా శోభయతి. ఏవముభయోః సామ్యాత్ పరమేశ్వరో గౌరివ సేవనీయః పూజనీయశ్చ. ॥3॥

౨౯౫. ఈ మంత్రములో పాలనిచ్చు గోవురూపములో ఇంద్రుని స్తుతించబడినది.

పదార్థము :-(అద్య) నేడు (తు) శీఘ్రముగనే (సబర్దుఘామ్) జ్ఞానరూపక్షీరముల నిచ్చునట్టి (గాయత్ర వేపసమ్) దేనికర్మలు సర్వత్ర గానమొనర్చబడుచున్నవియో అట్టి (సుదుఘామ్) ఉత్తమరూపములో కామితములను పూర్ణమొనర్చునట్టి (అన్యామ్) విలక్షణమైన (ఇషమ్) కోరదగిన (ఉరుధారామ్) గొప్పగొప్ప ధారలుగల (అరంకృతమ్) అలంకృతమొనర్చునట్టి (ఇన్ద్రం ధేనుమ్) పరమేశ్వరరూప గోవును (ఆహువే) పిలుచుచున్నాము. ॥3॥

ఈ మంత్రమములో పరమేశ్వరునియందు 'గోవు' అను ఆరోపణముండుటవల్ల ఇది రూపకాలంకారమైనది. ॥3॥

భావార్థము :- ఆవు పాలిచ్చునటులనే పరమేశ్వరుడు జ్ఞానరసము నిచ్చుచుండును. గోవు మరియు పరమేశ్వరుడు రెండింటి యజ్ఞసాధకత్వరూప కర్మలనుగానమొనర్చబడును. రెండును మనోరథములను పూర్ణమొనర్చునవియై యున్నవి. గోవు ఇతరపశువులకన్న విలక్షణమైనది. పరమేశ్వరుడు చేతన, అచేతనములకన్న విలక్షణుడు. గోవు క్షీరముల గొప్ప గొప్ప ధారల నిచ్చును. పరమేశ్వరుడు ఆనందధారలను వర్షింపజేయుచుండును. గోవు పుష్టి మరియు ఆరోగ్యములనిచ్చుచు

మనుష్యులను శోభితమొనర్చును. పరమేశ్వరుడు ఆధ్యాత్మబలముచే శోభితమొనర్చుచుండును. ఈ విధముగ రెండింటి సమానత్వముండుటవల్ల పరమేశ్వరున్ని గోవునువలెనే సేవ మరియు పూజించవలెనని ఎరుగవలెను. ॥3॥

295. To-day as ever, I invoke the Lord as the Good Milch cow, which pours forth large streams of milk, Giver of nectar (of knowledge, peace and bliss) Inexhaustible Doer of noble deeds, most desirable and Almighty. Just as a cow does good to humanity by yielding milk, so God works for the uplift of humanity by revealing His knowledge in the form of the Vedas. II3II

౨౯౬. ఋషిః - నోధాః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - బృహతీ। స్వరః - మధ్యమః.

అథ పరమేశ్వరస్య దానధర్మత్వం వర్ణయతి.

౨౯౬. న త్వా బృహన్తో అద్రయో వరన్త ఇన్ద్ర వీడవః।
యచ్ఛిక్షసి స్తువతే మావతే వసు న కిష్టదా మినాతి తే ॥౪॥

ప. వి:-న। త్వా। బృహన్తః। అద్రయః - అ - ద్రయః। వరన్తే। ఇన్ద్ర। వీడవః। యత్। శిక్షసి। స్తువతే। మావతే। వసు। న। కిః। తత్। ఆ - మినాతి। తే ॥౪॥

పదార్థః-హే **ఇన్ద్ర** పరమేశ్వర! **బృహన్తః** విశాలాః **వీడవః** దృఢాః **అద్రయః** పర్వతా అపి **త్వా** త్వామ్ **న** నైవ **వరన్తే** నివారయితుం శక్నువన్తి, **యత్** యదా, త్వమ్ **మావతే** మత్సదృశాయ. అస్మచ్ఛబ్దాత్ 'యుష్మదస్మదోః సాదృశ్యే వతుబ్ వాచ్యః' వా.... ఇతి సాదృశ్యార్థే వతుప్. **స్తువతే** స్తోత్రే జనాయ **వసు** ఆధ్యాత్మికం భౌతికం చ ధనమ్ **శిక్షసి** ప్రయచ్ఛసి. శిక్షతిః దానకర్మా. నిఘం...3।౨౦. **తత్** తత్ తే దానరూపం కర్మ **న కిః** న కశ్చిత్ **ఆ మినాతి** హినస్తి. మీఞ్ హింసాయామ్. 'మీనాతేర్నిగమే. అ. ౭।3।౮౧ ఇతి ధాతోర్హస్వత్వమ్. ॥౪॥

భావార్థః-పరమేశ్వరస్య యో గుణకర్మస్వభావోఽస్తి తం ఫలీభవన్తం సంసారస్య కాపి బాధా న నిరోద్ధుం శక్నోతి. ॥౪॥

౨౯౬. ఈ మంత్రములో పరమేశ్వరునియొక్క దానమొనర్చు ధర్మము వర్ణించబడినది.

పదార్థము :-(ఇన్ద్ర) ఓ పరమాత్మా! (బృహన్తః) విశాలము (వీడవః) దృఢమగు (అద్రయః) పర్వతముకూడ (త్వా) నిన్ను (న వరన్త) నిలుపజాలదు. (యత్) ఎపుడైన నీవు (మావతే) నా వంటి (స్తువతే) స్తోతలకొరకు (వసు) ఆధ్యాత్మిక మరియు భౌతిక ధనములను (శిక్షసి) ఇచ్చెదవో (తత్) అట్టి నీ దానరూప కర్మను (న కిః) ఎవ్వరును (ఆ మినాతి) నష్టపరచజాలరు.॥౪॥

భావార్థము :- పరమేశ్వరుని ఏ గుణ కర్మ స్వభావములు గలవో అవి ఫలవంతమగుటయందు ప్రపంచమందలి ఏ శక్తియును బాధ మరియు ఆటంకమును కలిగించజాలవు.॥౪॥

296. O Lord ! The mighty and inaccessible mountains or mighty persons do not keep Thee back, when Thou conferrest the wealth of spiritual knowledge to a devotee like me. Nor can any one destroy what has been acquired by Thy blessing. II4II

౨౯౭. ఋషిః – మేధాతిథిః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – బృహతీ। స్వరః –మధ్యమః.

అథ స్తుతో జగదీశ్వరః కిం కరోతీత్యాహ.

౧ ౨ ౩ ౨ఉ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
౨౯౭. క ఈం వేద సుతే సచా పిబన్తం కద్వయో దధే ।

౩ ౧ ౨ర ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨
అయం యః పురో విభినత్త్యోజసా మన్దానః శిప్ర్యన్ధసః ॥౫॥

౨ ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨
ప. వి:–కః । ఈమ్ । వేద । సుతే । సచా । పిబన్తమ్ । కత్ – వయః । దధే । అయమ్ ।

౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౧ ౨ర ౩ ౩ ౩ ౨ ౧ ౨ర
యః । పురః । విభినత్తి – వి – భినత్తి । ఓజసా । మన్దానః । శిప్రీ । అన్ధ సః ॥౫॥

పదార్థః- **సుతే** ఉపాసనాయజ్ఞే **సచా** యుగపత్ **పిబన్తమ్** యజమానస్య శ్రద్ధారసమ్ ఆస్వాదయన్తమ్ **ఈమ్** ఏతమ్ ఇన్ద్రమ్ పరమేశ్వరమ్ **కః వేద** కో జానాతి. **కత్** కదా, సః **వయః** ఉపాసకస్య జీవనమ్, **దధే** దధాతి ఇత్యపి కో వేద? యది కశ్చిజ్జానాతి ఉపాసక ఏవ జానాతి అనుభవతి వా, నాన్యః కశ్చనేత్యర్థః. కీదృశమ్ ఇన్ద్రమ్ ఇత్యాహ - **అయమ్** ఏషః **యః శిప్రీ** సుముఖః ప్రశస్తస్వరూపః ఇన్ద్రః పరమేశ్వరః. ప్రశస్తే శిప్రే హనూ నాసికే వా యస్య సః, ప్రశంసార్థే

మత్వర్థే ఇనిః. శిప్రాభ్యాం ముఖముపలక్ష్యతే. ముఖేన చ స్వరూపమభిప్రేతమ్, నిరవయవత్వాత్ పరమేశ్వరస్య. **అన్ధసః** అన్ధసా శ్రద్ధారూపేణ సోమరసేన. తృతీయార్థే షష్ఠీ. **మన్దానః** మోదమానః సన్. మది స్తుతిమోదమదస్వప్నకాన్తిగతిషు, శానచ్, ఛాన్దస ముగాగమనిషేధః. **ఓజసా** బలేన **పురః** తస్య మనోభూమౌ దృఢం బద్ధాః కామక్రోధాద్యసురాణాం నగరీః **విభినత్తి** విదారయతి. ।5॥

భావార్థః-పరమేశ్వరస్యోపాసనాయా అయమేవ లాభో యత్ స ఉపాసకస్య మనసి సమ- స్తశత్రుపరాజయసమర్థం పురుషార్థముత్పాద్య సమరాంగణే తం విజేతారం కరోతి. ।5॥

౨౯౭. ఈ మంత్రములో స్తుతింపబడిన పరమేశ్వరు డేమి చేయగలడను విషయము కలదు.

ఈ మంత్రముపై సాయణుడీ విధమగు ఐతిహాసిక అర్థమును వ్రాసినాడు. ''పూర్వమొకప్పుడు 'కృష్ణ' అను పేరుగల అసురుడు పదివేల అసురులతో గూడి అంశుమతి యనుపేరుగల నదీతీరమున స్థిరపడి యుండెను. అచ్చట అరణ్యమధ్యలో స్థిరమైన ఆ కృష్ణాసురుని వద్దికి ఇంద్రుడు బృహస్పతితో గూడవచ్చి ఆయన ఆ కృష్ణాసురుని మరియు అతని అనుచరులను బృహస్పతి సహాయముచే సంహరించినాడు'' అని వ్రాసినాడు. కాని ఈ వృత్తాంతమంతయును అప్రమాణికమైయున్నది. ఏలన వేదములలో లౌకిక ఇతిహాసములేదు. ఈ ఇతిహాసమునొకవేళ ఆధ్యాత్మికము, ఆధిదైవికమని, అధియజ్ఞ, లేక అధిభౌతిక వ్యాఖ్యనొనర్చినచో మే మెటుల మా వ్యాఖ్యలో ఆధ్యాత్మిక అర్థముయొక్క దిశను ప్రపంచితమొనర్చి యుంటిమో తెలుసుకొనగలరు.

తన మతి, అనగా అభిప్రాయముతో నాలుగు వేదములను ఇంగ్లీషు భాషయందు టిప్పణి సహితముగ అనువాదమొనర్చిన 'గ్రిఫిథ్' మహాశయుడు ఈ మంత్రముయొక్క టిప్పణి యందు ''The black Drop the darkened moon ansu ansumatic; A mystical reqer of the air into which the moon dips to recover its vanished light tax thansnd; Probably, demons of darkness, the nambers are wihata sabstantive (Griffith)" అని వ్రాసినాడు. అచ్చట వారు 'కృష్ణ ద్రప్స' అంధకారావృత చంద్రుడు మరియు అంశుమతీ అంతరిక్షముయొక్క రహస్యమయమగు నది కలదు. పదివేల అసురులు అంధకారరూప దానవులు. వారిని వధించినపిదప చంద్రుడు అంధకారమునుండి విముక్తుడైపోవును ''అని వ్రాసినాడు. 'గ్రిఫ్థి' యొక్క ఈ లేఖ ఆధిదైవిక వ్యాఖ్యవైపునకొక సంకేతముగనున్నది.

323. Retreating before God, sin and ignorance, with their thousands of evils, take shelter on the bank of the river of intelligence. God puts them to route to lower regions and destroys the outrageous and violent hordes, which disturb good actions and devotion of men. II1II

౩౨౪. ఋషిః – ద్యుతానః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – త్రిష్టుప్। స్వరః – ధైవతః.

అథేన్ద్రో వృత్రస్యసేనాః కథం జయేదిత్యాహ.

3 ౧౨ 3 ౨3౧౨ 3 ౧౨ 3౧
౩౨౪. వృత్రస్య త్వా శ్వసథాదీషమాణా విశ్వే దేవా
౨ 3 ౧ ౨ర 3 ౧౨ 3౧ ౨
అజహుర్యే సఖాయః। మరుద్భిరిన్ద్ర సఖ్యం తే
౨ 3 ౨ఉ 3 ౧ ౨
అస్త్వథే మా విశ్వాః పృతనా జయాసి ॥ ౨ ॥

3 ౧౨ 3 ౧ ౨ ౧ ౨ర ౧౨ర 3౨ 3 ౨
ప.విః– వృత్రస్య। త్వా। శ్వసథాత్। ఈశ మాణాః। విశ్వే। దేవాః। అజహుః। యే।
౧౨ర 3 ౧౨ 3 ౨ 3 ౨ 3 ౧౨ర
సఖాయః – స – ఖాయః। మరుద్భిః। ఇన్ద్ర। సఖ్యమ్ – స – ఖ్యమ్। తే। అస్తు। అథ।
3౨ ౧౨ర ౧౨ర 3
ఇమాః। విశ్వాః। పృత నాః। జయాసి ॥ ౨ ॥

పదార్థః- ప్రథమోఽధ్యాత్మపరః. దేవాసుర సంగ్రామే స్వకీయమాత్మానం విశ్వైః పరిత్యక్త సఖ్యమేకాకినం దృష్ట్వా బ్రూతే - **వృత్రస్య** తమోగుణప్రధానతయా జనితస్య కామక్రోధాదిరూపస్య వృత్రాసురస్య **శ్వసథాత్** ప్రశ్వాసాత్ ఫుంకారాత్, ప్రబాల్యాదిత్యర్థః. శ్వస ప్రాణనే ఇతి ధాతోర్బాహులకాదౌణాదికః అథ ప్రత్యయః. **ఈషమాణాః** భయాత్ పలాయమానాః. ఈషతే భీతః పలాయతే. నిరు. ౪।౨. **విశ్వేదేవాః** ప్రకాశకాని సర్వాణి చక్షుః శ్రోత్రాదీని ఇన్ద్రియాణి **త్వా** త్వాం జీవాత్మానమ్ **అజహుః** అత్యజన్, **యే** యాని ఇన్ద్రియాణి, పూర్వం తవ **సఖాయః** మిత్రభూతాని ఆసన్. హే **ఇన్ద్ర** జీవాత్మన్! **మరుద్ భిః** ప్రాణైః **తే** తవ **సఖ్యమ్** సఖిత్వమ్ **అస్తు** భవతు. **అథ** మరుద్భిః సఖ్యస్థాపనాన్తరమ్, త్వమ్ **ఇమాః** ఏతాః పురో దృశ్యమానాః **విశ్వాః** సమస్తాః **పృతనాః** కామక్రోధాదిరిపూణాం సేనాః **జయాసి** జయ. జి జయే ధాతోర్లేటి రూపమ్.

అత్ర వృత్రవధాఖ్యానే ఐతరేయబ్రాహ్మణమాహ - తం హనిష్యన్త ఆద్రవన్. సోఽవేన్మాం వై హనిష్యన్త ఆద్రవన్తి. హన్త ఇమాన్ భీషయా ఇతి. తానభి ప్రాశ్వసీత్. తస్య శ్వసథాదీషమాణా విశ్వేదేవా అద్రవన్. మరుతో హైనం నాజహుః. ప్రహర భగవో జహి వీరయస్వ ఇత్యేవైనమేతాం వాచం వదన్త ఉపాతిష్ఠన్త. తదేతద్ ఋషిః పశ్యన్నభ్యనూవాచ వృత్రస్య త్వా శ్వసథాదీషమాణా ఇతి (ఐ. బ్రా. 3।౨౦).

ఏతన్మన్త్రార్థం ఛాన్దోగ్యోపనిషత్కథాపి వివృణోతి. తథాహి - ''దేవాసురా హ వై యత్ర సంయేతిరే, ఉభయే ప్రాజాపత్యాః. తద్ధ దేవా ఉద్గీథమాజహరుః అనేన ఏనాన్ అభిభవిష్యామ ఇతి. తే హ నాసిక్యం ప్రాణముద్ గీథముపాసఞ్చక్రిరే. తే హాసురాః పాప్మనా వివిధుః, తస్మాత్ తేనోభయం జిఘ్రతి సురభి చ

దుర్గన్ధి చ, పాప్మనా హ్యేష విద్ధః. అథ హ వాచముద్‌గీథ ముపాసాఞ్చక్రిరే. తాం హాసురాః పాప్మనా వివిధుః. తస్మాత్ తయా ఉభయం వదతి సత్యం చానృతం చ. పాప్మనా హ్యేషా విద్ధా. అథ హ చక్షురుద్‌గీథముపాసాఞ్చక్రిరే. తద్ధాసురాః పాప్మనా వివిధుః. తస్మాత్ తేనోభయం పశ్యతి దర్శనీయం చాదర్శనీయం చ. పాప్మనా హ్యేతద్ విద్ధమ్. అథ హ శ్రోత్రముద్ గీథముపాసాఞ్చక్రిరే. తద్ధాసురాః పాప్మనా వివిధుః. తస్మాత్ తేనోభయం శృణోతి, శ్రవణీయం చాశ్రవణీయం చ. పాప్మనా హ్యేతద్ విద్ధమ్. అథ హ మన ఉద్‌గీథముపాసాఞ్చక్రిరే. తద్ధాసురాః పాప్మనా వివిధుః. తస్మాత్ తేనోభయం సంకల్పయతే, సంకల్పనీయం చాసంకల్పనీయం చ. పాప్మనా హ్యేతద్ విద్ధమ్. అథ య ఏవాయం ముఖ్యః ప్రాణస్తముద్‌గీథముపాసాఞ్చక్రిరే. తం హ్యసురా ఋత్వా విదధ్వంసుః యథాశ్మానమాఖణమ్ ఋత్వా విధ్వంసేత్. ఏవం యథాశ్మానమాకణమ్ ఋత్వా విధ్వంసతే, ఏవం హైవ స విధ్వంసేత య ఏవం విది పాపం కామయతే, యశ్చైనమభిదాసతి. స ఏషోఽశ్మాఖణః. ఛా. ఉ. ౧।౨।౧ - ౮ ఇతి. అనయా కథయా జ్ఞాయతే యత్ చక్షుః శ్రోత్రాదీని ఇన్ద్రియాణి ఆత్మనో వస్తుతః సహాయకాని న సన్తి, ముఖ్యస్య ప్రాణస్యైవ సాహాయ్యేన స కామక్రోధాద్యసురాన్ పరాజేతుం క్షమతే.

అథ ద్వితీయో రాష్ట్రపరః. సంగ్రామే ప్రజాజనైః పరిత్యక్తమ్ ఏకాకినం రాజానం రాజమన్త్రీ బ్రూతే - **వృత్రస్య** అత్యాచారిణః శత్రోః **శ్వసథాత్** వినాశకాత్ శస్త్రాస్త్రసమూహాత్. శ్వసితిః హన్తికర్మా. నిఘ. ౨।౧౯. **ఈషమాణాః** భయాత్ పలాయమానాః **విశ్వే దేవాః** సర్వే ప్రజాజనాః **త్వా** త్వాం రాజానమ్ **అజహుః** పర్యత్యాక్షుః, **యే** ప్రజాజనాః పూర్వం యుద్ధేఽనుపస్థితే **సఖాయః** తవ మిత్రభూతాః అభూవన్. హే **ఇన్ద్ర** రాజన్! **మరుద్భిః** వీరైః క్షత్రియసైనికైః **తే** తవ **సఖ్యమ్** సఖిత్వమ్ **అస్తు** భవతు, **అథ** తదనన్తరమ్, త్వమ్ **ఇమాః** పురతః ఉపస్థితాః **విశ్వాః** సర్వాః **పృతనాః** సంగ్రామకారిణీః శత్రుసేనాః **జయాసి** విజయస్వ. ॥ ౨ ॥

అత్ర శ్లేషాలఙ్కారః.॥౨॥

భావార్థః- ఉపస్థితే సంగ్రామకాలే సంగ్రామకుశలాః శూరాః క్షత్రియా యోద్ధార ఏవ రిపుదలేన సంఘర్షం కర్తుం పారయన్తి. తథైవాభ్యన్తరే దేవాసురసంగ్రామే ప్రాణా జీవాత్మనః సహాయకా భవన్తి. ॥ ౨ ॥

3౨౪. ఈ మంత్రములో 'ఇంద్రుడు వృత్రునిసైన్యముల నెట్లుజయించె' నను విషయమున్నది.

పదార్థము :-మొదట జీవాత్మ పక్షములో :-'' ఆంతరిక దేవాసుర సంగ్రామములో అందరును వదలివేసిన ఆత్మను చూచి ఎవరో ఇట్లనుచున్నారు''. (వృత్రస్య) తమోగుణము ప్రధానముగుటవల్ల ఉత్పన్నమైన కామక్రోధాదిరూప వృత్రాసురుని (శ్వసథాత్) బుసనుండి (ఈషమాణాః) భయభీతులై పలాయన మొనర్చుచు (విశ్వేదేవాః) సమస్త కన్నులు, చెవులు మున్నగు ఇంద్రియములు (త్వా) ఆత్మవగునిన్ను (అజహుః) ఒంటిదానిగ నొనర్చినావు. (యే) ఏ యింద్రియములు (సఖాయః) మొదట నీ స్నేహితులుగ నుండిరో (ఇన్ద్ర) ఓ జీవాత్మా! (మరుద్భిః)

ప్రాణములతోగూడ (తే) నీయొక్క (సఖ్యమ్) మిత్రత్వము (అస్తు) ఉండుగాక (అథ) ఆ తరువాత నీవు (ఇమాః) ఈ (విశ్వాః) సమస్త (పృతనాః) కామక్రోధములు మున్నగు శత్రువుల సైన్యములను (జయ) జయించుకొమ్ము అని ఈ సంగ్రామములో వృత్రవధయొక్క ఆఖ్యానములో ఐతరేయ బ్రాహ్మణములో ఇట్లు వ్రాయబడినది. ఇంద్రుడు మరియు ఆయన సహచరులు వృత్రుని చంపు ఉద్దేశ్యముతో పరుగిడినారు. వీరు నన్ను చంపుటకు పరుగిడివచ్చుచున్నారని వాడు తెలిసికొని ఇట్లాలోచించినాడు. వీరిని భయపెట్టవలెనని యెంచి వాడు వారివైపు బుసకొట్టినాడు. ఫుంకారమొనర్చినాడు. వాని ఉఛ్వాస మరియు ఫుంకారము వల్ల భయపడి దేవతలెల్లరును పరుగిడసాగినారు. కేవలము మరుత్తులు మాత్రము ఇంద్రునివదలలేదు. 'హే భగవాన్! దెబ్బతీయుము. చంపుము. వీరత్వమును ప్రదర్శించుమని పలుకుచు ఆయనను వదలకయుండిరి. ఋషివర్యులు దీని అర్థమును దర్శింపజేయుచు ఇట్లనుచున్నారు. 'వృత్రస్య త్వా శ్వసథాదీషమాణాః' మున్నగునవి. ఐతరేయ. బ్రా. 3-20॥' ఈ వ్యాఖ్యానము పై యర్థమునే స్పష్టపరచుటకైయున్నది.

ఛాన్దోగ్యోపనిషత్తుయొక్క ఒక కథయును ఈ మంత్రముయొక్క భావమునే స్పష్టమొనర్చుచున్నది. అచ్చట ఇట్లు వ్రాయబడియున్నది. ''దేవతలు మరియు రాక్షసులందు యుద్ధము స్థిరమైపోయినది. ఈ ఉభయులును ప్రజాపతి పుత్రులే యై యుండిరి. దేవతలు ఉద్గీథను [సామవేదభాగమును] తీసికొని వచ్చి దీనిచే వారిని పరాస్తమొనర్చవలె నని తలచినారు. వారు నాసిక్య [నాసికనుండి వచ్చిపోవునట్టి] ప్రాణమును ఉద్గీథరూపములో ఉపాసించినారు. అసురులు దానిని పాపములతో బంధించినారు. ఈ కారణముననే నాసిక్య ప్రాణములచే సుగంధిత మరియు దుర్గంధితమగు రెండు విధములగు పదార్థములను పీల్చుకొనుచుందురు. తరువాత దేవతలు వాణిని పంపినారు. ఇదియును పాపములచే బంధించబడినది. ఈ కారణముననే నోటితో సత్యము మరియు అసత్యము రెండును చెప్పబడుచుండును. కావున ఇవి పాపముచే బంధించబడినవి. దీని తరువాత వారు కన్నులను ఉద్గీథరూపములో ఉపాసించినారు. దానినికూడ అసురులు పాపముచే బంధించివేసినారు. ఈ కారణముననే కన్నులు దర్శనీయ, మరియు దర్శింపదగని వానిని రెండింటిని చూచుచుండును. ఏలన ఇవి కూడ పాపముచే బంధించబడినవి, మరల వారు కర్ణములను ఉద్గీథరూపములో ఉపాసించినారు. వానిని కూడ అసురులు పాపముతో బంధించివేసినారు. ఈ కారణముననే ఆ శ్రోత్రములు వినదగని మరియు వినదగిన రెండింటిని కూడ వినుచుండును. ఆ పిదప వారు మనస్సును ఉద్గీథరూపములో ఉపాసించినారు. దానినికూడ అసురులు పాపముచే బంధించినారు. ఈ కారణముచే మనస్సుచే ఉచితానుచితమగు రెండువిధములగు సంకల్పములు చేయబడుచుండును. ఎందుకన ఇదియును పాపముచే బంధించబడిపోయినది. ఆ తరువాత వారు ముఖ్య ప్రాణమును ఉద్గీథరూపములో ఉపాసించినారు. అసురులు దానినికూడ బంధించుటకు ఉద్యమించుచుండగనే వారు దాని తాకిడితో మట్టి గడ్డ పర్వతముతోఢీకొని చూర్ణమైపోయినటుల విధ్వంసమైపోయినారు. ఈ కారణముననే ముఖ్యప్రాణముతో సహచర్యమొనర్చుకొను వారి శత్రువులెల్లరును మట్టిగడ్డవలెనే నష్టమైపోగలరు. ఈ కథవల్ల స్పష్టమగుచున్న

దేమనగ నేత్రములు శ్రోత్రములు మున్నగు ఇంద్రియములు ఆత్మకు సత్యమగు సహాయకులు కారు ముఖ్యప్రాణముయొక్క సహాయముచేతనే వారు కామక్రోధాది అసురులను పరాజయమొనర్చుటలో సమర్థులు కాగలుగుదురు.

రెండవది రాష్ట్రపక్షములో :- సంగ్రామములో ప్రజలు ఏ రాజును వదలివేయుదురో అట్టి ఒంటరియైన రాజుతో మంత్రి ఇట్లనుచున్నాడు. (వృత్రస్య) అత్యాచారులగు శత్రువుల (శ్వసథాత్) వినాశకుడవు శస్త్రాస్త్ర సమూహములచే (ఈశమాణాః) భయభీతులై పరుగెత్తుచున్న (విశ్వేదేవాః) ప్రజలెల్లరును (త్వా) నిన్ను (అజహుః) వదలివేసినారు. (యే) ఈ ప్రజలు యుద్ధము జరగనప్పుడు (సఖాయః) నీ మిత్రులుగ యుండిరి. (ఇన్ద్ర) ఓ రాజన్! (మరుద్భిః) వీర క్షత్రియ యోధులతో గూడ (తే) నీ యొక్క (సఖ్యమ్) మిత్రత్వము (అస్తు) ఉండవలెను (అథ) ఆ తరువాత మీరు (ఇమాః) ఈ (విశ్వాః) సమస్త (పృతనాః) యుద్ధమొనర్చు శత్రువులెల్లరను (జయాసి) జయించుకొనుము.॥2॥

ఈ మంత్రములో శ్లేషాలంకారముగలదు.॥2॥

భావార్థము :- యుద్ధకాలములో చేరియున్న యుద్ధనిపుణులు క్షత్రియయోధులు మాత్రమే శత్రుదళములను ఢీకొనగలుగుదురు. ఇదేవిధముగ ఆంతరిక దేవాసుర సంగ్రామములందు ప్రాణము ఆత్మకు సహాయముగ నుండును.॥2॥

324. O soul, though afraid of sin and ignorance, all the allied senses and breaths forsake thee. May thou be friendly with those learned devotees and the Pranas, who worship God and never forsake thee. Thou art victor over all the forces of ignorance, sin and obstacles. II 2 II

325. ఋషిః - బృహదుక్థః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – త్రిష్టుప్। స్వరః – ధైవతః.

అథ జన్మధారిణాం మృత్యుర్ధ్రువ ఇత్యాహ.

3 1 2 3 1 2ర 3 1
325. విధుం దద్రాణం సమనే బహూనాం

2ర3 1 2 3 1 2
యువానం సన్తం పలితో జగార।

3 1 2 3 1 2 3 2ఉ
దేవస్య పశ్య కావ్యం మహిత్వాద్యా

3 2 3 1 2ర
మమార స హ్యః సమాన ॥ 3 ॥

౧ ౨ 3 ౨ 3 ౨ ౧ ౨ర 3 ౨ ౧
ప. వి:- విధుమ్ - వి-ధుమ్ । దద్రాణమ్ । సమనే - సమ్-అనే । బహూనామ్ । యు
౨ర ౧ ౨ర 3 ౨ 3 ౧ ౨ 3 ౧ ౨ర 3 ౨ 3 ౨ 3 ౨
వానమ్ । సన్తమ్ । పలితః । జగార । దేవస్య । పశ్య । కావ్యమ్ । మహిత్వా । అద్య- అ -ద్య ।
3 ౧ ౨ 3
మమార । సః । హ్యః । సమ్ - ఆన ॥ 3 ॥

పదార్థః- ప్రథమః చన్ద్రసూర్య పరః. **సమనే** తమోభిః సహ సంగ్రామే. సమనమ్ ఇతి సంగ్రామ నామ. నిఘం. ౨ । ౧౭. సమనం సమననాద్ వా సంమాననాద్ వా. నిరు. ౭ । ౧౭. **బహూనామ్** అనేకేషాం తమోరూపాణామ్ శత్రూణామ్ **దద్రాణమ్** విదారకమ్. ద విదారణే ధాతోః లిటః కానచ్. యద్వా **బహూనామ్** అనేకేషాం నక్షత్రాణామ్ **సమనే** సమూహే స్థితమ్ **దద్రాణమ్** పృథివీం పరితః స్వధురి చ భ్రమన్తమ్ **విధుమ్** చన్ద్రమసమ్ **యువానం సన్తమ్** తరుణమపి సన్తమ్, పూర్ణిమాయాం పూర్ణప్రకాశయుక్తం జాయమానమ్ అపి **పలితః** వృద్ధః పలితకిరణకేశః సూర్యః **జగార** నిగీర్ణవాన్ అస్తి, పూర్ణిమాయాం వ్యతీతాయాం ప్రతిపత్తిథిత ఆరభ్య శనైః శనైరనుదినమేకైకాం కలాం నిగిరన్నమావస్యాయాం పూర్ణతో నిగీర్ణవానితి భావః. గౄ నిగరణే, లడర్థే లిట్. **దేవస్య** క్రీడాకర్తుః ఇన్ద్రస్య పరమేశ్వరస్య. దీవ్యతి క్రీడతీతి దేవః. దివు క్రీడాద్యర్థః. **మహిత్వా** మహత్ అత్ర మహద్వాచినో మహి శబ్దాత్ స్వార్థే త్వ ప్రత్యయః. తతః 'సుపాం సులుక్...' ఇతి ద్వితీయైకవచనస్యా ఆకారాదేశః. **కావ్యమ్** జగద్రూపం దృశ్యకావ్యమ్ **పశ్య** నిభాలయ, యః **హ్యః** గతదివసే **సమాన** సమ్యక్ ప్రాణితి స్మ, **సః** అసౌ **అద్య** అస్మిన్ దినే. సంహితాయాం నిపాతత్వాద్ దీర్ఘః. మమార మృతః శేతే.

చన్ద్రమా హి సూర్యప్రకాశేన ప్రకాశతే. పృథివీం పరితశ్చన్ద్రస్య పరిభ్రమణాద్ధేతోస్తస్య యావాన్ భాగః పృథివ్యన్తర్హితస్తావతి సూర్యస్య ప్రకాశో న నిపతతి. అతః సోఽప్రకాశిత ఏవ తిష్ఠతి. అమావస్యాయాం చన్ద్రసూర్యయోర్మధ్యే పృథివ్యాగమనాత్ సూర్యరశ్మయశ్చన్ద్రమసం సర్వథా న స్పృశన్తీతి చన్ద్రస్తస్యాం రాత్రౌ సర్వథా న దృశ్యతే. తదేవ వేదకావ్యస్య కవిరేవం వర్ణయతి యత్సూర్యచన్ద్రమసం నిరితీతి.

అథ ద్వితీయోఽధ్యాత్మపరః. సమనే సమ్యగ్ అనితి ప్రాణితి ఇతి సమనం శరీరం తస్మిన్ **బహూనామ్** అనేకేషాం జ్ఞానేన్ద్రియాణాం **దద్రాణమ్** స్వేషు స్వేషు విషయేషు ప్రవర్తకమ్. ద్రాతిః గతికర్మా. నిఘం. ౨ । ౧౪. **విధుమ్** జ్ఞానసాధనం మనః. విదధాతి జ్ఞానమితి విధుశ్చన్ద్రః. చన్ద్రమా మనః ఐ. ఆ. ౨ । ౧ । ౫ ఇతి ప్రామాణ్యాత్. **యువానం సన్తమ్** జాగ్రదవస్థాయాం తరుణవత్ పూర్ణశక్తిమన్తమపి వర్తమానమ్ **పలితః** అనాదిత్వాద్ వృద్ధః ఆత్మా **జగార** నిగిరతి రాత్రౌ సుషుప్త్యవస్థాయామ్, సుషుప్తౌ సర్వస్యాపి మనోవ్యాపార విజృమ్భణస్య శాన్తత్వాద్. ఉక్తం చ ప్రశ్నోపనిషది - 'స యథా సోమ్య వయాంసి వాసోవృక్షం సంప్రతిష్ఠన్తే ఏవం హ వై తత్సర్వం పర ఆత్మని సంప్రతిష్ఠతే' ఇతి. ౪ । ౭. **దేవస్య** ప్రకాశకస్య ఇన్ద్రస్య జీవాత్మనః **మహిత్వా** మహత్ **కావ్యమ్** జనన జీవన

మరణాద్యాత్మకమ్ **పశ్య** అవలోకయ. **అద్య** అస్మిన్ దినే, యః **మమార** మృతోఽస్తి **సః** అసౌ **హ్యః** పూర్వేద్యుః **సమాన** ప్రాణితి స్మ. సర్వమిదం జీవాత్మన ఏవ క్రీడావిలసితమ్. ఏవమేవాగ్రేఽపి జీవాత్మా పునర్జన్మ ప్రాప్య సదేహః సన్ దేహేన ప్రాణిష్యతి మరిష్యతి చ. ॥ 3 ॥

ఋచమిమాం యాస్కాచార్య ఏవం వ్యాఖ్యాతవాన్ - విధుం విధమన శీలం దద్రాణం దమనశీలం యువానం చన్ద్రమసం పలిత ఆదిత్యో జగార గిరతి, స హ్యో మ్రియతే, స దివా సముదితేత్యధిదైవతమ్. అథాధ్యాత్మమ్ - విధుం విధమనశీలం దద్రాణం దమనశీలం యువానమ్ మహాన్తమ్ పలిత ఆత్మా గిరతి రాత్రౌ మ్రియతే రాత్రిః సముదితేత్యాత్మ గతిమాచష్టే. నిరు. ౧౪ । ౧౮.

అత్ర 'అద్య మమార స హ్యః సమాన' ఇతి సామాన్యస్య విశేషేణ విదునిగరణేన సమర్థనాదర్థాన్తర న్యాసోఽలఙ్కారః. 'యువానం సన్తం పలితో జగార' ఇతి విరూపసంఘటనారూపో విషమాలఙ్కారః. ॥3॥

భావార్థః- జగత్యస్మిన్ శక్తిమంతామపి మృత్యుర్నిశ్చిత ఇతి మత్వా సర్వైర్ధర్మకర్మసు మనో నివేశ- నీయమ్ . ॥ 3 ॥

3.29. ఈ మంత్రములో జన్మధారులకు మృత్యువు నిశ్చయమైనదను విషయము గలదు.

పదార్థము :- సూర్యచంద్రులపక్షములో :- (సమనే) అంధకారముతో యుద్ధమునందు (బహూనామ్) అనేకములగు అంధకారరూప శత్రువుల (దద్రాణమ్) విదారణకర్త (విధుమ్) చంద్రుని (యువానం సన్తమ్) యువకులగుచుండు, అనగా పూర్ణిమయందు సంపూర్ణ ప్రకాశమానులగుచుండువారిని కూడ (పలితః) వృద్ధ, పక్వమైపోయిన కిరణములవంటి కేశములుగల సూర్యుడు (జగార) మింగబడినాడు. అనగా, పూర్ణిమ గడచిపోయినప్పుడు పాడ్యమి తిథినుండి ప్రారంభించి క్రమక్రమముగ ఒక్కొక్క కళను మింగివేయుచు అమావాస్యనాడు పూర్ణరూపములో మింగివేయబడును (దేవస్య) క్రీడ నొనర్చు పరమేశ్వరుని (మహిత్వా) మహా (కావ్యమ్) జగద్రూపదృశ్యకావ్యమును (పశ్య) చూడుడు. దీనిలో ఎట్టి (హ్యః) కళ (సమాన) ప్రాణధారణ మొనర్చబడి యుండెనో జీవించియుండెనో (సః) అది (అద్య) నేడు (మమార) మరణించును.

చంద్రుడు సూర్యుని ప్రకాశముచే ప్రకాశితమగుచుండును. భూగోళమునకు నలువైపుల చంద్రుడు పరిభ్రమించుచుండు కారణమున దాని ఎంత భాగము పృథివియొక్క చాటునకు వచ్చిచేరునో అంతభాగముపై సూర్యుని ప్రకాశము చేరజాలదు. కావున అది ప్రకాశరహితముగ నుండిపోవును. అమావాస్యకు చంద్రుడు మరియు సూర్యుని మధ్య పృథివి వచ్చి చేరుటవల్ల సూర్యుని కిరణములు చంద్రునిపై ఏ మాత్రమును పడజాలవు. ఈ కారణమున ఆనాటి రాత్రి చంద్రుడు సంపూర్ణముగ కాన్పించకుండును. దానినే ఇచట వేదభాష్యముయొక్క కవి ఆ రూపమును సూర్యుడు చంద్రుని మింగివేసినాడని వర్ణించినాడు.

రెండవది ఆధ్యాత్మపక్షములో:- (సమనే) ప్రాణముగల శరీరములో (బహూనామ్) అనేక జ్ఞానేంద్రియములను (దద్రాణమ్) వాని వాని విషయములందు ప్రేరణ నొనర్చునట్టి (విధుమ్) జ్ఞాన సాధన మనస్సును (యువానం సన్తమ్) జాగ్రదావస్థలో యువకులవలె పూర్ణశక్తిమంతులై యున్నవారిని కూడ (పలితః) అనాదియగుటవల్ల వృద్ధ ఆత్మ (జగార) సుషుప్తి, అనగా నిద్రావస్థయందు మ్రింగివేయును. ఏలన సుషుప్తియందు మనస్సుయొక్క వ్యాపారములన్నియును శాంతించిపోవును. (దేవస్య) ప్రకాశక ఆత్మయొక్క (మహిత్వా) మహా (కావ్యమ్) జననము, జీవనము, మరణము మున్నగురూప కావ్యములను (పశ్య) చూడుము. అది (అద్య) నేడు (మమార) చచ్చిపడియున్నది (సః) అది (హ్యః) నిన్న (సమాన) ప్రాణధారణమొనర్చియుండెను. ఇవియన్నియును ఆత్మయొక్క ఆవాగమన క్రీడలే. ఇదేవిధముగ ముందుకు కూడ ఆత్మ పునర్జన్మను పొంది, దేహధారియై దేహముయొక్క దృష్టితో జన్మించుట జరుగగలదు. మరియు మరణించుటయును జరుగుచుండును. ॥౩॥

ఈ మంత్రములో ''అద్య మమార సహ్యః సమాన'' ఈ సామాన్యములకు విధు, నిగరణరూప విశేషమగు అర్థము ద్వార సమర్థన మగుటవల్ల అర్థాన్తరన్యాస అలంకారమైనది. యువకున్ని వృద్ధుడు మ్రింగివేసినాడు. దీనియందు విరూప సంఘటనారూప విషమాలంకారమున్నది. ॥౩॥

భావార్థము :- ఈ ప్రపంచములో శక్తిశాలురకును మృత్యువు నిశ్చితమై యున్నది. దీనిని విశ్వసించి ఎల్లరును ధర్మకార్యములందు మనస్సును సంలగ్నమొనర్చవలెను. ॥౩॥

325. I the hoary devotee worship the eternally Young God, the Support of the universe and the Destroyer of myriads of sins in spiritual warfare. Behold the wonderful Poetic work of God (in the form of the Vedas). Ignorance and sin, which were alive yesterday, are levelled up to-day through His Grace. II3II

౩౨౬. ఋషిః – ద్యుతానః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – త్రిష్టుప్। స్వరః – ధైవతః.

అథ పరమాత్మనో మహాన్తి కర్మాణి వర్ణ్యన్తే.

౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౩౨౬. త్వం హ త్యత్సప్తభ్యో జాయమానోఽశత్రుభ్యో

౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ర ౩
అభవః శత్రురిన్ద్ర। గూఢే ద్యావాపృథివీ అన్వవిన్దో విభు

౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
మద్భ్యో భువనేభ్యో రణం ధాః ॥ ౪ ॥

౨ ౩ ౨ ౩౧౨ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
ప. వి:- త్వమ్ । హ । త్యత్ । సప్తభ్యః । జాయమానః । అశత్రుభ్యః - అ - శత్రుభ్యః ।
౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౧ ౨ర ౩ ౧ ౨ ౧ ౨ర ౩ ౧ ౨
అభవః । శత్రుః । ఇన్ద్ర । గూఢే ఇతి । ద్యావా పృథివీ ఇతి । అను - అవిన్దః । విభుమద్భ్యః -
౩ ౧ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩
వి - భుమద్భ్యః । భువనేభ్యః । రణమ్ । ధాః ॥ ౪ ॥

పదార్థః-హే **ఇన్ద్ర** శూర పరమాత్మన్! **త్వమ్ హ** త్వం ఖలు **త్యత్** తత్, అగ్రే ప్రోచ్యమానం మహత్ కర్మ కృతవానితి శేషః. కిం తత్ కర్మ ఇత్యుచ్యతే. **జాయమానః** ఉపాసకస్య హృదయే ప్రకటీభవన్ త్వమ్ **అశత్రుభ్యః** న విద్యతే త్వద్భిన్నః కోఽపి శత్రుః శాతయితా యేషాం తేభ్యః **సప్తభ్యః** కామక్రోధలోభమోహ మదమత్సరదుర్వచనరూపేభ్యః సప్తసఙ్ఖ్యకేభ్యః అసురేభ్యః, తాన్ హన్తుమిత్యర్థః, తేషామ్ **శత్రుః** రిపుః **అభవః** అజాయథాః. కిం చ, త్వమేవ **గూఢే** కారణావస్థాయాం నిలీనే **ద్యావాపృథివీ** ద్యులోకం పృథివీలోకం చ **అన్వవిన్దః** కార్యావస్థాయామ్ అలభథాః. ఏవమ్ **విభుమద్భ్యః భువనేభ్యః** వైభవయుక్తాని భువనాని జనయితుమిత్యర్థః 'క్రియార్థోపపదస్య చ కర్మణి స్థానినః' అ. ౨ । ౩ । ౧౪ ఇతి చతుర్థీ. **రణం** సంగ్రామం **ధాః** కృతవానసి. యథా సఙ్గ్రామే శౌర్యం ప్రయుజ్యతే తథైవ శౌర్యం ప్రయుజ్యత్వం ప్రకృతేర్మహత్తత్త్వం, మహతోఽహఙ్కారమ్ అహఙ్కారాత్ పఞ్చతన్మాత్రాణి మనః సహితాని దశేన్ద్రియాణి చ, పఞ్చతన్మాత్రేభ్యః పఞ్చ భూతాని, పఞ్చభూతేభ్యశ్చ ద్యావాపృథివ్యాదీని లోకలోకాన్తరాణి ప్రజాశ్చ జనయామాసిథేతి విజ్ఞేయమ్. ఉత్తరోత్తరం సృష్ట్యర్థం మహదాద్యుత్పాదయితుం ప్రకృత్యాదౌ పరమాత్మద్వారా యో విక్షోభా క్రియతే స ఏవాత్ర రణసంజ్ఞాయాఽభిహితః. ॥ ౪ ॥

భావార్థః-పరమాత్మైవ కామక్రోధాదీన్ అన్తః శత్రూన్ హినస్తి, తేనైవ ప్రకృతేర్గర్భాన్మహదాది- క్రమేణ వివిధవైచిత్ర్యయుక్తా సూర్యనక్షత్రగ్రహోపగ్రహాది లోకలోకాన్తరవిభక్తా, స్వేదజాణ్డజోద్భిజ్జ జరాయుజజీవ జన్తువృక్షవనస్పత్యాది సమృద్ధా గిరినిర్ఝరసరిత్సరోవరసాగరాద్యలఙ్కృతా సృష్టి జనితేతి తద్గౌరవం ముక్తకణ్ఠేనాస్మాభిర్గేయమ్. ॥ ౪ ॥

౩౨౬. ఈ మంత్రములో పరమాత్మయొక్క మహాకార్యముల వర్ణన గలదు.

పదార్థము :-(ఇన్ద్ర) మహావీరుడవగు ఓ పరమాత్మా! (త్వం హ) నీవు మాత్రమే (త్యత్) అట్టి ముందర చెప్పబోవునట్టి మహాకార్యముల నొనర్చుచుందువు. ఇపుడు వాని నిచట చూపుచున్నాము. (జాయమానః) ఉపాసకుల హృదయములలో ప్రకటమగుచు (అశత్రుభ్యః) నీవు తప్ప వాని వినాశకులు

ఇతరులెవ్వరును యుండరు. ఇట్టి (సప్తభ్యః) కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సరములు మరియు దుర్భాషణములు ఈ ఏడుగురు రాక్షసులను నాశమొనర్చుటకొరకు వారి (శత్రుః) శత్రువు (అభవః) వగుదువు. నీవు మాత్రమే (గూఢే) కారణభూతమగు పంచభూతములలో దాగియున్న (ద్యావాపృథివీ) ద్యులోక పృథివీలోకములను (అన్వవిన్దః) కార్యరూపమునకు తెచ్చెదవు. ఈ విధముగ (విభుమద్భ్యః భువనేభ్యః) వైభవముతో గూడిన లోక లోకాంతరములను సృష్టించుటకు నీవు (రణమ్) సంగ్రామము (ధాః) చేయుదువు. అభిప్రాయమేమన, ఏ ప్రకారముగ రణక్షేత్రములో శూరత్వమును ప్రయోగించబడునో, అదేవిధముగ నీవు శూరత్వమును ప్రయోగించి తమ ప్రకృతిచే మహత్తత్త్వము, మహత్తుచే అహంకారము, అహంకారమునుండి పంచతన్మాత్రలు మరియు మనస్సు సహితముగ పది ఇంద్రియములు, పంచతన్మాత్రలలో పంచభూతములు, పంచభూతములచే ద్యావాపృథివి మున్నగు లోకలోకాంతరములను మరియు ప్రజలనుత్పన్నమొనర్చినావు. క్రమముగా సృష్టికొరకు ప్రకృతి మున్నగువానియందు ఏ విక్షోభము ఉత్పన్నమొనర్చబడునో దానికే ఇచ్చట యుద్ధ మను సంజ్ఞ నీయబడినది. ॥౪॥

భావార్థము :-పరమాత్మ మాత్రమే కామక్రోధములు మున్నగు అంతః శత్రువులను నష్టమొనర్చును. ఆయనయే ప్రకృతి గర్భమునుండి 'మహత్తు' మున్నగు వాని క్రమముతో అనేక విధములగు విచిత్రములతో గూడిన సూర్యుడు, నక్షత్రములు, గ్రహములు, ఉపగ్రహములు మున్నగువానితో లోకలోకాంతరములలో విభక్తముగ స్వేదజములు, అండజములు, ఉద్భిజములు మరియు జరాయుజ జీవ జంతువులు, వృక్షములు, వనస్పతులు మున్నగువానిచే మరియు సముద్రములు, పర్వతములు, సెలయేరులు, నదులు, తటాకములు, సాగరములు మున్నగువానిచే అలంకృతమైన సృష్టి నుత్పన్నమొనర్చినాడు. ఈ కారణముననే మన మాయన గౌరవగానమును ముక్తకంఠముచే స్తుతియొనర్చుట ఉచితమైయుండును. ॥౪॥

326. (1) O Eternal God, while manifesting Thyself in soul, Thou becomes the destroyer of the sinful tendency of the never - sleeping seven (five senses of perception, mind and intellect) stationed in the body. When destroying ignorance and darkness, Thou revealest the mystery of the complicated radiant head and the rest of the body and givest bliss to the powerful vital breaths.

(2) O soul, at the time of thy appearance, thou attainest like heaven and earth, the upper and the lower parts of the body and derivest pleasure from the powerful breaths. II 4 II

౩౨౭. ఋషిః – వామదేవః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – త్రిష్టుప్। స్వరః – ధైవతః.

అథ కీదృశం పరమాత్మానమహం కమివ స్తౌమీత్యాహ.

౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౩౨౭. మేడిం న త్వా వజ్రిణం భృష్టిమన్తం పురుధస్మానం

౩ ౨ ౩౧౨ ౩ ౨ఉ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
వృషభం స్థిరప్స్నుమ్। కరోష్యర్యస్తరుషీర్దువస్యురిన్ద్ర

౩ ౧ ౨ ౩ ౧ ౨
ద్యుక్షం వృత్రహణం గృణీషే ॥ ౫ ॥

౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧
ప. వి:– మేడిమ్ । న । త్వా। వజ్రిణమ్ । భృష్టిమన్తమ్ । పురుధస్మానమ్ – పురు–ధస్మా
౨ ౩ ౨ ౩౧ ౨ ౩౨ ౩ ౧ ౨ ౧ ౨ర ౧౨ర ౩ ౨
నమ్ । వృషభమ్ । స్థిర ప్స్నుమ్ – స్థిర – ప్స్నుమ్ । కరోషి । అర్యః । తరుషీః । దువస్యుః ।
౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩
ఇన్ద్ర । ద్యుక్షమ్ – ద్యు–క్షమ్ । వృత్రహణమ్ – వృత్ర–హణ మ్ । గృణీషే ॥ ౫ ॥

పదార్థః-హే **ఇన్ద్ర** పరమైశ్వర్యవన్ పరమాత్మన్! **దువస్యుః** పరిచరణేచ్ఛుః. దువస్యతిః పరిచరణకర్మా. నిఘం...౩ ।౫. అహమ్ **వజ్రిణమ్** దుష్టానాముపరి ఉద్యతదణ్డమ్, **భృష్టిమన్తమ్** దీప్తిమన్తమ్, శత్రుభర్జకతేజోయుక్తమిత్యర్థః. భృష్టిః భర్జకం తేజః. భ్రుజీ భర్జనే ధాతోః క్తిని రూపమ్. తద్వన్తమ్. **పురుధస్మానమ్** బహూనాం ధారకమ్. దధాతేరౌణాదికో మన్ ప్రత్యయః ధాతోశ్చ ధసాదేశః. **వృషభమ్** సుఖాదీనాం వర్షితారమ్, **స్థిరప్స్నుమ్** స్థిరరూపమ్, స్థిర గుణకర్మస్వభావమ్ ఇత్యర్థః. ప్సు ఇతి రూపనామ. నిఘం...౩ ।౭. నకారోపజనశ్ఛాన్దసః. **ద్యుక్షమ్** ద్యాం ప్రకాశం క్షాయయతి నివాసయతి యస్తమ్ కర్తవ్యాకర్తవ్య ప్రకాశ ప్రదాతారమిత్యర్థః, **వృత్రహణమ్** పాపానాం హన్తారమ్ **త్వా** త్వామ్ **మేడిం న** సేచకం, మాధ్యమిక్యా వాచ ఆశ్రయభూతం పర్జన్యమివ. మేహతి సిఞ్చతీతి మేడిః పర్జన్యః, మిహ సేచనే. యద్వా, మేడిరితి వాఙ్నామసు పఠితమ్. నిఘం. ౧ ।౧౦. ఇహ లక్షణయా మాధ్యమిక్యా వాచ ఆశ్రయభూతః పర్జన్యో గృహ్యతే. యథా వర్షార్థీ కశ్చిత్ పర్జన్యం భూయో భూయః స్తౌతి తథేత్యర్థః. **గృణీషే** స్తౌమి. గృణాతిః అర్చతికర్మా. నిఘం...౩ ।౧౪. 'సిబ్బహులం లేటి. అ. ౩ ।౧ ।౩౪' ఇతి సిబాగమః. లేటి ఉత్తమైకవచనే రూపమ్. హే పరమాత్మన్! త్వమ్ **అర్యః** అరీః ప్రజాః. ప్రజా వా అరీ. శ. ౩ ।౯ ।౪ ।౨౧. ప్రజావాచినః అరీశబ్దాత్ శసి, 'వా ఛన్దసి. అ. ౬ ।౧ ।౧౦౬' ఇతి వికల్పతయా పూర్వ సవర్ణస్య నిషేధే తదభావే యణాదేశే రూపమ్. **తరుషీః** ఆపత్తరణసమర్థాః. శత్రువినాశ సమర్థా వా. తౄప్లవనసంతరణయోరితి ధాతోర్బాహులకాదౌణాదికః ఉషచ్ ప్రత్యయః, తతో జీష్. యద్వా తరుష్యతిః హన్తికర్మా. నిరు. ౫ ।౨. **కరోషి** విధత్సే ॥ ౫ ॥

అత్రోపమాలఙ్కారః. 'కరోష్యర్యస్తరుషీః' ఇతి కారణవాక్యేన స్తవనరూపస్య కార్యస్య సమర్థనా దర్థాన్తరన్యాసో౽పి. ॥ ౫ ॥

భావార్థః- యదా వర్షార్థినః కృషీవలా వృష్టిప్రదాయకం మేఘం పునః పునః ప్రశంసన్తి, తథైవ శ్రేష్ఠ గుణకర్మ స్వభావః సుఖసమృద్ధివర్షకః పరమేశ్వరః సర్వైః ప్రశంసనీయ ఉపాసనీయశ్చ. ॥ ౫ ॥

౩౨౭. ఈ మంత్రములో ' పరమాత్మను నేనెవరివలె పూజింతు' నను విషయము గలదు.

పదార్థము :-(ఇన్ద్ర) పరమైశ్వర్యశాలివగు ఓ పరమాత్మా! (దువస్యుః) నీ పూజను చేయదలచునట్టి నేను (వజ్రిణమ్) దుష్టులను దండించునట్టి (భృష్టిమంతమ్) దీప్తిమంతులగు శత్రువులను మాడ్చివేయునట్టి తేజశ్శాలివి (పురుధస్మానమ్) అనేకులను ధారణమొనర్చువాడవు (వృషభమ్) సుఖములు మున్నగువానిని వర్షింపజేయువాడవు (స్థిరప్స్నుమ్) స్థిరరూపముగల, అనగా స్థిరమగు గుణ, కర్మ, స్వభావయుక్తుడవు (ద్యుక్షమ్) కర్తవ్యా కర్తవ్యములకు ప్రకాశములనిచ్చువాడవు (వృత్రహణమ్) పాపాత్ముల వినాశకుడవగు (త్వా) నీయొక్క (మేడిం న) భూమిని వర్షములచే పూర్ణపరచునట్టి, లేక విద్యుద్ గర్జనములు, అనగా ఉరుములకు ఆశ్రయ భూతమగు మేఘములవంటి, అనగా వర్షమును కోరునట్టివారు మేఘములను పదేపదే ప్రశంసించునటుల (గృణీషే) స్తుతింతును. ఓ పరమేశ్వరా! నీవు (అరీః) ప్రజలను (తరుషీః) ఆపదలనుండి తరింపజేయుటలో, లేక శత్రువినాశమునందు సమర్థులనుగ (కరోషి) చేసివేయుదువు. ౹౫॥

ఈ మంత్రములో ఉపమాలంకారముగలదు. 'కరోష్యర్యస్తరుషీ' అను నీ కారణాత్మక వాక్యముచే స్తుతిరూప కార్యము సమర్థమగుటవల్ల అర్థాంతరన్యాసముకూడ కలదు. ॥ ౫ ॥

భావార్థము :- ఏ విధముగ వర్షమును కోరునట్టి కర్షకులు వర్షకమేఘములను అనేక విధములుగ ప్రశంసించుచుందురో, అటులనే శ్రేష్ఠమగు గుణ కర్మ స్వభావములుగలవారు సుఖ సమృద్ధమగు వర్షములను కురిపించునట్టి పరమేశ్వరుని ప్రజలెల్లరును ప్రశంస మరియు ఉపాసనలనొనర్చుట విధియై యుండును. ౹౫॥

327. (1) O God, I worship Thee, the All - Powerful, All Radiant Support of all, Giver of happiness, Noble, Constant, Glorious and Destroyer of all ignorance and obstacles. O Noble Lord, those who perform good deeds are steered though all impediments by Thee.

(2) O soul, longing for service, thou puttest thy organs in action. I praise thee as powerful, intellectual controller of organs, excellent, immortal, resplendent and remover of obstacles. II 5 II

3౨౮. ఋషిః – వసిష్ఠః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – త్రిపదా విరాడనుష్టుప్। స్వరః – గాన్ధారః.

అథ పునః పరమాత్మ స్తుతి విషయమాహ.

3౨౮. ప్ర వో మహే మహే వృధే భరధ్వం
ప్రచేతసే ప్ర సుమతిం కృణుధ్వమ్।
విశః పూర్వీః ప్ర చర చర్షణిప్రాః ॥ ౬ ॥

ప.వి:– ప్ర। వః। మహే। మహేవృధే – మహే-వృధే। భరధ్వమ్। ప్రచేతసే – ప్ర-చేతసే। ప్ర। సుమతిమ్ – సు – మతిమ్। కృణుధ్వమ్। విశః। పూర్వీః। ప్ర। చర। చర్షణిప్రాః – చర్షణి – ప్రాః ॥ ౬ ॥

పదార్థః- హే సఖాయః! **వః** యూయమ్ **మహే వృధే** మహే తేజసే వర్ధయతి జనాన్ యః సః మహేవృత్ తస్మై. అత్ర మహ - ఉపపదాత్ వృధ ధాతోర్ణిజన్తాత్ క్విప్ ప్రత్యయః. బాహులకాత్ చతుర్థ్యా అలుక్. కృదుత్తరపదప్రకృతి స్వరః. **మహే** పూజనీయాయ ఇన్ద్రాయ జగదీశ్వరాయ. మహ పూజాయామ్ ధాతోః క్విపి చతుర్థ్యేకవచనే రూపమ్. **ప్ర భరధ్వమ్** పూజోపహారమ్ ఆనయత. **ప్రచేతసే** ప్రకృష్టజ్ఞానాయ తస్మై **సుమతిమ్** శోభనాం స్తుతిమ్ **ప్ర కృణుధ్వమ్** ప్రకురుత. అథ ప్రత్యక్షస్తుతిః. హే ఇన్ద్ర పరమాత్మన్! **చర్షణిప్రాః** చర్షణయో మనుష్యాస్తాన్ ప్రాతి పూరయతి యస్తాదృశః త్వమ్. చర్షణిరితి మనుష్యనామ. నిఘం...౨।3. ప్రా పూరణే అదాదిః, కృదుత్తరపదప్రకృతి స్వరః. **పూర్వాః** శ్రేష్ఠాః **విశః** ప్రజాః **ప్రచర** ధనధాన్యగుణగణాదిభిః పూరయితుం ప్రాప్నుహి. చర గతి భక్షణయోః భ్వాదిః. ॥ ౬ ॥

అత్ర 'మహే, మహే' ఇత్యత్ర యమకమ్. ప్ర ఇత్యస్య పఞ్చకృత్వ ఆవృత్తేర్వృత్త్యనుప్రాసః 'ధ్వమ్, ధ్వమ్', 'చర, చర్' ఇత్యత్ర చ ఛేకానుప్రాసః. ॥ ౬ ॥

భావార్థః-మహార్ఘపూజోపహారేణ సత్కృతో మహామహిమశాలీ జగదీశ్వరః స్తోతౄన్ వివిధైరాధ్యాత్మికైర్ భౌతికైశ్చైశ్వర్యైః ప్రపూరయతి. ॥ ౬ ॥

౩౨౮. ఈ మంత్రములో మరల పరమేశ్వరుని విషయమే కలదు.

పదార్థము :- ఓ స్నేహితులారా! (వః) మీరు (మహేవృధే) ఎవరు తేజముకొరకు మనుష్యులను పెంపొందించెదరో, అటులనే (మహే) పూజనీయుడగు ఇంద్ర పరమేశ్వరునికొరకు (ప్ర భరధ్వమ్) పూజయొక్క ఉపహారములను కొని తెండు (ప్రచేతసే) శ్రేష్ఠ జ్ఞానవంతుడగు ఆయనకొరకు (సుమతిమ్) శ్రేష్ఠ స్తుతులను (ప్ర కృణుధ్వమ్) శ్రేష్ఠరూపములో చేయుడు. ఓ ఇంద్రపరమేశ్వరా! (చర్షణిప్రాః) మనుష్యులను పూర్ణపరచునట్టి నీవు (పూర్వీః) శ్రేష్ఠ (విశః) ప్రజలను (ప్ర చర) ధనధాన్యములు, గుణములు మున్నగువానిచే పూర్ణమొనర్చుటకు ప్రాప్తించుము. ।౬॥

ఈ మంత్రములో 'మహే, మహే' లో 'యమక' అలంకారముగలదు. 'ప్ర' అనునది ఐదు సార్లు ఆవృత్తియగుటచే వృత్త్యనుప్రాసము మరియు 'ధ్వమ్, ధ్వమ్' మరియు 'చర, చర్' లో ఛేకానుప్రాసము గలదు. ।౬॥

భావార్థము :- పూజయొక్క బహుమూల్య ఉపహారముచే సత్కృతమొనర్చబడిన మహామహిమాన్వితుడగు జగదీశ్వరుడు స్తోతలకు వివిధములగు ఆధ్యాత్మిక మరియు భౌతిక ఐశ్వర్యములచే పరిపూర్ణమొనర్చుచుండును. ।౬॥

328. O devotees, bring your offering of devotion for the Omnipotent and Omniscient God, who greatly exalts the devotee for his intellectual benefit. Sing your best songs of praise for Him. And O Lord, Satisfier of the wants of mankind, may Thy power be manifested among wise People. II 6 II

౩౨౯. ఋషిః – విశ్వామిత్రః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – త్రిష్టుప్। స్వరః – ధైవతః.

అథ కీదృశ మిన్ద్రం వయమాహ్వాయేమ ఇత్యాహ.

3 1 2 3 1 2 3 1 2
౩౨౯. శునం హువేమ మఘవాన మిన్ద్ర

3 2ర 3 1 23 1 2
మస్మిన్ భరే నృతమం వాజసాతౌ ।

3 1 2 3 2 3 1 2 3 2 3 1 2
శృణ్వన్తముగ్రమూతయే సమత్సు ఘ్నన్తం

3 1 2 3 23 1 2
వృత్రాణి సఞ్జితం ధనాని ॥ ౭ ॥

Scanned with CamScanner

౩ ౨ ౩ ౧ ౨ ౧ ౨ర ౩ ౨ ౧౨ర ౧౨ర
ప. వి:– శునమ్ । హూ వేమ । మఘవానమ్ । ఇన్ద్రమ్ । అస్మిన్ । భరే । నృతమమ్ ।
౧౨ర ౧౨ర ౩ ౧ ౩ ౩ ౨ ౩ ౧ ౨ ౩౧ ౨ ౩ ౧౨ర
వాజసాతౌ – వాజ – సాతౌ । శృణ్వన్తమ్ । ఉగ్రమ్ । ఊతయే । సమత్సు– స – మత్సు ।
౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧౨ర ౧౨ర
ఘ్నన్తమ్ । వృత్రాణి । సఞ్జితమ్ – సమ్ – జితమ్ । ధనాని ॥ ౭ ॥

పదార్థః-అస్మిన్ ఏతస్మిన్ **వాజసాతౌ** వాజానామ్ అన్నధనబలవిజ్ఞానాదీనాం సాతిః ప్రాప్తిర్యేన తత్ర. బహువ్రీహౌ పూర్వపదప్రకృతిస్వరః. **భరే** సంసారసమరే, జీవనసఙ్గ్రామే, దేవాసురసఙ్గ్రామే వా, వయమ్ **శునమ్** నిత్యసుఖినమ్. శునమితి సుఖనామ. నిఘం... ౩।౬. శునం సుఖమస్యాస్తీతి శునః, అర్శ ఆదీనామ్ ఆకృతిగణత్వాత్ 'అర్శ ఆదిభ్యోఽచ్' అ. ౫।౨।౧౨౭ ఇతి మత్వర్థే అచ్. యద్వా శునం సుఖయితారమ్, యద్వా వృద్ధికరమ్. టుఓశ్వి గతివృద్ధ్యోః. **మఘవానమ్** ప్రశస్తైశ్వర్యమ్, **నృతమమ్** అతిశయేన నాయకమ్, **శృణ్వన్తమ్** దీనానాం ప్రార్థనామాకర్ణయన్తమ్, **ఉగ్రమ్** ఓజస్వినమ్, **ఊతయే** సజ్జనానాం రక్షణాయ **సమత్సు** ఆభ్యన్తరేషు బాహ్యేషు వా దేవాసురసఙ్గ్రామేషు. భరే, వాజసాతౌ, సమత్సు ఇతి సఙ్గ్రామనామసు పఠితాని. నిఘం... ౨।౧౭. **వృత్రాణి** కామక్రోధాదీన్ షడ్రిపూన్, మానవాన్ శత్రూన్ వా **ఘ్నన్తమ్** నాశయన్తమ్, **ధనాని** ఆధ్యాత్మికాని భౌతికాని చ ఐశ్వర్యాణి **సఞ్జితమ్** సమ్యగ్ జేతారమ్ జాపయితారం వా. సమ్యగ్ జయతీతి సఞ్జిత్ తమ్. **ఇన్ద్రమ్** విశ్వస్య సమ్రాజం పరమేశ్వరం, రాష్ట్రోన్నాయకం రాజానం వా **హూవేమ** ఆహ్వయేమ. ఇదం హ్వేఞ్ ధాతోః 'బహులం ఛన్దసి' అ. ౬।౧।౬౪ ఇతి సమ్ప్రసారణే ఛాన్దసం రూపమ్. ॥ ౭ ॥

అత్ర శ్లేషాలఙ్కారః పరికరశ్చ. ॥ ౭ ॥

భావార్థః-జీవనసఙ్గ్రామే జనైః సహాయతార్థమాహూతో బ్రహ్మాణ్డాధిపతిః పరమేశ్వరస్తాన్ పురుషార్థినో విధాయ తేషాం నేతృత్వం కుర్వంస్తాన్ సర్వేభ్యః సఙ్కటేభ్యః పారం నీత్వా సుఖయతి. తథైవ రాష్ట్రాధిపతిః సమ్రాట్ శత్రుభిరాక్రాన్తే రాష్ట్రే ప్రజానామాహ్వానముపశ్రుత్య దుర్దాన్తాన్ శత్రూన్ విజిత్య తద్ధనాన్యాచ్ఛిద్య ప్రజా రక్షేత్. ॥ ౭ ॥

౩౯౯. ఈ మంత్రములో ఎట్టి ఇంద్రుని మనము పిలిచికొనవలెనను విషయము కలదు.

పదార్థము :-(అస్మిన్) ఈ (వాజసాతౌ) అన్నము, ధనము, బలము, విజ్ఞానము మున్నగు వానిని ప్రాప్తింపజేయు (భరే) ప్రాపంచిక సమరము, జీవన సంగ్రామము, లేక శత్రువులతో యుద్ధమొనర్చునపుడు మనము (శునమ్) నిరంతర సుఖవంతుడు, సుఖములను ప్రసాదించు మరియు వృద్ధిపరచుచుండునట్టి (మఘవానమ్) ప్రశస్తమగు ఐశ్వర్యములస్వామి (నృతమమ్) అందరికన్న గొప్ప నాయకుడు (శృణ్వన్తమ్) దీనుల ప్రార్థనలను వినువాడు (ఉగ్రమ్) ఓజోవంతుడు (ఊతయే) సజ్జనుల రక్షణకొరకు (సమత్సు) ఆంతరిక మరియు బాహ్య దేవాసురసంగ్రామములలో (వృత్రాణి) కామ క్రోధాది షడ్రిపులను, లేక మానవ శత్రువులను (ఘ్నన్తమ్) వినాశమొనర్చు (ధనాని) ఆధ్యాత్మిక మరియు

భౌతిక ఐశ్వర్యములను (సఞ్జితమ్) జయించు మరియు జయింపజేయునట్టి (ఇన్ద్రమ్) విశ్వసామ్రాట్టుయగు పరమేశ్వరుని మరియు రాష్ట్రనాయకుడగు రాజును (హువేమ) పిలిచికొనవలెను. ॥౭॥

ఈ మంత్రములో శ్లేష మరియు పరికర అలంకారముగలదు. ॥ ౭ ॥

భావార్థము :- జీవన సంగ్రామములో మనుష్యుల సహాయముకొరకు పిలిచికొనబడు బ్రహ్మాండమునకు చక్రవర్తియగు పరమేశ్వరుడు వారిని పురుషార్థులనుగ నొనర్చి వారికి నేతృత్వము నొనర్చుచు వారిని సమస్త సంకటములనుండి తారణమొనర్చి సుఖవంతులనుగ నొనర్చును. ఇదే విధముగ రాష్ట్రమునకు స్వామియగు రాజు శత్రువులద్వార ఆక్రమించు కొనునపుడు ప్రజల ఆహ్వానమును విని మహాపరాక్రమ శాలురగు శత్రువులను జయించి వారి ధనసంపదలను వశపరచుకొని ప్రజలరక్షణ నొనర్చవలెను. ॥౭॥

329. In this spiritual war between attachment and detachment and in the task of spreading knowledge. We call on the Lord, the Conferer of happiness, the Possessor of all wealth, our Supreme Leader, who listens to our prayers for protection from sins, destroying all external and internal foes and enabling us to win all riches (secular and spiritual) for our benefit. II 7 II

330. ఋషిః - వసిష్ఠః। దేవతా - ఇన్ద్రః। ఛన్దః - త్రిష్టుప్। స్వరః - ధైవతః.

అథ విద్వాంసో జనాః కిం కుర్యురిత్యాహ.

౨ ౩   ౧ ౨   ౩ ౧ ౨   ౩ ౧   ౨
330. ఉదు బ్రహ్మాణ్యైరత శ్రవస్యేన్ద్రం సమర్యే మహయా వసిష్ఠ ।
౧   ౨ర ౩   ౧ ౨   ౩ ౧ ౨
ఆ యో విశ్వాని శ్రవసా తతానో
౩ ౨   ౩   ౧ ౨ ౩   ౧ ౨
పశ్రోతా మ ఈవతో వచాంసి ॥ ౮ ॥

౨   ౩   ౧ ౨ర   ౩   ౨   ౧ ౨ర   ౩ ౨   ౩ ౨
ప.వి:- ఉత్ - ఉ । బ్రహ్మాణి । ఐరత । శ్రవస్యా । ఇన్ద్రమ్ । సమర్యే- స - మర్యే।
౩   ౨   ౧ ౨ర   ౧ ౨ర   ౩ ౧ ౨   ౩ ౨   ౩ ౨ ౩
మహయ । వసిష్ఠ । ఆ । యః । విశ్వాని । శ్రవసా । తతాన । ఉపశ్రోతా - ఉప - శ్రోతా । మే ।
౧ ౨ర   ౧ ౨ర
ఈవతః । వచాంసి ॥ ౮ ॥

పదార్థః- ఉపాసకా జనాః **(శవస్యా** యశః ప్రాప్తిచ్ఛయా. శ్రవః శ్రవణీయం యశః ఇతి నిరుక్తమ్ (౧౧ ।౯) తస్యేచ్ఛా శ్రవస్యా. క్యచి 'అ ప్రత్యయాత్'. అ. 3 । 3 । ౧౦౨ ఇతి అ ప్రత్యయే టాప్. తతస్తృతీయైకవచనే 'సుపాం సులుక్...' అ. ౭ । ౧ । ३౯ ఇతి పూర్వసవర్ణదీర్ఘః. శ్రవస్యాశబ్దశ్చిత్త్వాదన్తోదాత్తః, ఉదాత్తేనసహ విభక్తేరేకాదేశోఽప్యుదాత్త ఏవ. ఇన్ద్రం ప్రతి **బ్రహ్మాణి** స్తోత్రాణి **ఉద్ ఐరత ఉ** ఉదీరయన్తి ఖలు. ఈర గతౌ కమ్పనే చ, లడర్థే లుఙ్. హే **వసిష్ఠ** అతిశయేన సద్గుణకర్మసు విద్యాసు చ కృతనివాస విద్వాన్! అతిశయేన వస్తా ఇతి వసిష్ఠః. వస్తృ శబ్దాద్ ఇష్ఠని 'తురిష్ఠేమేయస్సు' అ. ౬ । ४ । ౧౫४ ఇతి తృచో లోపః. 'యద్వై ను శ్రేష్ఠస్తేన వసిష్ఠోఽథో యద్ వస్తృతమో భవతి తేనో ఏవ వసిష్ఠః'. శ. ౮ ।౧ ।౧ ।౬. త్వమపి **సమర్యే** జీవన - సఙ్గ్రామే యజ్ఞే వా. సఙ్గతా భవన్తి మర్యాః శత్రవో మనుష్యా యత్ర స సమర్యః సఙ్గ్రామః. సమర్యే ఇతి సఙ్గ్రామనామసు పఠితమ్. నిఘం...౨।౧౭. సఙ్గ్రామవాచినః శబ్దా యజ్ఞ వాచినోఽపి దృశ్యన్తే ఇతి యజ్ఞోఽపి సమర్యః. తత్రాపి యజ్ఞేచ్ఛయా జనాః సమవేతా భవన్తి. **ఇన్ద్రమ్** పరమైశ్వర్యవన్తం పరమాత్మానమ్ **మహాయ** పూజయ. మహ పూజాయామ్. సంహితాయామ్ 'అన్యేషామపి దృశ్యతే' అ. ౬ ।3 ।౧3౭ ఇతి దీర్ఘః. **యః** ఇన్ద్రః **విశ్వాని** సర్వాని భువనాని **శ్రవసా** యశసా **ఆ తతాన** వితస్తార సః **ఈవతః** గమనవతః కర్మణ్యస్య పురుషార్థినః. అయనమ్ ఈః, ఈ గతి ప్రజనకాన్త్యసనఖాదనేషు, క్విపి రూపమ్ తద్వతః. **మే** మమ **వచాంసి** ప్రార్థనావచనాని **ఉపశ్రోతా** సామీప్యేన ఆకర్ణయితా, భవత్వితి శేషః. ॥౮॥

భావార్థః-పరమేశ్వరః పురుషార్థిన ఏవ వచాంసి శృణోతి, న పౌరుషహీనస్య కేవలం స్తుతిం కుర్వతః. యః సర్వాణి సూర్యచన్ద్రపృథివ్యాదీని భువనాని యశసా ప్రఖ్యాపయతి, స మామపి యశస్వినం విదధ్యాదితి సర్వై రాకాంక్షణీయం తదర్థం ప్రయతనీయం చ. ॥౮॥

330. ఈ మంత్రములో విద్వాంసులేమిచేయవలెనను విషయము గలదు.

పదార్థము :- ఉపాసకులు (శ్రవస్యా) యశమునుపొందుకోరికతో ఇంద్ర పరమేశ్వరుని యెడ (బ్రహ్మాణి) స్తోత్రములను (ఉద్ ఐరత ఉ) ఉచ్చరించుచుందురు. (వసిష్ఠ) సద్గుణ కార్యములలో మరియు విద్యలో అతిశయముగ నివసించునట్టి ఓ విద్వాంసా! నీవు కూడ (సమర్యే) జీవన సంగ్రామములో మరియు యజ్ఞములో (ఇన్ద్రమ్) పరమైశ్వర్యవంతుడగు పరమాత్మను (మహాయ) పూజించుము (యః) ఏ పరమేశ్వరుడు (విశ్వాని) సమస్త భువనములను (శ్రవసా) యశములచే (ఆ తతాన) విస్తీర్ణమొనర్చినాడో (ఈవతః మమ) పురుషార్థినగు నాయొక్క (వచాంసి) ప్రార్థనవచనములను (ఉపశ్రోతా) వినువాడగుగాక! ॥౮॥

భావార్థము :-పరమేశ్వరుడు పురుషార్థుల వచనములనే వినుచుండును. పౌరుషహీనుడై కేవలము స్తుతులు, ప్రార్థనలను, పూజలు, వ్రతములు అనువాని ఆడంబరముల నొనర్చుచుండువారి వచనములపై లక్ష్యమునుంచడు. ఎవడు ఈ సూర్యచంద్రాదులు, పృథివి మున్నగు సమస్త లోకలోకాంతరములను

యశముచే ప్రసిద్ధపరచినాడో ఆయన శ్రద్ధాళువునగు నన్ను కూడ యశోవంతునిగ నొనర్చగలడు. ఇట్టి ఆకాంక్షను ఎల్లరును కలిగియుండవలెను. మరియు వానికొరకు ప్రయత్నము కూడ చేయవలెను. ।౮॥

330. Prayers have been offered up by devotees through love of knowledge, in the war between indulgence and renunciation or in the assembly of wise men. O man of self control! Praise the Lord who with His Glory pervades the whole universe. He certainly listens to the words which a faithful devotee utters. II 8 II

౩౩౧. ఋషిః - గౌరివీతిః దేవతా - ఇన్ద్రః। ఛన్దః - త్రిష్టుప్। స్వరః - ధైవతః.

అథాప్సు నిహితం చక్రం వర్ణయతి.

౩ ౧ ౨ర ౩ ౧ ౨ర ౩ ౧ ౨ర ౩ ౧ ౨ర
౩౩౧. చక్రం యదస్యాప్స్వా నిషత్తముతో తదస్మై మధ్విచ్చచ్ఛద్యాత్।
౩ ౧ ౨ర ౩ ౨ఉ ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨
పృథివ్యామతిషితం యదూధః పయో గోష్వదధా ఓషధీషు ॥౮॥

౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౩ ౨ ౩
ప. వి:- చక్రమ్ । యత్ । అస్య । అప్సు । ఆ । నిషత్తమ్ - ని-సత్తమ్ । ఉత । ఉ ।
౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩
తత్-అస్మై । మధు - ఇత్ । చచ్ఛద్యాత్ । పృథివ్యామ్ । అతిషితమ్ - అతి-సితమ్ ।
౨ ౨ ౩ర౧ ౨ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩
యత్ । ఊధ రితి । పయః । గోషు । అదధాః । ఓష ధీషు - ఓష ధీషు ॥౮॥

పదార్థః- అప్సు ఉదకేషు **అస్య** ఇన్ద్రస్య పరమాత్మనః, తత్కర్తృకమిత్యర్థః **యత్ చక్రమ్** ఆరోహణావరోహరణరూపం చక్రమ్ **ఆ నిషత్తమ్** ఆనిషణ్ణం విద్యతే. ని పూర్వాత్ షద్ల్ ధాతోర్నిష్ఠాయాం 'నసత్తనిషత్తానుత్త... అ. ౮ ।౨ ।౬౧' ఇతి నత్వాభావో నిపాత్యతే. **ఉత ఉ తత్** తత్ ఖలు **అస్మై** ఏతస్మై లోకాయ **మధు ఇత్** మధు ఏవ, అమృతమేవ **చచ్ఛద్యాత్** ఆచ్ఛాదయతి, ప్రదదాతీత్యర్థః. ఛద సంవరణే చురాదిః, 'బహులం ఛన్దసి. అ. ౨ ।౪ ।౭౬' ఇతి శపః శ్లుః. లడర్థే లిఙ్. తదేవ స్పష్టయతి. **యత్ ఊధః** అన్తరిక్షరూపాయా గోః ఊధః ఇవ వర్తమానో మేఘః **పృథివ్యామ్** భూమౌ **అతిషితమ్** వృష్టిధారాసు విముక్తం భవతి. స్యతిరుపసృష్టో విమోచనే. నిరు. ౧ ।౧౫. తేన హే పరమాత్మన్! త్వమ్ **గోషు** ధేనుషు, **ఓషధీషు** వృక్షవనస్పత్యాదిషు చ **పయః** క్రమశః దుగ్ధం రసం చ **అదధాః** దధాసి. అప్సు నిహితం చక్రమేవాన్యత్ర శ్రుతిరేవం వర్ణయతి - ''సమానమేతదుదకముచ్చైత్యవ చాహభిః. భూమిం పర్జన్యా జిన్వన్తి దివం జిన్వన్త్యగ్నయః''. ఇతి ఋ. ౧ ।౧౬౪ ।౫౧ ॥౮॥

భావార్థః- పృథివ్యా నదీనదసముద్రాదిభ్య ఉదకం బాష్పీభూయ గగనం గచ్ఛతి, తత్ర చ మేఘాకారేణ పరిణతం సద్ వృష్టిద్వారా పునర్భూమణ్డలమాగచ్ఛతి. తదేవ నిర్మలం జలం గోషు దుగ్ధాత్మనా వనస్పతిషు చ రసాత్మనా పరిణమతి. పరమేశ్వరోఽప్సు చక్రమేతన్నిధాయ సర్వత్ర మధు వర్షతీతి తదర్థం తస్మై ధన్యవాదః సర్వైర్దేయః. ॥ ౬ ॥

అత్రేన్ద్ర ద్వారా కృష్ణవృత్రాసురయోర్వధస్య ద్యావాపృథివ్యాదిజన్మనశ్చ వర్ణనాత్, ఇన్ద్రస్యాహ్వానాత్, తద్ ద్వారాప్సు నిహితస్య చక్రస్య చ వర్ణనాదేతత్ దశత్యర్థస్య పూర్వదశత్యర్థేన సఙ్గతిరస్తీతి విజానీత ॥

ఇతి చతుర్థీ ప్రపాఠకే ప్రథమార్ధే చతుర్థీ దశతిః.

ఇతి తృతీయాధ్యాయే దశమః ఖణ్డః ॥

౩౩౧. ఈ మంత్రములో జలములందు నిక్షిప్తమైయున్న చక్రముయొక్క వర్ణన కలదు.

పదార్థము :- (అప్సు) జలములలో (అస్య) ఈ ఇన్ద్ర పరమాత్మయొక్క, అనగా ఆయనచే రచించబడిన (యత్) ఏ (చక్రమ్) పైకి లేచు మరియు క్రిందికి దిగునట్టి చక్రము (ఆ నిషత్తమ్) స్థిరమైయున్నదో (ఉత ఉ తత్) అది (అస్మై) ఈ ప్రపంచముకొరకు (మధు ఇత్) మధువునే (చచ్ఛద్యాత్) ప్రదానమొనర్చును (యత్) ఎయ్యది (ఊధః) అంతరిక్షరూప గోవు వలె విద్యమానమైయున్న మేఘములు (పృథివ్యామ్) భూమిపై (ఇతిషితమ్) వర్షపు ధారలరూపములో వెలువడును. దానిచే ఓ ఇంద్ర పరమేశ్వరా! నీవు (గోషు) గోవులలో మరియు (ఓషధీషు) ఓషధులలో (పయః) క్రమముగ పాలు మరియు రసములను (అదధాః) నింపియుంచెదవు. ॥౬॥

ఇట్టి జాలముయొక్క చక్రమును ఇతరత్ర వేదములలో ఈ విధముగ వర్ణించబడినది. ఈ జలము సమానరూపములో దినములలో అప్పుడప్పుడు పైకి వెళ్లుచుండును. మరియు అప్పుడప్పుడు క్రిందికి వచ్చుచుండును. మేఘములు వర్షించి భూమిని తృప్తిపరచును. మరియు అగ్నులు జలమును ఆవిరిగ నొనర్చి ఆకాశమును తృప్తిపరచుచుండును. ఋగ్వేద. ౧-౧౬౪-౫౧॥౬॥

భావార్థము :- పృథివియొక్క నదీనదములు, సముద్రములు మున్నగువానినుండి జలము భాష్పముగనై ఆకాశమునకు చేరుచుండును. అచ్చట మేఘముల ఆకారములో పరిణతమై వర్షము ద్వార భూమిపైకి వచ్చును. అట్టి నిర్మల జలమే గోవులలో దుగ్ధరూపములో మరియు వనస్పతులలో రసరూపములో మారిపోవును. పరమేశ్వరుడు జలములందు ఇట్టి చక్రమును రచించి సర్వమున మధువును వర్షింపజేయును. దీనికొరకు ఆయనకు మన మందరమును ధన్యవాదము లర్పించవలసియుండును. ॥౬॥

ఈ దశతియందు ఇంద్రునిద్వార కృష్ణ, వృత్రుల వధ మరియు ద్యావాపృథివి మున్నగువాని జన్మముయొక్క వర్ణన యుండుటచే, ఇంద్రుని ఆహ్వానముండుటచే మరియు దానిద్వార జలములందు నిహితమైయున్న చక్రముయొక్క వర్ణనయుండుటచే ఈ దశతియొక్క విషయము పూర్వదశతి విషయముతో సాంగత్యముగలదని ఎరుగవలెను. ।౯ ॥

నాల్గవప్రపాఠకమునందలి మొదటి సగముయొక్క నాల్గవదశతి సమాప్తము.

మూడవ అధ్యాయములో పదవఖణ్డము సమాప్తమైనది.

331. Due to the cycle of creation, God circumscribes every thing from all directions and keeps the sweet waters and food etc. under His control. The rain that He drops on earth becomes milk of cows and juice in medicines and plants through His Grace only. II 9 II



పఞ్చమీ దశతిః

౩౩౨. ఋషిః - అరిష్టనేమిస్తార్క్ష్యః। దేవతా - తార్క్ష్యః।

ఛన్దః - త్రిష్టుప్। స్వరః - ధైవతః.

అథ పరమాత్మ స్తుతి సైనాపత్య శిల్పవిషయమాహ.

౨ ౩ ౨ ౩౧౨ ౩౧౨ ౩ ౧౨
౩౩౨. త్యమూ షు వాజినం దేవజూతం సహోవానం
౩౧౨ ౧౨ ౧౨ ౩౧౨౩ ౨
తరుతారం రథానామ్ । అరిష్టనేమిం పృతనాజమాశుం
౩ ౨౩ ౧౨ ౩ ౧ ౨
స్వస్తయే తార్క్ష్యమిహా హువేమ ॥ ౧ ॥

౨ ౩ ౨ ౩౧౨ ౩౧౩ ౩౨ ౩ ౧౨
ప. వి: - త్యమ్ - ఉ । సు। వాజినమ్ । దేవజూతమ్ - దేవ-జూతమ్ । సహోవానమ్ ।
౩ ౧ ౨ ౧౨ర ౧౨ర ౧౨ర ౩ ౧ ౨ ౩ ౨
తరుతారమ్ । రథానామ్ । అరిష్టనేమిమ్ - అరిష్ట-నేమిమ్ । పృతనాజమ్ । ఆశుమ్ ।
౩ ౧ ౨ ౩ ౧ ౨ ౧౨ర ౩౨ ౩
స్వస్తయే - సు - అస్తయే । తార్క్ష్యమ్ । ఇహ। హువేమ ॥ ౧ ॥

పదార్థః- ప్రథమః పరమాత్మపరః. వయమ్ **త్యమ్ ఉ** తమ్ **వాజినమ్** సర్వేషామన్నానాం ధనానాం వా స్వామినమ్, **దేవజూతమ్** దేవైర్విద్వద్భిః యోగిభిః జూతం ప్రాప్తమ్, యద్వా దేవాన్ ప్రకాశకాన్ సూర్యచన్ద్రాదీన్ మనశ్చక్షుః శ్రోత్రాదీన్ వా జూతం గతమ్, **సహోవానమ్** సహస్వన్తమ్ బలవన్తమిత్యర్థః. సహస్ శబ్దాత్ 'ఛన్దసీవనిపౌ చ వక్తవ్యౌ'. అ. ౫।౨।౧౦౯ వా... ఇత్యనేన మత్వర్థీయో వనిప్. **రథానామ్** శరీరరథానామ్ యద్వా రంహణశీలానాం పృథివీసూర్యచన్ద్రాదీనాం లోకానామ్. రథో రంహతేర్గతికర్మణః. నిరు. ౮।౧౧. **తరుతారమ్** గమయితారమ్. తౄ ప్లవనసంతరణయోః. 'గ్రసితస్కభిత...' అ. ౭। ౨।౩౪ ఇతి ఉడాగమో నిపాత్యతే. **అరిష్టనేమిమ్** అప్రతిహతదణ్డమ్. నేమిరితి వజ్రనామ. నిఘం...౨ ।౨౦. **పృతనాజమ్** పృతనానాం కామక్రోధాదిసేనానామ్ అజితారంప్రక్షేప్తారం జేతారం వా, యద్వా పృతనాః సత్య దయాదాక్షిణ్యాదిసద్గుణానాం సేనాః అజతి ప్రాపయతీతి తమ్, **ఆశుమ్** శీఘ్రకారిణమ్ **తార్క్ష్యమ్** సకల భువనవ్యాపినమ్ అభిగమనీయం వా పరమాత్మానమ్. తీర్ణేం విస్తీర్ణే జగతి క్షియతి నివసతీతి తార్క్ష్యః. యద్వా గత్యర్థాత్ తృక్షతేర్ణ్యతి తార్క్ష్యః, అభిగమనీయః పరమాత్మా. **ఇహ** అస్మాకమ్ అస్మిన్ జీవనే. సంహితాయాం 'నిపాతస్య చ' ఇతి దీర్ఘః. **స్వస్తయే** కళ్యాణార్థమ్ **సు హువేమ** సమ్యగ్ ఆహ్వయేమ. తమూషు ఇత్యత్ర 'ఇకః సుఞి' అ. ౬।౩।౧౩౪ ఇతి దీర్ఘః. 'సుఞః అ. ౮।౩। ౧౦౭' ఇతి షత్వమ్.

అథ ద్వితీయః సేనాపతిపరః. వయమ్ **త్యమ్ ఉ** తమ్ **వాజినమ్** అన్నాదిసాత్త్వికాహారమ్, బలవన్తమ్, సఙ్గ్రామకారిణం వా, **దేవజూతమ్** దేవేన రాజ్ఞా జూతం యుద్ధార్థం ప్రేరితమ్, **సహోవానమ్** సహః శత్రుపరాజయశీలం క్షాత్రం తేజః తద్వన్తమ్, **రథానామ్** యుద్ధే ఉపయుజ్యమానానాం విమానానామ్ **తరుతారమ్** ప్లవయితారమ్, **అరిష్టనేమిమ్** అక్షతరథచక్రమ్, **పృతనాజమ్** సఙ్గ్రామే స్వసేనానామ్ ప్రేరకమ్, శత్రుసేనానాం ప్రక్షేప్తారం వా, **ఆశుమ్** క్షిప్రకారిణమ్, న త్వలసమ్, **తార్క్ష్యమ్** గరుడపక్షివదాక్రాన్తారమ్, వాయువత్ స్వపక్షీయాణాం జీవనదాయినమ్ పరపక్షీయాణాం భఞ్జకం వా సేనాపతిమ్ **ఇహ** అస్మిన్ సఙ్గ్రామ కాలే **స్వస్తయే** రాష్ట్రస్య పూజితాస్తిత్వాయ. స్వస్తీ త్యవినాశినామ. అస్తిరభిపూజితః స్వస్తీతి. నిరు. ౩।౨౦. **సు హువేమ** సమ్యగాహ్వయేమ, సమ్యగుత్సాహయేమ వా.

అథ తృతీయో వాయువిద్యుత్పరః. వయమ్ **త్యమ్ ఉ** తమ్ **వాజినమ్** తీవ్రవేగమ్, **దేవజూతమ్** దేవైః శిల్పవిద్యావేత్తృభిః కుశలైః శిల్పిభిః యానాదిష ప్రేరితమ్, **సహోవానమ్** అతిశయబలయుక్తమ్, **రథానామ్** సముద్రపృథివ్యన్తరిక్షయాయినాం వాయురథానాం విద్యుద్యానానాం వా **తరుతారమ్** తరణసాధనభూతం ప్లవనసాధనభూతం వా, **పృతనాజమ్** సఙ్గ్రామికసేనానాం దేశాన్తరప్రాపణే నిమిత్తభూతమ్, సఙ్గ్రామజయసాధన భూతం వా. పృతనా ఇతి సఙ్గ్రామనామ. నిఘ. ౨।౧౭. సేనార్థే తు ప్రసిద్ధమేవ. **ఆశుమ్** యానానాం క్షి ప్రగమన హేతుభూతమ్ **తార్క్ష్యమ్** అన్తరిక్షశాయినం వాయుం విద్యుదగ్నిం వా **ఇహ** అస్మిన్ శిల్పయజ్ఞే **స్వస్తయే** సుఖాయ **హువేమ** యానాదిషు ప్రయుఞ్జీమహి. ॥ ౧ ॥

యాస్కాచార్య ఇమామృచమేవం వ్యాచష్టే - 'తార్క్ష్యస్త్వష్ట్రా వ్యాఖ్యాతః. తీర్ణే అన్తరిక్షే క్షియతి, తూర్ణమర్థం రక్షతి అశ్నోతేర్వా. తం భృశమన్నవన్తమ్. జూతిర్గతిః ప్రీతిర్వా. దేవజూతం దేవగతం దేవప్రీతం వా. సహస్వన్తమ్. తారయితారం రథానామ్. అరిష్టనేమిమ్ పృతనాజితమ్, ఆశుం స్వస్తయే తార్క్ష్యమిహ, హ్వయేమేతి కమన్యం మధ్యమాదేవమవక్ష్యత్' ఇతి. నిరు. ౧౦।౨౭.

అత్ర శ్లేషాలఙ్కారః. 'తరు - తారం' ఇత్యత్ర ఛేకానుప్రాసః. వకారరేఫాద్యావృత్తౌ చ వృత్త్యనుప్రాసః. ॥౧॥

భావార్థః- సర్వైర్ జనై రుపాసనాయజ్ఞే సకలజగద్వ్యాపీ తార్క్ష్యః పరమేశ్వరో, రాష్ట్రయజ్ఞే గరుడ- వత్ పరపక్షాక్రాన్తా సేనాపతిః, శిల్పయజ్ఞే చ కలాకౌశలసాధకో వాయుర్విద్యుదగ్నిర్వా గ్రాహ్య ఉప- యోక్తవ్యశ్చ. ॥ ౧ ॥

332. ఈ మంత్రములో పరమాత్మ స్తుతి, సేనాపతి మరియు శిల్పివిషయ మున్నది.

పదార్థము :-మొదట పరమాత్మ పక్షములో :- మనము (త్యమ్ ఉ) అట్టి (వాజినమ్) సకల ధనముల స్వామి (దేవజూతమ్) విద్వాంసులు, యోగుల ప్రాప్తి, లేక ప్రకాశకుడగు సూర్యుడు, చంద్రుడు మున్నగు మరియు మనస్సు, నేత్రములు, కర్ణములు, మున్నగువానియందు వ్యాప్తమైయున్న (సహోవానమ్) సాహసి, బలశాలి (రథానామ్) శరీరరూప రథముల, లేక గతిశీలమగు భూమండలము, సూర్యుడు, చంద్రుడు మున్నగు లోకములను (తరుతారమ్) నడుపునట్టి (అరిష్టనేమిమ్) సాటిలేని దండశక్తిగల (పృతనాజమ్) కామక్రోధాది శత్రుసైన్యములను తరిమివేయువాడు మరియు సత్యము, దయ, ఉదారతమున్నగు సద్గుణముల సైన్యములను ప్రాప్తింపజేయువాడు (ఆశుమ్) శీఘ్రకారి (తారక్ష్యమ్) విస్తీర్ణ విశ్వములో నివసించువాడు సకల భువన వ్యాపకుడునగు పరమాత్మను (ఇహ) మన ఈ జీవితమునందే (స్వస్తయే) కల్యాణముకొరకు (సు హువేమ) ఉత్తమరూపములో పిలిచికొనవలెను.

రెండవది సేనాపతి పక్షములో :- మనము (త్యమ్ ఉ) అట్టి (వాజినమ్) అన్నము మున్నగు సాత్త్వికాహారమును భుజించువారము, యుద్ధనిపుణులము (దేవజూతమ్) రాజుద్వారా యుద్ధమునకు ప్రేరితులమైన మనము (సహోవానమ్) క్షాత్ర తేజముతో (రథానామ్) యుద్ధ విమానములను (తరుతారమ్) నడుపువారు (అరిష్టనేమిమ్) దృఢమగు రథచక్రములుగల (పృతనాజమ్) సంగ్రామములో తమ సైన్యములను పంపించువారు మరియు శత్రుసైన్యములను పెరికి పారవేయువారు (ఆశుమ్) ఆలస్యరహిత శీఘ్రకారి (తారక్ష్యమ్) గరుడునివలె ఆక్రమణమొనర్చునట్టి, లేక వాయువువలె స్వపక్షమునకు జీవనము నిచ్చునట్టి మరియు శత్రుపక్షమును హతమార్చునట్టి సేనాపతిని (ఇహ) ఇట్టి యుద్ధకాలములో (స్వస్తయే) రాష్ట్రముయొక్క ఉత్తమ అస్తిత్వముకొరకు (సు హువేమ) ఉత్తమ రీతిలో పిలిచికొని ఉత్సాహపరచవలెను.

మూడవది వాయువు మరియు విద్యుత్తు పక్షములో :- మనము (త్యమ్ ఉ) అట్టి (వాజినమ్) అతివేగవంతమగు (దేవజూతమ్) శిల్ప విద్యావేత్తలు, ఉత్తమ శిల్పము ద్వార యానములు మున్నగువానియందు ప్రేరితులు (సహోవానమ్) అత్యంతశక్తివంతమగు (రథానామ్) సముద్రము, పృథివి మరియు అంతరిక్షములో నడుచునట్టి వాయుయానములు మరియు విద్యుత్తుయానములను (తరుతారమ్) నడుపు, లేక ఎగురుటలో సాధనములను (పృతనాజమ్) సంగ్రామములందు సైన్యములను దేశాంతరములకు చేర్చుటయందు సహాయకమగు, లేక యుద్ధములలో విజయమునకు సాధనభూతములగు (ఆశుమ్) యానములను తేజముగా నడుపుటయందు నిమిత్తమగు (తార్క్ష్యమ్) అంతరిక్షవాయువు మరియు విద్యుద్రూపాగ్నిని (ఇహ) ఈ శిల్పయజ్ఞములో (స్వస్తయే) సుఖముకొరకు (హువేమ) యానములు మున్నగువానియందు ప్రయోగించవలెను. ॥౧॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. 'తరు, తార' యందు ఛేకానుప్రాసము మరియు వకారము, రేఫము మున్నగువాని ఆవృత్తియందు వృత్త్యనుప్రాసము కలదు. ॥౧॥

భావార్థము :- మానవులెల్లరును ఉపాసనాయజ్ఞములో సకల జగద్వ్యాపి యగు పరమేశ్వరుని రాష్ట్రయజ్ఞములో గరుడునివలె పరపక్షాక్రాంతుడగు సేనాపతిని మరియు శిల్పయజ్ఞములో కళాకౌశల్య సాధక వాయువు మరియు విద్యుత్తును గ్రహించి ఉపయోగించుకొనవలెను. ॥౧॥

332. We call here in our hearts the Lord who is Almighty, Who is worshipped by all the wise, Who excels all, the Mover of the bodies of all like chariots, Invincible, Swift controller of all men and All - pervading. II 1 II

333. ఋషిః – భరద్వాజః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – త్రిష్టుప్। స్వరః – ధైవతః.

అథేన్ద్రనామ్నా పరమాత్మనో నృపతేశ్చాహ్వానయోగ్యత్వం దర్శయతి.

3 2 3 1 2 3 2 3 2 3
333. త్రాతారమిన్ద్రమవితారమిన్ద్రం

1 2 3 2 3 2 3 1 2
హవేహవే సుహవం శూరమిన్ద్రమ్।

3 2ఉ 3 1 2 3 1 2ర 3 2
హువే ను శక్రం పురుహూతమిన్ద్రమిదం

3 23 1 2 3 1 2
హవిర్మఘవా వేత్విన్ద్రః ॥ ౨ ॥

ప.విః– త్రాతారమ్ – ఇన్ద్రమ్ । అవితారమ్ – ఇన్ద్రమ్ । హవే హవే – హవే –హవే । సుహవమ్ – సు–హవమ్ । శూరమ్ । ఇన్ద్రమ్ । హువే । ను । శక్రమ్ । పురుహూతమ్ – పురు–హూతమ్ । ఇన్ద్ర మ్ । ఇదమ్ । హవిః । మఘవా । వేతు । ఇన్ద్రః ॥ ౨ ॥

పదార్థః- అహమ్ **త్రాతారమ్** ఆపద్భ్య స్త్రాణకర్తారమ్ **ఇన్ద్రమ్** శత్రువిదారకం జగదీశ్వరం రాజానం వా, **అవితారమ్** సుఖాదిప్రదానేన పాలయితారమ్ **ఇన్ద్రమ్** ఐశ్వర్యశాలినం జగదీశ్వరం రాజానం వా ! **హవే హవే** సఙ్గ్రామే- సఙ్గ్రామే సఙ్కటే - సఙ్కటే **సుహవమ్** ఆహ్వాతుం సుశకమ్, **శూరమ్** శూరవీరమ్ **ఇన్ద్రమ్** సహాయకం జగదీశ్వరం రాజానం వా, **శక్రమ్** శక్తిశాలినమ్ **పురుహూతమ్** బహుస్తుతం బహుభిరాహూతం వా **ఇన్ద్రమ్** అవిద్యాదిదుఃఖభఞ్జకం జగదీశ్వరం రాజానం వా, **ను** క్షిప్రమ్ **హువే** ఆహ్వయామి. హ్వేఞ్ ధాతోశ్ఛాన్దసం సమ్ప్రసారణజం రూపమ్. సః **మఘవా** ప్రశస్తధనః **ఇన్ద్రః** జగదీశ్వరో రాజా వా **ఇదమ్** మయా దీయమానమ్ **హవిః** ఆత్మసమర్పణరూపం రాజదేయకరరూపం వా హవ్యమ్ **వేతు** వ్యాప్నోతు స్వీకరోతు. వీ గతివ్యాప్త్యాదిషు పఠితః. తస్యేదం లోటి రూపమ్. ॥ ౨ ॥

అత్ర అర్థశ్లేషాలఙ్కారః. విశేషణానాం సాభిప్రాయత్వాత్ పరికరాలఙ్కారోఽపి. 'ఇన్ద్రమ్' ఇత్యస్య చతుష్కృత్వః పునరుక్తిరిన్ద్రస్య బహుక్షమత్వమ్ అన్యవిలక్షణతయాఽఽహ్వానయోగ్యత్వం చ ద్యోతయతి. నిరర్థకస్య 'తారమిన్ద్రం' ఇత్యస్య ద్విశః, 'రమిన్ద్రం' ఇత్యస్య త్రిశః, 'మిన్ద్ర' ఇత్యస్య చతుశ్శ ఆవృత్తేర్యమకాలఙ్కారః. 'హవే, హవే, హవం, హవం, హువే, హవి' ఇతి వృత్త్యనుప్రాసః. 'తాతారమ్, అవితారమ్', 'ఇన్ద్రమ్, శక్రమ్, పురుహూతమ్' ఇత్యత్ర చ పునరుక్తవదాభాసః. ॥ ౨ ॥

భావార్థః- సర్వైర్విపత్త్రాతా సుపాలకః సుఖాహ్వానో బహుజనవన్దితః శూరః పరమేశ్వరో నృపతి- శ్చాత్మకల్యాణాయ జనకల్యాణాయ చ వరణీయః. పరమేశ్వరాయాత్మసమర్పణం నృపతయే చ కరప్రదానమపి నియమతో విధేయమ్. ॥ ౨ ॥

333. ఈ మంత్రములో పరమాత్మ మరియు రాజు నాహ్వానించుకొనదగినవారై యుందురు.

పదార్థము :-నేను (త్రాతారమ్) ఆపదలనుండి తరింపజేయువానిని (ఇంద్రమ్) ఐశ్వర్యశాలియగు జగదీశ్వరుడు మరియు రాజును (హవే హవే) ప్రతి సంగ్రామములో, ప్రతి సంకటములలో (సుహవమ్) సరళపూర్వకముగ పిలిచికొనదగిన (శక్రమ్) శక్తిశాలి (పురుహూతమ్) అధికముగ స్తుతింపబడిన, లేక అనేకులచే పిలిచికొనదగిన (ఇన్ద్రమ్) అజ్ఞానము, దుఃఖములు మున్నగువానిని తొలగించునట్టి జగదీశ్వరుడు మరియు రాజును (ను) శీఘ్రముగనే (హువే) పిలిచికొందును (సః) అట్టి (మఘవా) ప్రశస్తమగు ధనముగల (ఇన్ద్రః) జగదీశ్వరుడు మరియు రాజు (ఇదమ్) ఇట్టి నా ద్వార ఈయబడుచున్న (హవిః) ఆత్మసమర్పణ రూప, లేక రాజసుంకమురూప హవిస్సును (వేతు) స్వీకరించుగాక!॥౨॥

ఈ మంత్రములో అర్థ శ్లేష అలంకారముగలదు. విశేషణముల సాభిప్రాయముండుటచే పరికరాలంకారము కూడ యున్నది. ఇన్ద్ర శబ్దము నాల్గు సార్లు పునరుక్తి దాని బహూక్షనుతను మరియు ఇతరులచే విలక్షణ ఆహ్వానయోగ్యతను ద్యోతకమొనర్చుచున్నది. నిరర్థక 'తారమిన్ద్రమ్' రెండుసార్లు, 'రామిన్ద్రమ్' అనునది మూడు సార్లు 'మిన్ద్ర' అనునది నాల్గుసార్లు ఆవృత్తి యగుటవల్ల యమకాలంకారమైనది. ఇదే విధముగ 'హవే, హవే', 'హవం, హవమ్' హువే, హవి' ల యందు వృత్త్యానుప్రాసము గలదు. త్రాతారమ్, అవితారమ్ లలో మరియు ' ఇన్ద్రమ్, శక్రమ్, పురుహూతమ్'లలో పునరుక్త వదాభాసము గలదు. ॥౨॥

భావార్థము :- విపత్త్రాత, శుభపాలనకర్త, సుఖముగ ఆహ్వానమొనర్చుకొనదగిన, అనేకులచే వందితుడు, శూరపరమేశ్వరుడు, రాజుయొక్క ఆత్మకల్యాణము మరియు జనకల్యాణముకొరకు ఎల్లరును ఆయనను ప్రార్థించవలెను. తోడ్తో పరమేశ్వరునకు ఆత్మసమర్పణము మరియు రాజు కప్పము కూడ నియమముగా సమర్పణ మొనర్చుచుండవలెను. ॥౨॥

333. I Call on God the Protector. God the Lover who deserves to be specially invoked at the time of every struggle (internal as well as external). I remember God the Almighty who is adored by all people. May the Lord be gracious enough to accept our present of devotion offered to Him. II 2 II

333౪. ఋషిః - వసుక్రో విమదో వా। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - త్రిష్టుప్। స్వరః - ధైవతః.

అథ కీదృశం పరమేశ్వరం రాజానం వా వయం యజామహే ఇత్యాహ.

౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩
33౪. యజామహ ఇన్ద్రం వజ్రదక్షిణం

౧ ౨ ౩ ౨ ౧ ౨
హరీణాం రథ్యాం౩ వివ్రతానామ్ ।

౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧
ప్ర శ్మశ్రు భిర్దోధువదూర్ధ్వధా భువద్వి

౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
సేనా భిర్భయమానో వి రాధసా ॥ 3 ॥

౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర 3 ౧ ౨ర
ప. వి:- యజామహే । ఇన్ద్రమ్ । వజ్ర దక్షిణమ్ - వజ్ర - దక్షిణమ్ । హరీణామ్ ।

3 ౨ ౧ ౨ర 3 ౨ ౧ ౨ర ౧ ౨ర 3 ౧ ౨ 3
రథ్యమ్ । వివ్ర తానామ్ - వి-వ్రతానామ్ । ప్ర । శ్మశ్రు భిః । దోధువత్ । ఊర్ధ్వథా । భువత్ ।

౧ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర
వి । సేనా భిః । భయమానః । వి । రాధసా ॥ 3 ॥

పదార్థః-ప్రథమః పరమాత్మపరః. వయమ్ **వజ్రదక్షిణమ్** వజ్రః న్యాయదణ్డః దక్షిణః సతతజాగరూకో యస్య తమ్, **వివ్రతానామ్** వివిధకర్మణామ్. వ్రతమితి కర్మనామ. నిఘం. ౨।౧. **హరీణామ్** ఆకర్షణశక్తియుక్తానాం గతిమతాం సూర్యచన్ద్రనక్షత్రపృథివ్యాదిలోకానామ్ **రథ్యమ్** వోఢారమ్. రథం వహతీతి రథ్యః. 'తద్వహతి రథయుగప్రాసఙ్గమ్. అ. ౪।౪।౭౬' ఇతి యత్. **ఇన్ద్రమ్** సర్వద్రష్టారం పరమాత్మానమ్ **యజామహే** పూజయామః. సః **శ్మశ్రుభిః** సూర్యకిరణైః. శ్మశ్రు లోమ శ్మని శ్రితం భవతి ఇతి నిరుక్తమ్ 3 ।౫. యథా శ్మని శరీరే శ్రితత్వాన్ముఖలోమాని శ్మశ్రూణ్యుచ్యన్తే, తథైవ ఆదిత్యశరీరే శ్రితత్వాత్ తద్రశ్మయోఽపి శ్మశ్రూణీత్యధ్యవసేయమ్. **ప్ర దోధువత్** రోగాదీన్ భృశం పునః పునః ప్రకమ్పయన్. ధూఞ్ కమ్పనే ధాతోర్యఙ్ లుగన్తాచ్ఛతరి రూపమ్. **ఊర్ధ్వథా** సర్వత ఊర్ధ్వః సః **సేనాభిః** చమూభిరివ విద్యమానాభిః స్వశక్తిభిః **భయమానః** దుర్జనాన్ భీషయన్ బిభేతేరన్తర్ణీతణ్యర్థః ప్రయోగోఽయం జ్ఞేయః. **విభువత్** విభవతి సర్వోత్కర్షేణ వర్తతే, కిఞ్చ **రాధసా** ఐశ్వర్యేణ. రాధ ఇతి ధననామ. నిఘం...౨।౧౦. **వి** విభువత్, సర్వోత్కర్షేణ వర్తతే.

అథ ద్వితీయో రాజప్రజాపరః. **వయమ్** రాష్ట్రవాసినః ప్రజాజనాః **వజ్రదక్షిణమ్** వజ్రః వజ్రవద్ దృఢాని శస్త్రాస్త్రాణి దక్షిణే హస్తే యస్య తమ్. దక్షిణో హస్తో దక్షతేరుత్సాహకర్మణః, నిరు. ౧।౭. వజ్రశబ్దో రన్ ప్రత్యయాన్తత్వాద్ నిత్స్వరేణాద్యుదాత్తః. బహువ్రీహౌ పూర్వపదప్రకృతిస్వరః. **వివ్రతానామ్** వివిధకర్మణామ్ **హరీణామ్** అగ్నివాయువిద్యుతాం సూర్యరశ్మీనాం చ **రథ్యమ్** అగ్నియానేషు వాయుయానేషు విద్యుద్యానేషు సౌరయానేషు చ ప్రయోక్తారమ్ **ఇన్ద్రమ్** శూరం రాజానం సేనాధ్యక్షం వా **యజామహే** సత్కుర్మహే. శత్రూన్ **శ్మశ్రుభిః** దోధువత్ ముఖలోమభిః ప్రకమ్పయన్' శత్రూన్ పరాజిత్య తేషాం ముఖలోమాని అధః కుర్వన్, తద్గర్వం చూర్ణయన్నిత్యర్థః 'అక్ష్ణా కాణయన్' 'పాదేన ఖఞ్జయన్' ఇతివత్ ప్రయోగోఽయమ్. **ఊర్ధ్వథా** ఊర్ధ్వః **భువత్** భవతి. కిఞ్చ **సేనాభిః** స్వకీయాభిర్దుర్దాన్తాభిః చమూభిః **భయమానః** శత్రూన్ భీషయన్ **వి భువత్** విజయతే, **రాధసా** ఐశ్వర్యేణ చ **వి** విభువత్ వైభవయుక్తో జాయతే. ॥ 3 ॥

అత్ర శ్లేషాలఙ్కారః. ॥ 3 ॥

భావార్థః-దుష్టేషు పాపేషు చోద్యతదణ్డో, న్యాయకారీ, సర్వేషాం లోకానాం నియమేన స్వస్వపరిధౌ సూర్యం పరితశ్చ భ్రమయితా, శౌర్యాదిషు సర్వాతిశాయీ

పరమేశ్వరో యథా సర్వైర్జనైః పూజనీయస్తథైవ బహుభిః శస్త్రాస్త్రైర్యుక్తో, రాష్ట్రే విమానాదియానానాం ప్రబన్ధకర్తా, సేనాభిః శత్రూణాం పరాజేతా సేనాధ్యక్షో నృపతిశ్చాపి ప్రజాభిః సమ్మాననీయః. ॥ 3 ॥

334. ఈ మంత్రములో మనమెట్టి పరమాత్మను మరియు రాజును పూజించవలెను మరియు సత్కరించవలెనను విషయము కలదు.

పదార్థము :-మొదట పరమాత్మపక్షములో :- (వజ్రదక్షిణమ్) ఎవని న్యాయరూపదండనము నిరంతరము జాగ్రుతిరూపమున నుండునో (వివ్రతానామ్) వివిధ కర్మలలోగూడ (హరీనామ్) ఆకర్షణ శక్తిగల గతిమయ సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు, పృథివి మున్నగు లోకముల (రథ్యమ్) మహారథి (ఇన్ద్రమ్) సర్వద్రష్టయగు పరమాత్మను (యజామహే) పూజించవలెనో అట్టి (శ్మశ్రుభిః) సూర్యకిరణముల ద్వారా (ప్ర దోధువత్) రోగములు మున్నగువానిని అతిగా, మరల మరల ప్రకంపన మొనర్చివేయును (ఊర్ధ్వధా) సర్వోన్నతుడగు ఆయన (సేనాభిః) సైన్యములవలె నున్న తన శక్తులచే (భయమానః) దుర్జనులను భయభీతుల నొనర్చుచు (వి భువత్) వైభవశాలిగ నున్నాడు. మరియు (రాధసా) ఐశ్వర్యములతో (వి) వైభవశాలియై యున్నాడు.

రెండవది రాజు మరియు ప్రజల పక్షములో :- రాష్ట్రవాస ప్రజలమగు మేము (వజ్రదక్షిణమ్) కుడిచేతిలో వజ్రమువంటి దృఢమగు శస్త్రాస్త్రములను ధారణమొనర్చునట్టి (వివ్రతానామ్) వివిధ కర్మలుగల (హరీణామ్) అగ్ని, వాయువు, విద్యుత్తు మరియు సూర్యకిరణములను (రథ్యమ్) అగ్నియానములు, వాయుయానములు, విద్యుత్తుయానములు మరియు సూర్యతాపముచే నడుచునట్టి యానములలో యుక్తమొనర్చునట్టి (ఇన్ద్రమ్) శూరవీరుడగురాజు మరియు సైన్యాధ్యక్షుని (యజామహే) సత్కార మొనర్చెదము. వారు శత్రువుల (శ్మశ్రుభిః దోధువత్) మీసములను క్రిందికిదింపుచు, అనగా వారి గర్వమును పతనమొనర్చుచు (ఊర్ధ్వధా) ఉన్నతి (భువత్) యగును. అలాగే (సేనాభిః) బలాఢ్యులైన తన సేనలతో (భయమానః) శత్రువులను భయభీతులను చేయుచుందురు (వి భువత్) విజయశీలురగుచుందురు మరియు (రాధసా) ఐశ్వర్యములతో (వి) వైభవశాలియగును. ॥3॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. ॥3॥

భావార్థము :- దుష్టులు మరియు పాపాత్ములయెడ దండధారి, న్యాయకారి, లోకములన్నింటిని నియమముగా తమ తమ పరిధిలో మరియు సూర్యుని నలుదిశలకు త్రిప్పుచుండునట్టి, శౌర్యము మున్నగు గుణములందు అందరికన్న గొప్పవాడైయున్న పరమేశ్వరుడు ఎటుల సకల జనులచే పూజనీయుడై యున్నాడో అటులనే అనేక శస్త్రాస్త్రములచే సుసజ్జితుడై రాష్ట్రములో విమానములు మున్నగు యానముల ప్రబంధకర్తలగు సైన్యముల ద్వారా శత్రువులను పరాజయమొనర్చునట్టి సేనాధ్యక్షుడు, లేక రాజు ప్రజలందరి ద్వారా సమ్మాననీయులైయుందురు. ॥3॥

334. We Worship God Who efficiently wards off obstacles, holding the thunderbolt of justice in His Hand (so to speak,) and Who is the controller of minds with various intentions. By His might, He terrifies the forces of evil, keeping His devotees away from all sin, Himself being above all evil. He creates dread in the minds of the wicked. II 3 II

౩౩౫. ఋషిః – విశ్వామిత్రః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – త్రిష్టుప్। స్వరః – ధైవతః.

పునః స పరమేశ్వరో రాజా వా కీదృశోఽస్తీత్యాహ.

౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨
౩౩౫. సత్రాహణం దాధృషిం తుమ్రమిన్ద్రం

౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨
మహామపారం వృషభం సువజ్రమ్ ।

౨ ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ఉ ౩
హన్తా యో వృత్రం సనితోత వాజం

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
దాతా మఘాని మఘవా సురాధాః ॥ ౪ ॥

౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨
ప. వి:– సత్రాహణమ్ – సత్రా –హణ మ్ । దాధృషిమ్ । తుమ్రమ్ । ఇన్ద్ర మ్ । మహామ్ ।
౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ర ౧ ౨ర ౩ ౨
అపారమ్ – అ –పారమ్ । వృషభమ్ । సువజ్రమ్ – సు – వజ్ర మ్ । హన్తా । యః । వృత్రమ్ ।
౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
సని తా – ఉత । వాజ మ్ । దాతా । మఘాని । మఘవా। సురాధాః – సు – రా ధాః ॥ ౪ ॥

పదార్థః- వయమ్ **సత్రాహణమ్** సత్యేన అసత్యస్య హన్తారమ్. సత్రా ఇతి సత్యనామ. నిఘం... ౩ । ౧౦. **దాధృషిమ్** భృశం పాపానాం పాపినాం చ ధర్షకమ్, భృశం ప్రగల్భం వా. అత్ర ధృష ప్రసహనే, ఞిధృషా ప్రాగల్భ్యే ఇతి వా ధాతోః 'కికినావుత్సర్గశ్ఛన్దసి సదాదిభ్యో దర్శనాత్. అ. ౩ । ౨ । ౧౭౧' వా... ఇత్యనేన కిన్ ప్రత్యయో లిడ్వచ్చ. నిత్యాదాద్యుదాత్తత్వమ్. **తుమ్రమ్** శుభకర్మసు ప్రేరకమ్, **మహామ్** మహాన్తమ్, **అపారమ్** అనన్తవిద్యమ్ అనన్తపరాక్రమం వా **వృషభమ్** సుఖవర్షకమ్, **సువజ్రమ్** ఉత్కృష్టదణ్డమ్ **ఇన్ద్రమ్** అధర్మావిద్యాదివిదారకం పరమాత్మానం రాజానం వా **యజామహే** పూజయామః సత్కుర్మో వా. మఘవా ఐశ్వర్యవాన్, **సురాధాః** ఉత్కృష్టన్యాయధర్మధనః **యః** పరమాత్మా రాజా వా **వృత్రమ్** విఘ్నభూతం శత్రుమ్ **హన్తా** హింసితా, **ఉత** అపి చ **వాజమ్**

అన్నబలవిజ్ఞానాదికమ్ **సనితా** సంవిభక్తా, **మఘాని** ధనాని చ **దాతా** దానకర్తా భవతి. అత్ర హన్తా, సనితా, దాతా ఇత్యేతేషాం తృన్నన్తత్వాత్ వృత్రం, వాజం, మఘాని ఇత్యత్ర 'న లోకావ్యయనిష్ఠా-ఖలర్థతృనామ్. అ. ౨।౩।౬౯' ఇతి షష్ఠ్యభావే ద్వితీయైవ భవతి. నిత్త్వాదేవాద్యుదాత్తః స్వరః. ॥ ౪ ॥

అత్ర 'యజామహే' ఇతి పూర్వస్మాన్మన్త్రాదాకృష్యతే. అర్థశ్లేషోఽలఙ్కారః పరికరశ్చ. 'న్తా, నితా' 'మఘా, మఘు' ఇత్యత్ర ఛేకానుప్రాసః. మకారస్య తకారస్య చాసకృదావృత్తౌ వృత్త్యనుప్రాసః. ॥ ౪ ॥

భావార్థః- సర్వై రాష్ట్రవాసిభిః ప్రజాజనైర్మన్త్రోక్త గుణవిభూషితః పరమాత్మా పూజనీయో రాజా చ సత్కర్తవ్యః. ॥ ౪ ॥

33౫. మరల ఈ మంత్రములో పరమేశ్వరుడు మరియు రాజు ఎట్లుందురను విషయము కలదు.

పదార్థము :- మనము (సత్రాహణమ్) సత్యముచే అసత్యమును ఖండించువాడు (దాధృషిమ్) పాపములను మరియు పాపాత్ములను అత్యంతముగ తిరస్కరించువాడు, లేక అత్యంత ప్రతిభావంతుడు (తుమ్రమ్) శుభకర్మలలో ప్రేరణ నొనర్చువాడు (మహామ్) మహా గొప్ప (అపారమ్) అపారమగు, అనగా అనంతమగు విద్య మరియు పరాక్రమశాలి (వృషమ్) సుఖములను వర్షింపజేయువాడు (సువజ్రమ్) ఉత్కృష్టమగు దండశక్తిగల (ఇన్ద్రమ్) అధర్మము అవిద్యలుమున్నగువానిని తొలగించునట్టి పరమాత్మ మరియు రాజును (యజామహే) పూజ మరియు సత్కారముల నొనర్చవలెను (మఘవా) ఐశ్వర్యశాలి (సురాధాః) ఉత్కృష్టమగు న్యాయము మరియు ధర్మరూపధనముగలవాడు (యః) ఏ పరమాత్మ మరియు రాజు (వృత్రమ్) విఘ్నములనొనర్చు శత్రువులను (హన్తా) హతమొనర్చువాడో (ఉత) మరియు (వాజమ్) అన్నము, బలము, విజ్ఞానము మున్నగువానిని (సనితా) విభజించునో, అట్టివారు (మఘాని) ధనముల (దాతా) ఇచ్చువారలైయుందురు. ॥౪॥

ఈ మంత్రములో 'యజామహే' అను క్రియాపదము పూర్వమంత్రమునుండి వచ్చినది. అర్థ శ్లేష మరియు పరికరాలంకారము గలదు. 'న్తా, నితా' మరియు 'మఘా, మఘు' లందు ఛేకానుప్రాసము మరియు మకార, త కారములు అనేకసార్లు ఆవృత్తియందు వృత్త్యనుప్రాసము గలదు. ॥౪॥

భావార్థము :- రాష్ట్రవాసులగు ప్రజలెల్లరును మంత్రోక్తగుణములచే విభూషితులగు పరమాత్మను పూజించవలెను. మరియు రాజును సత్కరించవలెను. ॥౪॥

335. We worship God who slays all sins and subdues all, impelling the wise being Supreme, Un-equalled and Great Holder of the thunderbolt (of knowledge and justice) showering peace and happiness, upon His devotees. He destroys all darkness of ignorance, is Giver of knowledge and strength, being the bounteous Lord of the universe, to be worshipped earnestly by all. II 4 II

౩౩౬. ఋషిః - విశ్వామిత్రః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - త్రిష్టుప్। స్వరః - ధైవతః.

అథ పరమాత్మనో నృపతేశ్చ సాహాయ్యేన వయం కిం కుర్యామేత్యాహ.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩
౩౩౬. యో నో వనుష్యన్నభిదాతి మర్త ఉగణా వా

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర ౩
మన్యమానస్తురో వా। క్షిధీ యుధా శవసా వా

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
తమిన్ద్రా భీ ష్యామ వృషమణస్త్వో తాః ॥ ౫ ॥

౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩
ప. విః- యః। నః। వనుష్యన్। అభిదాతి - అభి -దాతి। మర్తః। ఉగణా - ఉ -గణా।
౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩
వా। మన్యమానః। తురః। వా। క్షిధీ। యుధా। శవసా। వా। తమ్। ఇన్ద్ర। అభి। స్యామ।
౧ ౨ర ౩
వృషమణః - వృష - మనః। త్వో తాః - త్వా -ఊతాః ॥ ౫ ॥

పదార్థః- **యః మర్తః** యో మనుష్యః **వనుష్యన్** క్రుధ్యన్. వనుష్యతిః క్రుధ్యతికర్మా. నిఘం. ౨।౧౨. అపి చ **ఉగణా వా** ఉద్యతసైన్యో వా ఉద్యతాయుధగణో వా. ఉగణా ఉద్యతగణః? ఉ ఇతి ఉత్ ఇత్యర్థే వర్తతే. పృషోదరాదిత్వాన్మధ్యమపదలోపః. 'సుపాం సులుక్.... అ. ౭।౧।౩౯' ఇతి ప్రథమైకవచనస్యాకారాదేశః. **మన్యమానః** అభిమన్యమానో వా. యద్వా **ఉగణా** స్వకీయా ఉద్యతాయుధగణాః సేనాః **మన్యమానః** బహు మన్యమానః ఇతి వ్యాఖ్యేయమ్. యాః సేనా అభీత్వరీరావ్యాధినీరుగణా ఉత. యే స్తేనా యే చ తస్కరాస్తాంస్తే అగ్నేఽపి దధామ్యాస్యే. య. ౧౧।౭౭ ఇతి ప్రామాణ్యాత్. **తురః** సత్వరో యమోఽపి భూత్వా. తుర త్వరణే. తుర ఇతి యమనామ, తరతేర్వా త్వరతేర్వా, త్వరయా తూర్ణగతిర్యమః. నిరు. ౧౨।౧౪. **నః** అస్మాన్ **అభిదాతి** హినస్తి. దాప్ లవనే అదాదిః. హే **ఇన్ద్ర** శత్రువిదారక పరమాత్మన్ రాజన్ వా! **తమ్** మనుష్యమ్, త్వమ్, **యుధా** యుద్ధేన **శవసా వా** బలేన వా. శవ ఇతి బలనామ. నిఘం...౨।౯. **క్షిధి** క్షపయ. క్షి క్షయే ఇత్యస్య ఛాన్దసం రూపమిదమ్. అజీతశ్చ అ. ౬।౪।౧౧౩ ఇతి హేర్ధిః. 'అన్యేషామపి దృశ్యతే అ. ౬।౩।౧౩' ఇతి దీర్ఘః. పాదాదిత్వాన్నిఘాతాభావః. హే **వృషమణః** వృషం బలవద్ మనో యస్య తాదృశ పరమాత్మన్ రాజన్ వా! **త్వోతాః** త్వద్రక్షితాః వయమ్ తమ్ **అభిష్యామ** అభిభవేమ, పరాజయేమహి. సంహితాయామ్ అభి ఇత్యత్ర 'నిపాతస్య చ' అ. ౬।౩।౧౩౬ ఇతి దీర్ఘః. 'ష్యామ' ఇత్యత్ర 'ఉపసర్గప్రాదుర్భ్యామస్తిర్యచ్పరః. అ. ౮।౩।౮౭' ఇతి షత్వమ్ ॥ ౫ ॥

భావార్థః-యో రిపుర్మహతీం సేనామాదాయ స్వబలమభిమన్యమానః సన్ సజ్జనానుద్వేజయేత్ తం తే పరమాత్మనః పురుషార్థప్రేరణయా నృపస్య సాహాయ్యేన చ యుద్ధే పరాభవేయుః. ॥ ౫ ॥

౩౩౬. ఈ మంత్రములో పరమాత్మ మరియు రాజు సహాయముచే మనమేమిచేయవలెనను విషయముండును.

పదార్థము :-(యః మర్తః) ఏ మనుష్యులు (మనుష్యన్) క్రోధతత్త్వముచే (ఉగణా వా) సైన్యములు మరియు ఆయుధములను సేకరించుకొని (మన్యమానః) అభిమానము నింపుకొని, లేక (ఉగణా) తన శస్త్రాస్త్రములచే సజ్జితులైయున్న సైన్యములను (మన్యమానః) గొప్పవాడనని తలచుచు (తురః) శీఘ్రకారి మరియు అపరయమరాజుగానై (నః) మమ్ము (అభిదాతి) హింసించుటకు సిద్ధమగుదురో (ఇన్ద్ర) శత్రువిదారకులకు ఓ పరమాత్మా! మరియు రాజా! (తమ్) అట్టి దుష్టులను (త్వమ్) మీరు (యుధా) యుద్ధములో మరియు (శవసా వా) బలముచే (క్షిధి) అట్టివారిని నష్టమొనర్చివేయుడు (వృషమణః) శక్తివంతమైన మనస్సుగల ఓ పరమాత్మా! మరియు రాజా! (త్వోతాః) మీచే రక్షింపబడుచున్న మేము వారిని (అభిస్యామ) పరాజయుల నొనర్చెదము.॥౫॥

భావార్థము :-వైరులగు శత్రువులు విశాలసైన్యములను దీసికొని తమ బలముపై గర్వించుచు, అభిమానముతో సజ్జనులను ఉద్విగ్నమొనర్చినచో, వారిని పరమేశ్వరునిచే పురుషార్థమును గురించి ప్రేరణను పొంది, రాజు సహాయముచే యుద్ధములో పరాజయుల నొనర్చవలెను.॥౫॥

336. O God! Who ever either single or with a band of followers lies in wait or approaches us with the idea of killing us, deeming himself a giant or a hero, but being cruel and hard hearted with rage, let us overcome him by bodily strength or with weapons, being heroic and manly-souled under Thy protection. II5II

౩౩౭. ఋషిః – విశ్వామిత్రః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – త్రిష్టుప్। స్వరః – ధైవతః.

అథేన్ద్రస్య పరిచయః ప్రస్తూయతే.

౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨
౩౩౭. యం వృత్రేషు క్షితయః స్పర్ధమానా యం యుక్తేషు

౩ ౧ ౨ ౩ ౧ ౨ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ర౩
తురయన్తో హవన్తే। యం శూరసాతా యమపాముపజ్మన్

౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
యం విప్రాసో వాజయన్తే స ఇన్ద్రః ॥ ౬ ॥

౨ ౩౧౨ ౩౧౨ ౧౨ర ౩ ౧౨ ౩౧౨
ప. వి:- యమ్ । వృత్రేషు। క్షితయః। స్పర్ధమానాః । యమ్ । యుక్తేషు । తురయన్తః ।
౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౩౨ ౧౨ర ౧౨ర
హవన్తే । యమ్ । శూర సాతా - శూర - సాతా । యమ్ । అపామ్ । ఉప జ్మన్ - ఉప -
౩ ౨ ౧ ౨ర ౩ ౧ ౨ ౧ ౨ర
జ్మన్ । యమ్ । విప్రా సః - వి-ప్రాసః । వాజయన్తే । సః । ఇన్ద్రః ॥ ౬ ॥

పదార్థః- ప్రథమో రాజపరః. **వృత్రేషు** అవిద్యా భ్రష్టాచారాదిషు వ్యాప్తేషు **స్పర్ధమానాః** విజిగీషమాణాః **క్షితయః** ప్రజాజనాః. క్షితయ ఇతి మనుష్యనామసు పఠితమ్. నిఘం...౨।౩. **యం హవన్తే** యం జననాయకమ్ ఆహ్వయన్తి, **యుక్తేషు** ఆరబ్ధేషు కేషుచిన్మహత్సు కర్మసు **తురయన్తః** కార్యసిద్ధ్యర్థం త్వరమాణాః ప్రజాజనాః **యం హవన్తే** యం కార్యసాధకమ్ ఆహ్వయన్తి, **శూరసాతా** శూరాణాం వీరక్షత్రియాణాం సాతిః విజయప్రాప్తిర్యస్మిన్ తస్మిన్ సంగ్రామే ఉపస్థితే సతి. శూరసాతౌ ఇతి సంగ్రామనామసు పఠితమ్. నిఘం...౨. ౧౭. **యమ్ హవన్తే** యం వీరమ్ ఆహ్వయన్తి, **అపామ్** కుల్యాసరోవరాదీనామ్ **ఉపజ్మన్** ఉపజ్మని ఉపప్రాప్తౌ. ఉప పూర్వాజ్జమతేర్గతికర్మణ ఏతద్ రూపమ్. నిమిత్తార్థే సప్తమీ. 'సుపాం సులుక్. అ. ౭ । ౧ । ౩౯' ఇతి సప్తమ్యా లుక్. **యం హవన్తే** యం రాష్ట్రనిర్మాతారమ్ ఆహ్వయన్తి, **విప్రాసః** జ్ఞానినో బ్రాహ్మణాః **యం వాజయన్తే** యం స్వపరామర్శదానేన బలినం కుర్వన్తి. **సః** అసౌ దుఃఖవిదారకః సుఖప్రదో రాజా **ఇన్ద్రః** ఇన్ద్రః ప్రోచ్యతే..

అథ ద్వితీయః పరమాత్మపరః. **వృత్రేషు** యోగమార్గే వ్యాధిస్త్యానసంశయప్రమాదాలస్యాదిషు విఘ్నేషు ఉపస్థితేషు **స్పర్ధమానాః** తాన్ విజిగీషమాణాః యోగిజనాః **యం హవన్తే** యం సహాయకమ్ ఆహ్వయన్తి, **యుక్తేషు** ఇన్ద్రియమనః ప్రాణాదిషు యోగయుక్తేషు సత్సు **తురయన్తః** యోగసిద్ధ్యర్థం త్వరమాణాః యోగినః **యం హవన్తే** యం సిద్ధిప్రదాతారమ్ ఆహ్వయన్తి, **శూర సాతా** ఆభ్యన్తరే దేవాసురసంగ్రామే ఉపస్థితే **యం హవన్తే** యం విజయప్రదాతారమ్ ఆహ్వయన్తి, **అపామ్** ప్రాణానామ్. ప్రాణా వా ఆపః. తై. ౩।౨।౫।౨, తా. బ్రా. ౯।౯।౪. ఆపో వై ప్రాణాః. శ. బ్రా. ౩।౮।౨।౪. ఇతి ప్రామాణ్యాత్. **ఉపజ్మన్** ఊర్ధ్వోర్ధ్వచక్ర- చఙ్క్రమణనిమిత్తాయ **యం హవన్తే** యం యోగక్రియాసు సహాయకమ్ ఆహ్వయన్తి, **యమ్** యం చ **విప్రాసః** జ్ఞానినో యోగిజనాః **వాజయన్తే** అర్చన్తి. వాజయతిః అర్చతికర్మా. నిఘం. ౩।౧౪. **సః** అసౌ ధారణాధ్యాన సమాధిలభ్యః పరమేశ్వరః **ఇన్ద్రః** ఇన్ద్రః ఉచ్యతే ॥ ౬ ॥

అత్ర శ్లేషాలఙ్కారః. ॥ ౬ ॥

భావార్థః-వేదేష్విన్ద్రనామ్నా యస్య బహుశో వర్ణనం వర్వర్తి స ఖలు విఘ్నవిదారకః, ప్రారబ్ధకార్యేషు సిద్ధిప్రదాయకో, దేవాసురసంగ్రామేషు విజయప్రదాతా, జలధారాణాం ప్రవాహయితా, విప్రాణాం స్తుతిపాత్రభూతో బ్రహ్మణ్డే పరమేశ్వరో రాష్ట్రే వా రాజా విద్యతే. తయోర్యథాయోగ్యముపాసనయా ప్రార్థనయా సత్కారేణ చాభీష్టలాభాః సర్వైః తాభ్యాం ప్రాప్తవ్యాః ॥ ౬ ॥

అత్ర ఇన్ద్రస్యాతిభక్తతయా ఇన్ద్రరూపమాస్థితః అసురైర్గృహీతో హన్యమానః వామదేవః ఆహ ఇతి వివరణకృత్ స్వకల్పనాప్రసూతమితివృత్తం ప్రోవాచ. తాదృశమేవేతివృత్తం గృత్సమదేన ఋషిణా దృష్టస్య ఋగ్వేదీయస్య 'స జనాస ఇన్ద్రః' ఇతీన్ద్రపరిచయం ప్రస్తావనస్య ద్వితీయమణ్డలస్థద్వాదశసూక్తస్య విషయే గృత్సమదనామ్నా కైశ్చిత్ కల్పితమస్తి, యత్ సాయనీయే ఋగ్వేదభాష్యే సముద్ధృతం విలోక్యతే. తత్సర్వం న ప్రామాణికం, కిన్తు కథాకారాణాం లీలా విలసితమేవేతి మన్తవ్యమ్.

౩౩౭. ఈ మంత్రములో ఇంద్రుని పరిచయమొనర్చబడినది.

పదార్థము :-మొదట రాజు పక్షములో :- (వృత్రేషు) అజ్ఞానము, భ్రష్టాచారము మున్నగునవి వ్యాప్తమైపోయినప్పుడు (స్పర్ధమానాః) వారిపై విజయమును పొందుటను కోరుచు (క్షితయః) ప్రజలు (యం హవన్తే) ఏ ప్రజానాయకుని పిలిచెదరో (యుక్తేషు) ఏవైన మహాకార్యముల ప్రారంభమొనర్చునపుడు (తరయన్తః) (శూరసాతౌ) శూరులకు విజయమును గలిగించుటకు సంగ్రామములో (యం హవన్తే) ఏ వీరులను పిలిచికొందుమో (అపామ్) సరోవరములు, నదులు మున్నగువాని (ఉపజ్మన్) నిర్మాణముకొరకు (యం హవన్తే) ఏ రాష్ట్ర నిర్మాణకర్తను పిలిచెదమో (విప్రాసః) జ్ఞానులగు బ్రాహ్మణులు (యం వాజయన్తే) మనకు పరమార్థము నిచ్చి శక్తిమంతులనొనర్చిన (సః) అట్టి దుఃఖవిదారకుడు, సుఖప్రదాయకుడగు రాజు (ఇన్ద్రః) ఇంద్రుడనిపించుకొనును.

రెండవది పరమాత్మ పక్షములో :-(వృత్రేషు) యోగమార్గములో వ్యాధి, అనుమానము, సోమరితనము మున్నగు విఘ్నములు కలిగినప్పుడు (స్పర్ధమానాః) వానిని జయించు ఇచ్ఛగల యోగులు (యం హవన్తే) ఏ సహాయకుని పిలిచికొందురో (యుక్తేషు) ఇంద్రియములు, మనస్సు, ప్రాణము మున్నగునవి యోగమునందు సంలీనమైనప్పుడు (తురయన్తః) యోగసిద్ధిని పొందుటకు శీఘ్రత నొందుచు యోగులు (యం హవన్తే) ఏ సిద్ధిప్రదాతను పిలిచెదరో (శూరసాతౌ) ఆంతరిక దేవాసురసంగ్రామము ప్రారంభమైనప్పుడు (యం హవన్తే) యోగక్రియలలో విజయప్రాప్తికొరకు ఏ విజయశాలిని పిలిచెదరో (అపామ్) ప్రాణములు (ఉపజ్మన్) క్రమక్రమముగ చక్రమునందు సంక్రమణ మొనర్చుకొనుటకు (యం హవన్తే) యోగక్రియలందు ఏ సహాయకుని పిలిచెదరో (యమ్) మరియు ఎద్దానిని (విప్రాసః) జ్ఞానులగు యోగులు (వాజయన్తే) అర్చన చేయుదురో (సః) అట్టి ధారణ, ధ్యాన, సమాధిచే ప్రాప్తించునట్టి పరమేశ్వరుడు (ఇన్ద్రః) ఇంద్రుడనబడును. ।౬।।

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. ।౬।।

భావార్థము :-వేదములలో ఇంద్రుని నామము అనేకస్థలములందు వర్ణించబడియున్నది. ఆయన విఘ్నములను తొలగించువాడు, కార్యాలయములందు సిద్ధిప్రదాయకుడు, దేవాసురసంగ్రామములలో విజయమును గలిగించువాడు, జలధారలను ప్రవహింపజేయువాడు, జ్ఞానుల స్తుతిపాత్రుడు,

బ్రహ్మాండములో పరమేశ్వరుడు మరియు రాష్ట్రములో రాజు స్తుతించదగినవారు. మానవులెల్లరును యథాయోగ్యముగ ఉపాసన, ప్రార్థన, మరియు సత్కారముల నొనర్చుచు వారిచే అభీష్టములను పొందుచుండవలెను. ।౬॥

ఈ మంత్రముపై వివరణకారులు తమ స్వ కపోల కల్పనలచే ఇట్టి ఇతిహాసమును వ్రాసినారు. '' ఇంద్రుని ప్రియభక్తుడగు కారణమున ఇంద్రుని రూపమును ధరించిన వామదేవు డను ఋషిని అసురులు పట్టుకొని కొట్టునప్పుడు, అత డీ మంత్రమును పఠించసాగినాడు. అనగా, నే నింద్రుడను కాను, ఇంద్రుడీ విధముగనుండునని చెప్పినాడు. ఇదే విధముగు ఇతిహాసము 'స జనాస ఇన్ద్రః' ఈ విధముగ ఇంద్రుని పరిచయమిచ్చునట్టి 'గృత్సమద' ఋషిచే ఋగ్వేదీయ రెండవమండలమునందలి పన్నెండవ సూక్తముపై 'గృత్సమద' యను నామముతో ఎవరో కల్పితమొనర్చుకొనినారు. దీనిని సాయణుని ఋగ్వేద భాష్యములో ఉద్ధృత మొనర్చివేసినారు. ఇవియన్నియును ప్రామాణికములుకావు. ఇవి కథాకారుల లీలావిలాసములు మాత్రమే.

337. It is God whom people remember at the time of difficulties, obstacles and troubles, whom yogis remember while trying to overcome impediments in spiritual achievement; Whom warriors invoke while engaged in fighting against their enemies and whom farmers remember particularly during the rainy season for the produce of grains etc. and whom the wise always meditate upon. II6II

33౮. ఋషిః – విశ్వామిత్రః। దేవతా – ఇన్ద్రాపర్వతౌ।

ఛన్దః – త్రిష్టుప్। స్వరః – ధైవతః.

ఇన్ద్రాపర్వతా దేవతే.

ఇన్ద్రపర్వతనామ్నా జీవాత్మప్రాణజీవాత్మప్రాణయోర్యుగళం స్తౌతి.

౧ ౨ 3 ౧ ౨ర 3౨ఉ 3 ౧
33౮. ఇన్ద్రా పర్వతా బృహతా రథేన వామీరిష ఆ

౨ 3 ౧ ౨ 3 ౨ 3 ౧ ౨ 3 ౧ ౨
వహతం సువీరాః । వీతం హవ్యాన్యధ్వరేషు

3 ౧ ౨ 3 ౧ ౨ర 3 ౧ ౨
దేవా వర్ద్ధేథాం గీర్భిరిడయా మదన్తా ॥ ౭ ॥

ప. వి:- ఇన్ద్రాపర్వతా। బృహతా। రథేన। వామీః ఇషః। ఆ - వహతమ్। సువీరాః - సు - వీరాః। వీతమ్। హవ్యాని। అధ్వరేషు। దేవా। వర్ద్ధేథామ్। గీర్భిః। ఇడయా। మదన్తా ॥ ౭ ॥

పదార్థః- హే **ఇన్ద్రా పర్వతా** జీవాత్మప్రాణౌ ! ఇన్ద్రో జ్ఞానాదైశ్వర్యవాన్ జీవాత్మా, పర్వతః పర్వవాన్ ప్రాణః, స హి అపానవ్యానాదిభిః ఇన్ద్రియరూపైశ్చ పర్వభిః సహ దేహే తిష్ఠతి. 'పర్వవాన్ పర్వతః' ఇతి నిరుక్తమ్ ౧।౨౦. 'ఇన్ద్రాపర్వతా' ఇత్యత్ర 'దేవతాద్వన్ద్వే చ. అ ౬।౩।౨౬' ఇతి పూర్వపదస్యానఙ్. యువామ్ **బృహతా** మహతా **రథేన** శరీరరథేన. 'ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవ తు' ఇతి ప్రామాణ్యాత్ (కఠ. ౧।౩।౩) **సువీరాః** శోభనా వీరాః వీరభావా వీరసన్తానా వా యాసు తాః **వామీః** ప్రశస్తాః సంభజనీయాః వా. వామ ఇతి ప్రశస్యనామసు పఠితమ్. నిఘం. ౩।౮. వామస్య వననీయస్య. ఇతి నిరుక్తమ్ ౪।౨౬. **ఇషః** అభీష్టా ఆధ్యాత్మికభౌతికసమ్పదః. ఇషు ఇచ్ఛాయామ్. ఇష్యన్తే ఇతి ఇషః. **ఆవహతమ్** ప్రాపయతమ్. హే **దేవా** దేవౌ దివ్యగుణకర్మవన్తౌ! యువామ్ **అధ్వరేషు** శరీర ధారణరూపయజ్ఞేషు **హవ్యాని** సమర్పితాని హవీంషి భోజ్యపేయాదీని **వీతమ్** ఆస్వాదయతమ్. వీ గతివ్యాప్తి ప్రజనకాన్త్యసనఖాదనేషు. **గీర్భిః** వాగ్భిః, **ఇడయా** అన్నేన గోదుగ్ధాదినా చ. ఇడేతి అన్ననామ గోనామ చ, నిఘం. ౨।౭., ౨।౧౧. **మదన్తా** తృప్యన్తౌ **వర్ద్ధేథామ్** ఉత్కర్షం ప్రాప్నుతమ్. ఇన్ద్రాపర్వతా, దేవా, మదన్తా ఇతి సర్వత్రా 'సుపాం సులుక్... అ. ౭।౧।౩౯' ఇత్యౌకారస్యాఽఽకారాదేశః. ॥ ౭ ॥

భావార్థః-జీవాత్మా సఞ్చితకర్మ ఫలభోగాయ నూతనకర్మ కరణాయ చ మన ఇన్ద్రియాదియుక్తేన ప్రాణేన సహ శ్రేష్ఠం శరీరరథమారోహతి. తౌ జీవాత్మప్రాణౌ శరీరమాధ్యమేన శ్రేష్ఠాం సన్తతిం వివిధామభీష్టాం దివ్యాం చ భౌతికీం చ సమ్పదం ప్రాపయితుమర్హతః. యథాయోగ్యఖాద్యపేయ జ్ఞానకర్మాప్రాణాయామాదిహవిరర్పణేన తయోః శక్తిః సర్వైర్వర్ధనీయా. ॥ ౭ ॥

౩౩౮. ఈ మంత్రదేవత ఇంద్రపర్వతుడై యున్నాడు. ఈ నామములచే జీవాత్మ మరియు ప్రాణము రెండింటి యుగళ స్తుతి యొనర్చబడినది.

పదార్థము :- (ఇన్ద్రా పర్వతా) ఓ జీవాత్మా! మరియు ప్రాణమా! మీరిరువురు ను (బృహతా) మహా (రథేన) శరీరరూప రథము ద్వార (సువీరాః) ఉత్తమ వీరసంతానములతో, లేక వీరభావములతో గూడ (వామీః) ప్రశస్తము మరియు భజించదగిన (ఇషః) కోరదగిన ఆధ్యాత్మిక మరియు భౌతిక సంపదలను (ఆ వహతమ్) ప్రాప్తింపజేయుడు (దేవా) దివ్యగుణకర్మలుగల ఓ జీవాత్మా మరియు ప్రాణములారా! మీ రుభయులు (అధ్వరేషు) శరీరధారణరూప యజ్ఞములో (హవ్యాని) భుజించ, పానమొనర్చదగిన హవిస్సులను (వీతమ్) అస్వాదించుడు (గీర్భిః) వాణులచే మరియు (ఇడయా) అన్నము మరియు గోదుగ్ధములు మున్నగువానిచే (మదన్తా) తృప్తిజెందుచు (వర్ద్ధేథామ్) వృద్ధియగుచుండుడు. ॥౭॥

భావార్థము :- జీవాత్మ పూర్వసంచిత కర్మల ఫలముల ననుభవించుటకు మరియు నూతన కర్మల నొనర్చుటకొరకు మనస్సు, ఇంద్రియములు మున్నగువానితోగూడి ప్రాణయుక్తమై సర్వశ్రేష్ఠ శరీరరూప రథముపై గూర్చుండియుండును. ఆ జీవాత్మ మరియు ప్రాణము రెండును శరీర మాధ్యమమున ఉత్కృష్టసంతానము, వివిధ దివ్య మరియు భౌతిక సంపదలను పొందునట్టి యోగ్యతను గలిగియుండును. యథాయోగ్యమగు ఖాద్య, పేయ, జ్ఞాన, కర్మ ప్రాణాయామమున్నగువాని హవిస్సుల నిచ్చి వాని శక్తిని ఎల్లరును వృద్ధిపరచుకొనవలెను. ॥౭॥

338. O God and soul, give highly nourishing and invigorating enjoyable objects to us through most interesting means. O Divine and charitably disposed persons, accept acceptable objects in non-violent oblations. Flourish and be happy through Vedic hymns and through the nectar of devotion. II 7 II

౩౩౯. ఋషిః – రేణుః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – త్రిష్టుప్। స్వరః – ధైవతః.

అథేన్ద్రస్య పరమాత్మనో మహిమానం వర్ణయతి.

౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩
౩౩౯. ఇన్ద్రాయ గిరో అనిశితసర్గా అపః ప్రైరయత్సగరస్య

౧ ౨ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩
బుధ్నాత్ । యో అక్షేణేవ చక్రియౌ శచీభిర్

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨
విష్వక్తస్తమ్భ పృథివీముత ద్యామ్ ॥ ౮ ॥

౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౩
ప. వి:– ఇన్ద్రాయ । గిరః । అనిశితసర్గాః – అనిశిత –సర్గాః । అపః । ప్ర । ఐరయత్ ।
౧ ౨ర ౩ ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర
సగరస్య – స –గరస్య । బుధ్నాత్ । యః । అక్షేణ –ఇవ । చక్రియౌ । శచీభిః । విష్వక్ –
౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨
వి–ష్వక్ । తస్తమ్భ । పృథివీమ్ । ఉత । ద్యామ్ ॥ ౮ ॥

పదార్థః- **ఇన్ద్రాయ** పరమైశ్వర్యవతే జగదీశ్వరాయ, తన్మహిమానం గాతుమిత్యర్థః **అనిశితసర్గాః** అతీక్ష్ణప్రయోగాః, మధురా ఇత్యర్థః. శో తనూకరణే. అనిశితః అతనూకృతః అతీక్ష్ణః సర్గో వ్యాహరణం యాసాం తాః. **గిరః** మదీయాః స్తుతివాచః, ప్రవృత్తాః సన్త్వితి శేషః. యః **సగరస్య** అన్తరిక్షస్య సగర ఇత్యన్తరిక్షనామ. నిఘం. ౧ । ౩. గృణాతి శబ్దం కరోతీతి గరో మేఘః, గరేణ మేఘేన సహితః ఇతి

నగరో౽న్తరిక్షమ్. **బుధ్నాత్** శీర్షస్థానాత్ **అపః** మేఘస్థాని ఉదకాని **ప్రైరయత్** భువం ప్రతి ప్రేరయతి. **విష్వక్** వివిధకర్మరతః విశేషేణ సర్వాన్తర్యామీ వా సన్. వి - సు - ఉపపదాత్ అఞ్చతేః క్విపి రూపమ్, యద్వా యో విశేషేణ స్వజతే ఆలింగతి సర్వాన్ పదార్థాన్ స విష్వక్ సర్వాన్తర్యామీ, ష్వజ పరిష్వఙ్గే. **యః** యశ్చ **శచీభిః** ప్రజ్ఞాభిః జగద్ధారణక్రియాభిశ్చ. శచీతి ప్రజ్ఞానామ కర్మనామ చ. నిఘం...౩।౯, ౨।౧. **పృథివీమ్** భూమిమ్ **ఉత** అపి చ **ద్యామ్** ద్యులోకమ్ **తస్తమ్భ** స్తభ్నాతి, పరస్పరం సన్తులితే కరోతి. **అక్షేణ ఇవ** మధ్యకీలకేన యథా **చక్రియా** ఉభే రథచక్రే రథవాలకః స్తభ్నాతి తద్వత్. చక్రవాచినః చక్రిశబ్దస్య ద్వితీయాద్వివచనే చక్రీ ఇతి ప్రాప్తే ఛాన్దస ఇయఙాదేశః. ॥౮॥

అత్రోపమాలఙ్కారః. ॥౮॥

భావార్థః-పరమాత్మన ఏవైష విలక్షణో మహిమా యత్ సో౽న్తరిక్షాద్ వృష్టిం కరోతి, ద్యావా పృథివ్యోశ్చ పరస్పరం సామఞ్జస్యం స్థాపయతి. ॥౮॥

౩౩౯. ఈ మంత్రములో ఇంద్రపరమాత్మయొక్క మహిమ వర్ణించబడినది.

పదార్థము :-(ఇన్ద్రాయ) పరమైశ్వర్యవంతుడగు జగదీశ్వరునకు, అనగా ఆయన మహిమలను గానమొనర్చుటకు (అనిశితసర్గాః) తీక్షణ ప్రయోగముగానట్టి, అనగా మధురమగు (గిరః) నా స్తుతి వాణులు ప్రవహించవలెను. అని జగదీశ్వరుని (నగరస్య) అంతరిక్షపు (బుధ్నాత్) శీర్ష స్థానము నుండి (అపః) మేఘజలములను (ప్రైరయత్) భూమివైపునకు ప్రేరణమొనర్చును. అనగా భూమిపై వర్షింపజేయును. (యః) ఎవరు (విశ్వక్) కర్మలలో సంలగ్నమగుచు, లేక విశేషరూపములో సర్వాంతర్యామి యగుచు (శచీభిః) తన బుద్ధి కౌశల్యముచే, లేక జగద్ధారణ క్రియలచే (పృథివీమ్) భూమిని (ఉత) మరియు (ద్యామ్) ద్యులోకమును (తస్తమ్భ) నిలిచియున్నవి. పరస్పరము సంతులనమొనర్చుచున్నవి. (ఇవ) ఎటుల (అక్షేణ) రథము, రథచక్రములమధ్య అమర్చబడియున్న ఇరుసు ద్వార (చక్రియా) రథచక్రములు రెండింటిని రథవాలనమును, నిలిపియుంచినటుల సమానముగ నుంచును. ।౮॥

ఈ మంత్రములో ఉపమాలంకారముగలదు. ।౮॥

భావార్థము :- అంతరిక్షమునుండి వర్షములను కురిపించుట మరియు ద్యులోక, పృథివీలోకములను పరస్పరము సామంజస్యముగ స్థాపితమొనర్చుట మరియు నిలిపియుంచుట యనునది కేవలము పరమేశ్వరుని విలక్షణమహిమయై యున్నది. ।౮॥

339. The eternal and continuous Vedic hymns are despatched for the Lord of the universe, Who sends down rains from inter space, Who like the axle around which wheels revolve, supports the earth and heaven with His Might and Wisdom. II8II

౩౪౦. ఋషిః - వామదేవః। దేవతా - ఇన్ద్రః। ఛన్దః - త్రిష్టుప్। స్వరః - ధైవతః.

అథేన్ద్రసఖ్యవిషయమాహ.

౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨
౩౪౦. ఆ త్వా సఖాయః సఖ్యా వవృత్యుస్తిరః

౩ ౧ ౨ ౩ ౧ ౧
పురూ చిదర్ణవాఞ్జగమ్యాః।

౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧
పితుర్నపాతమా దధీత వేధా అస్మిన్

౨ర ౩ ౧ ౨ర
క్షయే ప్రతరాం దీద్యానః ॥ ౯ ॥

ప.వి:- ఆ। త్వా। సఖాయః - స -ఖాయః। సఖ్యా - స -ఖ్యా । వవృత్యుః। తిరః। పురు। చిత్। అర్ణవాన్। జగమ్యాః। పితుః। నపాతమ్। ఆ। దధీత। వేధాః। అస్మిన్। క్షయే। ప్రతరామ్। దీద్యానః ॥ ౯ ॥

పదార్థః- హే ఇన్ద్ర పరమేశ్వర! **సఖాయః** తవ సహచరాః స్తోతృజనాః సదైవ **త్వా** త్వామ్ **సఖ్యా** సఖ్యేన. సఖ్య శబ్దాత్ తృతీయైకవచనే 'సుపాం సులుక్... అ. ౭।౧।౩౯' ఇతి విభక్తే రాకారాదేశః. **ఆ వవృత్యుః** స్వీకుర్యుః. ఆఙ్ పూర్వాత్ వృతు వర్తనే ధాతోశ్ఛన్దసి శపః శ్లౌ లిఙి రూపమ్. **తిరః** తాన్ ప్రాప్తః, త్వమ్. తిరః సతః ఇతి ప్రాప్తస్య. నిరు. ౩।౨౦. **పురు చిత్** బహు యథా స్యాత్ తథా **అర్ణవాన్** ఆనన్దసాగరాన్ **జగమ్యాః** ప్రాపయ. గమ్ల్ృ గతౌ ధాతోర్యఙ్లుగన్తస్య లిఙి రూపమ్. అభ్యాసస్య ఛాన్దసో నుమభావః **వేధాః** స్తుతేః పురుషార్థస్య చ విధాతా స తవ సఖా **అస్మిన్ క్షయే** ఏతస్మిన్ గృహే గృహస్థాశ్రమే ఇత్యర్థః **ప్రతరామ్** అత్యధికం **దీద్యానః** తేజసా యశసా చ దీప్యమానః సన్. దీదయతిః జ్వలతికర్మా. నిఘం...౧।౧౬. **పితుః** స్వజనకస్య **నపాతమ్** తాదృశమేవ తేజస్వినం యశస్వినం చ నప్తారం, స్వకీయం పుత్రమ్ ఇత్యర్థః. **ఆ దధీత** ఉత్పాదయేత్ ॥ ౯ ॥

భావార్థః-యో జగదీశ్వరేణ సఖ్యం బధ్నాతి తం ఆనన్దసాగరే నిమగ్నం కరోతి. జగదీశ్వరస్య స సఖా శాస్త్రోక్తవిధినా గృహస్థాశ్రమం పాలయన్ స్వానురూపస్య తేజస్వినో యశస్వినశ్చ తనయస్య పితా జాయతే. ॥ ౯ ॥

౩౪౦. ఈ మంత్రములో ఇంద్రుని మిత్రత్వమును గురించి వర్ణించబడియున్నది.

పదార్థము :- ఓ ఇన్ద్ర పరమేశ్వర! (సఖాయః) నీ మిత్రులగు స్తోతలు నిరంతరముగ (త్వా) నిన్ను (సఖ్యా) మిత్రభావముతో (ఆ వవృత్యుః) స్వీకరించెదరు (తిరః) వారిని పొందిన నీవు (పురు చిత్) ఎంతో గొప్ప (అర్ణవాన్) ఆనందసాగరములను (జగమ్యాః) ప్రాప్తింప జేయును. (వేధాః) స్తుతి మరియు పురుషార్థకర్తలగు నీ మిత్రులు (అస్మిన్ క్షయే) ఈ గృహము, గృహస్థాశ్రమములో (ప్రతరామ్) అత్యధిక (దీద్యానః) తేజము మరియు యశముతో ప్రదీప్తులగుచు (పితుః) మీ తండ్రివలెనే తేజశ్శాలురు మరియు యశోవంతులు (నపాతమ్) పౌత్రులు మరియు తమ పుత్రులను (ఆదధీత) ఉత్పన్నమొనర్చుచుండవలెను.।౯॥

భావార్థము :- జగదీశ్వరునితో మిత్రత్వము గలిగియుండువారిని ఆయన ఆనందసాగరములో నిమగ్నుల నొనర్చివేయును. జగదీశ్వరుని ఆ మిత్రులు శాస్త్రోక్తవిధిగా గృహస్థాశ్రమ పాలనమొనర్చుచు తమకు అనురూపులు, తేజోవంతులు మరియు యశోవంతులగు పుత్రులకు తండ్రులగుచుందురు.।౯॥

340. O God, Thy true devotees accept Thee as a Friend. Thou appearest in their souls invisibly. Thou pervadest all bodies un-seen. May Thou manifest well in this abode (world one body) and protect all O All-knowing Supporter, Father and Mother. II9II

౩౪౧. ఋషిః – గోతమః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – త్రిష్టుప్। స్వరః – ధైవతః.

అథేన్ద్ర దేవతాకేఽపి మన్త్రే ఋతప్రియత్వాదిన్ద్రస్య ఋతవిషయమాహ.

౨ ౩౧ ౨ ౩ ౨ఉ ౩ ౨౩ ౧౨
౩౪౧. కో అద్య యుఙ్క్తే ధురి గా ఋతస్య శిమీవతో

౩ ౧ ౨ ౩ ౨ ౩౧౨ ౩ ౧ ౨
భామినో దుర్హృణాయూన్। ఆసన్నేషామప్సువాహో

౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౨౩౧ ౨
మయోభూన్ య ఏషాం భృత్యామృణధత్స జీవాత్ ॥౧౦॥

౨ ౩౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧౨ ౧౨ర ౩ ౧౨
ప. వి:– కః। అద్య– అ–ద్య। యుఙ్క్తే। ధురి। గాః। ఋతస్య। శిమీవతః। భామినః।
౩ ౨ ౩ ౨ ౩౨ ౩ ౧ ౨ ౩
దుర్హృణాయూన్ – దుః–హృణాయూ న్। ఆసన్। ఏషామ్। అప్సువాహః – అప్సుః –
౧౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧౨
వాహః। మయోభూన్ – మయః – భూన్। యః। ఏషామ్। భృత్యామ్। ఋణధత్। సః।
౩
జీవాత్ ॥౧౦॥

పదార్థః- ప్రథమోఽధ్యాత్మపరః. **కః** కో జనః **అద్య** అస్మిన్ దినే **శిమీవతః** కర్మవతః, నతు అలసాన్. శిమీతి కర్మనామ. నిఘం...౨।౧. **భామినః** తేజస్వినః, **దుర్హృణాయూన్** దుష్ప్రసహ్యాన్, **అప్సువాహః** అప్సు నదీ ధారాసు ఇవ బాధాసు అపి యే వహన్తి తాన్. అత్ర 'తత్పురుషే కృతి బహులమ్. అ: ౬।౩।౧౪' ఇతి సప్తమ్యా అలుక్. కృదుత్తరపదప్రకృతిస్వరః. **మయోభూన్** సుఖప్రాపకాన్. మయః ఇతి సుఖనామ. మయః భావయన్తి యే తాన్. **గాః** జ్ఞానేన్ద్రియ - కర్మేన్ద్రియ - ప్రాణ - మనోబుద్ధిరూపాన్ వృషభాన్ **ఋతస్య** సత్యరూపస్య రథస్య **ధురి** ధురాయామ్ **యుజ్క్తే** యోజయిష్యతి. **ఏషామ్** గతిశీలానామ్. ఏషన్తి గచ్ఛన్తీతి ఏషః తేషామ్, ఏషగతౌ ప్రయత్నే చేతి ధాతోః క్విపి రూపమ్. **ఏషామ్** ఏతేషాం పూర్వోక్తానాం ఇన్ద్రియాదిరూపాణాం బలీవర్దానామ్ **ఆసన్** ఆస్యే. 'పద్దన్నోమాస్... అ. ౬।౧।౬౩' ఇతి ఆస్యశబ్దస్య ఆసన్నాదేశః. 'సుపాం సులుక్... అ. ౭।౧।౩౯' ఇతి సప్తమ్యా లుక్. **యః** యో జనః **భృత్యామ్** భృతిమ్. భృఞ్ భరణే ధాతోః 'సంజ్ఞాయాం సమజనిషదనిషద... అ. ౩।౩।౯౯' ఇతి ఉదాత్తః క్యప్. **ఋణధత్** ఋధ్నోతి, ఏతేషాం పుష్ట్యై యథాయోగ్యమ్ ఉత్కృష్టం గ్రాహ్యవిషయరూపం భోజనం ప్రయచ్ఛతి. ఋధ్నోతేః బృద్ధ్యర్థాద్ వ్యత్యయేన శ్నమ్, లేటి రూపమ్. **సః** అసౌ **జీవాత్** ప్రశస్తజీవనయుక్తో భవిష్యతి. జీవధాతోర్లేటి రూపమ్.

అత్ర సత్యస్య ధురి ఇతి వచనాత్ సత్యే రథారోపో వ్యజ్యతే. సత్యరూపస్య రథస్య ధురి చ సామాన్యా గావః బలీవర్దాః న యోజయితుం శక్యన్తే ఇతి గోరూపేషు ఆరోపవిషయేషు ఆరోప్యమాణాని ఇన్ద్రియాదీని గృహ్యన్తే. ఇన్ద్రియాదిషు గోత్వారోపాదేవ తేషాం ముఖమపి కల్ప్యతే. అతిశయోక్తిరలఙ్కారః.

అథ ద్వితీయో రాష్ట్రపరః. **కః** కో జనః **అద్య** సఙ్కటమయే దివసే **శిమీవతః** కర్మశూరాన్, **భామినః** క్షాత్ర తేజోయుక్తాన్, **దుర్ హృణాయూన్** దుష్ప్రధృష్యాన్, **అప్సువాహః** యుద్ధయాత్రాయాం నదీసాగరాదీనాం జలే రథవహనశీలాన్, **మయోభూన్** శత్రూన్ విజిత్య రాష్ట్రవాసిభ్యః సుఖప్రదాయకాన్ **గాః** గతిశీలాన్ సైనికాన్ **ఋతస్య** రాష్ట్రయజ్ఞస్య **ధురి** రక్షాధురి **యుంక్తే** నియోజయిష్యతి? జనరాడ్ నృపతిరేవ నియోజయిష్యతీతి భావః. **ఆసన్నేషామ్** ఆసని తూణీరరూపే ఆస్యే ఏషః ఇషవో యేషాం తే ఆసన్నేషాః, తేషామ్ సఞ్చితప్రభూత శస్త్రా స్త్రాణామిత్యర్థః. ఋగ్వేదే 'ఆసన్నిషూన్' ఇతి పాఠాదయమర్థః పదపాఠమననుసరన్నపి కృతః. బహువ్రీహౌ పూర్వపదప్రకృతిస్వరత్వమ్. **ఏషామ్** ఏతేషాం సైనికానామ్ **యః** రాజా **భృత్యామ్** వేతనమ్ **ఋణధత్** కాలే కాలే వర్ధయేత్ **సః** అసౌ రాజా **జీవాత్** ప్రజాభిః సహ చిరం జీవేత్ శత్రువిజయేన. ॥౧౦॥

మన్త్రేఽస్మిన్నధ్యాత్మాధిరాష్ట్రరూపోభయవిధార్థయోర్వాచ్యత్వాచ్ఛ్లేషాలఙ్కారః. ॥ ౧౦ ॥

భావార్థః-సత్యస్య జ్ఞానార్థం ప్రసారార్థం చాత్మమనోబుద్ధిప్రాణేన్ద్రియాణాం యథాయోగ్య- ముపయోగో జనైః కార్యః. కిఞ్చ రాష్ట్రశాసకేన నృపతినా రాష్ట్రరక్షకాః సైనికాః పుష్కలవేతన ప్రదానాదినా సత్కార్యాః. ॥ ౧౦॥

అత్ర తార్క్ష్యనామ్నా పరమేశ్వరాదేః స్మరణాద్, ఇన్ద్రపర్వతయుగలస్య స్తుతిపూర్వకం చేన్ద్రస్య స్తవనాత్, తత్ సఖిత్వయాచనాద్, ఇన్ద్రియరూపాణాం గవాం మహత్త్వవర్ణనాద్, నృపసైనికాద్యర్థానాం చాపి సూచనాద్ ఏతద్ దశత్యర్థస్య పూర్వదశత్యర్థేన సహ సఙ్గతిరస్తీతి వేద్యమ్.

ఇతి చతుర్థే ప్రపాఠకే ప్రథమార్ధే పఞ్చమీ దశతిః.

ఇతి చతుర్థే ప్రపాఠకే ప్రథమార్ధః.

ఇతి తృతీయేఽధ్యాయే ఏకాదశః ఖణ్డః.

౩౪౧. ఇంద్రదేవతగల ముందరి మంత్రములో ఇంద్రుడేల సత్యప్రియుడని సత్యమును గురించిన వర్ణన గలదు.

పదార్థము :-మొదట అధ్యాత్మ పక్షములో :- (కః) ఎవరు (అద్య) నేడు (శిమీవతః) కర్మిష్ఠులు, ఆలస్యరహితులు, అనగా సోమరితనములేని (భామినః) తేజస్వులు (దుర్హృణాయూన్) పరాజయరహితులు (అప్సువాహః) నదీజలములవంటి బాధలమధ్య నుండియును ప్రవహించికొనిపోవునట్టి (మయోభూన్) సుఖప్రాపకమగు (గాః) జ్ఞానేంద్రియములు, కర్మేంద్రియములు, ప్రాణము, మనస్సు, బుద్ధిరూపమగు ఎద్దులను (ఋతస్య) సత్యరూప రథముయొక్క (ధురి) ఇరుసునందు (యుఙ్క్తే) అతుకబడెదరు. (ఏషామ్) గతిశీలమగు (ఏషామ్) ఇట్టి పూర్వోక్త ఇంద్రియములు మున్నగువానివంటి ఎద్దుల (ఆసన్) ముఖములలో (యః) ఏ మనుష్యులు (భృత్యామ్) ఆ యా ఉత్కృష్ట గ్రాహ్య విషయములవంటి జీవిక ద్రవ్యములను (ఋణధత్) వృద్ధితో గూడ ప్రదానమొనర్చెదరో (సః) వారు (జీవాత్) ప్రశస్తజీవితము గలిగియుందురు.

ఇచ్చట సత్యమను ఇరుసులో ఈ కథనముచే సత్యమునందు రథమను ఆరోపము ధ్వనితమగుచున్నది. సత్యమను రథములో సామాన్య ఎద్దులుకట్టబడవు. కావున ఆరోపణవిషయము ఎద్దులలో ఆరోపణముకాజాలదు. ఇంద్రియాదులేకాగలవు. ఇంద్రియాదులలో ఎద్దుల ఆరోపణ మగుటచేతనే వాని ముఖముల కల్పనకూడ నొనర్చబడినది. ఇది అతిశయోక్తి అలంకారమైయున్నది.

రెండవది రాష్ట్రపక్షములో :- (కః) ఏ మనుష్యులు (అద్య) నేడు సంకటసమయములో (శిమీవతః) కర్మశూరులు (భామినః) క్షాత్రతేజముగలవారై (దుర్హృణాయూన్) పరాజితులుగానట్టి

(అప్సువాహః) యుద్ధయాత్రలో నదులు, సముద్రములు మున్నగువాని జలములలో యుద్ధపడవలను కొనిపోవుచుందురో (మయోభూన్) శత్రువులను జయించి రాష్ట్ర ప్రజలకు సుఖములనిచ్చునట్టి (గాః) గతిశీలసైనికులను (ఋతస్య) రాష్ట్రరూప యజ్ఞముయొక్క (ధురి) రక్షణయను ఇరుసులో (యుక్తే) నియుక్తమొనర్చు రాజుయే జోడించగలడను అభిప్రాయమగును. (ఆసన్నేషామ్) ఎవనిపాదిలో బాణములుండునో, అనగా అవసరము గలిగిన శస్త్రాస్త్రములను అధికముగ కూర్చుకొనునో అట్టి (ఏషామ్) సైనికులకు (యః) ఏ రాజు (భృత్యామ్) వేతనములను (ఋణధత్) సమయాసమయములపై వృద్ధిపరచుచుండునో (సః) అట్టి రాజు (జీవాత్) శత్రువిజేతయై ప్రజలతో చిరకాలము జీవించియుండును. ॥ ౧౦ ॥

ఈ మంత్రములో ఆధ్యాత్మ మరియు అధిరాష్ట్ర ఉభయవిధ అర్థ వాచ్యమగుటచేశ్లేషాలంకారము గలదు. ॥౧౦॥

భావార్థము :- సత్యజ్ఞానముకొరకు మరియు ప్రచారార్థము ఆత్మ, మనస్సు, బుద్ధి, ప్రాణము, ఇంద్రియముల ఉపయోగమును మనుష్యులు పొందుచుండవలెను. మరియు రాష్ట్ర శాసకుడగు రాజు రాష్ట్ర రక్షకులగు సైనికులకు నిండు వేతనములను చెల్లించుచు సత్కారమొనర్చుచుండవలెను. ॥౧౦॥

ఈ దశతియందు 'తార్క్ష్య' నామముచే పరమేశ్వరుని స్మరించుట, ఇంద్ర పర్వతయుగళమును స్తుతి పూర్వకముగ ఇంద్ర పరమేశ్వరుని స్తవనమొనర్చుట, ఆయన మిత్రత్వమును యాచించుట, ఇంద్రియరూప గోవుల మహత్వపూర్వక వర్ణనమొనర్చుట మరియు రాజు సైనికుల మున్నగు అర్థవిషయము గూడ సూచితమగుచుండుట వల్ల ఈ దశతి విషయములు పూర్వదశతి విషయములతో సంబంధముగలదని ఎరుగవలెను.

నాల్గవ ప్రపాఠకమునందలి మొదటి సగముయొక్క ఐదవదశతి సమాప్తమైనది.

నాల్గవ ప్రపాఠకములోని మొదటి సగము సమాప్తము.

మూడవఅధ్యాయములోని పదునొకండవ ఖణ్డము సమాప్తము.

341. Who can fully describe in words the Destructive Power of God who is Doer of Wonderful and manifold deeds and who being Dispenser of justice is indignant towards the wicked. It is God the Almighty Who inspires His devotees with words of wisdom and acts which lead to happiness and Joy. His life alone is successful who supports those thoughts that bring about happiness to mankind. II 10 II



ప్రథమా దశతిః

3౪౨. ఋషిః - మధుచ్ఛన్దాః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - అనుష్టుప్। స్వరః - గాన్ధారః.

తత్రాదౌ ఇన్ద్రస్య మహిమానం సర్వే గాయన్తీత్యాహ.

౧ ౨ 3 ౧ ౨ర 3 ౨ 3 ౧ ౨
3౪౨. గాయన్తి త్వా గాయత్రిణోఽర్చన్త్యర్కమర్కిణః ।

3 ౧ ౨ 3 ౨ 3 ౧ ౨
బ్రహ్మాణస్త్వా శతక్రత ఉద్వంశమివ యేమిరే ॥ ౧ ॥

౧ ౨ర 3 ౧ ౨ ౧ ౨ర 3 ౨ 3 ౧ ౨ 3 ౧ ౨ 3
ప. వి: - గాయన్తి । త్వా । గాయత్రిణః । అర్చన్తి । అర్కమ్ । అర్కిణః । బ్రహ్మాణః । త్వా ।

౨ 3 ౨ 3
శతక్రతో - శత - క్రతో । ఉత్ । వంశమ్ - ఇవ । యేమిరే ॥ ౧ ॥

పదార్థః- హే **శతక్రతో** బహుప్రజ్ఞ బహుకర్మన్ ఇన్ద్ర పరమైశ్వర్యవన్ పరమాత్మన్! **గాయత్రిణః** గాయత్రం సామ, తద్గానకర్తారః గాయకాః, యద్వా యజ్ఞే ఉద్గాతారో నామ ఋత్విజః **త్వా** త్వామ్ **గాయన్తి** గానవిషయీకుర్వన్తి. **అర్కిణః** వేదమన్త్రార్థాధ్యేతారో జనాః, యద్వా అర్చకాః హోతారః అధ్వర్యవశ్చ ఋత్విజః. అర్కో దేవో భవతి యదేనమర్చన్తి. అర్కో మన్త్రో భవతి యదనేనార్చన్తి. నిరు. ౫।౪. అర్కో దేవో మన్త్రో వా యేషామస్తీతి తే అర్కిణః. **త్వా** త్వామ్ **అర్చన్తి** స్తువన్తి. **బ్రహ్మాణః** బ్రహ్మోపాసకాః బ్రాహ్మణాః, యద్వా బ్రహ్మాణో నామ ఋత్విజః **త్వా** త్వామ్ **వంశమ్ ఇవ** ధ్వజదణ్డమివ, **ఉద్యేమిరే** ఉద్యచ్ఛన్తి, ఉద్గమయన్తి, ధ్వజవంశమున్నయన్తః పతాకినః పతాకాం యథా వియతి దోధూయన్తే తథా తే త్వత్కీర్తిం సర్వత్ర ప్రసారయన్తీత్యర్థః. ఉత్ - పూర్వాద్ యమ ఉపరమే ధాతోః కాలసామాన్యే లిట్ ॥ ౧ ॥

యాస్కాచార్య ఇమం మన్త్రమేవం వ్యాఖ్యాతవాన్ - గాయన్తి త్వా గాయత్రిణః, ప్రార్చన్తి తేఽర్కమర్కిణో, బ్రాహ్మణాస్త్వా శతక్రత ఉద్యేమిరే వంశమివ. వంశో వనశయో భవతి, వననాచ్ఛ్రూయత ఇతి వేతి. నిరు. ౫।౪.

అత్రోపమాలఙ్కారః, గ్రహీతృభేదాదేకస్యానేకధోల్లేఖే ఉల్లేఖాలఙ్కారశ్చ. 'గాయ, గాయ' ఇతి యమకమ్, ద్వితీయే పాదేఽనుప్రాసః. ॥ ౧ ॥

భావార్థః-సాఙ్గోపాఙ్గం వేదానధీత్య యజ్ఞాదిషు మన్త్రోచ్చారణపూర్వకం సామగానసహితం చ పరమేశ్వరం సమభ్యర్చద్భిర్జనైస్తన్మహిమా గగనే ప్రోత్తోలితః పవనాన్దోలితో ధ్వజ ఇవ సర్వత్ర ప్రసారణీయః. ॥ ౧॥

౩౪౨. మొదటి మంత్రములో ఇంద్రుని మహిమ నెల్లరును గానమొనర్చవలెనని చెప్పబడినది.।

పదార్థము :- (శతక్రతో) మహాబుద్ధిశాలివి మరియు అనేక కర్మల నొనర్చువాడవు, పరమైశ్వర్యశాలివినగు ఓ పరమేశ్వరా! (గాయత్రిణః) సామగానమొనర్చునట్టి గాయకులు లేక యజ్ఞముయొక్క ఉద్గాతకు లను పేరుగల ఋత్విజులు (త్వా) నీయొక్క (గాయన్తి) గానమొనర్చెదరు. (అర్కిణః) వేదమంత్రములను అధ్యయనముచేసే జనము లేక, పూజ చేసేవారు మరియు అధ్వర్యునామముకలిగిన ఋత్విజులు(త్వా) నీ యొక్క (అర్చన్తి) స్తుతియొనర్చెదరు (బ్రాహ్మణః) బ్రహ్మోపాసకులగు బ్రాహ్మణులు, లేక యజ్ఞముయొక్క బ్రహ్మనామక ఋత్విజులు (త్వా) నిన్ను (వంశం ఇవ) ధ్వజదండమువలె (ఉద్యేమిరే) పైకి లేపుదురు, అనగా పతాకము గలవారు పతాకధ్వజమును పైకెత్తుచు ఆకాశములో పతాకమును ఎటుల రెపరెపలాడించెదరో, అటులనే బ్రహ్మవిదులు యజ్ఞముయొక్క కీర్తిని సకల దిశలకు వ్యాప్తపరచుచుందురు.।౧॥

ఈ మంత్రములో ఉపమాలంకారముగలదు. 'గాయ, గాయ' లో యమకము గలదు. ద్వితీయ పాదములో అను ప్రాసము గలదు.।౧॥

భావార్థము :- మనుష్యులు సాంగోపాంగముగా వేదములను చదువుకొని, యజ్ఞము మున్నగువానిలో మంత్రోచ్చారణపూర్వకముగ మరియు సామగాన సహితముగ పరమేశ్వరు నర్చించుచు ఆయన మహిమను ఆకాశములో పైకిలేపబడిన, వాయువునందు ఎగరవేయబడిన ధ్వజమువలె సర్వత్రప్రసరింపజేయవలెను.।౧॥

342. O Lord, possessing infinite knowledge and Power of action, the Sama Veda singers sing Thy praise. The Rigveda chanters worship Thee who art Adorable. Knowers of all the four Vedas extol Thee with the reference that men have for the heads of their family or patriots have for their National Flag which is the symbol of their aspirations. II 1 II

౩౪౩. ఋషిః – జేతా మాధుచ్ఛన్దసః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – అనుష్టుప్। స్వరః – గాన్ధారః.

అథ పునరిన్ద్రస్య మహిమ్నో విషయమాహ.

౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౩౪౩. ఇన్ద్రం విశ్వా అవీవృధన్త్సముద్రవ్యచసం గిరః।
౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
రథీతమం రథీనాం వాజానాం సత్పతిం పతిమ్ ॥ ౨ ॥

౧ ౨ర   ౧ ౨ర   ౩   ౧ ౨   ౩   ౨ ౩   ౧౨ర
ప. వి:– ఇన్ద్రమ్ । విశ్వాః । అవీవృధన్ । సముద్రవ్యచసమ్ – సముద్ర–వ్యచసమ్ । గిరః ।
౩ ౧ ౨   ౩ ౧ ౨   ౧ ౨ర   ౧౨ర   ౩   ౧ ౨ర
రథీతమమ్ । రథీనామ్ । వాజానామ్ । సత్పతిమ్ – సత్–పతిమ్ । పతిమ్ ॥ ౨ ॥

పదార్థః- **ప్రథమః** పరమాత్మపక్షే. **విశ్వాః** సర్వాః **గిరః** వేదవాచః స్తుతివాచో వా **సముద్రవ్యచసమ్** అబ్ధివద్ అన్తరిక్షవద్ వా వ్యచాః వ్యాప్తిర్యస్య తమ్. సముద్ర ఇత్యన్తరిక్షనామసు పఠితమ్. నిఘం. ౧ । ౩. స ఉత్తరస్మాదధరం సముద్రమపో దివ్యా అసృజద్ వర్ష్యా అభి ఋ... ౧౦ । ౯౮ । ౫ ఇతి ప్రామాణ్యాత్ అబ్ధిరాకాశశ్చో భయమపి సముద్రశబ్దేనోచ్యతే. వ్యచస్ ఇతి వ్యచతిర్వ్యాప్తి కర్మణోఽసున్ ప్రత్యయాన్తమ్. రక్ - ప్రత్యయాన్తః సముద్రశబ్దః ప్రత్యయస్వరేణాన్తోదాత్తః, బహువ్రీహౌ పూర్వపదప్రకృతిస్వరః. **రథీనామ్** రథవతామ్ **రథీతమమ్** రథవత్తమమ్ పృథివీసూర్యచన్ద్రాదీనామ్ అనేకేషాం రంహణవతాం లోకానాం సర్వాతిశాయినమధీశ్వరమ్ ఇత్యర్థః. రథశబ్దాత్ 'ఛన్దసీవనిపౌ చ వక్తవ్యౌ'. అ. ౫ । ౨ । ౧౨౨ వా... ఇతి మతుబర్థే ఈ ప్రత్యయః. **వాజానామ్** సర్వేషాం బలానామ్ **పతిమ్** అధీశ్వరమ్, **సత్పతిమ్** సతాం సజ్జనానాం సద్గుణానాం సదాచారాణాం వా రక్షకమ్ **ఇన్ద్రమ్** పరమైశ్వర్యవన్తం పరమాత్మానమ్ **అవీవృధన్** వర్ధయన్తి, ప్రచారయన్తీత్యర్థః.

అథ ద్వితీయో రాజపక్షే. **విశ్వాః** సర్వాః **గిరః** రాష్ట్రవాసినాం ప్రజాజనానాం వాచః **సముద్రవ్యచసమ్** జలపోతైః సాగరే విమానైశ్చాన్తరిక్షే వ్యచాః వ్యాప్తిర్యస్య తమ్, **రథీనామ్** యానస్వామినాం మధ్యే **రథీతమమ్** అతిశయేన భూజలాన్తరిక్షయానస్వామినమ్, **వాజానామ్** దైహిక మానసాఽఽత్మిక బలానామ్ అన్నానాం, యుద్ధానాం వా **పతిమ్** అధీశ్వరమ్, **సత్పతిమ్** సతాం సత్పురుషాణాం సత్కర్మణాం చ రక్షకమ్ **ఇన్ద్రమ్** శత్రువిదారకం ప్రజానాం సుఖప్రదం రాజానమ్ **అవీవృధన్** వర్ధయన్తు, ఉత్సాహయన్తు. అత్ర లోడర్థే లుఙ్. ॥ ౨ ॥

అత్ర శ్లేషాలఙ్కారః. 'రథీ - రథీ' ఇత్యత్ర లాటానుప్రాసః. 'పతిమ్ - పతిమ్' ఇత్యత్ర యమకమ్. ॥ ౨॥

భావార్థః- సర్వా వేదవాచః స్తుతివాచశ్చ పరమేశ్వరస్యైవ మహిమానం గాయన్తి. తథైవ రాష్ట్రే ప్రజానాం వాచః ప్రజావత్సలస్య నృపతేర్మహిమానం గాయన్తు. ॥ ౨ ॥

౩౪౩. ఈ మంత్రములో మరల ఇంద్రుని మహిమ విషయమే వర్ణించబడినది.

పదార్థము :-మొదట పరమేశ్వర పక్షములో :-(విశ్వాః) సకల (గిరః) స్తుతివాణులు మరియు వేదవాణులు (సముద్రవ్యచసమ్) సాగరము మరియు అంతరిక్షమువలె వ్యాపకమగునట్టి (రథీనామ్) రథములు గలవారియందు (రథీతమమ్) అందరికన్న అధిక రథములు గలవారు అనగా పృథివి, సూర్యుడు, చంద్రుడు మున్నగు అనేక రథములవంటి గతిశీలమగు లోకముల

సర్వోన్నతస్వామి(వాజినామ్) సకలశక్తుల(పతిమ్) అధీశ్వరుడు (సత్పతిమ్) సజ్జనుల, సద్గుణముల మరియు సదాచారుల రక్షకుడగు(ఇన్ద్రమ్) పరమైశ్వర్యవంతుడగు పరమాత్మయొక్క(అవీవృధన్) వర్ధనము అనగా మహిమాగానముల ద్వారా ప్రచారమొనర్చుచున్నవి.

రెండవది రాజు పక్షములో:- (విశ్వాః) సమస్త(గిరః) రాష్ట్రవాసులగు ప్రజల వాణులు (సముద్రవ్యచసమ్) జలతరంగములచే సముద్రములో మరియు విమానములచే అంతరిక్షములో వ్యాప్తమగు (రథీనామ్) యానముల నాయకులలో (రథీతమమ్) భూయానములు, జలయానములు మరియు విమానములు మున్నగువాని మహాస్వామి (వాజానామ్) శారీరిక, మానసిక మరియు ఆత్మిక బలములచే, అన్నములు మరియు యుద్ధముల (పతిమ్) అధీశ్వరుడు (సత్పతిమ్) సజ్జనుల మరియు సత్కార్మల రక్షకుడు (ఇన్ద్రమ్) శత్రువినాశకుడు మరియు సుఖప్రదుడునగు రాజును (అవీవృధన్) వృద్ధిపరచవలెను, ఉత్సాహపరచవలెను.॥౨॥

ఈ మంత్రములో శ్లేషాలంకారముగలదు. 'రథీ, రథీ' యందు లాటానుప్రాసము మరియు 'పతిమ్, పతిమ్' లో యమకము గలదు.

భావార్థము :- సమస్తవేదమంత్రములు మరియు స్తోతల వాణులు పరమేశ్వరుని మహిమయొక్క గానమునే యొనర్చుచున్నవి. అటులనే రాష్ట్రమునందలి ప్రజల వాణులు ప్రజావత్సలుడగు రాజుయొక్క మహిమను గానము చేయవలెను.॥౨॥

343. All hymns extol the Lord who is diffused on every side like the ocean; Who is the Supreme Charioteer and Master of the souls possessing the chariots in the form of the bodies, Who is Lord of all Strength and protector of all righteous persons. II2II

౩౪౪. ఋషిః – గోతమః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – అనుష్టుప్। స్వరః – గాన్ధారః.

అథేన్ద్రః సోమరసం పిబేదిత్యాహ.

౩ ౧ ౨ ౨ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౩౪౪. ఇమమిన్ద్ర సుతం పిబ జ్యేష్ఠమమర్త్యం మదమ్।

౩ ౧ ౨ ౩క ౨ర ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨
శుక్రస్య త్వాభ్యక్షర న్ధారా ఋతస్య సాదనే ॥ ౩ ॥

౧ ౨ 3 ౨ 3 ౧ ౨ర ౧౨ర 3 ౧ ౨ర
ప. వి:– ఇమమ్ । ఇన్ద్ర । సుతమ్ । పిబ । జ్యేష్ఠమ్ । అమర్త్యమ్ – అ–మర్త్యమ్ । మదమ్ ।
3 ౧ ౨ 3 ౨ 3 ౧ ౨ర 3 ౧ ౨ ౧ ౨ర
శుక్రస్య । త్వా । అభి – అక్షరన్ । ధారాః । ఋతస్య । సాదనే ॥ 3 ॥

పదార్థః- **ప్రథమః** పరమాత్మపరః. హే **ఇన్ద్ర** అధ్యాత్మ సమ్పత్ప్రదాతః పరమైశ్వర్యవన్ పరమాత్మన్! త్వమ్ **ఇమమ్** ప్రత్యక్షమ్ **జ్యేష్ఠమ్** అతిశయేన ప్రశస్యమ్. ఇష్ఠన్ ప్రత్యయే 'జ్య చ. అ. ౫ । 3 । ౬౧' ఇతి ప్రశస్యస్య జ్యాదేశః. **అమర్త్యమ్** దివ్యమ్, **మదమ్** స్తోతురానన్దప్రదమ్ సుతమ్ అభిషుతమస్మాకం శ్రద్ధారసరూపం సోమమ్ **పిబ** ఆస్వాదయ. **ఋతస్య** ధ్యానయజ్ఞస్య. ఋతమ్ ఇతి యజ్ఞనామ. నిరు. ౬ । ౨౨. **సాదనే** సదనే, హృదయే ఇత్యర్థః **శుక్రస్య** దీప్తస్య పవిత్రస్య చ శ్రద్ధారసస్య. శుచ దీప్తౌ, శుచిర పూతీభావే. ఋజేన్ద్ర... ఉ. ౨ । ౨౯ ఇతి రన్ ప్రత్యయే నిత్త్వాదాద్యుదాత్తే ప్రాప్తే నిపాతనా దన్తోదాత్తత్వమ్. **ధారాః** ప్రవాహసన్తతయః **త్వా అభి** త్వాం ప్రతి **అక్షరన్** స్రవన్తి.

అథ ద్వితీయో గురుశిష్యపరః. శిష్యం ప్రతి ఆచార్యస్యోక్తిరియమ్. హే **ఇన్ద్ర** జిజ్ఞాసో, విద్యుద్వత్ తీవ్ర బుద్ధే మదీయ శిష్య! త్వమ్ **ఇమమ్** మయా ప్రదీయమానమ్, **జ్యేష్ఠమ్** శ్రేష్ఠమ్, **అమర్త్యమ్** చిరస్థాయినమ్. అమరమితి వాచ్యార్థః, చిరస్థాయినమితి లక్ష్యార్థః, తేన అతిశయరూపోఽర్థో ద్యోత్యతే. **మదమ్** తృప్తిప్రదమ్ **సుతమ్** అధ్యయనాధ్యాపనవిధినా నిష్పాదితమ్ జ్ఞానరసమ్ **పిబ** ఆస్వాదయ. యం జ్ఞానరసమ్ **శుక్రస్య** పవిత్రస్య **ఋతస్య** అధ్యయనాధ్యాపనయజ్ఞస్య **సాదనే** గృహే, గురుకులే ఇత్యర్థః **ధారాః** మదీయాః వాచః. ధారా ఇతి వాఙ్నామ. నిఘం ...౧ । ౧౧. **త్వా అభి** త్వాం ప్రతి **అక్షరన్** క్షారయన్తి, సిఞ్చన్తి ॥ 3 ॥

అత్ర శ్లేషాలఙ్కారః. ॥ 3 ॥

భావార్థః-సర్వే దుఃఖవిదారకమానన్దసిన్ధుం పరమేశ్వరం ప్రతి శ్రద్ధాం హృది నిధాయ తముపాసీరన్, గురవశ్చ శిష్యాన్ ప్రతి ప్రేమ్ణా ప్రభావిశిక్షాపద్ధత్యా విద్యాం ప్రదద్యుః. ॥ 3 ॥

3౪౪. ఈ మంత్రములో ఇంద్రుడు సోమరసమును పానమొనర్చవలెనను విషయమున్నది.

పదార్థము :-మొదట పరమాత్మపక్షములో :- (ఇన్ద్ర) ఆధ్యాత్మిక సంపదల ప్రదాతయగు పరమైశ్వర్యశాలివగు ఓ పరమేశ్వరా! నీవు (ఇమమ్) ఈ (జ్యేష్ఠమ్) అత్యంత ప్రశంసనీయమగు (అమర్త్యమ్) దివ్యమగు (మదమ్) స్తోతలకు ఆనందమునిచ్చునట్టి (సుతమ్) సిద్ధపరచబడిన మాయొక్క శ్రద్ధారసరూప సోమమును (పిబ) పానమొనర్చుము (ఋతస్య) ధ్యానయజ్ఞముయొక్క (సాదనే) సదనమువంటి హృదయములో (శుక్రస్య) దీప్తి, పవిత్రమగు శ్రద్ధారసముయొక్క (ధారాః) ధారలు (త్వా అభి) మీ యెడ (అక్షరన్) ప్రవహించుచున్నవి.

రెండవది గురుశిష్యుల పక్షములో :- ఇది శిష్యులకు ఆచార్యుల ఉపదేశమైయున్నది. (ఇన్ద్ర) జిజ్ఞాసత్వము మరియు విద్యుత్తువంటి తీవ్రబుద్ధి గల నా శిష్యులారా! మీరు (ఇమమ్) నా ద్వారా ఈయబడుచున్న ఈ (జ్యేష్ఠమ్) శ్రేష్ఠమగు (అమర్త్యమ్) చిరస్థాయి (మదమ్) తృప్తిప్రదము (సుతమ్) అధ్యయన, అధ్యాపన విధిగా బోధించబడిన జ్ఞానరసమును (పిబ) త్రాగి (శుక్రస్య) పవిత్రమైన (ఋతస్య) అధ్యయన, అధ్యాపనరూప యజ్ఞముయొక్క (సాదనే) సదనమునందు, అనగా గురుకులములో (ధారాః) నా వాణులు (త్వా అభి) మీ యెడ (అక్షరన్) సేచన మొనర్చుచున్నవి. ॥3॥

ఈ మంత్రములో శ్లేషాలంకారముకలదు. ॥3॥

భావార్థము :- మానవులెల్లరును దుఃఖవిదారకుడు, ఆనందసింధువగు పరమేశ్వరునియెడ శ్రద్ధను హృదయమునందు ధారణమొనర్చి ఆయనను ఉపాసించవలెను. మరియు గురువులు శిష్యులయెడ ప్రేమతో ప్రభావితులగు విధముగ శిక్షాపద్ధతిద్వార విద్యాప్రదానమొనర్చవలెను. ॥3॥

344. Drink, drink this immortalising Drink which is the sweetest Enjoy the bliss of meditating On Him who is the Greatest. Let the waves of purity Flow in the seat of Truth. Waves of wisdom also flow From God Eternal Truth. II3II

345. ఋషిః – అత్రిః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – అనుష్టుప్। స్వరః – గాన్ధారః.

అథేన్ద్రో ధనదానాయ ప్రార్థ్యతే.

345. యదిన్ద్ర చిత్ర మ ఇహ నాస్తి త్వాదాతమద్రివః ।
రాధస్తన్నో విదద్వస ఉభయాహస్త్యా భర ॥ 4 ॥

ప. వి:- యత్। ఇన్ద్ర। చిత్ర। మే। ఇహ। న – అస్తి। త్వాదాతమ్ – త్వ – దాతమ్। అద్రివః – అ – ద్రివః। రాధః। తత్। నః। విదద్వసో – విదత్ – వసో। ఉభయాహస్తి। ఆ భర ॥ 4 ॥

పదార్థః- ప్రథమః పరమాత్మపరః. హే **చిత్ర** అద్భుతగుణకర్మస్వభావ **అద్రివః** వజ్రిన్, వజ్రధర ఇవ దుష్కర్మణాం దణ్డ ప్రదాతః **ఇన్ద్ర** జగదీశ్వర! **యత్** ఆధ్యాత్మికం భౌతికం చ ధనమ్ **త్వాదాతమ్** అస్మత్కర్మపరిపాక వశాద్వా అస్మాకం పౌరుషహీనత్వాద్వా త్వయా ఛిన్నమ్ అవరుద్ధం సత్. దాతమితి

దైప్ లవనే ధాతోర్నిష్ఠాయాం రూపమ్. త్వయా దాతం త్వాదాతమ్. **మే** మమ **ఇహ** అత్ర **నాస్తి** న విద్యతే **తత్ రాధః** తద్ ధనమ్, హే **విదద్వసో** జ్ఞానధన, లబ్ధధన వా పరమేశ్వర! త్వమ్ **ఉభయాహస్తి** ఉభయే హస్తాః ప్రవర్తన్తే యథా తథా. 'ద్విదణ్డాదిభ్యశ్చ. అ. ౫।౪।౧౨౮' ఇతి ఇచ్ ప్రత్యయాన్తోఽయం నిపాతః. చిత్త్వాదన్తోదాత్తత్వమ్. **ఆ భర** మహ్యమ్ ఆహర.

నిరాకారస్యాపి పరమేశ్వరస్య విషయే ఉభయహస్తాభ్యాం దానవర్ణనం దానస్య ప్రచురత్వద్యోత- నార్థమ్ ఆలఙ్కారికం విజ్ఞేయమ్.

అథ ద్వితీయో రాజప్రజాపరః. దుర్భిక్షమహావ్యాధినదీపూరాది విపత్పీడితో జనో రాజానం యాచతే. హే **చిత్ర** అద్భుత దానశౌణ్డ, **అద్రివః** మేఘవాన్ సూర్య ఇవ రాష్ట్రే ధనాదీనాం వృష్టికర్తః, అద్రిరితి మేఘనామ. నిఘం. ౧।౧౦. **ఇన్ద్ర** విపద్ విదారక రాజన్! **త్వాదాతమ్** త్వయా దాతవ్యమ్. ద్రష్టవ్యమ్ అధః ప్రదత్తం నిరుక్త వ్యాఖ్యానమ్. **యత్** యత్ ధనమ్ **మే** మమ **ఇహ** అస్మిన్ సంకటకాలే **నాస్తి** ఇదానీం యావత్ త్వత్సకాశాద్ న ప్రాప్తమస్తి, **తత్ రాధః** తద్ ధనమ్ హే **విదద్వసో** సఞ్చితధన రాజన్! త్వమ్ **ఉభయాహస్తి** ఉభయైరపి హస్తైః **ఆభర** మహ్యం దేహి, దత్త్వా చ విపద్ గ్రస్తస్య మమ సహాయతాం కురు. ॥ ౪ ॥

యాస్కాచార్య ఇమామృచమేవం వ్యాఖ్యాతవాన్ - యదిన్ద్ర చిత్రం చాయనీయం మంహనీయం ధనమస్తి. యన్మ ఇహ నాస్తీతి వా త్రీణి మధ్యమాని పదాని. త్వయా నస్తద్ దాతవ్యమ్. అద్రివన్, అద్రిరాదృణాత్యేతేన, అపి వాఽత్తేః స్యాత్ 'తే సోమాదః' ఇతి హ విజ్ఞాయతే. రాధ ఇతి ధననామ రాధ్నువన్త్యేతేన. తన్నస్త్వం విత్తధన, ఉభాభ్యాం హస్తాభ్యామ్ ఆహర. ఉభౌ సముబ్ధౌ భవతః ఇతి. (నిరు...౪।౪)

అత్ర శ్లేషాలఙ్కారః. ॥ ౪ ॥

భావార్థః- ఆధ్యాత్మిక భౌతిక ధనవిహీనా జనాః పురుషార్థం కుర్వన్తశ్చేత్ పరమేశ్వరం ధనం యాచన్తే తదా తత్కృపాతస్తేషాముపరి ధనవృష్టిరవశ్యం భవతి. ఏవం నరేశ్వరేణాపి సంకటగ్రస్తానాం ప్రజానాం త్రాణాయ పుష్కలధనదానేన తేషాం సాహాయ్యమవశ్యం విధేయమ్. ॥ ౪ ॥

౩౪౫. ఈ మంత్రములో ఇంద్రునితో ధనదానమును గురించి ప్రార్థించబడినది.

పదార్థము :- మొదట పరమాత్మ పక్షములో :- (చిత్ర) అద్భుత గుణ కర్మ స్వభావములుగల (అద్రివః) వజ్రధారివలె దుష్టకర్మిష్ఠులను దండించునట్టి (ఇన్ద్ర) ఓ జగదీశ్వరా! (యత్) ఏ ఆధ్యాత్మిక మరియు భౌతిక ధనములు మా కర్మల పరిపాక కారణమున, లేక మా పౌరుషహీనత్వ కారణమున (త్వాదాతమ్) నీ ద్వార నరకబడిన, లేక నిలిపివేయబడినవి (మే) నాకు

(ఇహ) ఇచ్చట (నాస్తి) లభించుటలేదు (తత్ రాధః) అట్టి ధనము (విదద్వసో) తెలిసిన, లేక ప్రాప్తించిన ధనముగల ఓ పరమేశ్వరా! నీవు (ఉభయా హస్తి) రెండు చేతులలో నింపుకొని (ఆ భర) నాకు ప్రదానమొనర్చుము.

ఇచ్చట నిరాకారుడైన పరమేశ్వరునితో రెండు చేతులతో దానముయొక్క వర్ణన దానముయొక్క ప్రాచుర్యతను ద్యోతకమొనర్చుటకొరకు ఆలంకారికమని ఎరుగవలెను.

రెండవది రాజు మరియు ప్రజల పక్షములో :- కరువులు, మహామారులు, నదుల వరదలు మున్నగు విపత్తులతో పీడితులగు ప్రజలు రాజుతో ప్రార్థించుచున్నారు. (చిత్ర) అద్భుత దాతవగు (అద్రివః) మేఘములతో గూడిన సూర్యునివలె రాష్ట్రములో ధనములు మున్నగువానిని వర్షింపజేయునట్టి (ఇన్ద్ర) విపత్తులను తొలగించునట్టి ఓ రాజా! (త్వాదాతమ్) నీ ద్వారా ఈయబడిన (యత్) ఏ ధనము (మే) నాకు (ఇహ) ఈ సంకటకాలములో ఇంతవరకు (నాస్తి) లభించలేదు (తత్ రాధః) ఆ ధనమును (విదద్వసో) సంచయమొనర్చుకొనిన ఓ రాజా! నీవు (ఉభయాహస్తి) రెండుచేతులతో నింపుకొని (ఆ భర) నాకు ఈయుము. ఇచ్చి విపద్గ్రస్తుడనగు నాకు సహాయమొనర్చుము. ॥౪॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. ॥౪॥

భావార్థము :- ఆధ్యాత్మిక మరియు భౌతిక ధనములు లేనివారు పురుషార్థమొనర్చుచు ఒకవేళ పరమేశ్వరునితో ధనము యాచించినచో ఆయన కృపవల్ల వారిపై అవశ్యముగ ధనవర్షము కురియగలదు. ఇదే విధముగ రాజుకూడ సంకటగ్రస్తులగు ప్రజల రక్షణకొరకు పుష్కలముగ ధనమునిచ్చి వారికి అవశ్యముగ ఆదుకొనవలెను. ॥౪॥

345. O Adorable Wonderful God. Destroyer of ignorance and sin, Possessor of all wealth, fill us to full, with both Thy Hands (so to speak) with all the desirable riches (Knowledge, devotion and Peace etc.) that I do not possess. II4II

౩౪౬. ఋషిః – తిరశ్చీః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – అనుష్టుప్। స్వరః – గాన్ధారః.

అథ పునరపీన్ద్రం ధనాని ప్రార్థయతే.

౩ ౧ ౨ర ౩ ౨ఉ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౩౪౬. శ్రుధీ హవం తిరశ్చ్యా ఇన్ద్ర యస్త్వా సపర్యతి ।
౩ ౧౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
సువీర్యస్య గోమతో రాయస్పూర్ధి మహాఀ అసి ॥ ౫ ॥

3 ౨ ౧ ౨ర 3 ౨ 3 ౨ ౧ ౨ర 3 ౧ ౨
ప. వి:- శ్రుధి । హవమ్ । తిరశ్చ్యాః - తిరః - చ్యాః । ఇన్ద్ర । యః । త్వా । సపర్యతి ।
3 ౧ ౨ 3 ౧ ౨ర ౧ ౨ర 3 ౨ 3 ౨ 3
సువీర్యస్య - సు - వీర్యస్య । గోమతః । రాయః । పూర్ధి । మహాన్ । అసి ॥ ౫ ॥

పదార్థః- హే **ఇన్ద్ర** భక్తవత్సల పరమాత్మన్! **యః** జనః **త్వా** త్వామ్ **సపర్యతి** ఆరాధ్నోతి, తస్య **తిరశ్చ్యాః** తిరః త్వాం ప్రాప్తః సన్ అఞ్చతి కర్మణ్యో భవతీతి తిరశ్చీః తస్య, అథవా యః సుదీర్ఘం జటిలం మార్గముపేక్ష్య శరవత్ తిరో ఽఞ్చతి స తిరశ్చీః తస్య. యథాహ శ్రుతిః 'నాహమతో నిరయా దుర్గహైతత్ తిరశ్చతా పార్శ్వాన్నిర్గమాణి' ఋ. ౪ । ౧౮ । ౨ ఇతి. తిరః సతః ఇతి ప్రాప్తస్య. నిరు...3 । ౨౦. 'అఞ్చేశ్ఛన్దస్యసర్వనామస్థానమ్. అ. ౬ । ౧ । ౧౭౦' ఇతి విభక్తిరుదాత్తా. **హవమ్** ఆహ్వానమ్ **శ్రుధి** శృణు, పూరయేత్యర్థః. 'శ్రుశృణుపృకృవృభ్యశ్ఛన్దసి. అ. ౬ । ౪ । ౧౦౨' ఇతి హేర్ధిః. 'అన్యేషామపి దృశ్యతే. అ. ౬ । 3 । ౧3౭' ఇతి దీర్ఘః. కించ, తస్మై **సువీర్యస్య** సుపరాక్రమయుక్తస్య. బహువ్రీహౌ 'వీరవీర్యౌ చ. అ. ౬ । ౨ । ౧౨౦' ఇతి వీర్యశబ్దస్యాద్యుదాత్తత్వమ్. **గోమతః** ప్రశస్తధేనుపృథివీవాగాదియుక్తస్య **రాయః** విద్యారోగ్య చక్రవర్తిరాజ్యాదిరూపస్య ఐశ్వర్యస్య. 'ఊడిదమ్పదాద్యప్పుమ్రైద్యుభ్యః. అ. ౬ । ౧ । ౧౭౧' ఇతి రైశబ్దాదుత్తరా విభక్తిరుదాత్తా. **పూర్ధి** పూర్తిం కురు. త్వమ్ **మహాన్** ఉదార హృదయః **అసి** వర్తసే ॥ ౫ ॥

భావార్థః- యః శ్రద్ధావనతః సన్ పరమేశ్వరం పూజయతి, తతః ప్రేరణాం గృహీత్వా పురుషార్థం కరోతి, సుదీర్ఘే మార్గే శక్తిం కాలం చానపవ్యయీకృత్య శరవత్ తిరో లక్ష్యం ప్రతి గచ్ఛతి, తస్య సర్వాః సమ్పదః సద్య ఏవ హస్తగతా భవన్తి. ॥ ౫ ॥

3౪౬. ఈ మంత్రములో మరల ఇంద్రునితో ధనము యాచించబడినది.

పదార్థము :-(ఇన్ద్ర) ఓ భక్తవత్సలుడవగు పరమేశ్వరా! (యః) ఏ మనుష్యులు (త్వా) నీయొక్క (సపర్యతి) ఆరాధన యొనర్చెదరో, అట్టి (తిరశ్చ్యాః) నిన్ను తెలిసికొని పురుషార్థమొనర్చువారు, లేక చాలపొడుగైన జటిలమార్గమును వదలివేసి బాణమువలె చీల్చుకొని ముందుకు సాగిపోవువారగు మనుష్యుల (హవమ్) ఆహ్వానమును నీవు (శ్రుధి) వినుము. అనగా పూర్ణమొనర్చుము. తోడ్తో వారికొరకు (గోమతః) ప్రశస్తమగు గోవులు, భూమి, వాణులు మున్నగువానితో గూడిన (రాయః) విద్య, ఆరోగ్యము, చక్రవర్తి రాజ్యము మున్నగు ఐశ్వర్యములను (పూర్ధి) పూర్తియొనర్చుము. నీవు (మహాన్) గొప్ప ఉదారహృదయముగలవాడవై (అసి) ఉన్నావు. ।౫॥

భావార్థము :-శ్రద్ధ మరియు అవనత మనస్కులై పరమేశ్వరుని స్తుతి, ప్రార్థనలు, యజ్ఞము మున్నగు సత్కార్యముల నొనర్చువారు ఆయనచే ప్రేరణను పొంది పురుషార్థముల నొనర్చువారు మరియు దీర్ఘమగు మార్గమున నడుచుటయందు శ్రద్ధ, శక్తి మరియు సమయమును వ్యయపరచక,

లక్ష్యమునుచేరునట్టి బాణమువలె సూటిగా నడచుచు వెళ్లువారు సమస్త సంపదలను శీఘ్రముగా హస్తగతమొనర్చుకొనగలరు. ॥౫॥

346. O Lord, Listen to the call of that perfectly learned devotee who adores Thee. Fill him - the most capable and self controlled devotee with wealth, virility and knowledge. Thou art really Great. II5II

౩౪౭. ఋషిః – గోతమః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – అనుష్టుప్। స్వరః – గాన్ధారః.

అథేన్ద్రం సోమపానాయాహ్వయతి.

౧౨౩ ౧౨ ౩ ౧౨ ౩౧ ౨
౩౪౭. అసావి సోమ ఇన్ద్ర తే శవిష్ఠ ధృష్ణవా గహి ।
౧ ౨ ౩౨ఉ ౩ ౨ ౩ ౨౩౧ ౨
ఆ త్వా పృణక్త్విన్ద్రియం రజః సూర్యో న రశ్మిభిః ॥ ౬ ॥

౧౨ర ౧౨ర ౩ ౧౨ర ౩ ౨ ౩ ౨
ప. వి:– అసావి । సోమః । ఇన్ద్ర । తే । శవిష్ఠ । ధృష్ణో । ఆ । గహి । ఆ । త్వా । పృణక్తు ।
౨ ౧౨ర ౧ ౨ర ౨ ౩౧౨
ఇన్ద్రియమ్ । రజః । సూర్యః । న । రశ్మిభిః ॥ ౬ ॥

పదార్థః- **ప్రథమో** జీవాత్మపరః. హే **ఇన్ద్ర** మదీయ అన్తరాత్మన్! **తే** తుభ్యమ్ **సోమః** జ్ఞానోత్సాహాదిరసః **అసావి** మయా అభిషూయతే. హే **శవిష్ఠ** బలిష్ఠ **ధృష్ణో** కామాదిరిపూణాం ప్రసహనశీల! **ఆ గహి** త్వమ్ రసపానాయ ఆగచ్ఛ, అభిముఖో భవేత్యర్థః. **ఇన్ద్రియమ్** జ్ఞానసాధనం మదీయం మనశ్చక్షురాదికమ్ **రశ్మిభిః** జ్ఞానప్రకాశైః **త్వా** త్వామ్ **ఆ పృణక్తు** ఆ పూరయతు. పృచీ సమ్పర్కార్థే పఠితః, ఆఙ్పూర్వోఽత్ర పూరణే వర్తతే. **సూర్యః** ఆదిత్యః **న** యథా **రశ్మిభిః** స్వదీధితిభిః **రజః** పృథివ్యన్తరిక్షాదికం లోకమ్. లోకా రజాంస్యుచ్యన్తే. నిరు. ౪।౧౯. ఆపృణక్తి ఆపూరయతి.

యద్వా, **సోమః** ఆధ్యాత్మప్రసాదప్రవాహః, నిర్విచారవైశారద్యేఽధ్యాత్మప్రసాదః. యోగ. ౧। ౪౭ ఇతి యోగదర్శనోక్తః. **ఇన్ద్రియమ్** అధ్యాత్మప్రసాదే సముత్పన్నా ఋతమ్భరా ప్రజ్ఞా, 'ఋతమ్భరా తత్ర ప్రజ్ఞా'. యోగ. ౧।౪౮ ఇత్యుక్తేః. సా ప్రజ్ఞా **ఇన్ద్రమ్** ఆత్మానం త్వామ్ **రశ్మిభిః** నిర్బీజసమాధిప్రకాశైః **ఆ పృణక్తు** పూరయతు, ఇత్యర్థోఽధ్యవసేయః.

అథ ద్వితీయః సేనాధ్యక్షాదివీరజనపక్షే. హే **ఇన్ద్ర** వీరనరపుంగవ సేనాధ్యక్ష! **తే** తుభ్యమ్, తవ పానాయేత్యర్థః, అస్మాభిః ప్రజాజనైః **సోమః** సోమాద్యోషధిరసః **అసావి** అభిషుతోఽస్తి, తస్య పానాయ

హే **శవిష్ఠ** బలిష్ఠ, **ధృష్ణో** శత్రుధర్షక వీర! త్వమ్ **ఆగహి** ఆయాహి. **ఇన్ద్రియమ్** మనోరూపమ్ **త్వా** త్వామ్ **రశ్మిభిః** ఉత్సాహకిరణైః **పృణక్తు** పూరయతు, యథా **సూర్యః** స్వకిరణైః భూమణ్డలాదికం పూరయతీతి. శిష్టం పూర్వవత్. ॥ ౬ ॥

అత్రోపమాలఙ్కారః శ్లేషశ్చ. ॥ ౬ ॥

భావార్థః-సర్వైః స్వాత్మానముద్బోధ్యజ్ఞానకర్మయోగ సిద్ధ్యాదిసఞ్చయః కార్యః. తథైవ రాష్ట్రస్య కర్ణ ధారైః సేనాపత్యాదిభిర్వీరతాం సఞ్చిత్య రాష్ట్రరక్షా విధేయా. ॥ ౬ ॥

౩౪౭. ఈ మంత్రములో సోమపానముకొరకు ఇంద్రుని పిలిచికొనబడినది.

పదార్థము :- మొదట జీవాత్మ పక్షములో :- (ఇన్ద్ర) ఓ నా అంతరాత్మా! (తే) నీకొరకు (సోమః) జ్ఞానము, ఉత్సాహము మున్నగువాని రసము (అసావి) నా ద్వారా సిద్ధపరచబడినది (శవిష్ఠ) ఓ శక్తిమంతుడా! (ధృష్ణో) కామక్రోధములు మున్నగు శత్రువులను పరాజయమొనర్చువాడా! (ఆ గహి) నీవు రసపానముకొరకు రమ్ము, అనగా అభిముఖుడవగుము (ఇన్ద్రియమ్) జ్ఞానమును కోరుకొనదలచిన నా మనస్సు, చక్షువులు మున్నగు ఇంద్రియములు (రశ్మిభిః) జ్ఞాన ప్రకాశములచే (త్వా) నీవు (ఆ పృణక్తు) పూర్తిగా నింపివేయుము (సూర్యః) సూర్యుని (న) వంటి (రశ్మిభిః) నీ కిరణములతో (రజః) పృథివి, అంతరిక్షము మున్నగు లోకములను పరిపూర్ణమొనర్చుము.

రెండవది సైన్యాధ్యక్షుడు మున్నగు వీరుల పక్షములో :- (ఇన్ద్ర) వీరనరపుంగవుడవగు ఓ సేనాధ్యక్షా! (తే) నీ కొరకు, అనగా నీవు సేవించుటకొరకు ప్రజలమగు మేము (సోమః) సోమము మున్నగు ఓషధుల రసమును (అసావి) పిండినాము. దానిని సేవించుటకు (శవిష్ఠ) శక్తిశాలివి (ధృష్ణో) శత్రువినాశకుడవగు ఓ వీరవరా! నీవు (ఆ గహి) రమ్ము (ఇన్ద్రియమ్) మనస్సువంటి అంతరిక ఇంద్రియములు (త్వా) నిన్ను (రశ్మిభిః) ఉత్సాహకిరణములచే (పృణక్తు) సూర్యుడు తన కిరణములచే భూమండలము మున్నగువానిని నింపివేయునట్లు నింపివేయుము. మిగిలినది పూర్వమువలె అర్థము నొనర్చుకొనవలెను. ॥౬॥

ఈ మంత్రములో శ్లేష మరియు ఉపమాలంకారములు గలవు. ॥౬॥

భావార్థము :-తమ ఆత్మలకు ఉద్బోధననిచ్చి జ్ఞాన, కర్మ, యోగసిద్ధి వాని సంచయమొనర్చుకొనుట అందరి కర్తవ్యమైయున్నది. ఇదే విధముగ రాష్ట్ర కర్ణధారియగు సేనాధ్యక్షుడు మున్నగువారు వీరత్వమును సంచయమొనర్చుకొని రాష్ట్ర రక్షణ నొనర్చవలెను. ॥౬॥

347. O Almighty God! The devotee has prepared this devotional juice to propitiate Thee. O Victor over ignorance and sin, accept it. Just as the sun fills the world with his rays, similarly fill our soul, mind and senses with Thy Love, Knowledge and Bliss. II6II

౩౪౮. ఋషిః - కాణ్వోమేధాతిథిః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - అనుష్టుప్। స్వరః - గాన్ధారః.

అథేన్ద్ర నామ్నా జగదీశ్వరమాహ్వయతి.

౧ ౨ ౩ ౧ ౨౩ ౨౩ ౧ ౨ ౩ ౨
౩౪౮. ఏన్ద్ర యాహి హరిభిరుప కణ్వస్య సుష్టుతిమ్।
౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
దివో అముష్య శాసతో దివం యయ దివావసో ॥ ౭ ॥

౨ ౩ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౩ ౩
ప.విః- ఆ- ఇన్ద్ర। యాహి। హరిభిః -ఉప ।కణ్వస్య। సుష్టుతిమ్ - సు -స్తుతిమ్।
౩ ౨ ౩ ౧ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౩
దివః। అముష్య। శాసతః। దివమ్। యయ। దివావసో - దివా - వసో ॥ ౭ ॥

పదార్థః- హే **ఇన్ద్ర** జగదీశ్వర! త్వమ్ **హరిభిః** స్వకీయైః అధ్యాత్మప్రకాశకిరణైః సహ. హరయః సుపర్ణాః హరణా ఆదిత్యరశ్మయః ఇతి నిరుక్తమ్ ౭।౨౪. **కణ్వస్య** మేధావినో మమ. కణ్వ ఇతి మేధావినామ. నిఘం ౩।౧౫. **సుస్తుతిమ్** శోభనాం స్తుతిమ్ **ఉప ఆయాహి** ఉపాగచ్ఛ. అథ స్తోతా స్వాత్మానమాహ. హే **దివావసో** దీప్తిధనేచ్ఛో మదీయ అన్తరాత్మన్! త్వమ్ శాసతః శాసకస్య **అముష్య** చర్మచక్షుర్భిరదృశ్యమానస్య తస్య **దివః** ద్యోతమానస్య పరమాత్మనః **దివమ్** ప్రకాశకం తేజః **యయ** ప్రాప్నుహి. యా ప్రాపణే ధాతో 'యాహి' ఇతి ప్రాప్తే ఛాన్దసం రూపమిదమ్. యద్వా యయ ధాతుః పృథక్ కల్పనీయా. ॥ ౭ ॥

అత్ర 'దివో, దివం, దివా' ఇత్యత్ర వృత్త్యనుప్రాసోఽలఙ్కారః. ॥ ౭ ॥

భావార్థః-స్తుతిరస్మాకం హార్దికీ చేత్ తదా పరమేశ్వరస్తాం శృణోత్యేవ. అస్మాభిస్తత్సాన్నిధ్యం ప్రాప్య తత్తేజసా తేజస్విభిర్భావ్యమ్. ॥ ౭ ॥

౩౪౮. ఈ మంత్రములో ఇంద్రనామముతో జగదీశ్వరు నాహ్వానించబడినది.

పదార్థము :-(ఇన్ద్ర) ఓ జగదీశ్వరా! నీవు (హరిభిః) నీ అధ్యాత్మ ప్రకాశ కిరణములతో (కణ్వస్య) మేధావినగు నాయొక్క (సుస్తుతిమ్) శుభస్తుతులను (ఉప ఆయాహి) సామీప్యతను ప్రాప్తించుకొనుము. తరువాత స్తోత తన ఆత్మతో ఇట్లు చెప్పుచున్నాడు. (దివావసో) దీప్తిధనమును కోరునట్టి ఓ నా అంతరాత్మా! నీవు (శాసతః) శాసకుని (అముష్య) చర్మచక్షువులచే చూడబడజాలని ఆ (దివః) దీప్తిమంతుడగు పరమాత్మయొక్క (దివమ్) ప్రకాశక తేజమును (యయ) ప్రాప్తించుకొనుము.॥౭॥

ఈ మంత్రములో 'దివో, దివం, దివా' లలో వృత్త్యనుప్రాసాలంకారము గలదు.॥౭॥

భావార్థము :- ఒకవేళ మా స్తుతి హృదయమునుండి వెడలిన దైనచో, దానిని పరమేశ్వరుడు తప్పక వినగలడు. మనముకూడ ఆయన సాన్నిధ్యమునుపొంది ఆయన తేజముతో తేజస్విలము కావలసియున్నది.॥౭॥

348. O God, Possessor of brilliant treasures, appear in our hearts with Thy grief - removing powers and accept the lovely praise of the intelligent devotees. O Dweller in the Light and Bliss, O Ruler of the Radiant Spheres and the Divine Emancipation, bestow on us Divine happiness. II7II

౩౪౯. ఋషిః - తిరశ్చీః। దేవతా - ఇన్ద్రః। ఛన్దః - అనుష్టుప్। స్వరః - గాన్ధారః.

అథ జగదీశ్వరస్య స్తుతివిషయమాహ.

౨ ౩ ౧ ౨ ౩౨౩ ౧ ౨ ౩ ౧ ౨
౩౪౯. ఆ త్వా గిరో రథీరివాస్థుః సుతేషు గిర్వణః ।
౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩౨ఉ ౩౧౨
అభి త్వా సమనూషత గావో వత్సం న ధేనవః ॥౮॥

౨ ౩ ౧౨ర ౩౨ ౩ ౧౨ర ౩ ౧౨ ౩ ౨ ౩
ప.వి:- ఆ। త్వా। గిరః। రథీః-ఇవ। అస్థుః। సుతేషు। గిర్వణః - గీః -వనః। అభి। త్వా।
౨ ౩ ౧౨ర ౩ ౨ ౩౧౨
సమ్। అనూషత। గావః। వత్సమ్। న। ధేనవః॥౮॥

పదార్థః- హే **గిర్వణః** గీర్భిః వననీయ ఇన్ద్ర పరమాత్మన్! **సుతేషు** జ్ఞానకర్మ శ్రద్ధారూపేషు సోమరసేషు అభిషుతేషు సత్సు **గిరః** మదీయాః వాచః **త్వా** త్వామ్ **ఆ అస్థుః** ఆశ్రితవత్యః సన్తి, **రథీః ఇవ** యథా రథవాన్ రథమాశ్రయతే తద్వత్. రథ శబ్దాత్ 'ఛన్దసీవనిపౌ చ వక్తవ్యౌ. అ. ౫।౨।౧౨౨' ఇతి వార్తికేన మతుబర్థే ఈ ప్రత్యయః. తాశ్చ మదీయా గిరః **త్వా అభి** త్వామభిముఖీభూయ **సమనూషత** సమనువిషుః, సమ్యక్ శబ్దాయన్తే, స్తువన్తీత్యర్థః. సంపూర్వాత్ ణూ స్తవనే ధాతోర్లఙర్థే లుఙి 'సంజ్ఞాపూర్వకో విధిరనిత్య' ఇతి గుణాదేశాభావో వ్యత్యయేనాత్మనేపదం చ. **ధేనవః** పయః పాయిన్యః ప్రీతియుక్తా వా. ధేనుః ధయతే ర్వా ధినోతేర్వేతి నిరుక్తమ్. ౧౧।౪౩. **గావః** పయస్విన్యః **వత్సం న** వత్సమభిముఖీభూయ యథా శబ్దాయన్తే, హమ్భారవం కుర్వన్తి తద్వత్. ॥౮॥

అత్ర ద్వయోరుపమయోః సంసృష్టిరనుప్రాసశ్చ.

భావార్థః-రథినో రథమివ స్తోతణాం గిరః పరమాత్మానముపస్థాయ ధేనవో వత్సమివ తమభి- ముఖీభూయ తం ప్రేవణ్ణా స్తువన్తు. ॥౮॥

౩౪౯. ఈ మంత్రములో జగదీశ్వరుని స్తుతి విషయము గలదు.

పదార్థము :-(గిర్వణః) వాణులద్వారా సేవించదగిన ఓ ఇంద్ర పరమేశ్వరా! (సుతేషు) జ్ఞాన, కర్మ, శ్రద్ధల వంటి సోమరసముల అభిషుతుడవైనపుడు (గిరః) నా వాణులు (త్వా) నీ వద్దకి (అ అస్థుః) చేరి స్థిరపడినవి (రథీః ఇవ) రథికుడు రథముపై స్థిరపడినటుల అట్టి నా వాణులు (త్వా అభి) నీ యెదుటికి వచ్చి (సమనూషత) చక్కగా స్థిరమగుచున్నవి (ధేనవః గావః) పాలను ద్రాగించునట్టి ప్రీతితోగూడిన గోవులు (వత్సం న) వత్సము దిశకు మళ్ళి అంబాయని పిలిచికొనునట్లు వాణులను సమర్పించుము.।౮॥

ఈ మంత్రములో రెండు ఉపమాలంకారముల చేరిక మరియు అను ప్రాసాలంకారము కలదు.

భావార్థము :- రథికులు రథముల నాశ్రయించినట్లు స్తోతల వాణులు పరమేశ్వరుని ఆశ్రయమును పొంది ఆయనకు అభిముఖులై గోవులు తమ వత్సముల వద్దకుచేరి అంబాయని పిలిచికొనునట్లు ఆచరించవలెను.।౮॥

349. O God, Worthy of all praise, my songs reach Thee directly and swiftly during devotional practice as the charioteer riding on quick moving vehicles reaches his destination quickly. Just as cows, on seeing their dear calves call out in tones full of love, similarly the prayers of devotees worship and praise their loving Lord only, in every way. II8II

౩౫౦. ఋషిః – తిరశ్చీః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – అనుష్టుప్। స్వరః – గాన్ధారః.

అథ పునర్జగదీశ్వరస్య స్తుతివిషయమాహ.

౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨
౩౫౦. ఏతో న్విన్ద్రం స్తవామ శుద్ధం శుద్ధేన సామ్నా।

౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨
శుద్ధైరుక్థైర్వా వృధ్వాంసం శుద్ధైరాశీర్వాన్మమత్తు ॥౯॥

౨ ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౧ ౨ర ౩ ౨
ప.వి:– ఆ। ఇత – ఉ। ను – ఇన్ద్రమ్। స్తవామ। శుద్ధమ్। శుద్ధేన। సామ్నా। శుద్ధైః।
౩ ౨ ౧ ౩ ౧ ౨ ౩ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩
ఉక్థైః। వావృధ్వాంసమ్। శుద్ధైః। ఆశీర్వాన్ – ఆ – శీర్వాన్। మమత్తు ॥౯॥

పదార్థః- హే సఖాయః. **ఏత ఉ** ఆగచ్ఛత ఖలు, **ను** క్షిప్రమ్, యూయం వయం చ సంభూయ **శుద్ధమ్ ఇన్ద్రమ్** పవిత్రం జగదీశ్వరమ్ **శుద్ధేన సామ్నా** పవిత్రేణ సామగానేన **స్తవామ** స్తుయామ. ష్టుఞ్ స్తుతౌ ధాతోర్లేటి రూపమ్. **శుద్ధైః** పవిత్రైః **ఉక్థైః** స్తోత్రైః **వావృధ్వాంసమ్** వృద్ధమ్, అస్మాసు ప్రత్యేకం జనమ్. వృధు వృద్ధౌ ధాతోర్లిటః క్వసౌ రూపమ్. **ఆశీర్వాన్** ఆశిషామధిపతిః జగదీశ్వరః.

ఆశీః ఆశాస్తేః. నిరు. ౬।౮. **శుద్ధైః** పవిత్రైరాశీర్వాదైః **మమత్తు** మాదయతు ఆనన్దయతు. మద తృప్తియోగే ధాతోః 'బహులం ఛన్దసి. అ. ౨।౪।౭౬' ఇతి శపః శ్లౌ రూపమ్. ॥ ౯ ॥

అత్ర పూర్వార్ద్ధే 'శుద్ధం, శుద్ధే' 'శుద్ధైరు, శుద్ధైరా' ఇతి ఛేకానుప్రాసః. ఉత్తరార్ద్ధే 'శుద్ధై, శుద్ధై' ఇతి నిరర్థకయోరా- వృత్తౌ యమకమ్. సమ్పూర్ణే మన్త్రే సంయుక్తాక్షరవైశిష్ట్యమపి ॥౯ ॥

భావార్థః-స్తోతృభిః శుద్ధైః సామభిః ప్రేమ్ణా స్తుతో జగదీశ్వరః శుద్ధైరాశీర్వాదైస్తాన్ వర్ధయత్వా- నన్దయతి చ. ॥ ౯ ॥

అత్ర సాయణాచార్యేణ ఇతిహాసోఽయం ప్రదర్శితః - ''పురా కిలేన్ద్రో వృత్రాదికానసురాన్ హత్వా బ్రహ్మహత్యాదిదోషేణాత్మానమపరిశుద్ధమిత్యమన్యత. తద్ దోషపరిహారాయ ఇన్ద్ర ఋషీనవోచత్, యూయమ్ అపూతం మాం యుష్మదీయేన సామ్నా శుద్ధం కురుతేతి. తతస్తే చ శుద్ధ్యుత్పాదకేన సామ్నా శస్త్రైశ్చ పరిశుద్ధమకార్షుః. పశ్చాత్ పూతాయేన్ద్రాయ యాగాది కర్మణి సోమాదీని హవీంషి చ ప్రాదురితి''. తత్తు హన్త, దేవా అపి, వధ్యమపి చ హత్వా పాప్మనా లిప్యన్త ఇతి మహదసమఞ్జసం కిల.

3౫౦. ఈ మంత్రములో పై మంత్రము వలెనే పరమేశ్వరుని స్తుతి విషయము కలదు.

పదార్థము :- ఓ మిత్రులారా! (ఏత ఉ) రండు (ను) శీఘ్రముగనే మీరు మేము కలిసి (శుద్ధమ్ ఇన్ద్రమ్) పవిత్ర జగదీశ్వరుని (శుద్ధేన సామ్నా) పవిత్రమగు సామగానములతో స్తుతి చేయుదము. (శుద్ధైః) పవిత్ర (ఉక్థైః) స్తోత్రములచే (వావృధ్వాంసమ్) వృద్ధిని కోరునట్టి మననుండి ప్రతివాడును (ఆశీర్వాన్) ఆశీస్సుల అధికారియగు జగదీశ్వరుడు (శుద్ధైః) పవిత్ర ఆశీర్వాదములతో (మమత్తు) ఆశీర్వదించవలెను. ।౯॥

ఈ మంత్రమునందలి పూర్వార్థములో 'శుద్ధం శుద్ధే, శుద్ధైరు, శుద్ధైరా' లలో ఛేకాను ప్రాసము మరియు ఉత్తరార్థములో 'శుద్ధై, శుద్ధై' ఈ నిరర్థకముల ఆవృత్తియందు యమక అలంకారము గలదు. సంపూర్ణ మంత్రములో సంయుక్తాక్షరముల వైశిష్ట్యము గలదు. ।౯॥

భావార్థము :-స్తోతల ద్వార, శుద్ధసామగానముల ద్వార ప్రేమతో స్తుతించబడిన జగదీశ్వరుడు శుద్ధ ఆశీర్వాదములచే వారిని వృద్ధిపరచుచు ఆనందితుల నొనర్చును. ।౯॥

ఈ మంత్రముపై సాయణాచార్యుడు ఇటులనొక ఇతిహాసమును వ్రాసినాడు. ''పూర్వమొకప్పుడు ఇంద్రుడు వృత్రుడు మున్నగు అసురులను వధించి బ్రహ్మహత్యమున్నగు దోషములతో స్వయమును అశుద్ధునిగ నెంచుకొనసాగినాడు. అట్టి దోషపరిహారముకొరకు ఇంద్రుడు ఋషులతో మీరు అపవిత్రుడనగు నన్ను మీ సామములచే శుద్ధిపరచుడని యన్నాడు. అపుడు వారు శోధక సామములచే

మరియు శస్త్రములతో ఆయనను పరిశుద్ధపరచినారు. తరువాత శుద్ధియైన ఆ ఇంద్రునికొరకు యాగములు మున్నగు కర్మలలో సోమము మున్నగు హవిస్సులను కూడ ఇచ్చినారు'' అని వ్రాసినాడు. కాని ఈ ఇతిహాసములో దేవతలు కూడ వధ్యులను చంపి పాపముతో లిప్తులగుదురని ఈ కల్పననొనర్చినాడు. అది పూర్తిగ అసంగతమైయున్నది.

350. Friends, come soon. Let us worship the Great Holy God with pious songs of the Sama Veda, with harmonious devotion and with pure Vedic hymns. May He be quickly pleased and may He shower His blessings on us-His devotees. Our esteemed friend Principal A.C. Bose has translated the mantra in verse as follows:-

To The song lover, our songs have gone,
Like a charioteer, When Sama flows.
They Call Thee Indra, like mother cows.
Lowing together to their calf. II9II

౩౫౧. ఋషిః - శంయుర్బార్హస్పత్యః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - అనుష్టుప్। స్వరః - గాన్ధారః.

అథ పరమేశ్వరస్యానన్దకరత్వం వర్ణయతి.

౧ ౩౧ ౨౩౧ ౨౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨
౩౫౧. యో రయిం వో రయింతమో యో ద్యుమ్నైర్ద్యుమ్నవత్తమః ।

౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨
సోమః సుతః స ఇన్ద్ర తేఽస్తి స్వధాపతే మదః ॥ ౧౦ ॥

౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౧ ౨ర
ప. వి:- యః। రయిమ్ । వః। రయిన్తమః । యః । ద్యుమ్నైః । ద్యుమ్నవత్తమః । సోమః ।
౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ర
సుతః। సః । ఇన్ద్ర । తే । అస్తి । స్వధాపతే - స్వధా - పతే । మదః ॥ ౧౦ ॥

పదార్థః- రయిన్తమః రయివత్తమః, అతిశయేన ఐశ్వర్యయుక్తః **యః వః** తుభ్యమ్. వస్ ఇతి బహువచనస్య విహితో యుష్మదాదేశ్శ్చాస్యైకవచనేఽపి బహుశో దృశ్యతే. **రయిమ్** ఐశ్వర్యమ్, దదాతీతి శేషః, **ద్యుమ్నవత్తమః** అతిశయేన తేజోయుక్తశ్చ **యః ద్యుమ్నైః** తేజోభిః, త్వామలఙ్కరోతీతి శేషః,

సః అసౌ **సుతః** హృదయే ప్రకటితః **సోమః** చన్ద్రవదాహ్లాదకః సోమౌషధివద్ రసాగారశ్చ పరమేశ్వరః, హే **స్వధాపతే** అన్నపతే! సాంసారిక పదార్థానామ్ ఉపభోక్తః ఇత్యర్థః. స్వధా ఇత్యన్ననామ. నిఘం. ౨। ౭. **హే ఇన్ద్ర** విద్వన్! **తే** తుభ్యమ్ **మదః** ఆనన్దకరః **అస్తి** భవతి ॥౧౦॥

అత్ర 'రయిం - రయిం' ఇతి లాటానుప్రాసః, 'తమో - తమః' 'ద్యుమ్నై - ద్యుమ్న' ఇతి ఛేకానుప్రాసః. యకార - సకార - తకార - మకారాణాం పృథక్ - పృథగ్ అసకృదావృత్తావృత్త్యనుప్రాసశ్చ. ॥౧౦॥

భావార్థః-హృది ప్రత్యక్షీకృతః పరమేశ్వరో యోగినే సకలమాధ్యాత్మికమైశ్వర్యం బ్రహ్మవర్చసమానన్దం చ ప్రయచ్ఛతీత్యసౌ సర్వైర్యత్నేన సాక్షాత్కరణీయః. ॥ ౧౦ ॥

అత్రేన్ద్రస్య మహిమగానవర్ణనాత్, తం ప్రతి శ్రద్ధారసాదీనామర్పణాత్, తత ఐశ్వర్యయాచనాత్, తదాహ్వానాత్, తత్స్తుత్యర్థం ప్రేరణాచ్చైతద్దశత్యర్థస్య పూర్వదశత్యర్థేన సహ సంగతిరస్తీతి విదాఙ్కుర్వన్తు.

ఇతి చతుర్థే ప్రపాఠకే ద్వితీయార్ద్ధే ప్రథమా దశతిః.

ఇతి తృతీయాఽధ్యాయే ద్వాదశ ఖణ్డః.

సమాప్తశ్చాయం తృతీయోఽధ్యాయః.

3౫౧. ఈ మంత్రములో పరమేశ్వరుని ఆనందదాయకత్వముయొక్క వర్ణనగలదు.

పదార్థము :-(రయిన్తమః) అత్యంత ఐశ్వర్యవంతుడు (యః) ఆయన (వః) మీ కొరకు (రయిమ్) ఐశ్వర్యముల నిచ్చును. మరియు (ద్యుమ్నవత్తమః) అతితేజోవంతుడు (యః) ఆయన (ద్యుమ్నైః) మిమ్ము తేజములచే అలంకృతులనొనర్చును (సః) ఆయన (సుతః) హృదయములో ప్రకటమైయున్న (సోమః) చంద్రునివంటి ఆహ్లాదకము మరియు సోమ ఓషధులవంటి రసాగారమగు పరమేశ్వరుడు (స్వధాపతే) అన్నముల స్వామి, అనగా అన్నములు మున్నగు ప్రాపంచిక పదార్థముల భోక్తవగు (ఇన్ద్ర) ఓ విద్వాంసా! ఆయన (తే) నీ కొరకు (మదః) ఆనందదాయకుడై (అస్తి) ఉన్నాడు.॥౧౦॥

ఈ మంత్రములో 'రయిం, రయిం'లో లాటానుప్రాస అలంకారము గలదు. 'తమో, తమః' 'ద్యుమ్నై, ద్యుమ్న' లయందు ఛేకానుప్రాసముగలదు. య్, స్, త్, మ్, లు వేర్వేరుగ అనేకసార్లు వచ్చుటచే వృత్త్యనుప్రాసమున్నది.॥౧౦॥

భావార్థము :- యోగుల హృదయములో ప్రత్యక్షమైన పరమేశ్వరుడు వారికి సమస్త ఐశ్వర్యములను, బ్రహ్మవర్చస్సును మరియు ఆనన్దమును ప్రసాదిస్తాడు. అందుకే మనము కూడ ప్రయత్నముచేసి భగవంతుని సాక్షాత్కారము పొందవలెను.

ఈ దశతిలో ఇంద్రుని మహిమాగానముయొక్క వర్ణనయుండుట, ఆయన యెడ శ్రద్ధారసము మున్నగువాని సమర్పణమొనర్చుట, ఆయనతో ఐశ్వర్యములను యాచించుట, ఆయన ఆహ్వానముండుట మరియు ఆయన స్తుతికొరకు ప్రేరణయుండుటవల్ల ఈ దశతియొక్క విషయములకు పూర్వదశతి విషయములతో సంబంధముగలదని ఎరుగవలెను.॥౧౦॥

నాల్గవ ప్రపాఠకమునందలి రెండవ సగముయొక్క మొదటిదశతి సమాప్తమైనది.

మూడవ అధ్యాయమునందలి పన్నెండవఖణ్డము సమాప్తమైనది.

ఈ మూడవ అధ్యాయముకూడ సమాప్తమైనది.

351. May the Lord who possesses the best of wealth, fame and vitality, give to the devotees prosperity, energy and riches (both material and spiritual). May the nectar of devotion combined with pure knowledge, please the Lord of Bliss and Protector of all beings. II 10 II



అథ చతుర్థోఽధ్యాయః

నాలుగవ అధ్యాయము

ద్వితీయా దశతిః

౩౫౨. ఋషిః – భరద్వాజః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – అనుష్టుప్। స్వరః – గాన్ధారః.

అథ జగదీశ్వరమాచార్యం చ ప్రతి జనానాం కర్తవ్యమాహ.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౩౫౨. ప్రత్యస్మై పిపీషతే విశ్వాని విదుషే భర।

౩ ౨ ౩ ౨౩ ౧ ౨ ౩ ౧౨
అరఙ్గమాయ జగ్మయేఽపశ్చాదధ్వనే నరః ॥౧॥

౧ ౨ర ౩ ౧౨ర ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨
ప.విః– ప్రతి। అస్మై। పిపీషతే। విశ్వాని। విదుషే। భర। అరఙ్గమాయ– అరమ్–గమా

౨ ౧౨ర ౧౨ర ౩౨ర ౩ ౧౨ర
య। జగ్మయే । అపశ్చాదధ్వనే - అపశ్చా -దధ్వనే । నరః ॥౧॥

పదార్థః- **ప్రథమః** జగదీశ్వరపరః. హే మనుష్య! త్వమ్ **పిపీషతే** పిపాసతే, తవ సఖ్యం ప్రాప్తుమిచ్ఛతే. పీఙ్ పానే దివాదిః, తతః సని శతరి రూపమ్. **విదుషే** సర్వజ్ఞాయ, **అరఙ్గమాయ** అరంపర్యాప్తం ధనాదికం గమయతి ప్రాపయతి తస్మై, బహుధనాదివర్షకాయేత్యర్థః **జగ్మయే** సహాయతార్థం సదైవ అగ్రగామినే. గత్యర్థాద్ గమ్లృధాతోః 'ఆదృగమహనజనః కికినౌ లిట్ చ. అ. ౩।౨।౧౭౧' ఇతి కిః ప్రత్యయః లిడ్వద్భావశ్చ. **నరః** మనుష్యాన్ నృ శబ్దస్య ద్వితీయాబహువచనే రూపమ్. **అపశ్చాదధ్వనే** న పశ్చా పశ్చాత్ దధ్యతి ప్రేరయతీతి తస్మై, సర్వదా విజయార్థం అగ్రే గన్తుం సముత్సాహయతే ఇత్యర్థః, ఇన్ద్రాయ జగదీశ్వరాయ. దధ్యతి గతికర్మా. నిఘం ...౨।౧౪, తత్ర 'దధ్యతి' ఇత్యపి పాఠాన్తరమ్. పశ్చా ఇతి 'పశ్చ.పశ్చా చ ఛన్దసి. అ. ౫।౩।౩౩' ఇతి పశ్చాదర్థే నిపాత్యతే. **విశ్వాని** సర్వాణి స్వకీయాని సఖ్యాని **ప్రతి భర** సమర్పయ, ఉపాయనీకురు.

అథ ద్వితీయః ఆచార్యపరః. హే రాజన్ ప్రజాజన వా ! త్వమ్ **పిపీషతే** గురుకులస్య సఞ్చాలనాయ ధనాదీనాం పిపాసతే, అరంగమాయ విద్యాదేః పర్యాప్తం పారంగతాయ, **జగ్మయే** క్రియాశీలాయ **అ - పశ్చా - దధ్వనే** కదాపి పశ్చాత్పదం న నిదధానాయ, కిన్తు సదైవ అగ్రేసరాయ **విదుషే** విద్వద్వరాయ ఆచార్యాయ **విశ్వాని** సర్వాణ్యుత్తమాని ధనాదీని, విద్యాప్రదానాయాచారనిర్మాణాయ చ **నరః** నౄంశ్చ, ప్రతిభాశాలినో బాలకాంశ్చేత్యర్థః **ప్రతిభర** సమర్పయ. ॥౧॥

అత్ర శ్లేషాలఙ్కారః. ॥౧॥

భావార్థః-సర్వై రాజప్రజాదిభిర్జగదీశ్వరేణ సఖ్యం యోజనీయమ్, విద్వాంసశ్చ ధనధాన్యాదినా సత్కృత్య విద్యోపదేశప్రదానాయ నిశ్చిన్తాః కర్తవ్యాః. ॥౧॥

౩౫౨. ఈ మంత్రములో జగదీశ్వరుడు మరియు ఆచార్యునియెడ మనుష్యుల కర్తవ్యమును గూర్చి వర్ణించబడినది.

పదార్థము :-మొదట జగదీశ్వరుని పక్షములో :- ఓ నరుడా! నీవు (పిపీషతే) నీ మైత్రిని కోరునట్టి (విదుషే) సర్వజ్ఞుడు (అరఙ్గమాయ) సంపూర్ణరూపములో ధనములు మున్నగువానిని ప్రాప్తింపజేయు (జగ్మయే) సహాయముకొరకు నిరంతరము ముందుకు నడుపునట్టి (నరః) మనుష్యులను (అ పశ్చా దధ్వనే) వెనకకు త్రోసివేయనట్టి, నిరంతరము విజయముకొరకు ముందుకు నడుపుటకు ఉత్సాహపరచునట్టి ఇంద్ర జగదీశ్వరునికొరకు (విశ్వాని) తమ మిత్రత్వములనన్నింటిని (ప్రతి భర) సమర్పించుము.

రెండవది ఆచార్యుల పక్షములో :- ఓ రాజా మరియు ప్రజలారా! మీరు (పిపీషతే) గురుకులమును నడుపుటకు దానములు మున్నగు పదార్థముల తృష్ణగల (అరఙ్గమాయ) విద్య

మున్నగువానియందు పారంగతులు (జగ్మయే) క్రియాశీలురు (అ పశ్చా దధ్వనే) ఎప్పుడు త్రోవ తప్పునట్టి, కాని ముందుకు సాగిపోవునట్టి (విదుషే) విద్వాంసుడగు ఆచార్యుని కొరకు (విశ్వాని) సకల ఉత్తమ ధనాదులను మరియు విద్యాప్రదము అలాగే ఆచార నిర్మాణముకొరకు అలాగే (నరః) ప్రతిభావంతులగు బాలబాలికలకు (ప్రతిభర) ఈయవలయును.॥౧॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు.॥౧॥

భావార్థము :- రాజు మరియు ప్రజలెల్లరును జగదీశ్వరునితో మిత్రత్వము గలిగియుండవలెను. విద్వాంసులకు ధనములు, ధాన్యములు మున్నగువాని నిచ్చుచు సత్కృతులనొనర్చుచు వారికి విద్య మరియు ఉపదేశములనొనర్చుట, గురుకులములను నడుపుటయందు నిశ్చింతగా యుండునట్లు చూడవలెను.॥౧॥

352. O man, surrender yourself every day to God, the Receiver of all devotion, the Omniscient and Omnipresent Leader and Guide. II1II

353. ఋషిః – వామదేవః, శాకపూతో వా।

దేవతా – ఇన్ద్రః। ఛన్దః – అనుష్టుప్। స్వరః – గాన్ధారః.

అథ పరమాత్మానం జనసమాజం చ ప్రతి మనుష్యస్య కర్తవ్యమాహ.

౧ ౨ 3 ౧ 3 ౧ ౨ 3 ౨
353. ఆ నో వయో వయఃశయం మహాన్తం గహ్వరేష్ఠామ్।
3 ౧ ౨ 3 ౨ ౨ 3 ౨ఉ 3 ౧ ౨
మహాన్తం పూర్విణేష్ఠాముగ్రం వచో అపావధీః ॥ ౨ ॥

౨ 3 ౨ 3 ౨ 3 ౧ ౨
ప. వి:–ఆ । నః । వయోవయః । శయమ్ । వయోవయః శయమ్ మహాన్తమ్ ।
3 ౨ 3 ౨ 3 ౧ ౨ 3 ౨ 3 ౨ 3 ౨
గహ్వరేష్ఠామ్ – గహ్వరే – స్థామ్ । మహాన్తమ్ । పూర్విణేష్ఠామ్ – పూర్విణే – స్థామ్ । ఉగ్రమ్ ।
౧ ౨ర ౧ ౨ర 3
వచః । అప – అవధీః ॥ ౨ ॥

పదార్థః- హే మానవ! త్వమ్ **నః** అస్మాకమ్ **వయో వయః శయమ్** వయసి - వయసి, అన్నే - అన్నే, ఆయుషి - ఆయుషి, ప్రాణే - ప్రాణే, వా శేతే ఇతి వయో వయః శయః తమ్. వయస్ ఇత్యన్ననామ. నిఘం. ౨।౭. ప్రాణో వై వయః. ఐ. బ్రా. ౧।౨౮. సోపపదాత్ శీఙ్ ధాతోః ‘అధికరణే శేతేః. అ. 3।

౨।౧౫' ఇత్యచ్ ప్రత్యయః. **మహాన్తమ్** పరిమాణేన విశాలం, సర్వవ్యాపకత్వాత్, **గహ్వరేష్ఠామ్** గహ్వరే హృదయగుహాయాం నిలీనః తిష్ఠతీతి గహ్వరేష్ఠాః తమ్, **మహాన్తమ్** గుణైర్విశాలమ్, **పూర్విణేష్ఠామ్** పూర్వైః పూర్వజైః కృతాని భక్తి స్తోత్ర కావ్యాదీని పూర్వీణాని తేషు వర్ణ్యతయా తిష్ఠతీతి తమ్. 'పూర్వైః కృతమినయౌ చ. అ. ౪।౪।౧౩౩' ఇతి ఇన ప్రత్యయః. ఇన్ద్రం పరమాత్మానమ్ **ఆ** అధ్యాత్మయోగేన అపృణీహి. తథా చోపనిషద్వర్ణః - తం దుర్దర్శం గూఢమనుప్రవిష్టం గుహాహితం గహ్వరేష్ఠం పురాణమ్. అధ్యాత్మయోగాధిగమేన దేవం మత్వా ధీరో హర్షశోకౌ జహాతి. కఠ. ఉప. ౨।౧౨ ఇతి. కిం చ **ఉగ్రం వచః** 'మారయ, కాటయ, ఛిన్ధి, భిన్ధి' ఇత్యాదికం హింసోపద్రవజన్యం, 'హా మహత్ కష్టం, మహతీ శిరోవేదనా, కథం జీవితం ధారయేమ' ఇత్యాదికం వ్యాధిప్రకోపజన్యం, 'క్షుధితాః స్మః, పిపాసితాః స్మః, న కోఽప్యస్మాన్ పృచ్ఛతి, అన్నకణమేకం ముఖే పాతయ, పానీయవిన్దునా రసనామార్ద్రయ' ఇత్యాదికం క్షుత్పిపాసాజన్యమ్, ఏవమాదికమ్ ఉగ్రం వచనమ్ **అపావధీః** అపజహి. ॥ ౨ ॥

అత్ర 'వయో - వయః' ఇత్యత్ర ఛేకః, 'మహాన్తం' ఇత్యస్యావృత్తౌ చ లాటానుప్రాసః. ॥ ౨ ॥

భావార్థః-మనుష్యైర్మహామహిమశాలినం జగదీశ్వరముపాస్య సర్వత్ర ప్రచార్యజనజీవనాత్ సర్వప్రకారం హాహాకారం సమాప్య సమాజే రాష్ట్రే జగతి చ శాన్తిరానేయా. ॥ ౨ ॥

3౫3. ఈ మంత్రములో పరమాత్మ మరియు జనసమాజముయెడ మనుష్యుల కర్తవ్య విషయము.

పదార్థము :- ఓ మానవా! నీవు (నః) మా యందరి (వయోవయః శయమ్) అన్నాన్నముల, ఆయువు ఆయువుల, ప్రాణ ప్రాణములయందు విద్యమానమైయున్న (మహాన్తమ్) సర్వవ్యాపకమైయున్నందున పరిమాణమునందు గొప్పవాడవు (గహ్వరేష్ఠామ్) హృదయగహ్వరములో ప్రచ్ఛన్నరూపములో స్థిరమై (మహాన్తమ్) గుణములలో మహాగొప్ప (పూర్విణేష్ఠామ్) పూర్వజులచే రచింపబడిన భక్తిస్తోత్రములు, భక్తికావ్యములు మున్నగువానియందు వర్ణించబడిన ఇంద్ర పరమేశ్వరుని (ఆ) అధ్యాత్మయోగము ద్వారా ప్రాప్తిజేసుకొనుము మరియు (ఉగ్రం వచః) కొట్టుము, నరకుము, ఛేదించుము, చీల్చివేయుము మున్నగు హింస, ఉపద్రవములచే ఉత్పన్నమగునట్టి మహాకష్టములు మరియు శిరమునందలి పెద్ద బాధలతో జీవితమెట్లు భరించగలుగుదు మను రోగముల ప్రకోపముచే ఉత్పన్నమగు ఆకలిదప్పులు బాధించుచున్నవి. ఎవ్వరును మమ్ము అడుగువారుకూడ లేరు. ఒక్క అన్నము మెతుకైనను నోటిలో వేయువారు, ఒక్క నీటిచుక్కయైనను నాలుకపైవేసి తడియొనర్చువారు లేరు. ఆకలి దాహములచే ఉత్పన్నమగునట్టి ఉగ్రవచనములను (అపావధీః) తొలగించివేయుము. ॥౨॥

ఈ మంత్రములో 'వయో వయః' లో ఛేకానుప్రాసము మరియు 'మహాన్తమ్' యొక్క ఆవృత్తియందు లాటానుప్రాసము గలదు. ॥౨॥

భావార్థము :- మానవులు మహా మహిమాన్వితుడగు జగదీశ్వరు నుపాసించుచు ఆయనను సర్వత్ర ప్రచారమొనర్చుచు, జనజీవనములనుండి అన్ని విధములుగ హాహాకారములను సమాప్తమొనర్చి సమాజము, రాష్ట్రము మరియు జగమునందు శాంతిని నింపుచుండవలెను. ॥౨॥

353. We worship the Great God, Who is Eternal and is stationed in the cave of the heart, who is guiding the world according to cosmic laws from the beginning. O man, do away with bitter words. O Lord, banish bitterness from the universe. II2II

౩౫౪. ఋషిః – ప్రియమేధః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – అనుష్టుప్। స్వరః – గాన్ధారః.

అథేన్ద్ర నామ్నా పరమాత్మా రాజా చ సమ్బోధ్యతే.

౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౩౫౪. ఆ త్వా రథం యథోతయే సుమ్నాయ వర్తయామసి ।

౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
తువి కూర్మిమృతీషహమిన్ద్రం శవిష్ఠ సత్పతిమ్ ॥ ౩ ॥

౨ ౩ ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩
ప. వి:- ఆ । త్వా । రథమ్ । యథా । ఊతయే । సుమ్నాయ । వర్తయామసి ।
౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౧ ౨ర ౩
తువికూర్మిమ్ – తువి–కూర్మిమ్ । ఋతీషహమ్ – ఋతి–సహమ్ । ఇన్ద్రమ్ । శవిష్ఠ ।
౧ ౨ర ౩
సత్పతిమ్ – సత్ – పతిమ్ ॥ ౩ ॥

పదార్థః- హే **శవిష్ఠ** బలిష్ఠ! **ఊతయే** దుఃఖవిఘ్నాదిభ్యో రక్షణాయ **సువమ్నాయ** ఐహికపారలౌకిక సుఖాయ చ వయమ్ **తువికూర్మిమ్** బహూనాం కర్మణాం కర్తారమ్. తువీతి బహునామ నిఘం...౩ । ౧. కూర్మిః కరోతేర్బాహులకాదౌణాదికో మిః ప్రత్యయః. **ఋతీషహమ్** ఋతీః శత్రుసేనాః సహతే అభిభవతీతి తమ్, **సత్పతిమ్** సదాచారిణాం పాలకమ్ **త్వా** త్వామ్ **ఇన్ద్రమ్** పరమైశ్వర్యవన్తం పరమాత్మానం రాజానం వా **ఆవర్తయామసి** అనుకూలం ప్రవర్తయామః, **యథా** యేన ప్రకారేణ **ఊతయే** శత్రుభ్యో రక్షణాయ **సువమ్నాయ** యాత్రాసుఖాయ చ **తువికూర్మిమ్** బహూనాం ధనానాం వ్యాపారాదిద్వారా ఉపార్జనే సాధనభూతమ్, **ఋతీషహమ్** వాయువృష్ట్యాద్యాఘాతసహమ్ **సత్పతిమ్** సతామ్ ఉపవిష్టానాం యాత్రిణాం పాలనసాధనీభూతమ్ **రథమ్** భూయాన - జలయాన - విమానాదికమ్, జనాః ఆవర్తయన్తి ప్రవృత్తం కుర్వన్తి. ॥౩॥

అత్ర శ్లిష్టోపమాలఙ్కారః. ॥ ౩ ॥

భావార్థః-యథా వాతాతపవర్షాదిభ్యస్త్రాణాయ యాత్రాసుఖాయ చ రథః ప్రాప్తవ్యో భవతి, తథైవ రోగాదిజన్యేభ్యో దుఃఖేభ్యస్త్రాణాయ శిక్షా చికిత్సాన్యాయ వర్ణాశ్రమధర్మ ప్రతిష్ఠాశాన్తిస్థాప- నాదిభిర్యోగక్షేమసుఖప్రదానాయ చ రాజా, త్రివిధతాపేభ్యస్త్రాణాయ మోక్షసుఖప్రదానాయ చ పరమాత్మా ప్రాప్తవ్యః. ॥ 3 ॥

3ॐ. ఈ మంత్రములో పరమాత్మ మరియు రాజును సంబోధించబడినది.

పదార్థము :-(శవిష్ఠ) ఓ శక్తిశాలీ! (ఊతయే) ప్రాపంచిక దుఃఖములు, విఘ్నములు మున్నగువానినుండి రక్షణకొరకు (సుమ్నాయ) ఐహిక మరియు పారలౌకిక సుఖములకొరకు మేము (తువికూర్మిమ్) అనేకకర్మలకర్త (ఋతీషహమ్) శత్రుసైన్యములను పరాజయమొనర్చు (సత్పతిమ్) సదాచారులను పాలించునట్టి (త్వా ఇన్ద్రమ్) పరమైశ్వర్యశాలి పరమాత్మ మరియు రాజును (ఆవర్తయామసి) మా వైపు ఆహ్వానించుకొందుము (యథా) ఎటుల (ఊతయే) శత్రువులనుండి రక్షణకొరకు మరియు (సుమ్నాయ) యాత్రాసుఖములకొరకు (తువికూర్మిమ్) వ్యాపారములు మున్నగువాని ద్వార, అత్యధిక ధనముల నుత్పన్నమొనర్చుటయందు సాధనమువంటి (ఋతీషహమ్) వాయువులు, వర్షములు, మున్నగువాని ఆఘాతములను సహించుకొనునట్టి (సత్పతిమ్) కూర్చుండియున్న శ్రేష్ఠయాత్రికుల పాలనకు సాధనములగు(రథమ్) భూయాన, జలయాన, విమానములు మున్నగువానిని లోకులు వినియోగించుకొను చుందురు. ॥3॥

ఈ మంత్రములో శ్లిష్టోపమాలంకారము గలదు. ॥3॥

భావార్థము :- ఎటుల వాయువు ధూపము, వర్షములు మున్నగు వానినుండి రక్షణకొరకు మరియు యాత్రాసుఖములకొరకు రథముల నాశ్రయించుకొందురో, అటులనే రోగములు మున్నగునవి గలుగునట్టి దుఃఖముల నుండి కాపాడుకొనుటకు మరియు శిక్షణ, చికిత్సలు, న్యాయము, వర్ణాశ్రమ ధర్మములను ప్రతిష్ఠ, శాంతిస్థాపన మున్నగువాని ద్వార యోగక్షేమముల సుఖముల ప్రదానార్థము రాజును మరియు త్రివిధ తాపములనుండి త్రాణముకొరకు మరియు మోక్షసుఖము మున్నగువాని ప్రదానార్థము పరమాత్మను ప్రాప్తించుకొనవలెను. ॥3॥

354. We engage ourselves in Thy worship in our hearts O God of great might, to obtain Thy succor. Increase Thou our happiness progressively, like the motion of a chariot. Thou art Performer of many meritorious acts, the Destroyer of all wicked tendencies and the Protector of holy men. II 3 II

3౫౫. ఋషిః – ప్రగాథః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – అనుష్టుప్। స్వరః – గాన్ధారః.

అథేన్ద్రస్య పరమాత్మనో మహిమానమాహ.

౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩౧ ౨ర
3౫౫. స పూర్వ్యో మహోనాం వేనః క్రతుభిరానజే।

౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨౩ ౧ ౨ ౩ ౨
యస్య ద్వారా మనుః పితా దేవేషు ధియ ఆనజే ॥ ౪ ॥

౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩౨ ౧౨ర ౩ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర
ప.వి:– సః। పూర్వ్యః। మహోనామ్। వేనః। క్రతుభిః। ఆనజే। యస్య। ద్వారా। మనుః।
౩౨ ౩౧౨ ౧ ౨ర ౩ ౨
పితా। దేవేషు। ధియః। ఆనజే ॥ ౪ ॥

పదార్థః- మహోనామ్ పూజనీయానామపి. మహ పూజాయామ్ ఇతి ధాతోః అసున్ ప్రత్యయే మహసామితి ప్రాప్తే ఛాన్దసో నుడాగమః. **పూర్వ్యః** పూర్వః, పూజ్యతాయాం శ్రేష్ఠః. 'పాదార్ఘాభ్యాం చ. అ. ౫।౪।౨౫' ఇత్యత్ర చకారేణానుక్తసముచ్చయం మత్వా పూర్వాదిభ్యః శబ్దేభ్యశ్ఛన్దసి స్వార్థే యత్ ప్రత్యయం విహితవాన్ కాశికాకారః. **వేనః** మేధావీ కాన్తో వా. వేన ఇతిమేధావినామ. నిఘం. ౩।౧౫. వేనతిః కాన్తికర్మా. నిఘం...౨।. **సః** అసౌ ఇన్ద్రః పరమైశ్వర్యవాన్ జగదీశ్వరః **క్రతుభిః** స్వకీయైః కర్మభిః దృశ్యమానైః సృష్టిసఞ్చాలనాదిభిః **ఆనజే** వ్యజ్యతే. **యస్య ద్వారా** యస్య జగదీశ్వరస్య ద్వారేణ **మనుః** మనసా మననశీలః **పితా** దేహస్య పాలకః జీవాత్మా **దేవేషు** దేహవర్తిషు ప్రకాశకేషు మనోబుద్ధి ప్రాణేన్ద్రియాదిషు **ధియః** తత్తత్క్రియాః. ధీః ఇతి కర్మనామ. నిఘం. ౨।౧. ఆనజే ప్రాపయతి. అంజూ వ్యక్తిమ్రక్షణకాన్తిగతిషు. ద్వితీయ పాదాన్తే ' ఆనజే' ఇత్యత్ర వ్యక్త్యర్థాత్ కర్మణి లిట్. చతుర్థపాదాన్తే చ గత్యర్థాత్ ణిజర్థగర్భాత్ కర్తరి లిట్, యత్ర యద్వృత్తయోగాద్ 'యద్వృత్తాన్నిత్యమ్. అ. ౮।౧।౬౬' ఇతి నిఘాతాభావః. ॥ ౪ ॥

అత్ర నకారానుప్రాసః 'నజే' ఇత్యస్యావృత్తౌ చ యమకమ్. ॥ ౪ ॥

భావార్థః- జగతి పరిదృశ్యమానాః సూర్యచన్ద్రోదయఋతుచక్రప్రవర్తనాదిక్రియాః కఞ్చిత్ కర్తారం వినాఽనుపపద్యమానాః పరమాత్మానమనుమాపయన్తి. దేహస్వామీ జీవాత్మాపి పరమాత్మన ఏవ సాహాయ్యేన దేహస్థేషు మనోబుద్ధిప్రాణేన్ద్రియాదిషు సంకల్పాధ్యవసాయప్రాణనదర్శన స్పర్శనాదిక్రియాః ప్రవర్తయతి. ॥ ౪॥

3౫౫. ఈ మంత్రములో ఇంద్ర పరమాత్మ వర్ణనకలదు.

పదార్థము :- (మహోనామ్) పూజనీయులందును (పూర్వ్యః) పూజ్యులందు శ్రేష్ఠులు (వేనః) మేధావులు మరియు కమనీయుడగు (సః) ఆ పరమైశ్వర్యవంతుడగు ఇంద్ర పరమేశ్వరుడు (క్రతుభిః) సృష్టి సంచాలనము మున్నగు కర్మల ద్వార (ఆనజే) వ్యక్తమగుచుండునని అంచనా వేయబడుచున్నది. (యస్య ద్వారా) ఏ జగదీశ్వరునిద్వార (మనుః) మననశీలుడగు (పితా) శరీరమును పాలనమొనర్చు జీవాత్మ (దేవేషు) శరీరవర్తులగు మనస్సు, బుద్ధి, ప్రాణము, ఇంద్రియములు మున్నగువానియందు (ధియః) ఆ యా క్రియలను (ఆనజే) ప్రాప్తింపజేయుచుండును. ॥౪॥

ఈ మంత్రములో 'న' కారానుప్రాసము గలదు. 'నజే' యొక్క ఆవృత్తియందు యమకము గలదు.

భావార్థము :- ప్రపంచములో కాన్పించుచుండు సూర్యచంద్రోదయములు, ఋతుచక్రప్రవర్తన మున్నగు క్రియలు ఎవరో యొక కర్తలేకుండ కాజాలవు. కావున పరమాత్మయే యని అంచనా వేయబడుచున్నది. శరీరముల స్వామియగు జీవాత్మకూడ పరమాత్మ సహాయముచేతనే దేహమునందు స్థితమైయున్న మనస్సు, బుద్ధి, ప్రాణము, ఇంద్రియములు మున్నగువానియందు సంకల్ప వికల్పములు, నిశ్చయము, దర్శనము, స్పర్శనము మున్నగు క్రియలను నడుపుచుండును. ॥౪॥

355. (1) The Omniscient Father, the First amongst our ancestors is attained through yajnas or noble deeds. It is by His Favour and Grace that a wise father like Acharya (preceptor) endows with wisdom his truthful scholars.

(2) That learned man, amongst respectable persons deserves honour first, who urges upon all to work and acquire knowledge, through whom, God the Wise Father impels the intellects of the learned. II 4 II

౩౫౬. ఋషిః – శ్యావాశ్వ ఆత్రేయః। దేవతా – మరుతః।

ఛన్దః – అనుష్టుప్। స్వరః – గాన్ధారః.

మరుతో దేవతాః. ఇన్ద్ర సహచారిణాం మరుతాం దేహకార్యం వర్ణ్యతే.

౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨
౩౫౬. యదీ వహన్త్యాశవో భ్రాజమానా రథేష్వా।

౧ ౨ ౩ ౨ర ౩ ౨ ౩ ౧ ౨
పిబన్తో మదిరం మధు తత్ర శ్రవాం సి కృణ్వతే ॥ ౫ ॥

౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨
ప.వి:- యది। వహన్తి। ఆశవః। భ్రాజమానాః। రథేషు। ఆ। పిబన్తః। మదిరమ్।

౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩
మధు। తత్ర। శ్రవాంసి। కృణ్వతే ॥ ౫ ॥

పదార్థః- **యది** యస్మిన్ కాలే. యది ఇతి నిపాతో 'యదా' వాచకో౽పి దృశ్యతే. సంహితాయాం నిపాత త్వాద్ దీర్ఘః. **రథేషు** దేహరథేషు **భ్రాజమానాః** తేజసా దీప్యమానాః **ఆశవః** శీఘ్రకారిణః మరుతః మనో బుద్ధి జ్ఞానేన్ద్రియాత్మకాః శీర్షణ్యప్రాణాః, **మదిరమ్** ఆనన్దజనకమ్. మదీ హర్షే ధాతోః 'ఇషినమదిముదిభ్యః కిరచ్. ఉ. ౧ । ౫౧' ఇతి కిరచ్ ప్రత్యయః. **మధు** స్వస్వవిషయాణాం సంకల్పాధ్యవసాయరూపరసగన్ధశబ్దస్పర్శానామ్ మధురం రసమ్ **పిబన్తః** ఆస్వాదయన్తః **ఆ వహన్తి** రథినమ్ జీవాత్మానమ్ ఉద్వహన్తి, జీవనయాత్రాం కారయన్తి, **తత్ర** తస్మిన్ కాలే **శ్రవాంసి** యశాంసి **కృణ్వతే** కుర్వన్తి, జనయన్తి. అయమేవార్థః ఋగ్వేదే గాయత్రేణోక్తః - య ఈం వహన్త ఆశుభిః పిబన్తో మదిరం మధు. అత్ర శ్రవాంసి దధిరే (ఋ. ౫ । ౬౧ । ౧౧) ఇతి. ॥ ౫ ॥

భావార్థః- **దేహరథే నియుక్తానాం మనోబుద్ధిజ్ఞానేన్ద్రియాణామేవైతత్ కార్యం యల్తాన్యాత్మనో జ్ఞానే సాధనతాం గత్వా తం యశోభాజం కుర్వన్తి. ॥ ౫ ॥**

౩౫౬. ముందరి ఋచ యొక్క దేవత 'మరుతః'. దీనిలో ఇంద్రుని సహచరులు మరుత్తులు శరీరమునందలి కార్యములను గురించి వర్ణించబడినది.

పదార్థము :- (యది) ఏ సమయమున (రథేషు) శరీర మను రథములలో (భ్రాజమానాః) తేజముతో దేదీప్యమానముగ (ఆశవః) శీఘ్రగామియగు మనస్సు, బుద్ధి, జ్ఞానేంద్రియరూప శీర్షణ్యమగు ప్రాణము (మదిరమ్) ఆనందజనక (మధు) తమ తమ విషయముల సంకల్పముల ప్రయత్నముల; రూప, రస, గంధ, శబ్ద, స్పర్శముల మధురరసములను (పిబన్తః) పానమొనర్చుచు (ఆ వహన్తి) రథికుడైన జీవాత్మను జీవనయాత్ర నొనర్పజేయును (తత్ర) ఆ సమయమున (శ్రవాంసి) యశములను (కృణ్వతే) ఉత్పన్నమొనర్చును. ।౫॥

భావార్థము :- శరీరరథములో నియుక్తమైన మనస్సు బుద్ధి మరియు జ్ఞానేంద్రియములది మాత్రమే ఈ కార్యమైయున్నది. అవి జీవాత్మయొక్క జ్ఞానమునకు సాధనములుగనై దానిని యశస్వీగ నొనర్చును. ।౫॥

356. Where the quick moving enlightened respirations yoked to the chariot in the form of body call on God, where they through the Pranayama, drink in the sweet and invigorating, nectar of Divine happiness, there they reveal the Vedic knowledge and perform glorious acts. II 5 II

౩౫౭. ఋషిః - శంయుః। దేవతా - ఇన్ద్రః। ఛన్దః - అనుష్టుప్। స్వరః - గాన్ధారః.

అథేన్ద్ర పదవాచ్యః పరమాత్మా రాజా చ కీదృశో౽స్తీత్యాహ.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ర ౩ ౧ ౨
౩౫౭. త్యము వో అప్రహణం గృణీషే శవసస్పతిమ్ ।

౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
ఇన్ద్రం విశ్వాసాహం నరం శచిష్ఠం విశ్వవేదసమ్ ॥ ౬ ॥

౨ ౩ ౨ ౧౨ర ౩ ౨ ౧౨ర ౧౨ర
ప. వి:- త్యమ్ । ఉ । వః । అప్రహణమ్ - అ - ప్రహణమ్ । గృణీషే । శవసః - పతిమ్ ।
౧౨ర ౩ ౧౨ ౩ ౧౨ర ౧౨ర ౧౨ర ౩౧౨ ౩౨
ఇన్ద్రమ్ । విశ్వాసాహమ్ - విశ్వా - సాహమ్ । నరమ్ । శచిష్ఠమ్ । విశ్వవేదసమ్ - విశ్వ-
౩
వేదసమ్ ॥ ౬ ॥

పదార్థః- హే ప్రజాజనాః! అహమ్ **వః** యుష్మభ్యం, అస్మభ్యం చేత్యపి ధ్వన్యతే, యుష్మాకమస్మాకం చ హితాయేత్యర్థః **త్యమ్ ఉ** తం ప్రఖ్యాతమ్, **అప్రహణమ్** న కేనాపి ప్రహన్తుం శక్యమ్, యద్వాఽన్యాయేన కశ్చిత్ న ఘ్నన్తమ్. అత్ర ప్రపూర్వాద్ హన్తేః కర్మణి కర్తరి వా క్విప్, నఞ్ సమాసః. **శవసః పతిమ్** బలస్య సైన్యస్య వా అధీశ్వరమ్, **విశ్వాసాహమ్** యో విశ్వాన్ శత్రూన్ విఘ్నాన్ వా సహతే అభిభవతి తమ్. అత్ర విశ్వపూర్వాత్ 'సహ ధాతోః ఛన్దసి సహః. అ. ౩ । ౧ । ౬౩' ఇతిణ్విః 'అన్యేషామపి దృశ్యతే. అ. ౬ । ౩ । ౧౩౭' ఇతి దీర్ఘశ్చ. **నరమ్** నేతారమ్, **శచిష్ఠమ్** అతిశయేన కర్మనిష్ఠమ్. అతిశయేన శచీమాన్ ఇతి శచిష్ఠః. అతిశాయనే ఇష్ఠని 'విన్మతోర్లుక్. అ. ౫ । ౩ । ౫౫' ఇతి మతోర్లుక్. **విశ్వవేదసమ్** యో బ్రహ్మాణ్డస్య రాష్ట్రస్య వా విశ్వం ఘటనాచక్రం వేత్తి తమ్ **ఇన్ద్రమ్** శూరం పరమాత్మానం రాజానం వా **గృణీషే** గుణకర్మవర్ణనేన స్తౌమి. గౄ శబ్దే ధాతోర్లేట్యుత్తమైకవచనే రూపమ్. 'సిబ్బహులం లేటి. అ. ౩ । ౧ । ౩౪' ఇతి సిప్. ॥ ౬ ॥

భావార్థః-హే ప్రజానాం హితమిచ్ఛన్తి తైరమాత్య పురోహితాదిభిః మన్త్రోక్తగుణ గణాలఙ్కృతో జగదీశ్వరో గుణకర్మ కీర్తనద్వారా తద్ గరిమ్ణో గానద్వారా చ సర్వత్ర ప్రచారణీయస్తాదృశో నరేశ్వరశ్చ గుణవర్ణనేన కర్తవ్యం ప్రతి ప్రోత్సాహనీయః. ॥ ౬ ॥

౩౫౭. ఈ మంత్రములో ఇంద్రపదవాచ్య పరమాత్మ మరియు రాజు ఎట్లుండవలెను విషయము గలదు.

పదార్థము :- ఓ ప్రజలారా! నేను (వః) మీ యొక్క, లేక మన హితముకొరకు (త్యమ్ ఉ) అట్టి (అప్రహణమ్) ఏదానితోనైనను చంపసాధ్యముగానట్టి, లేక అన్యాయముగ ఎవ్వరిని కూడ చంపనట్టి (శవసః పతిమ్) బలము మరియు సైన్యముల అధిపతి (విశ్వాసాహమ్) సకల శత్రువులను మరియు విఘ్నములను పరాస్తమొనర్చునట్టి (నరమ్) నాయకుడు (శచిష్ఠమ్) అత్యంత కర్మనిష్ఠులు (విశ్వవేదసమ్) బ్రహ్మాండము మరియు రాష్ట్రముయొక్క సమస్త సంఘటన చక్రములను ఎరుగునట్టి (ఇన్ద్రమ్) శూరవీరులగు పరమాత్మ, లేక రాజుయొక్క (గృణీషే) గుణ, కర్మల వర్ణనల ద్వారా స్తుతి యొనర్చెదను. ॥౬॥

భావార్థము :- ప్రజల హితమును గోరునట్టి మంత్రి, పురోహితుడు మున్నగువారు మంత్రోక్త గుణములతో అలంకృతులైన జగదీశ్వరుని గుణ కర్మల కీర్తనముల ద్వార ఆయన గొప్పదనముల గానములద్వార సర్వత్ర ప్రచారమొనర్చవలెను. మరియు అటులనే సద్గుణవంతుడగు రాజును, ఆయన గుణములను వర్ణనములద్వార కర్తవ్యములయెడ ప్రోత్సాహమునొనర్చవలెను. ॥౬॥

357. I praise Thee the Indestructible or Immortal, the Lord of strength, the Conqueror of all, the Almighty Leader, Possessor of all knowledge. II 6 II

3౫౮. ఋషిః – వామదేవః। దేవతా – దధిక్రావా అగ్నిః।

ఛన్దః – అనుష్టుప్। స్వరః – గాన్ధారః.

దధిక్రావా అగ్నిర్దేవతా. తన్నామ్నా పరమాత్మానం, యజ్ఞాగ్నిం, రాజానం చ స్తౌతి.

3 ౧ 3   3 ౧ ౨ర 3 ౧ ౨
3౫౮. దధిక్రావ్ణో అకారిషం జిష్ణోరశ్వస్య వాజినః ।
3 ౨ 3 ౧ ౨ 3 ౨ 3 ౧ ౨
సురభి నో ముఖా కరత్ప్ర నః ఆయూంషి తారిషత్ ॥ ౭ ॥

3 ౧ ౨ 3 ౧ ౨ర 3 ౨ ౧ ౨ర 3 ౧ ౨ 3 ౨
ప. వి:– దధిక్రావ్ణః – దధి–క్రావ్ణః । అకారిషమ్ । జిష్ణోః। అశ్వస్య । వాజినః। సురభి
3 ౨ 3 ౧ ౨ర 3 ౨ 3 ౧ ౨ర 3
సు – రభి । నః। ముఖా – ము – ఖా । కరత్ – ప్ర । నః। ఆయూంషి । తారిషత్ ॥ ౭ ॥

పదార్థః- **ప్రథమః** పరమాత్మపరః. అహమ్ **జిష్ణోః** జయశీలస్య విజయప్రదానశీలస్య చ, **అశ్వస్య** సకల శుభగుణవ్యాప్తస్య; **వాజినః** బలవిజ్ఞానవతః **దధిక్రావ్ణః** యో దధీన్ ధారకాన్ పృథివీచన్ద్రసూర్యనక్షత్రాదిలోకాన్ స్వధురి కిఞ్చిత్ పిణ్డం పరితో వా క్రమయతి పరిక్రమయతీతి తస్య. దధాతీతి దధిః, దధాతేః ' ఆదృగమహనజనః కికినౌ లిట్ చ. అ. 3 । ౨ । ౧౭.' ఇతి కిః ప్రత్యయః లిడ్వచ్చ. దధిపూర్వాత్ క్రము పాదవిక్షేపే ధాతోః 'అన్యేభ్యోఽపి దృశ్యతే. అ. 3 । ౨ । ౭౫' ఇతి వనిప్ ప్రత్యయః. యద్వా దధీన్ స్తోత్రధారకాన్ ధర్మధారకాన్ సద్గుణధారకాన్ వా క్రమయతి కర్మయోగినః కరోతీతి తస్య జగదీశ్వరస్య **అకారిషమ్** స్వాగతం కరోమి. అత్ర కరోతేర్లడర్థే లుఙ్. స్వాగతవచనేన సత్కృతః స దధిక్రావా జగదీశ్వరః **నః** అస్మాకం **ముఖా** ముఖాని **సురభి** సురభీణి, కటువచన పరనిన్దాదిరహితమధురసత్యభాషణసౌరభ సమ్పన్నాని. ముఖా, సురభి ఇత్యుభయత్ర 'శేశ్ఛన్దసి బహులమ్'. అ. ౬ । ౧ । ౭౦ ఇతి శిలోపః. **కరత్** కుర్యాత్, **నః** అస్మాకమ్ **ఆయూంషి** వయోవర్షాణి చ **ప్ర తారిషత్** ప్రవర్ధయేత్. ప్ర పూర్వస్తరతిర్వర్ధనార్థః. 'కరత్' ఇతి కరోతేః, 'తారిషత్' ఇతి చ తౄ ప్లవనసంతరణయోః ఇత్యేతస్య లేటి తిపి రూపమ్, ద్వితీయే 'సిబ్బహులం లేటి. అ. 3 । ౧ । ౩౪' ఇతి సిబాగమః, తస్య చ ణిద్వత్త్వాద్ వృద్ధిః. ఉభయత్ర 'ఇతశ్చ లోపః పరస్మైపదేషు. అ. 3 । ౪ । ౯౭' ఇతి తిప ఇకారలోపః.

అథ ద్వితీయో యజ్ఞాగ్నిపరః. అహమ్ **జిష్ణోః** రోగాదిజయశీలస్య, **అశ్వస్య** వ్యాపనస్వభావస్య, **వాజినః** హవ్యాన్నవతః **దధిక్రావ్ణః** దధిః హవ్యాని ధృతవాన్ సన్ తాని భస్మీకృత్య రూపాన్తరం నీత్వా క్రమయతి వాయుమాధ్యమేన దేశాన్తరం ప్రాపయతీతి తస్య ఆహవనీయస్యాగ్నేః **అకారిషమ్** యజ్ఞే ఉపయోగం కరోమి, తస్మిన్ హవ్యాని జుహోమీత్యర్థః. హుతః స యజ్ఞాగ్నిః **నః** అస్మాకమ్ **ముఖా** ముఖమ్, ముఖవర్తినాసికాప్రదేశమ్. అత్ర 'సుపాం సులుక్. అ. ౭ । ౧ । ౩౯' ఇతి ద్వితీయైకవచనస్య

ఆకారాదేశః. **సురభి** సౌరభయుక్తమ్ **కరత్** కుర్యాత్, **నః ఆయూంషి ప్రతారిషత్** అగ్నిహోత్రూణామస్మాకమ్ ఆయుర్వర్షాణి చ ప్రవర్ధయేత్, నియమేనాగ్నౌ హోమం కుర్వన్తో వయం చిరం జీవేమేత్యర్థః.

అగ్నౌ హుతేన సుగన్ధినా హవ్యేన సురభిగన్ధిర్వాయుర్యదా శ్వాసప్రశ్వాసక్రియయా ఫుప్ఫుసాభ్యన్తరం గచ్ఛతి తదా రక్తం సంశోధ్య తత్ర జీవనదాయకం తత్త్వం సమావేశ్య తన్మాలిన్యమపహృత్య బహిర్నిస్సారయతి. తేన స్వాస్థ్యలాభో దీర్ఘమాయుశ్చ జాయతే. తథా చ శ్రుతిః - ఆ వాత వాహి భేషజం వి వాత వాహి యద్రపః. త్వం హి విశ్వభేషజో దేవానాం దూత ఈయసే (ఋ. ౧౦।౧౩౭।౩) ఇతి, 'ముఞ్చామి త్వా హవిషా జీవనాయ కమజ్ఞాత యక్ష్మాదుత రాజయక్ష్మాత్. గ్రాహిర్జగ్రాహ యద్యేతదేనం తస్యా ఇన్ద్రాగ్నీ ప్ర ముముక్తమేనమ్' (ఋ. ౧౦।౧౬౧।౧) ఇతి చ. అత్ర ఇన్ద్రాగ్నీ వాయ్వగ్నీ ఇతి జ్ఞేయమ్.

అథ తృతీయో రాజపరః. అహమ్ **జిష్ణోః** విజయశీలస్య **అశ్వస్య** అశ్వరూపస్య, అశ్వవద్ రాష్ట్రరథం వహతః ఇత్యర్థః, **వాజినః** అన్నాద్యైశ్వర్యవతో, బలవతః, సంగ్రామసమర్థస్య చ. వాజ ఇత్యన్ననామ, బలనామ, సంగ్రామనామ చ. నిఘం. ౨।౭, ౨।౯, ౨।౧౭. వాజీ వేజనవాన్ నిరు. ౨।౨౭. **దధిక్రావ్ణః** యో రాజ్యే దధీని బహుజనద్రవ్యాధిధారకాణి విమానాదియానాని క్రమయతి సఞ్చాలయతి తస్య నృపతేః **అకారిషమ్** రాజ్యనియమానాం పాలనం కరోమి. **సః** అసౌ **నృపతిః** సదాచారమార్గే ప్రవర్త్య **నః** అస్మాకమ్ **ముఖా** ముఖాని **సురభి** యశఃసౌరభాన్వితాని **కరత్** కుర్యాత్, కిఞ్చ **నః** అస్మాకమ్ ప్రజాజనానామ్ **ఆయూంషి** ఆయుర్వర్షాణి **ప్ర తారిషత్** ప్రవర్ధయేత్. ఆయుర్వేదశిక్షణేన, చికిత్సాసుప్రబన్ధేన, కృషివాణిజ్యపశుపాలనోత్కర్షేణ, హింసోపద్రవాదినివారణేన, శత్రుచ్ఛేదేన ఏవం విధసకలోపాయప్రచారణేన రాష్ట్రవాసినోऽకాలమృత్యుగ్రాసాత్ సంరక్షేదిత్యర్థః. ॥౭॥

వేదే 'దధిక్రాః' 'దధిక్రావా' చేత్యుభయమపి ప్రయుక్తమ్. ఉభయోః ప్రత్యయస్యైవ భేదః, ప్రథమం విట్ప్రత్యయాన్తం, ద్వితీయం చ వనిప్ప్రత్యయాన్తమ్. 'దధిక్రాః' ఇతి పదం యాస్కాచార్య ఏవం నిర్వక్తి - 'దధిక్రా ఇత్యేతద్ దధత్ క్రామతీతి వా, దధత్ క్రన్దతీతి వా, దధాకారీ భవతీతి వా. తస్యాశ్వవద్ దేవతావచ్చ నిగమా భవన్తి (నిరు. ౨. ౨౭)' ఇతి. తదేవ నిర్వచనం 'దధిక్రావా' ఇతి పదస్యాపి తన్మతే విజ్ఞేయమ్.

అత్ర శ్లేషాలఙ్కారః, తృతీయ చతుర్థ పాదయోరన్త్యానుప్రాసశ్చ. 'దధిక్రావ్ణః, అశ్వస్య, వాజినః' ఇతి సర్వేషామశ్వవాచిత్వాత్ పునరుక్తత్వప్రతీతేః, యౌగికత్వేన చ తత్పరిహారాత్, పునరుక్తవదాభాసోऽలఙ్కారః. ॥౭॥

భావార్థః-పరమాత్మస్తవనే నాగ్నిహోత్రేణ రాజనియమపాలనేన చాస్మాభిర్యశః సౌరభం దీర్ఘాయుష్యం చ ప్రాప్తవ్యమ్. ॥౭॥

యజుర్వేదభాష్యే మహీధరః కాత్యాయనశ్రౌతసూత్రస్యాశ్వమేధవిధిమనుసరన్ 'మహిషీం' యజమానస్య ప్రథమపరిణీతాం పత్నీమశ్వసమీపసుప్తాముత్థాప్య పురుషా అధ్వర్యుబ్రహ్మోద్గాతృహోతృక్షత్తారో మన్త్రం పఠేయురిత్యాహ. కిఞ్చ 'సురభి నో ముఖా కరత్' ఇతి వ్యాచక్షాణః 'అశ్లీలభాషణేన దుర్గన్ధం ప్రాప్తాని ముఖాని సురభీణి యజ్ఞః కరోత్వితి'

ప్రతిపాదయామాస్త్రే, తత్సర్వం ప్రలపితమాత్రమ్. కః ఖలు సుధీర్యః పూర్వమశ్లీలభాషణం కృత్వా ముఖాని దుర్గన్ధతాం నయేత్, పశ్చాచ్చ శోధనోపాయమన్విష్యేత్. 'ప్రక్షాలనాద్ధి పంకస్య దూరాదస్పర్శనం వరమ్ ' ఇతి న్యాయ ఏవ కిమితి నానుస్రియేత.

౩౫౮. ఈ మంత్రములో 'దధిక్రావా' అగ్ని దేవతయై యున్నాడు. ఈ పేరుతో పరమాత్మ, యజ్ఞాగ్ని మరియు రాజుయొక్క స్తుతియొనర్చబడినది.

పదార్థము :-మొదట పరమాత్మ పక్షములో :- నేను (జిష్ణోః) విజయశీలుడు మరియు విజయమును కలిగించునట్టి (అశ్వస్య) సకల శుభగుణములందు వ్యాప్తమైయున్న (వాజినః) బలము మరియు విజ్ఞానములతో గూడిన (దధిక్రాన్ణః) ధరించబడిన పృథివి, సూర్య, చంద్ర, నక్షత్రములు మున్నగు లోక లోకాంతరములను తమ తమ మార్గములపై, లేక ఏదోయొక పిండముయొక్క నలువైపులలో త్రిప్పుచుండు, లేక స్తోత్రధారకుల, ధర్మధారకుల, లేక సద్గుణధారకులను కర్మయోగులనుగ నొనర్చునట్టి జగదీశ్వరుని (అకారిషమ్) స్వాగతమొనర్చుకొందును. స్వాగతవచనముల ద్వార సత్కృతుడైన ఆ జగదీశ్వరుడు (నః) మా యొక్క (ముఖా) ముఖములను (సురభి) సుగంధితము అనగా కటువచనములతో నిండలు మున్నగునవి లేని మధుర సత్యభాషణముల సౌరభముచే సంపన్న (కరత్) మొనర్చవలెను. మరియు (నః) మాయొక్క (ఆయూంషి) ఆయువులను (ప్ర తారిషత్) వృద్ధిపరచును.

రెండవది యజ్ఞాగ్ని పక్షములో :- (జిష్ణోః) రోగములు మున్నగువానిపై విజయమును పొందునట్టి (అశ్వస్య) వ్యాపించుస్వభావముగల (వాజినః) హవ్యాన్నములతో గూడిన (దధిక్రాన్ణః) హవిస్సులను ధారణమొనర్చి, రూపాంతరమొనర్చి దేశాంతరములకు చేర్చునట్టి ఆ హవనీయమగు అగ్నిని (అకారిషమ్) యజ్ఞములో ఉపయోగించుకొందును. అనగా దానియందు హవిస్సులను హోమమొనర్చెదను. ఆహుతి నీయబడిన ఆ యజ్ఞాగ్ని (నః) మాయొక్క (ముఖా) ముఖములను అనగా ముఖములు పైనగల నాసిక ప్రదేశమును (సురభి) సుగంధితము (కరత్) చేయును మరియు (నః ఆయూంషి ప్ర తారిషత్) అగ్నిహోత్రులమగు మా ఆయువులను వృద్ధిచేయగలదు. అనగా నియమముగ అగ్నిహోత్రమొనర్చు మేము చిరంజీవులమగుదుముగాక!

అగ్నియందు హోమమొనర్చబడిన సుగంధిత హవిస్సులచే సుగంధితమైన వాయువు ప్రతి శ్వాసక్రియద్వార పుపుసములోనికి ప్రవేశించును. అపుడది రక్తమును శుద్ధమొనర్చి దానిలో జీవన ప్రదాయక తత్త్వము సమావేశమొనర్చి దాని మాలిన్యమును హరించి బయటికి పంపివేయును. వేదమునందును. ' ఓ వాయువా! నీవు నీతోబాటు ఔషధమును లోపలికి కొనితెమ్ము. లోపలగల మలమును బయటికి తొలగించి వేయుము. సకల రోగములకు నీవు ఔషధమువైయున్నావు. నీవు విద్వాంసులగు వైద్యుల దూతవుగనై విచారించుచుందువు' (ఋగ్వేద. ౧౦-౧౩౭-౩) వేరొక మంత్రములో వైద్యుడిట్లనుచున్నాడు ' ఓ రోగీ! నేను హవిస్సులద్వారా నీకు జీవనమునిచ్చుటకు అజ్ఞాత వ్యాధినుండి మరియు రాజయక్ష్మము నుండి విముక్తమొనర్చెదను. ఒకవేళ నిన్ను కీళ్ళ నొప్పులు

బాధించుచుండినట్లైనను వాని నుండియును వాయువు మరియు అగ్ని నిన్ను విముక్తమొనర్చు నేయునవు. ఋ.౧౦-౧౬౧-౧॥

మూడవది రాజపక్షములో :- (జిష్ణోః) విజయశీలుడనగు నేను (అశ్వస్య) అశ్వమువంటి రాష్ట్రరూపరథమును వహించునట్టి (వాజినః) అన్నములు మున్నగు ఐశ్వర్యములతో గూడిన మరియు శక్తివంతమైన యుద్ధముల నొనర్చుటయందు సమర్థవంతమగు (దధిక్రావ్ణః) అనేకమంది మనుష్యులను మరియు పదార్థములను ధరించునట్టి విమానములు మున్నగు యానములను నడిపించునట్టి (అకారిషమ్) రాజనియమములను పాలించుదును. (సః) అట్టి రాజు సదాచార మార్గమున ప్రవృత్తినిగ నొనర్చి (నః) ప్రజలమగు మాయొక్క (ముఖా) ముఖములను (సురభి) యశస్సుయొక్క సౌరభములతో (కరత్) కూడినవారినిగ మరియు (నః) ప్రజలమగు మాకు (ఆయూంషి) ఆయువు సంవత్సరములను (ప్ర తారిషత్) వృద్ధిపరచుగాక! భావమేమన ఆయుర్వేదముయొక్క శిక్షణ, చికిత్సల చక్కని ఏర్పాట్లు, కృషి, వ్యాపారము, పశుపాలనములు మున్నగువాని యభివృద్ధి, హింసా, ఉపద్రవములు మున్నగువాని నివారణ, శత్రువుల ఉచ్ఛేదనము మున్నగు సమస్త ఉపాయముల ద్వార రాష్ట్రవాసులను అకాలమృత్యువుయొక్క గ్రాసమగుటనుండి కాపాడుచుండునుగాక! ॥౭॥

ఈ మంత్రములో శ్లేషాలంకారముగలదు. మూడవ, నాల్గవ పాదములలో అంత్యానుప్రాసముకూడకలదు. 'దధిక్రావా, అశ్వ మరియు వాజీ అను నీ యన్నింటికి అశ్వ వాచకముండుటవల్ల పునరుక్తిగ యనిపించును. కాని యౌగికార్థమొనర్చుటవల్ల పునరుక్తియొక్క పరిహారమైపోగలదు. కావున పునరక్తవదాభాసము అలంకారమగును. ॥౭॥

భావార్థము :- పరమాత్మయొక్క స్తుతి, అగ్నిహోత్రము మరియు రాజనియమముల పాలనము ద్వార మనము యశము, గౌరవము మరియు దీర్ఘాయువును ప్రాప్తించుకొనవలెను. ॥౭॥

మహీధరు డీ మంత్రముపై యజుర్వేదభాష్యములో కాత్యాయన శ్రౌతసూత్రముయొక్క అశ్వమేధ విధిని అనుకరణ మొనర్చుచు మొదట పెండ్లియాడిన మహిషిని అశ్వము వద్ద పరుండజేసిన యజమాని భార్యను అచ్చటినుండి లేపి బ్రహ్మ అధ్వర్యులగు హోత, ఉద్గాత, క్షత్తయనుపేర్లుగల ఋత్విజులు ఈ మంత్రమును చదువవలెను. తోడనే సురభి నో ముఖాకరత్ యొక్క వ్యాఖ్యనొనర్చుచు, అశ్లీల భాషణములో దుర్గంధమును పొందిన ముఖములను యజ్ఞము సుగంధిత మొనర్చవలెనని వ్రాసినాడు. ఇవన్నియును అర్థశూన్యములైన అశ్లీల ప్రలాపములు మాత్రమే. ఏ బుద్ధిమంతుడు మొదట అశ్లీల భాషణముల నొనర్చి ముఖమును దుర్గంధమొనర్చుకొని, తరువాత దానిని శుద్ధి చేసికొనుటకు ఉపాయము నాలోచించగలడు? కావలెనని బురదను త్రొక్కి, తరువాత దానిని కడుగుకొనుటకు చేతిని ప్రయోగించకొనకుండుటయే చాలమంచిది అను నీతిననుసరించుట ఉత్తమము.

358. I praise the All - victorious; Omnipresent Supporter and Controller of the universe. May He make our mouth (and other senses) pure and efficiently functioning, preserve our lives and sail us across the ocean of misery. ІІ7ІІ

౩౫౯. ఋషిః – జేతామాధుచ్ఛందసః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – అనుష్టుప్। స్వరః – గాన్ధారః.

అథేన్ద్రనామ్నా పరమేశ్వరనృపసూర్యాదీనాం మహిమానం వర్ణయతి.

౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ర
౩౫౯. పురాం భిన్దుర్యువా కవిరమితౌజా అజాయత ।

౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨
ఇన్ద్రో విశ్వస్య కర్మణో ధర్తా వజ్రీ పురుష్టుతః ॥ ౮ ॥

౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩
ప. వి:– పురామ్ । భిన్దుః। యువా । కవిః। అమితౌజాః – అమిత–ఓజాః । అజాయత।
౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨
ఇన్ద్రః । విశ్వస్య । కర్మణః । ధర్తా । వజ్రీ । పురుష్టుతః– పురు–స్తుతః॥ ౮ ॥

పదార్థః- **ప్రథమః** పరమాత్మపరః. **పురామ్** మనసి దృఢం బద్ధానామ్ తమః పురీణామ్ **భిన్దుః** భేత్తా. భిదిర విదారణే ధాతోః 'పృభిదివ్యధిగృధిధృషిహృషిభ్యః. ఉ. ౧ । ౨౩' ఇతి కుః, బాహులకాన్నుమాగమః. **యువా** నిత్యతరుణః, అజరామరః, **కవిః** వేదరూపస్య కావ్యస్య కర్తా, క్రాన్తదర్శీ వా, **అమితౌజాః** అపరిమితతేజాః, **వజ్రీ** న్యాయదణ్డధరః, **పురుష్టుతః** బహుస్తుతః **ఇన్ద్రః** బ్రహ్మాణ్డస్య సమ్రాట్ పరమాత్మా **విశ్వస్య కర్మణః** సూర్యచన్ద్రపృథివ్యాదిభ్రమణ - ఋతునిర్మాణ - సరిత్ప్రవాహ - వృష్టి - పాపపుణ్యఫలప్రదానాదికస్య సకలస్యాపి వ్యాపారస్య **ధర్తా** ధారకః, నియామకః **అజాయత** జాతోఽస్తి.

అథ ద్వితీయో రాష్ట్రపరః. **పురామ్** శత్రునగరీణామ్ శత్రుదుర్గాణాం వా **భిన్దుః** భేత్తా, **యువా** యౌవనసమ్పన్నః, **కవిః** రాజనీతిశాస్త్రస్య పణ్డితః, క్రాన్తద్రష్టా వా. కవిః ఇతి మేధావినామ. నిఘం...౩ ।౧౫. కవిః క్రాన్తదర్శనో భవతి కవతేర్వా. నిరు. ౧౨ ।౧౩. **అమితౌజాః** అపరిమేయపరాక్రమః, **వజ్రీ** వివిధానాం శస్త్రాస్త్రాణాం సంగ్రహీతా తచ్చాలన కుశలశ్చ, **పురుష్టుతః** బహుభిః ప్రజాజనైః కీర్తితః **ఇన్ద్రః** శూరవీరో రాజా సేనాపతిర్వా **విశ్వస్య కర్మణః** సకలస్య రాజకార్యస్య సైన్య సంఘటనకార్యస్య వా **ధర్తా** ధారకః **అజాయత** జాయతే.

అథ తృతీయః సూర్యపరః. **పురామ్** అన్ధకార - మేఘ - హిమాదిపురీణామ్ **భిన్దుః** భేదకః, **యువా** పదార్థానాం మిశ్రణామిశ్రణకర్తా. యు మిశ్రణామిశ్రణయోరితి ధాతోః 'కనిన్ యు-వృషి-తక్షి - రాజి - ధన్వి - ద్యు - ప్రతిదివః. ఉ. ౧ ।౧౫౬' ఇతి సూత్రేణ కనిన్ ప్రత్యయః. **కవిః** యః కవతే గచ్ఛతి పరిక్రామతి స్వధురి, యద్వా కవయతి గమయతి పరిక్రమయతి స్వం పరితః పృథివీమంగలబుధచన్ద్రాదిగ్రహోపగ్రహాన్ సః. అసౌ వాదిత్యః కవిః. శ. ౬ । ౭ । ౨ । ౪. **అమితౌజాః**

అపరిమితబలః అపరిమితప్రకాశో వా, **వజ్రీ** కిరణరూప వజ్రవాన్, **పురుష్టుతః** బహుభిః ఖగోళజ్యోతిర్విద్భిర్వైజ్ఞానికైర్వర్ణితః **ఇన్ద్రః** సూర్యః. అథ యః స ఇన్ద్రో౭సౌ స ఆదిత్యః. శ. ౮ ।౫ ।3 ।౨. ఇతి ప్రామాణ్యాత్. **విశ్వస్య కర్మణః** సౌరలోకే దృశ్యమానస్య సర్వస్య ప్రాకృతికస్య వ్యాపారస్య **ధర్తా** ధారకః **అజాయత** సఞ్జాతో౭స్తి. ॥౮॥

అత్ర శ్లేషాలఙ్కారః. ॥౮॥

భావార్థః -యథా రాష్ట్రస్య సమ్రాట్ సర్వస్య రాజ్యకార్యస్య సేనాపతిర్వా సైన్యసంఘటనకార్యస్య నేతా భవతి, యథా వా సూర్యః సౌరమణ్డలస్య ధర్తా విద్యతే, తథైవ వివిధలోకలోకాన్తరసమష్టిరూపే మహతి బ్రహ్మణ్డే విద్యమానాయాః సమ్పూర్ణవ్యవస్థాయాః కర్తా రాజాధిరాజః పరమేశ్వరో౭స్తీతి సర్వైర్మన్తవ్యమ్. ॥౮॥

అత్రేన్ద్రస్య మహిమవర్ణనాత్, తం ప్రత్యాత్మసమర్పణాదిప్రేరణాద్, ఇన్ద్రనామ్నా నృపతిసేనా పత్యాచార్యాదీనాం చాపి కర్తవ్యవర్ణనాద్ ఏతత్దశత్యర్థస్య పూర్వదశత్యర్థేన సహ సంగతిరస్తీతి వేద్యమ్.

ఇతి చతుర్థే ప్రపాఠకే ద్వితీయార్ధే ద్వితీయా దశతిః.

ఇతి చతుర్థే౭ధ్యాయే ప్రథమః ఖణ్డః.

3౭౫. ఈ మంత్రములో ఇంద్రనామముతో పరమాత్మ, సూర్యుడు, రాజు మున్నగువారి మహిమను వర్ణించబడినది.

పదార్థము :-మొదట పరమాత్మ పక్షములో :- (పురామ్) మనస్సునందు దృఢమైపోయిన తమోగుణ నగరములను (భిన్దుః) ధ్వంసమొనర్చునట్టి (యువా) సదా యువకునిగనుండునట్టి అనగా అజర అమరుడగు (కవిః) వేదకావ్యముల కవి, లేక క్రాంతదర్శి (అమితౌజాః) అమిత తేజోవంతుడు (వజ్రీ) న్యాయదండమును ధరించిన (పురుష్టుతః) మహాస్తవనీయుడగు (ఇన్ద్రః) బ్రహ్మాండ సామ్రాట్టుయగు పరమాత్మ (విశ్వస్య కర్మణః) సూర్యుడు, చంద్రుడు, పృథివి మున్నగువాని భ్రమణము, ఋతునిర్మాణము, నదీప్రవాహము, వర్షములు, పాపపుణ్యముల ఫలములు మున్నగు సకలకర్మల (ధర్తా) నియామకుడుగ (అజాయత) య్యై యున్నాడు.

రెండవది రాష్ట్ర పక్షములో:- (పురామ్) శత్రువుల నగరములు, లేక కోటలను (భిన్దుః) కూల్చివేయునట్టి (యువా) యువకులగు (కవిః) రాజనీతి శాస్త్రజ్ఞులు, పండితులు మరియు దూరదర్శులగు (అమితౌజాః) అపరిమిత పరాక్రమశాలురు (వజ్రీ) అనేక విధములగు శస్త్రాస్త్రములను సంగ్రహించుకొని వానిని ప్రయోగించుటయందు కుశలుడగు (పురుష్టుతః) అనేకమంది ప్రజలచే

ప్రశంసించబడిన (ఇన్ద్రః) శూరవీరుడగు రాజు మరియు సేనాధ్యక్షుడు (విశ్వస్య కర్మణః) సమస్త రాజకార్యములు మరియు సైనిక సంగఠన కార్యముల (ధర్తా) భారమును వహించునట్టి (అజాయత) వారగుదురు.

మూడవది సూర్యుని పక్షములో :- (పురామ్) అంధకారము, మేఘములు, మంచు మున్నగునవి నగరములను (భిన్దుః) ముక్కచెక్కలుగనొనర్చు (యువా) పదార్థములను కలిపివేయు మరియు వేరుచేయునట్టి (కవిః) తన రేఖపై తిరుగుచుండు లోక పృథివి, మంగళ, బుధ, చంద్రుడు మున్నగు గ్రహ ఉపగ్రహములను తన నలువైపుల త్రిప్పుచుండు (అమితౌజాః) అపరిమిత బలము మరియు ప్రకాశవంతుడు (వజ్రీ) కిరణరూప వజ్రముగల (పురుష్టుతః) అనేకములగు ఖగోళజ్యోతులను ఎరుగునట్టి విద్వాంసులగు వైజ్ఞానికుల ద్వార వర్ణించబడిన (ఇన్ద్రః) సూర్యుడు (విశ్వస్య కర్మణః) సౌరమండలములో కాన్పించుచుండు సకల ప్రాకృతిక కర్మల (ధర్తా) ధారకుడుగ (అజాయత) ఐ యున్నాడు. ।౮॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. ।౮॥

భావార్థము :- రాష్ట్రముయొక్క రాజు సమస్త రాజకార్యములను మరియు సేనాపతి సైన్యముల సంగఠన కార్యములకు నాయకులై యుందురో మరియు సూర్యుడు సౌరమండలమునకు ధారణకర్తయైయున్నాడో అటులనే వివిధ లోకలోకాంతరములకు సమిష్టిరూపమున ఈ మహా బ్రహ్మాండములో విద్యమానమైయున్న సంపూర్ణ వ్యవస్థ నేర్పరచునట్టి రాజాధిరాజగు పరమేశ్వరుడు ఈ సర్వమునెరుగువాడైయున్నాడు. ।౮॥

ఈ దశతిలో ఇంద్రుని మహిమయుండుట, ఆయనయెడ ఆత్మసమర్పణ మున్నగువాని ప్రేరణ యుండుట మరియు 'ఇంద్ర' నామముతో రాజు, సేనాపతి, సేనానాయకుడు, ఆచార్యుడు మున్నగువారి వర్ణనకూడ యుండుటచే ఈ దశతియొక్క విషయములకు పూర్వదశతియొక్క విషయములతో సంబంధముండునని గ్రహించవలెను.

నాల్గవ ప్రపాఠకములో రెండవ అర్ధముయొక్క రెండవదశతి సమాప్తమైనది.

నాల్గవ అధ్యాయములో మొదటి ఖండము సమాప్తమైనది.

359. God is the Disintegrator of the bodies (causal, subtle and gross) by making us enjoy the bliss of emancipation for a very long period. He is Ever Young, of incalculable might, Comrade of all, Master Poet, the Creator of the universe, All - Knowing, All - seering, the Sustainer of the working of the whole universe, the Holder of the thunderbolt or punishment for the wicked and the Recipient of the praises of mysiads. II8II



తృతీయా దశతిః

౩౬౦. ఋషిః - ప్రియమేధః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - అనుష్టుప్। స్వరః - గాన్ధారః.

తత్రాదౌ స్తుతః పరమేశ్వరః కిం కరోతీత్యాహ.

౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౩౬౦. ప్రప్ర వస్త్రిష్టుభమిషం వన్దద్వీరాయేన్దవే।
౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨
ధియా వో మేధసాతయే పురన్ధ్యా వివాసతి ॥౧॥

౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨
ప. వి:- ప్రప్ర - ప్ర-ప్ర । వః । త్రిష్టుభమ్ - త్రి -స్తుభమ్ । ఇషమ్ । వన్దద్వీరాయ -
౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర ౧ ౨ర
వన్దత్-వీరాయ । ఇన్దవే । ధియా వః। మేధసాతయే - మేధ-సాతయే । పురన్ధ్యా- పురమ్- ।
౩ ౨ ౩
ధ్యా । ఆ । వివాసతి ॥౧॥

పదార్థః- హే సఖాయః! **వః** యూయమ్ **వన్దద్వీరాయ** వన్దన్తే వీరాః వీరజనాః యం స వన్దద్వీరః తస్మై, వీరజనస్తుతాయేత్యర్థః **ఇన్దవే** దీప్తాయ, స్నేహవర్షకాయ, చన్ద్రవదాహ్లాదకాయ వా ఇన్ద్రాయ పరమాత్మనే. 'ఇన్దుః ఇన్ధేః ఉనత్తేర్వా' నిరు. ౧౦ । ౪౧. **త్రిష్టుభమ్** త్రీణి ఆధ్యాత్మికాదిభౌతికాది దైవికాని సుఖాని స్తోభతే స్తభ్నాతి యా తామ్, యద్వా త్రిభిః జ్ఞానకర్మోపాసనైః స్తోభ్యతే యా తామ్. త్రి పూర్వాత్ స్తభు స్తమ్భే ధాతోః క్విపి రూపమ్. **ఇషమ్** ప్రీతిం శ్రద్ధాం చ ప్ర ప్ర ప్రార్పయత, ప్రార్పయత. ఉపసర్గ శ్రుతేర్యోగ్య క్రియాధ్యాహారః. ప్రీత్యా శ్రద్ధయా చ పూజితః సః **మేధసాతయే** యోగయజ్ఞస్య పూర్ణతాయై. మేధ ఇతి యజ్ఞనామ. నిఘం. ౩ । ౧౭. సాతిరితి సమ్భజనార్థాత్ షణధాతోః క్తిన్నన్తో నిపాతః. **పురన్ధ్యా** పురం పూర్తిం దధాతీతి పురంధిః తయా. పౄ పాలన పూరణయోః ధాతోః క్విపి 'పుర్' ఇతి జాయతే, తదుపపదాద్ దధాతేః కిః ప్రత్యయః. **ధియా** ఋతమ్భరయా ప్రజ్ఞయా **ఆ వివాసతి** పరిచరతి, సంయోజయతీత్యర్థః. వివాసతిః పరిచరణకర్మా. నిఘం...౩ । ౫ ॥౧॥

భావార్థః-వీరా అపి స్వవిజయస్య కారణం పరమాత్మానమేవ మన్యమానా యం ముహుర్ముహుర్వన్దన్తే స సర్వైరేవ ప్రీత్యా శ్రద్ధయా చ కుతో న వన్దనీయః. ॥౧॥

౩౬౦. ఈ మంత్రములో స్తుతింపబడిన పరమేశ్వరు డేమిచేయునను విషయము కలదు.

భూజలాన్తరిక్షయానసమూహమ్ తక్షః రచయన్తు. లోడర్థే లిట్. **త్వష్టా** శస్త్రాస్త్రనిర్మాతా శిల్పీ **ద్యుమన్తమ్** దీప్తిమన్తమ్ **వజ్రమ్** శస్త్రాస్త్రసమూహం తక్షతు రచయతు. ఏవం రథశస్త్రాస్త్రాదిభిర్యుద్ధసాధనైర్యుక్తస్త్వం శత్రూన్ పరాజిత్య ప్రజాం సుఖయ. ॥ ४ ॥

అత్ర శ్లేషాలఙ్కారః. ॥ ४ ॥

భావార్థః- జీవాత్మా యథా శరీరరథ మధిష్ఠాయ వాగ్వజ్రేణ కుతర్కాన్ ఖణ్డయన్ సత్యపక్షం రక్షతి, తథైవ రాజా భూజలాన్తరిక్ష యానాన్యధిష్ఠాయ వజ్రేణ శత్రూనుచ్ఛిద్య రాష్ట్రం రక్షతు.॥ ४ ॥

४४०. ఈ మంత్రములో ఇంద్రుని రథము మరియు వజ్ర నిర్మాణమొనర్చువిషయము గలదు.

పదార్థము :-మొదట జీవాత్మపక్షములో :- (పురుహూత) అనేకులచే గుణకీర్తనల నొనర్చబడిన (తే) నీకొరకు (అనవః) ప్రాణమును (అశ్వాయ) శీఘ్రగమనముకొరకు (రథమ్) శరీరరూప రథమును (తక్షః) నిర్మించును (త్వష్టా) జగత్తు శిల్పియగు పరమేశ్వరుడు (ద్యుమన్తమ్) తేజోమయమగు (వజ్రమ్) ప్రాణిరూప వజ్రమును రచించును. అట్టి యశోవంతమగు శరీరరథముచే జీవనయాత్రనొనర్చుచు నీవు ప్రాణిరూప వజ్రముచే పాఖండులను ఖండించుము.

రెండవది రాజుపక్షములో :- (పురుహూత) అనేకమంది ప్రజలద్వారా ఉత్కృష్టమగు అఖండ ఐశ్వర్యములుగల ఓ రాజా! (తే) నీకొరకు (అనవః) శిల్పులు (అశ్వాయ) శీఘ్రగమనార్థము (రథమ్) యాత్రకొరకు మరియు యుద్ధములలో సాధనభూతమగు భూమి, జలము, వాయువు మరియు అన్తరిక్షములో నడచునట్టి యానసమూహములను (తక్షః) రచించబడినది. (త్వష్టా) శస్త్రాస్త్రముల నిర్మాతలగు శిల్పులు (ద్యుమన్తమ్) మిక్కిలి కాంతిచే (వజ్రమ్) శస్త్రాస్త్రసమూహములను నిర్మించినారు. ఈ ప్రకారముగ రథములు, అస్త్రశస్త్రములు మున్నగు యుద్ధ సామగ్రులతోగూడ సిద్ధమై నీవు శత్రువులను పరాజితుల నొనర్చుము, ప్రజలను సుఖవంతులుగనొనర్చుము.॥४॥

ఈ మంత్రములో శ్లేషాలంకారముగలదు.॥४॥

భావార్థము :- ఏ ప్రకారముగ జీవాత్మ శరీరరథముపై స్థిరమై వాణులరూప వజ్రముచే, కుతర్కవాదుల కుతర్కములను ఖండనమొనర్చుచు సత్యపక్షము రక్షణచేయుచుండునో అదే విధముగ రాజు భూయానములు, జలయానములు మరియు అంతరిక్షయానములందు కూర్చుండి వజ్రముచే శత్రువులను పరాజయమొనర్చి రాష్ట్రమును సంరక్షించవలెను.॥४॥

440. O God invoked by all devotees, wise men meditate upon Thee for the welfare of the soul which enjoys pleasure and pain. Thou Who art the Greatest Architect, createst the bright sun which banishes all darkness. II4II

౪౪౧. ఋషిః – వామదేవః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – ద్విపదావిరాట్పఙ్క్తిః। స్వరః – పఞ్చమః.

అథ ధనాదికం కః ప్రాప్నోతీత్యాహ.

౪౪౧. శం పదం మఘం రయీషిణే న
కామమవ్రతో హినోతి న స్పృశద్రయిమ్ ॥ ౫ ॥

ప.వి :– శమ్ । పదమ్ । మఘమ్ । రయీషిణే । న । కామమ్ । అవ్రతః – అ – వ్రతః । హినోతి । న । స్పృశత్ । రయిమ్ ।౫॥

పదార్థః- హే ఇన్ద్ర మదీయ అన్తరాత్మన్! **శమ్** సుఖమ్, శాన్తిః, **పదమ్** ఉచ్చపదమ్, **మఘమ్** ఆధ్యాత్మికం భౌతికం చ ధనమ్ **రయీషిణే** ధనేచ్ఛుకాయ, ధనాదిప్రాప్తి మహత్వాకాంక్షిణే ఏవ భవతి. **అవ్రతః** వ్రతరహితః అకర్మా చ జనః **కామమ్** ఉచ్చాకాంక్షామ్ **న హినోతి** న ప్రాప్నోతి. హి గతౌ వృద్ధౌ చ. **న** నైవ చ **రయిమ్** ఐశ్వర్యమ్ **స్పృశత్** స్పృశతి, ప్రాప్నోతి. స్పృశతేర్లేటి రూపమ్. ॥ ౫ ॥

భావార్థః-ధనం, సుఖం, శాన్తిం, నృపత్వసచివత్వన్యాయాధీశత్వాద్యుచ్చం పదం, మోక్షపదం చ యే ప్రాప్తుమిచ్ఛన్తి తైస్తదర్థం తీవ్రాం మహత్వాకాంక్షాం మనసి నిధాయ తత్ప్రాప్త్యర్థం మహాన్ ప్రయత్నోఽనుష్ఠేయః. ॥ ౫ ॥

౪౪౧. ఈ మంత్రములో ఎట్టివారు ధనాదులను ప్రాప్తించుకొందురను విషయము కలదు.

పదార్థము :-నా అంతరాత్మరూపివగు ఓ ఇంద్ర! (శమ్) సుఖము, శాంతి (పదమ్) ఉన్నత పదవి (మఘమ్) ఆధ్యాత్మిక మరియు భౌతిక ధనములు (రయీషిణే) ఐశ్వర్యప్రాప్తియను మహత్వాకాంక్షగలవారికే లభించును. కాని (అవ్రతః) వ్రతరహితులు మరియు కర్మవిహీనులగు మనుష్యులు(కామమ్) ఒకానొక ఉన్నతమైన కోరికను (న హినోతి) పొందరు (న) పొందనే పొందరు. (రయిమ్) ఇతరులు అట్టి ఐశ్వర్యములను (పృశత్) స్పర్శించజాలకుందురు. ।౫॥

భావార్థము :-ధనము, సుఖము, శాన్తి మరియు రాజు, మంత్రి, న్యాయాధీశుడు మున్నగు ఉన్నత పదవులు మరియు మోక్షపదమును పొందదలచినవారు అట్టి తీవ్రమగు మహత్వాకాంక్షను మనస్సునందు ధారణమొనర్చి, దానిని పొందుటకొరకు మహాప్రయత్నమొనర్చవలెను. ।౫॥

441. He who desires wealth for the good of other people, attains peaceful position or a happy place of abode. He who is devoid of noble intentions and actions, cannot even touch the real wealth of Knowledge and peace. II5II

౪౪౨. ఋషిః - వామదేవః। దేవతా - విశ్వేదేవాః।

ఛన్దః - ద్విపదావిరాట్పఙ్క్తిః। స్వరః - పఞ్చమః.

అథ విశ్వేదేవా దేవతాః. తేషాం పవిత్రత్వం వర్ణయతి.

౨౩ ౨౩ ౧ ౨ ౩౧ ౨ ౩ ౧౨ ౩౧ ౨౩౧౨
౪౪౨. సదాగావః శుచయో విశ్వధాయసః సదాదేవా అరేపసః ॥ ౬ ॥

౧౨ర ౧ ౨ర ౧ ౨ర ౩౧ ౨ ౩౨ ౩ ౧౨ర ౩౨
ప.వి :- సదా । గావః । శుచ యః । విశ్వ ధాయసః - విశ్వ-ధాయసః । సదా । దేవాః।
౩ ౧౨ ౩ ౧౨
అరేపసః- అ -రేపసః ॥ ౬ ॥

పదార్థః- సదా సర్వదా **విశ్వధాయసః** విశ్వం ధాపయన్తి రసం పాయయన్తి యాస్తాః **గావః** ధేనవః, సూర్యదీధితయః, వేదవాచో వా **శుచయః** పవిత్రాః పావికాశ్చ భవన్తి. **సదా** సర్వదా **దేవాః** దానదీపన ద్యోతనాదిగుణవన్తః సదాచారిణో విద్వాంసః **అరేపసః** నిర్దోషాః పవిత్రాశ్చ భవన్తి. ॥ ౬ ॥

భావార్థః-సర్వైః స్త్రీపురుషైర్ధేనువత్ సూర్యరశ్మివద్ వేదవాగ్వద్ విద్వద్వచ్చ సదా నిర్దోషైః పవిత్రైశ్చ భావ్యమ్. ॥ ౬ ॥

౪౪౨. ఈ మంత్రమునకు 'విశ్వేదేవాః' దేవతలై యున్నారు. వారి పవిత్రతనిందు వర్ణించబడినది.

పదార్థము :-(సదా) ఎల్లప్పుడు (విశ్వధాయసః) ఎల్లరకు తన రసమును త్రాగించునట్టి (గావః) గోవులు, సూర్యకిరణములు మరియు వేదవాణులు (శుచయః) పవిత్రము మరియు పవిత్ర కారకములైయుండును (సదా) ఎల్లప్పుడు (దేవాః) దానమొనర్చుట, ప్రకాశించుట, ప్రకాశపరచుట మున్నగు గుణములుగల సదాచారులగు విద్వాంసులు (అరేపసః) నిర్దోషులు మరియు పవిత్రులైయుందురు. ।౬॥

భావార్థము :- స్త్రీ పురుషు లెల్లరును గోవులు, సూర్యకిరణములు, వేదవాణులు, విద్వాంసులవలె ఎల్లప్పుడు నిర్దోషులు మరియు పవిత్రులైయుండవలెను. ।౬॥

442. The cows are ever pure As they feed all men. The wise are also surely pure Free from sins as they remain. II6II

౪౪౩. ఋషి - సంవర్తః। దేవతా - ఉషాః।

ఛన్దః - ద్విపదావిరాట్పఙ్క్తిః। స్వరః - పఞ్చమః.

అథ ఉషాదేవతా. ఉషో నామ్నా జగన్మాతరమాహ్వయతి.

౧ ౨ ౩ ౧౨ ౩౧ ౨ర ౩౧ ౨ర
౪౪౩. ఆ యాహి వనసా సహ గావః సచన్త వర్తనిం యదూధభిః ॥ ౭ ॥

౨ ౩ ౧౨ర ౩౨ ౧౨ర ౩ ౨ ౧ ౨ర
ప.పా :- ఆ। యాహి। వనసా। సహ। గావః। సచన్త। వర్తనిమ్। యత్। ఊధభిః ॥ ౭ ॥

పదార్థః- హే ఉషః ఉషర్వత్ తేజోమయి జగన్మాతః! త్వమ్ **వనసా సహ** సంభజనీయేన తేజసా సాకమ్. వనమ్ ఇతి రశ్మినామసు పఠితమ్. నిఘం...౧।౫. వన షణ సమ్భక్తౌ, అసున్, నిత్స్వాదాద్యుదాత్తత్వమ్. **ఆ యాహి** ఆ గచ్ఛ, మదీయే హృదయే ఆవిర్భవ, **యత్** యదా **గావః** వేదరూపాః ధేనవః **ఊధభిః** జ్ఞానరసపూర్ణైః మన్త్రాత్మకైః ఆపీనైః సహితాః **వర్తనిమ్** మమ ఆత్మరూపం దోహనగృహమ్ **సచన్త** సేవన్తామ్. షిచక్త సచతే ఇతి సేవమానస్య ఇతి యాస్కః. నిరు. ౩।౨౧. ॥ ౭ ॥

అత్ర ఉపమానైరుపమేయానాం నిగరణాదతిశయోక్తిరలఙ్కారః. ॥ ౭ ॥

భావార్థః- ఉషసః ప్రాదుర్భావే యథా ఘటోధ్న్యో ధేనవో పయః ప్రదానాయ దోహనగృహముపతిష్ఠన్తి, తథైవ జగన్మాతుః ప్రాదుర్భావే జ్ఞానరసపూర్ణా వేదవాగ్రూపా గావో జ్ఞానరసప్రదానాయ స్తోతురాత్మానముపతిష్ఠన్తి. ॥ ౭ ॥

౪౪౩. ఈ మంత్రమునకు దేవతయగు ఉషపేరుతో జగన్మాత నాహ్వానించబడినది.

పదార్థము :- ఉష వంటి తేజోమయమగు ఓ జగన్మాతా! నీవు (వనసా సహ) భజించదగిన నీ తేజముతోగూడ రమ్ము (ఆ యాహి) వచ్చి నా హృదయములో ప్రాదుర్భవించుము. (యత్) ఇపుడు (గావః) వేదరూపముగల గోవులు (ఊధభిః) జ్ఞానరసముచే నిండిన మంత్రరూప క్షీరములతో గూడ (వర్తనిమ్) నా ఆత్మరూప పాలకుండలోనికి (సచన్త) చేరుము.॥౭॥

ఈ మంత్రములో ఉపమానములద్వార ఉపమేయముల ప్రకటన మగుటవల్ల అతియోక్తి అలంకారమైనది.॥౭॥

భావార్థము :- ఉష ప్రాదుర్భావమగుటవల్ల కుండవంటి విశాలమగు పొదుగులుగల గోవులు, క్షీరముల నిచ్చుటకొరకు పాలనుపితుకుకొను గృహమునకు ఎటుల చేరుకొనునో, అటులనే జగన్మాత ప్రాదుర్భావమగుటవల్ల జ్ఞానరసముతో నిండిన వేదరూపిణి గోవులు తమ జ్ఞానరూప క్షీరముల నిచ్చుటకు స్తోతల ఆత్మలయందు చేరుచుండును.॥౭॥

443. O God ! come or be manifest in our hearts with Thy Splendour, generating devotion in us. Devotees follow Thy Path with their supporting powers. II7II

౪౪౪. ఋషిః – వామదేవః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – ద్విపదావిరాట్పఙ్క్తిః। స్వరః – పఞ్చమః.

అథేన్ద్ర నామ్నా జగదీశ్వరః సమ్బోధ్యతే.

౪౪౪. ఉప ప్రక్షే మధుమతి క్షియన్తః పుష్యేమ
రయిం ధీమహే త ఇన్ద్ర ॥ ౮ ॥

ప. వి :– ఉప । ప్రక్షే – ప్ర–క్షే । మధు మతి । క్షియన్తః । పుష్యేమ । రయిమ్ । ధీమహే । తే । ఇన్ద్ర ॥ ౮ ॥

పదార్థః- హే **ఇన్ద్ర** మధువర్షక జగదీశ్వర! వయమ్ **తే** త్వామ్ **ధీమహే** స్వాన్తఃకరణే ధారయామః. డుధాఞ్ ధారణపోషణయోః. లటి 'ఛన్దస్యుభయథా. అ. ౩ । ౪ । ౧౧౭' ఇత్యార్ధధాతుకత్వాత్ శపోఽభావః. తవ **మధుమతి** మధురే **ప్రక్షే** ఆనన్దనిర్ఝరే. పృషు సేచనే ధాతోః ఔణాదికః క్సః ప్రత్యయః. **క్షియన్తః** నివసన్తః. క్షి నివాసగత్యోః, తుదాదిః. వయమ్ **రయిమ్** ఆనన్దరూపం ధనమ్ **పుష్యేమ** పుష్ణీయామ. ॥ ౮ ॥

భావార్థః-జగదీశ్వరస్యోపాసనయా తదానన్దనిర్ఝరే స్వాత్మానం స్నపయన్తో వయం ధన్యా భవేమ. ॥ ౮ ॥

౪౪౪. ఈ మంత్రములో ' ఇంద్ర' నామముచే జగదీశ్వరుని సంబోధించబడినది.

పదార్థము :-(ఇన్ద్ర) మధువును వర్షింపజేయునట్టి ఓ జగదీశ్వరా! మేము (తే) నిన్ను (ధీమహే) మా అంతఃకరణములందు ధరించెదము. నీయొక్క (మధుమతి) మధురమగు (ప్రక్షే) ఆనందధారలలో (క్షియన్తః) నివసించుచు మేము (రయిమ్) ఆనందరూప ధనములను (పుష్యేమ) పరిపుష్టినొనర్చుకొందుము.।౮॥

భావార్థము :- మేము జగదీశుని ఉపాసనచే ఆయన ఆనందసెలయేటిలో ఓలలాడుచు, జలకములాడుచు ధన్యులమగుదుము.।౮॥

444. May we happily living in Thy Sweet Abode of Absolute existence, Consciousness and Bliss, increase our Spiritual wealth of wisdom and Peace and always meditate on Thee. II8II

౪౪౫. ఋషిః – వామదేవః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – ద్విపదావిరాట్పఙ్క్తిః। స్వరః – పఞ్చమః.

అథ పరమేశ్వరారాధనస్య ఫలమాహ.

౧౨ 3 ౨   3 ౧ ౨ 3 ౧
౪౪౫. అర్చన్త్యర్కం మరుతః స్వర్కా
౨ర   3 ౨ఉ   3 ౧   ౨ర
ఆ స్తోభతి శ్రుతో యువా స ఇన్ద్రః ॥ ౬ ॥

౧ ౨ర   3 ౨   3 ౧ ౨ 3 ౨   3   ౨
ప.వి :- అర్చన్తి । అర్కమ్ । మరుతః । స్వర్కాః – సు-అర్కాః । ఆ । స్తోభతి । శ్రుతః ।
౧ ౨ర   ౧ ౨ర
యువా । సః । ఇన్ద్రః ॥ ౬ ॥

పదార్థః- స్వర్కాః సుస్తుతయః సూచ్చారితమన్త్రాః వా. ఋచ స్తుతౌ, అర్చ పూజాయామ్. 'అర్కో మన్త్రో భవతి యదనేనార్చన్తి'. నిరు. ౫।౪. మరుతః ఋత్విజః. మరుతః ఇతి ఋత్విఙ్నామ. నిఘం...3।౧౮. **అర్కమ్** అర్చనీయమ్ ఇన్ద్రం పరమేశ్వరమ్. అర్కో దేవో భవతి యదేన మర్చన్తి. నిరు. ౫।౪. **అర్చన్తి** పూజయన్తి. **శ్రుతః** వేదేషు ప్రసిద్ధః ఆకర్ణితో వా, **యువా** నిత్యతరుణః, తరుణ ఇవ అసీమబలః **సః** అసౌ **ఇన్ద్రః** పరమేశ్వరః, తాన్ **ఆ స్తోభతి** అవలమ్బం ప్రయచ్ఛతి. స్తుభ స్తమ్భే భ్వాదిః. ॥ ౬ ॥

అత్రానుప్రాసాలఙ్కారః. కిఞ్చ, పరస్పరోపకారరూపేణ వస్తునా పరివృత్తిరలఙ్కారో వ్యజ్యతే. ॥ ౬ ॥

భావార్థః-యే మనుష్యా వేదమన్త్రగానపురస్సరం పరమాత్మాన మారాధ్నువన్తి తాన్ సోఽక్ష- యావలమ్బ ప్రదానేనాగృహ్ణాతి. ॥ ౬ ॥

౪౪౫. ఈ మంత్రములో పరమేశ్వరుని ఆరాధన ఫలమును వర్ణించబడినది.

పదార్థము :-(స్వర్కాః) ఉత్తమస్తుతుల నొనర్చువారు, లేక ఉత్తమరీతిలో వేదమంత్రముల నుచ్చరించువారు (మరుతః) ఋత్విజులు (అర్కమ్) అర్చించదగిన పరమేశ్వరుని (అర్చన్తి) పూజించెదము (శ్రుతః) వేదములందు ప్రసిద్ధులు, లేక అభ్యసించిన (యువా) నిరంతరం యువకులు మరియు యువకుల వంటి అపరిమిత శక్తిశాలురు (సః) అట్టి (ఇన్ద్రః) పరమేశ్వరుడు వారికి (ఆ స్తోభతి) సహాయము నిచ్చుచుండును.।౬॥

ఈ మంత్రములో అనుప్రాస అలంకారము గలదు. తోడ్తో పరస్పరము ఉపకారమొనర్చు రూపవస్తువులచే పరివృత్తి అలంకారము వ్యంగముగ నున్నది.।౬॥

భావార్థము :-వేదమంత్రములను గానపూర్వకము ఏ శ్రద్ధాళువులు పరమాత్మ నారాధించుచుందురో వారికి ఆయన అవలంబనము, ఆశ్రయము నిచ్చి అనుగ్రహించును.౯॥

445. The devotees and priests with their auspicious fair hymns worship Adorable God, Who it renowned and ever Youthful (almighty). He supports the whole universe and destroys all the external and internal enemies of His devotees like ignorance, lust and pride etc. II9II

౪౪౬.ఋషిః - వామదేవః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - ద్విపదావిరాట్పఙ్క్తిః। స్వరః - పఞ్చమః.

అథ జనాన్ ప్రేరయతి.

౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౪౪౬. ప్ర వ ఇన్ద్రాయ వృత్రహన్తమాయ విప్రాయ
౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨
గాథం గాయత యం జుజోషతే ॥ ౧౦ ॥

౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౧ ౨ర
ప.వి :- ప్ర । వః। ఇన్ద్రాయ । వృత్రహన్తమాయ - వృత్ర-హన్తమాయ । విప్రాయ -
౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨
వి-ప్రాయ । గాథమ్ । గాయత । యమ్ । జు జో షతే ॥ ౧౦॥

పదార్థః- హే సఖాయః! **వః** యూయమ్ **వృత్రహన్తమాయ** అతిశయేన పాపాజ్ఞానాదీనాం హన్త్రే, **విప్రాయ** విపశ్చితే, మేధావినే **ఇన్ద్రాయ** వీరాయ పరమేశ్వరాయ **గాథమ్** స్తోత్రమ్. గీయతే ఇతి గాథః. గాయతేః ' ఉషికుషిగార్తిభ్యస్థన్' ఉ. ౨ । ౪. ఇతి థన్. **గాయత** కీర్తయత, **యమ్** యం గాథం స్తోత్రమ్, సః **జుజోషతే** ప్రీత్యా సేవతే. జుషీ ప్రీతిసేవనయోః తుదాదిః, లేటి 'బహులం ఛన్దసి అ. ౨ । ౪ । ౭౬' ఇతి శపః శ్లౌ ద్విత్వమ్, 'లేటోఽడాటౌ అ. ౩ । ౪ । ౯౪' ఇత్యడాగమః. ॥ ౧౦ ॥

భావార్థః- సామస్తోత్రైః పరమేశ్వరమారాధ్య తతః పురుషార్థస్య పాపవినాశస్య మేధాయాశ్చ ప్రేరణా సర్వైర్గ్రాహ్యా. ॥ ౧౦ ॥

అత్రేన్ద్రస్య గుణవర్ణనపూర్వకం తత్ స్తుతిం ప్రతి ప్రేరణాత్, తదీయరథవజ్రవర్ణనాత్, తత్సమృద్ధానాం వార్త్రేనకిరణానాం విదుషాం చ పవిత్రత్వవర్ణనాత్, తత్సమృద్ధాయా ఉషస ఆహ్వానాత్, తదీయార్చనఫలకథనాచ్చైతద్దశత్యర్థస్య పూర్వ దశత్యర్థేన సంగతిరస్తి.

ఇతి పఞ్చమే ప్రపాఠకే ద్వితీయార్ధే ప్రథమా దశతిః.

ఇతి చతుర్థేఽధ్యాయే దశమః ఖణ్డః.

౪౪౬. ఈ మంత్రములో మనుష్యులకు ప్రేరణ నీయబడినది.

పదార్థము :- ఓ మిత్రులారా! (వః) మీరు (వృత్రహన్తమాయ) అందరికన్న అధికముగ పాపములు, అజ్ఞానము మున్నగువాని వినాశకుడు (విప్రాయ) విద్వాంసుడు, మేధావి (ఇన్ద్రాయ) వీరుడగు పరమేశ్వరుని కొరకు (గాథమ్) స్తోత్రములను (గాయత) గానమొనర్చుడు (యమ్) అట్టి స్తోత్రములను ఆయన (జుజోషతే) ప్రీతిపూర్వకముగ సేవించుచుండును.॥౧౦॥

భావార్థము :- సామస్తోత్రములచే పరమేశ్వరుని ఆరాధించుచు ఆయనచే పురుషార్థము, పాపవినాశము మరియు ధారణావతియగు బుద్ధియొక్క ప్రేరణను ఎల్లరును పొందవలెను.॥౧౦॥

ఈ దశతిలో ఇంద్రుని గుణవర్ణనపూర్వకముగ ఆయన స్తుతియొక్క ప్రేరణ కలుగుటచే ఆయన రథము మరియు వజ్రముయొక్క వర్ణనయున్నందున, దాని సంబద్ధమగు వాణుల, గోవుల, కిరణముల మరియు విద్వాంసుల పవిత్రతల వర్ణనయుండుటవల్ల, ఆయనతో సంబంధముగల ఉషయొక్క ఆహ్వానమున్నందున మరియు ఆయన అర్చనఫలముయొక్క వర్ణన యుండుటవల్ల ఈ దశతియొక్క విషయములకు పూర్వదశతియొక్క విషయములతో సాంగత్యముగలదని ఎరుగవలెను.

ఐదవప్రపాఠకమునందలి ద్వితీయార్ధముయొక్క మొదటిదశతి సమాప్తమైనది.

నాల్గవఅధ్యాయమందలి పదవఖండము సమాప్తమైనది.

446. Sing a song of praise to God Who is the mightiest Slayer of all sins and Who is the Greatest Sage being Omniscient. Sing to Him in the proper way that is acceptable to Him. II10II



ద్వితీయాదశతిః

౪౪౭. ఋషిః - వామదేవః। దేవతాకాః - అగ్నిః।

ఛన్దః - ద్విపదాగాయత్రీ। స్వరః - షడ్జః.

తత్రాద్యాస్త్రి స్రో ఽగ్నిదేవతాకాః.

ప్రథమాయామగ్నినామ్నా పరమాత్మానం వర్ణయతి.

౧౨౩ ౧ ౨ర ౩ ౨ర ౩ ౧ ౨
౪౪౭. అచేత్యగ్నిశ్చికిత్తిర్హవ్యవా డ్ న సుమద్రథః ॥ ౧ ॥

౧౨ర ౩౨ ౧౨ర ౩ ౧ ౩ ౨ ౩ ౧ ౨
ప. వి :- అచేతి । అగ్నిః । చికితిః । హవ్యవాట్ - హవ్య-వాట్ । న । సుమద్రథః -
౩ ౨ ౩
సుమత్-రథః ॥ ౧ ॥

పదార్థః- **అగ్నిః** అగ్రణీః పరమేశ్వరః **అచేతి** అస్మాభిః అజ్ఞాయి, అనుభూతః ఇత్యర్థః, **యః** **చికితిః** సర్వజ్ఞః. అత్ర కితీ సంజ్ఞానే ధాతోః 'కికినా వుత్సర్గ శ్ఛన్దసి సదాదిభ్యో దర్శనాత్' అ. 3, 2, ౧౭౧ వా... ఇతి కిన్ ప్రత్యయః లిడ్వచ్చ. నిత్స్వాదాద్యుదాత్తః. కిఞ్చ, యః **సుమద్రథః** సుమన్తః శోభనాః రథాః విమానాదియానాని యస్మాత్ సః **హవ్యవాడ్ న** విద్యుదగ్నిః ఇవ **సుమద్రథః** సుమన్తః శ్రేష్ఠాః రథాః శరీరరథాః, రంహణశీలాః సూర్య చన్ద్రభూగోలాదయో వా యస్మాత్ తాదృశః వర్తతే. ॥ ౧ ॥

అత్ర శ్లిష్టోపమాలఙ్కారః. ॥ ౧ ॥

భావార్థః-యథా పరమాత్మా సర్వైః సాక్షాత్కరణీయస్తథైవ విద్యుదగ్నిరపి జ్ఞేయః, జ్ఞాత్వా చ తం శిల్పోన్నత్యా సమాచారప్రేషణ విమానాదియానచాలన ప్రభృతీని కార్యాణి కరణీయాని.॥ ౧ ॥

౪౪౭. ముందరి మూడు ఋచలు అగ్నిదేవతకు చెందినవి. మొదటి ఋచలో అగ్నినామముచే పరమాత్మయొక్క వర్ణన గలదు.

పదార్థము :-(అగ్నిః) అగ్రనాయకుడగు పరమేశ్వరుడు (అచేతి) మనచే తెలిసికొనబడిన లేక అనుభూతి నొందబడినది. ఆయన (చికితిః) సర్వజ్ఞుడు (సుమద్రథః) శ్రేష్ఠమగు విమానములగు రథములందు ప్రయుక్తమొనర్చబడినట్టి (హవ్యవాడ్ న) విద్యుద్రూప అగ్నివంటి (సుమద్రథః) శ్రేష్ఠమగు శరీరరథములను, లేక వేగవంతమగు సూర్యుడు, చంద్రుడు, భూగోళము మున్నగువానిని సృష్టించునట్టివాడు.॥౧॥

ఈ మంత్రములో శ్లిష్టోపమాలంకారము గలదు.।౧॥

భావార్థము :-పరమేశ్వరునెటుల ఎల్లరును సాక్షాత్కారమొనర్చుకొనదలచెదరో, అటులనే విద్యుత్తురూప అగ్నినికూడ తెలిసికొనవలెను. మరియు ఆయనను తెలిసికొని సమాచారములను పంపుట, విమానములు మున్నగు యానములను నడుపుట మొదలగు కార్యములను సాధించుకొనవలెను.।౧॥

447. God Who is Omniscient and is Himself the very Embodiment of Bliss is so known by the wise. He is Upholder of the earth like the fire that carries oblations put in it to distant places. He is indeed the very Chariot of Wisdom. II1II

౪౪౮. ఋషిః – బంధుః। దేవతా – అగ్నిః।

ఛన్దః – ద్విపదాపఙ్క్తిః। స్వరః – పఞ్చమః.

అథాగ్ని నామ్నా పరమాత్మానం రాజానం చ ప్రార్థయతే.

౨౩ ౨ ౩ ౧౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩క ౨ర

౪౪౮. అగ్నే త్వం నో అన్తమ ఉత త్రాతా శివో భువో వరూథ్యః ॥ ౨ ॥

౧ ౨ర ౩ ౧౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౩క ౨

ప.వి :- అగ్నే । త్వమ్ । నః। అన్తమః । ఉత । త్రాతా। శివః। భువః । వరూథ్యః ॥ ౨ ॥

పదార్థః- హే **అగ్నే** అగ్రణీః పరమాత్మన్ రాజన్ వా! త్వమ్ **నః** అస్మభ్యమ్ **అన్తమః** అన్తికతమః, **ఉత** అపిచ **త్రాతా** విపద్భ్యో రక్షకః, **శివః** కల్యాణకరః, **వరూథ్యః** వరణీయః గృహేభ్యో హితశ్చ **భువః** భవ. వృఞ్ వరణే ధాతోః 'జ్యావృఞ్భ్యామూథన్' ఉ. ౨ । ౬ ఇతి ఊథన్ ప్రత్యయః. వరూథః వరణీయః, స ఏవ వరూథ్యః, స్వార్థే యత్. యద్వా, వరూథమితి గృహనామ. నిఘం. ౩ । ౪. వరూథేభ్యో గృహేభ్యో హితః వరూథ్యః. హితార్థే యత్. ॥ ౨ ॥

అత్ర అర్థ శ్లేషాలఙ్కారః. ॥ ౨ ॥

భావార్థః-యథా పరమేశ్వరోఽస్మాకం నికటతమో విఘ్నవిద్వేషపాపాదిభ్యస్త్రాతా, మంగలకరః శరీర గృహాణాం హితావహశ్చ జాయతే, తథా నిర్వాచనపద్ధత్యా వృతో రాజా ప్రజానాం సమీపతమో భూత్వా విపత్త్రాతా, సుఖశాన్తికర ఆవాసగృహాణాం నిర్మాణాయ ధనాదిప్రదాతా చ భవేత్. ॥ ౨ ॥

౪౪౮. ఈ మంత్రములో అగ్నినామముద్వార పరమాత్మ మరియు రాజును ప్రార్థించబడినది.

పదార్థము :-(అగ్నే) అగ్రనాయకులగు ఓ పరమాత్మా! మరియు రాజా! (త్వమ్) మీరు (నః) మా యొక్క (అన్తమః) అతిసమీపముననేగల (ఉత) మరియు (త్రాతా) విపత్తులలో రక్షణ నొనర్చువారగు ఓ పరమాత్మా మరియు రాజా! మీరు (శివః) కల్యాణకారులు (వరూథ్యః) వరణీయులు మరియు గృహముల హితకారులు (భువః) అగుడు.॥౨॥

ఈ మంత్రములో అర్థశ్లేషాలంకారము గలదు.॥౨॥

భావార్థము :-పరమేశ్వరుడెటుల మనకు అతిసమీపస్థుడు, విఘ్న వినాశకుడు, పాపములు మున్నగువానినుండి కాపాడువాడు, శుభకారి మరియు శరీరరూప గృహముల హితకారియైయున్నాడో, అటులనే ఎన్నికల పద్ధతిలో ఎన్నుకొనబడిన రాజు ప్రజలకు సమీపస్థుడుగనుండి ఆపదలనుండి కాపాడువాడు, సుఖశాంతులను ప్రసాదించువాడు మరియు నివాసగృహముల నిర్మాణార్థము ధనములు మున్నగువానినిచ్చి సహకారముల నిచ్చువాడై యుండవలెను.॥౨॥

448. O God! Thou art our Closest Friend, Yea, our Saviour, the Conferrer of bliss and the subject of our highest praise. ॥2॥

౪౪౯. ఋషిః - వామదేవః। దేవతా - అగ్నిః।

ఛన్దః - ద్విపదాగాయత్రీ। స్వరః - షడ్జః.

అథాగ్నినామ్నా పరమేశ్వరస్య నృపతేశ్చ మహిమానమాహ.

౨౩ ౨ ౩ ౨ ౩౨ ౩ ౨ ౩ ౧౨౩ ౧౨

౪౪౯. భగోన చిత్రో అగ్నిర్మహోనాం దధాతి రత్నమ్ ॥ 3 ॥

౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౧ ౨ర ౧ ౨ర

ప.వి :- భగః । న । చిత్రః। అగ్నిః। మహోనామ్ । దధాతి । రత్నమ్ ॥ 3 ॥

పదార్థః- **భగః న** సేవనీయః సూర్యః ఇవ **చిత్రః** అద్భుతగుణకర్మస్వభావః **అగ్నిః** అగ్రణీః పరమేశ్వరో రాజా వా **మహోనామ్** తేజస్వినాం మహత్వాకాంక్షిణాం వా జనానామ్ **రత్నమ్** రమణీయమ్ ఐశ్వర్యమ్ **దధాతి** పుష్ణాతి. ॥3॥

అత్రోపమాలఙ్కారః. ॥ 3 ॥

భావార్థః-యే స్వయం మహత్వాకాంక్షిణస్తేజస్వినో వా న సన్తి తేషాం పరమాత్మా నృపతిశ్చాపి కిం సాహాయ్యం కరిష్యతః. ॥ 3 ॥

౪౪౯. ఈ మంత్రములో అగ్నినామములో పరమాత్మ మరియు రాజు మహిమను వర్ణించబడినది.

పదార్థము :- (భగః న) సేవించదగిన సూర్యునివంటి (చిత్రః) అద్భుత గుణ, కర్మ, స్వభావములుగల (అగ్నిః) అగ్రనాయకుడగు పరమాత్మ మరియు రాజు (మహోనామ్) తేజస్వీ మరియు మహత్వాకాంక్షగల ప్రజల (రత్నమ్) రమణీయమగు ఐశ్వర్యములను (దధాతి) పరిపుష్టియొనర్చుచుండును. ॥3॥

ఈ మంత్రములో ఉపమాలంకారము గలదు. ॥3॥

భావార్థము :- ఎవరు స్వయముగ మహత్వాకాంక్ష, తేజోవంతులు కాజాలకుందురో వారికి పరమాత్మ మరియు రాజుయైనను ఏల సహకారమొనర్పగలరు? ॥3॥

449. Like Wonderful Sun, the Omniscient Supreme Leader (God) grants the jewel of deliverance from all ignorance and misery to the really great souls which are devoted to Him. II3II

౪౫౦. ఋషిః - వామదేవః। దేవతా - ఇన్ద్రః।

ఛన్దః - ద్విపదాగాయత్రీ। స్వరః - షడ్జః.

అథేన్ద్రో దేవతా. స ప్రార్థ్యతే.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౩ ౨
౪౫౦. విశ్వస్య ప్ర స్తోభ పురోవాసన్యది వేహనూనమ్ ॥ ౪ ॥

౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౩ ౨ ౩ ౨
ప.వి :- విశ్వస్య । ప్ర । స్తోభ । పురః। వా । సన్ । యది । వా । ఇహ। నూనమ్ ॥ ౪ ॥

పదార్థః- హే ఇన్ద్ర సర్వేషాం సహాయ్యప్రద జగదీశ్వర! త్వమ్ **విశ్వస్య** సర్వస్య, సర్వానిత్యర్థః. ద్వితీయార్థే షష్ఠీ. **ప్ర స్తోభ** ప్రకర్షేణ స్తభాన, అవలమ్బం ప్రయచ్ఛ. ష్టభు స్తమ్భే, భ్వాదిః. 'తిఙ్ఙ తిఙః' అ. ౮ । ౧ । ౨౮ ఇతి నిఘాతః. **పురో వా సన్** ప్రత్యక్షం వా విద్యమానః, **యది వా** అథవా **ఇహ** అస్మిన్ జీవనే **నూనమ్** అప్రత్యక్షం విద్యమానః భవేః. నూనమ్ ఇతి ఉక్తాద్ విపరీతం గమయతి, యథా 'న నూనమస్తి నో శ్వః' ఋ. ౧ । ౧౭౦ । ౧. ఇత్యత్ర 'శ్వః' ఇత్యస్మాద్ విపరీతమ్ 'అద్య' ఇత్యర్థమ్. ॥ ౪ ॥

భావార్థః- ప్రత్యక్షం వా పరోక్షం వా సదైవ పరమేశ్వరోఽస్మానవలమ్బతే. యద్యపి స సర్వదా సర్వేషాం సమక్షమేవ విద్యతే, తథాపి దివాన్ధత్వగ్రస్తా జనాః సాంసారికపదార్థానివ దుర్వివేకగ్రస్తా వయం తం యదా న నిభాలయామస్తదా స పరోక్ష ఉచ్యతే. ॥ ౪ ॥

౪౫౦. ఈ మంత్రముయొక్క దేవత ఇంద్రుడు. ఆయనతో ప్రార్థించబడినది.

పదార్థము :- (ఇన్ద్ర) ఎల్లరకు సహకారమును ప్రదానమొనర్చు ఓ జగదీశ్వరా! నీవు (విశ్వస్య) సర్వమునకు (ప్ర స్తోభ) అత్యుత్తమ ఆధారములనిమ్ము (పురో వా సన్) నీవు మా ఎదుట ప్రత్యక్షముగ విద్యమానమగుము (యది వా) అట్లు కానిచో (నూనమ్) పరోక్షముగనైనను విరాజిల్లుచుండుము.॥౪॥

భావార్థము :- ప్రత్యక్షముగనైనను, లేక పరోక్షముగ నైనను పరమేశ్వరుడు మనకు నిరంతరము ఆశ్రయమిచ్చుచునే యుండును. ఆయన నిరంతరము అందరి సమక్షమునందేయున్నాడు. అట్లుండియును రేచీకటి రోగులు ప్రపంచమందలి పదార్థములను చూడజాలరుకదా! అటులనే మనము అజ్ఞానమువల్ల ఆయనను చూడలేకపోయినచో అపుడు దానిని పరోక్షదర్శనమనబడును.॥౪॥

450. O God! Thou wast from the beginning the recipient of the praise of all and the Upholder of the universe. And Thou art still doubtless, the same to the inhabitants of the world. ІІ4ІІ

౪౫౧. ఋషిః - సంవర్తః। దేవతా - ఉషాః।

ఛన్దః - ద్విపదాపఙ్క్తిః। స్వరః - పఞ్చమః.

అథ ఉషా దేవతా. ఉషసో మహత్వమాహ.

3౨ఉ 3 ౨ 3 ౨3 ౧ ౨ 3౧ ౨ 3 ౧౨
౪౫౧. ఉషా అప స్వసుష్టమః సం వర్తయతి వర్తనిం సుజాతతా॥ ౫ ॥

3 ౨ ౧౨ర ౧ ౨ర ౧౨ర 3 ౨ 3 ౧౨
ప. వి :- ఉషాః। అప । స్వసుః । తమః । సమ్-వర్తయతి । వర్తనిమ్ । సుజాతతా -
3 ౧౨
సు-జాతతా ॥ ౫ ॥

పదార్థః- యథా **ఉషాః** ప్రభాతదీప్తిః **స్వసుః** స్వభగిన్యాః రాత్ర్యాః **తమః** అన్ధకారమ్ **అప** అపవర్తయతి, అపసారయతి, కిఞ్చ **సుజాతతా** సుజన్మనా. సుజాతతా సుజాతతయా. 'సుపాం సులుక్...' అ. ౭।౧।౩౯ ఇతి తృతీయైకవచనే పూర్వసవర్ణదీర్ఘః. **వర్తనిమ్** మార్గమ్ **సంవర్తయతి** ప్రకాశయతి, తథా **ఉషాః** యోగశాస్త్రేప్రసిద్ధా ఆత్మఖ్యాతిః **స్వసుః** జీవాత్మని రాగద్వేషాది ప్రక్షేప్త్ర్యాః అవిద్యాయాః. సు తీవ్రతయా అస్యతి క్షిపతీతి స్వసా తస్యాః. సుపూర్వాత్ అసు క్షేపణే ధాతోః 'సావసేర్ఋన్. ఉ. ౨।౯౭' ఇతి ఋన్ ప్రత్యయః. **తమః** తామసం ప్రభావమ్ **అప** అపసారయతి, కిఞ్చ **సుజాతతా** సుజన్మనా **వర్తనిమ్** సాధకస్య యోగమార్గమ్ **సం వర్తయతి** అధ్యాత్మప్రకాశేన ప్రకాశయతి. ॥ ౫ ॥

భావార్థః- యే జనా అవిద్యారాత్రిమంపగమయ్య వివేకఖ్యాతిరూపాయా ఉషసః ప్రకాశం ప్రాప్నువన్తి తే ముక్తేరధికారిణో జాయన్తే. ॥ ౫ ॥

౪౫౧. ఈ మంత్ర దేవత ఉష. దీనియందు ఉషమహాత్మ్యము వర్ణింపబడినది.

పదార్థము :- (ఉషః) ఎటుల ప్రాతః కాలీన ప్రాకృతిక ఉష (స్వసుః) తన సోదరియగు (తమః) అంధకారమును (అప) తొలగించివేయునో మరియు (సుజాతతా) తన శ్రేష్ఠమగు జన్మచే (వర్తనిమ్) మార్గమును (సం వర్తయతి) ప్రకాశితమొనర్చుచుండునో, అటులనే (ఉషః) యోగశాస్త్రమునందు ప్రసిద్ధమగు ఆత్మఖ్యాతి (స్వసుః) ఆత్మయందు రాగద్వేషములు ఉన్నగువానిని ప్రత్యక్షమొనర్చునట్టి అవిద్యయొక్క (తమః) తామసికప్రభావమును (అప) దూరమొనర్చును. మరియు (సుజాతతా) తన శుభ జన్మముద్వారా (వర్తనిమ్) సాధకుని యోగమార్గమును (సం వర్తయతి) అధ్యాత్మ ప్రకాశముచే ప్రకాశితమొనర్చును. ॥౫॥

భావార్థము :- ఏ మనుష్యులు అవిద్యరూప రాత్రిని తొలగించుకొని వివేకఖ్యాతిరూప ఉషయొక్క ప్రకాశమును పొందుదురో వారు ముక్తికి అధికారులగుదురు. ॥౫॥

451. As the dawn drives away her sister's (night's) gloom through her excellent influence, so the Dawn of the Divine Illumination drives away the gloom of ignorance and illumines the Path leading towards God. II5II

౪౫౨. ఋషిః - భువన ఆప్త్యః। దేవతా - విశ్వేదేవాః।

ఛన్దః - ద్విపదాపఙ్క్తిః। స్వరః - పఞ్చమః.

అథ ద్వయోః విశ్వేదేవాః దేవతాః. భువనప్రసాధన విషయమాహ.

౩ ౨ఉ ౩ ౧ ౨ ౩౧ ౨౩ ౧౨ ౩ ౨
౪౫౨. ఇమా ను కం భువనా సీషధేమేన్ద్రశ్చ విశ్వే చ దేవాః ॥ ౬ ॥

౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ర ౩ ౧ ౨ర ౩ ౨
ప.వి :- ఇమా। ను। కమ్। భువనా। సీషధేమ। ఇన్ద్రః। చ। విశ్వే। చ। దేవాః॥ ౬ ॥

పదార్థః- ప్రథమోఽధ్యాత్మపరః. వయమ్ **ఇన్ద్రః చ** ద్రష్టా అస్మాకం జీవాత్మా చ **విశ్వే దేవాః చ** సర్వాణి జ్ఞానప్రకాశకాని మనోబుద్ధి జ్ఞానేన్ద్రియాణి చ **ఇమా భువనా** ఇమాని భువనాని అన్నమయప్రాణ మయాదికోశరూపాణి **కమ్** సుఖపూర్వకమ్ **సీషధేమ** ప్రసాధయేమ. సీషధాతి ప్రసాదయతు ఇతి యాస్కః. నిరు. ౫।౧౨. సాధ్నోతేర్ణిజన్తాల్లిఙర్థే లుఙి ఛాన్దసః అడభావః.

అథ **ద్వితీయో** రాష్ట్రపరః. వయం ప్రజాజనాః, **ఇన్ద్రః చ** వీరో రాజనీతివిద్ రాజా చ, **విశ్వే దేవాః చ** సర్వే విద్వాంసః రాజసభాసదశ్చ, సర్వే సంభూయ **ఇమా భువనా** రాష్ట్రస్య ఇమాని సర్వాణి నగరాణి **కమ్** సుఖపూర్వకమ్ **సీషధేమ** ప్రసాధయేమ, సమర్ధయేమ వా. ॥ ౬ ॥

అత్ర శ్లేషాలఙ్కారః. ॥ ౬ ॥

భావార్థః-జీవాత్మ మనోబుద్ధ్యాదీనాం సాహాయ్యేన శారీరం, నృపత్య మాత్యసభా సదాదీనాం సాహాయ్యేన రాష్ట్రియం చోత్కర్షం సంసాధ్య సర్వే సఫలజన్మానో జాయన్తామ్. ॥ ౬ ॥

౪౫౨. ముందరి రెండు మంత్రముల దేవతలు 'విశ్వేదేవాః'లు. ఈ మంత్రములలో భువనముల ప్రసాధనముల విషయములవర్ణనగలదు.

పదార్థము :-మొదట అధ్యాత్మపక్షములో :- మనము (ఇన్ద్రః చ) ద్రష్టయగు మన జీవాత్మ (విశ్వేదేవాః చ) మరియు జ్ఞానసాధనములగు మనస్సు, బుద్ధి మరియు జ్ఞానేంద్రియములు (ఇమా భువనా) ఈ అన్నమయ, ప్రాణమయ మున్నగు కోశములవంటి సకల భువనములను (కమ్) సుఖపూర్వకముగ (సీషధేమ) ప్రసాదించుదురుగాక!

రెండవది రాష్ట్రపక్షములో :- ప్రజలమగు మనము (ఇన్ద్రః చ) మరియు వీరుడు, రాజనీతిజ్ఞుడగు రాజు (విశ్వేదేవాః చ) మరియు విద్వాంసులగు రాజసభాసదులందరును కలిసి (ఇమా భువనా) రాష్ట్రమునందలి ఈ నగరములన్నింటిని (కమ్) సుఖములతో పరిపూర్ణముగు (సీషధేమ) అలంకృతము మరియు సమృద్ధపరచవలెను.।౬॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు.।౬॥

భావార్థము :-జీవాత్మ, మనస్సు, బుద్ధి మున్నగువాని సహాయముచే శరీరము మరియు రాజు, మంత్రి, సభాసదులు మున్నగువారి సహాయముతో రాష్ట్రముయొక్క అభివృద్ధిని చక్కగా సిద్ధపరచుకొని ఎల్లరును తమ జన్మలను సఫలవంతమొనర్చుకొనవలెను.।౬॥

452. May our souls and all these enlightened truthful wise men to aid us, bring these existing worlds to full completion, making us happy and prosperous. II6II

౪౫౩. ఋషిః – వామదేవః। దేవతా – విశ్వేదేవాః।

ఛన్దః – ద్విపదాగాయత్రీ। స్వరః –షడ్జః.

అథ విశ్వేషాం దేవానామ్ ఇన్ద్రస్య చ దానాని ప్రార్థ్యన్తే.

౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩౨ఉ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౪౫౩. వి స్రుతయో యథాపథా ఇన్ద్ర త్వద్యన్తు రాతయః ॥ ౭ ॥

౨ ౩ ౧ ౨ ౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౩ ౧ ౨
ప.వి :- వి । స్రుతయః। యథా । పథః। ఇన్ద్ర । త్వత్ । యన్తు । రాతయః॥ ౭ ॥

పదార్థః- హే విశ్వేదేవాః సర్వే విద్వాంసః, అథ చ హే **ఇన్ద్ర** పరమైశ్వర్యవన్ జగదీశ్వర, జీవాత్మన్, రాజన్ వా! **త్వత్** తవ సకాశాత్ **రాతయః** దానాని **వి యన్తు** వివిధం గచ్ఛన్తు, **యథా** యేన ప్రకారేణ **పథః** రాజమార్గాత్ **స్రుతయః** లఘుమార్గాః, వియన్తి విభిన్నదిశాసు గచ్ఛన్తి తద్వత్. ॥ ౭ ॥

అత్రోపమాలఙ్కారః. ॥ ౭ ॥

భావార్థః- పరమేశ్వరాజ్జీవాత్మనో నృపతేశ్చ ధనధర్మసత్యాహింసాన్యాయ విద్యాదయాదాక్షిణ్యస్వాస్థ్య దీర్ఘాయుష్యాదీని దానాని ప్రాప్య వయం శ్రేష్ఠనాగరికా భవేమ. ॥ ౭ ॥

౪౫౩. ఈ మంత్రములో విద్వాంసులెల్లరును ఇంద్రునిదానములకొరకు ప్రార్థనగలదు.

పదార్థము :- ఓ విద్వాంసులారా! మరియు (ఇన్ద్ర) పరమైశ్వర్యశాలివగు ఓ రాజా! (త్వత్) నీ వద్దినుండి (రాతయః) దానములు (వి యన్తు) వివిధ దిశలకు చేరవలెను (యథా) ఎటుల (పథః) రాజమార్గమునుండి (స్రుతయః) చిన్నచిన్న మార్గములు వివిధ దిశలకు చేరుచుండునో అటుల. ॥౭॥

ఈ మంత్రములో ఉపమాలంకారము గలదు. ॥౭॥

భావార్థము :- మనము పరమేశ్వరుడు, జీవాత్మ మరియు రాజునుండి ధనము, ధర్మము సత్యము, అహింస, న్యాయము, విద్య, దయ, ఉదారత్వము, ఆరోగ్యము, దీర్ఘాయుష్యము మున్నగు దానములను పొంది శ్రేష్ఠ నాగరికులముగా కావలెను. ॥౭॥

453. Like streams of water on their way to the sea, let Thy gifts of various kinds (secular and spiritual,) flow from Thee. II7II

౪౫౪. ఋషిః – భరద్వాజః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – ద్విపదాత్రిష్టుప్। స్వరః – ధైవతః.

అథేన్ద్రో దేవతా. తస్మాద్ ధనాధికమాశంసతే.

3 1 2ర 3 1 2 3
౪౫౪. అయా వాజం దేవహిత ఁ సనేమ

1 2 3 1 2 3 1 2
మదేమ శత హిమాః సువీరాః ॥ ౮ ॥

3 2 1 2ర 3 1 2 3 2 3 1 2ర 3 1 2
ప.వి :- అయా। వాజమ్। దేవహితమ్ – దేవ–హితమ్। సనేమ। మదేమ। శతహిమాః – శత–హిమాః। సువీరాః – సు–వీరాః ॥ ౮ ॥

3 2 3 1 2 3 1 2ర

పదార్థః- హే ఇన్ద్ర పరమాత్మన్ మదీయ అన్తరాత్మన్ రాజన్ వా! వయమ్ **అయా** అనయా తన్వా అనయా ధియా వా **దేవహితమ్** దేవేభ్యో విద్వద్భ్య ఇన్ద్రియేభ్యో వా హితం హితకరమ్ **వాజమ్** ధనం బలం విజ్ఞానం వా **సనేమ** లభేమహి, కిఞ్చ **సువీరాః** శోభనవీరోపేతాః వయమ్ **శతహిమాః** శతవర్షాణి **మదేమ** హృష్యేమ.॥ ౮ ॥

భావార్థః-తదేవ ధనం బలం విజ్ఞానం వా శ్రేష్ఠం యత్ పరోపకారే ప్రయుజ్యతే. తత్ ప్రాప్య న్యూనా న్యూనం శతవర్షజీవినః సర్వే స్త్రీపురుషా భవేయుః. ॥ ౮ ॥

౪౫౪. ఈ మంత్రమునకు ఇంద్రుడు దేవత. ఆయనచే ధనాదులను కాంక్షించబడినది.

పదార్థము :- ఓ ఇన్ద్ర పరమాత్మా, జీవాత్మా, లేక రాజా! మేము (అయా) ఈ దేహము ద్వార, లేక బుద్ధిచే (దేవహితమ్) విద్వాంసుల మరియు ఇంద్రియముల హితముకొరకు (వాజమ్) ధనము, బలము మరియు విజ్ఞానమును (సనేమ) ప్రాప్తించుకొనవలెను. మరియు (సువీరాః) వీరులగు ఉత్తమ సంతానముతోగూడ మనము (శతహిమాః) నూరు సంవత్సరములు (మదేమ) ఆనందలాభముల ననుభవించుచుండవలెను.॥౮॥

భావార్థము :-పరోపకారములో ప్రయుక్తమగుచుండు బలము, విజ్ఞానము, ధనములు మాత్రమే శ్రేష్ఠముగ నుండగలవు. వానిని పొంది స్త్రీ పురుషులెల్లరును ఆరోగ్యవంతముగ కనీసము నూరు సంవత్సరములైనను జీవించియుండవలెను.॥౮॥

454. With this devotion to God, May we obtain strength and wisdom which may be beneficial to all people and remain happy with brave sons through a hundred winters (years).II8II

౪౫౫. ఋషిః – వామదేవః। దేవతా – విశ్వేదేవాః।

ఛన్దః – ద్విపదాత్రిష్టుప్। స్వరః – ధైవతః.

అథ విశ్వేదేవా దేవతాః. ఇన్ద్ర మిత్రవరుణా అస్మభ్యం కిం కుర్వన్త్విత్యాహ.

3 ౨ 3 ౧ ౨ర 3 ౨ ౨ ౧౨౧ ౨ 3 ౧ ౨
౪౫౫. ఊర్జా మిత్రో వరుణః పిన్వతేడాః పీవరీ మిషం కృణుహీ న ఇన్ద్ర ॥ ౯ ॥

3 ౨ 3 ౨ 3 ౨ ౧౨ర 3 ౧౨ర ౧౨ర ౧౨ర
ప.పా :– ఊర్జా। మిత్రః – మి–త్రః। వరుణః। పిన్వత। ఇడాః। పీవ రీమ్ – ఇషమ్।
3 ౨ 3
కృణుహి। నః। ఇన్ద్ర ॥ ౯ ॥

పదార్థః- **ప్రథమః** పరమాత్మాదిపరః. హే **ఇన్ద్ర** పరమైశ్వర్యశాలిన్ పరమాత్మన్! త్వమ్, **మిత్రః** సూర్యః, **వరుణః** వాయుశ్చ సంభూయ **ఊర్జా** రసేన. ఊర్గ్ వా ఆపో రసః. కౌ. బ్రా. ౧౧।౧. **ఇడాః** భూమీః. ఇడా ఇతి పృథివీనామ. నిఘం...౧।౧. **పిన్వత** సిఞ్చత. పివి సేవనే సేచనే చ, భ్వాదిః. హే ఇన్ద్ర పరమాత్మన్! త్వమ్ **నః** అస్మభ్యమ్ **పీవరీమ్** స్థూలాం, ప్రచురామిత్యర్థః ఇషమ్ సస్యసమ్పదమ్ **కృణుహి** కురు, యేన వయం దుర్భిక్షాదిభిర్న పీడ్యేమహి.

అథ ద్వితీయః శరీరపరః. హే **ఇన్ద్ర** మదీయ జీవాత్మన్! త్వమ్, **మిత్రః** ప్రాణః, **వరుణః** అపానశ్చ. ప్రాణాపానౌ మిత్రావరుణౌ. తాం. బ్రా. ౬।౧౦।౫. సంభూయ **ఊర్జా** బలేన. ఊర్జ బలప్రాణనయోః, చురాదిః. **ఇడాః** మధురావాచః. ఇడా ఇతి వాఙ్నామ. నిఘం...౧।౧౧. **పిన్వత** ప్రేరయత. హే మదీయ అన్తరాత్మన్! త్వమ్ **నః** అస్మభ్యమ్ **పీవరీమ్** ప్రచురామ్ **ఇషమ్** జ్ఞానసమ్పత్తిమ్ **కృణుహి** కురు.

అథ తృతీయః రాష్ట్రపరః. హే **ఇన్ద్ర** ఐశ్వర్యవాన్ రాజన్! త్వమ్, **మిత్రః** అమాత్యః, **వరుణః** సేనాపతిశ్చ, సంభూయ **ఊర్జా** అన్నేన సహ. ఊర్క్ ఇతి అన్ననామ. నిఘం...౨।౭. **ఇడాః** భూమీః ధేనూశ్చ. ఇడా ఇతి పృథివీనామ గోనామ చ. నిఘం...౧।౧, ౨।౧౧. **పిన్వత** బాహుల్యేన ప్రయచ్ఛత. హే ఇన్ద్ర రాజన్! త్వమ్ **ఇషమ్** ప్రజామ్. ప్రజా వా ఇషః. శ. ౧।౭।౩।౧౪. **పీవరీమ్** సమృద్ధామ్ **కృణుహి** కురు. ॥ ౬ ॥

అత్ర శ్లేషాలఙ్కారః. ॥ ౬ ॥

భావార్థః-పరమాత్మా జీవాత్మా నృపతిశ్చ మనోబుద్ధి ప్రాణాపాన సూర్యవాయు సచివ సేనాప- త్యాదిభిః సహ సంభూయ భోజ్యపేయ బలవాగ్ భూమి ధేన్వాది సమృద్ధిభిః సర్వాన్ సమృద్ధాన్ కుర్వన్తు. ॥ ౬ ॥

౪౫౫. ఈ మంత్రముయొక్క దేవత 'విశ్వేదేవాః' యై యున్నారు. దీనిలో ఇంద్ర, మిత్ర, వరుణులు మనకొరకేమిచేయవలెనను విషయమున్నది.

పదార్థము :-మొదట పరమాత్మ పక్షములో :- (ఇన్ద్ర) పరమైశ్వర్యశాలివగు ఓ పరమేశ్వరా! నీవు (మిత్రః) సూర్యుడు మరియు (వరుణః) వాయువు కలిసి (ఊర్జా) రసముచే (ఇడాః) భూములను (పిన్వత) తడుపుము. ఇంద్రుడవగు ఓ జీవాత్మా! నీవు(నః) మా కొరకు(పీవరీమ్) అధికమైన(ఇషమ్) ధాన్యసంపత్తిని(కృణుహి) ఉత్పన్నము చేయుము. దీనితో మేము దుర్భిక్షాదులతో దూరముగా ఉందుము.

రెండవది శరీరపక్షములో:- ఓ (ఇంద్ర) నా జీవాత్మా! నీవు(మిత్రః) ప్రాయము మరియు (వరుణః) అపానము కలిసి(ఊర్జా) బలపూర్వకముగా (ఇడాః) మధురవాణులను (పిన్వత) ప్రేరిత

మొనర్చుడు. ఓ ఇన్ద్ర జీవాత్మా! నీవు (నః) మా కొరకు (పీవరీమ్) విస్తారమగు (ఇషమ్) జ్ఞానసంపదను (కృణుహి) ఉత్పన్నమొనర్చుము.

మూడవది రాష్ట్రపక్షములో :- (ఇన్ద్ర) ఐశ్వర్యశాలివగు ఓ రాజా! నీవు (మిత్రః) రాజమంత్రి మరియు (వరుణః) సేనాపతి మీరందరును కలిసి (ఊర్జా) అన్నములతో గూడ (ఇడాః) భూములు మరియు గోవులను (పిన్వత) విరివిగా దానమొనర్చుచుండుడు. ఓ ఇన్ద్ర రాజా నీవు (ఇషమ్) ప్రజలను (పీవరీమ్) సమృద్ధవంతులనుగ (కృణుహి) చేయుము.।౯॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము కలదు.।౯॥

భావార్థము :- పరమాత్మ, జీవాత్మ మరియు రాజు మనస్సు, బుద్ధి, ప్రాణము, అపానము, సూర్యుడు, వాయువు, సచివుడు, సేనానాయకుడు మున్నగువారితోగూడి భోజ్యము, పేయము, బలము, వాణి, భూమి, గోసంపద మున్నగువానిచే మమ్ము సమృద్ధపరచవలెను.।౯॥

455. As the sun and the cloud sprinkle water over the earth, so may with the power of electricity the soul which looks upon all beings as friends and God as the Most Acceptable. Fill the mind with bliss during the Samadhi or Real communion. O God, send us plenty of solid food of knowledge as the clouds send the material food through rain.II9II

౪౫౬. ఋషిః – వామదేవః। దేవతా – ఇన్ద్రః।

ఛన్దః – ఏకపదా గాయత్రీ। స్వరః – షడ్జః.

అథేన్ద్రస్య మహత్వమాహ.

౨ ౩ ౧౨
౪౫౬. ఇన్ద్రో విశ్వస్య రాజతి ॥ ౧౦ ॥

౧ ౨ర ౧ ౨ర
ప.వి :– ఇన్ద్రః । విశ్వస్య । రాజతి ॥ ౧౦ ॥

పదార్థః-ఇన్ద్రః పరబ్రహ్మ పరమేశ్వరః **విశ్వస్య** సకలస్య బ్రహ్మాణ్డస్య, **ఇన్ద్రః** అకణ్ఠో జీవాత్మా **విశ్వస్య** సకలస్య శరీరస్య, **ఇన్ద్రః** ప్రజాభిర్నిర్వాచితో రాజా చ **విశ్వస్య** సకలస్య రాష్ట్రస్య **రాజతి** సమ్రాడ్ భవతి.॥ ౧౦॥

అత్ర అర్థ శ్లేషాలఙ్కారః. ॥ ౧౦ ॥

భావార్థః- పరమాత్మానం జీవాత్మానం నృపతిం చ స్వస్వక్షేత్రస్య సమ్రాజం మత్వా యథాయోగ్యం లాభాస్తేభ్యః ప్రాప్తవ్యాః. ॥ ౧౦ ॥

అత్రాగ్నినామ్నా ఇన్ద్రనామ్నా చ పరమాత్మనృపత్యాదీనాం గుణకర్మవర్ణనాద్, ఉషర్నామ్నా ప్రాకృతిక్యా ఆధ్యాత్మిక్యాశ్చ ఉషసో వర్ణనాద్, బ్రహ్మాణ్డే శరీరే రాష్ట్రే చ విశ్వేషాందేవానాం కర్తృత్వాదినిరూపణాచ్చైతద్ దశత్యర్థస్య పూర్వదశత్యర్థేన సహ సంగతిరస్తి.

ఇతి పఞ్చమే ప్రపాఠకే ద్వితీయార్ద్ధే ద్వితీయా దశతిః.

ఇతి చతుర్థేఽధ్యాయ ఏకాదశః ఖణ్డః.

౪౫౬. ఈ మంత్రములో ఇంద్రుని మహత్వమును వర్ణించబడినది.

పదార్థము :- (ఇన్ద్రః) పరబ్రహ్మ పరమేశ్వరుడు (విశ్వస్య) సకలబ్రహ్మాండమునకు (ఇన్ద్రః) అఖండ జీవాత్మ (విశ్వస్య) సకల శరీరమునకు మరియు (ఇన్ద్రః) ప్రజలచే ఎన్నుకొనబడిన రాజు (విశ్వస్య) రాష్ట్రమంతటికి (రాజతి) సామ్రాట్టులై యున్నారు.॥౧౦॥

ఈ మంత్రములో అర్థశ్లేషాలంకారము గలదు.॥౧౦॥

భావార్థము :-పరమాత్మ, జీవాత్మ మరియు రాజును తమ తమ క్షేత్రములకు సామ్రాట్టుగా నమ్ముకొని యోగ్యానుసారము లాభమును పొందవలెను.॥౧౦॥

ఈ దశతిలో అగ్ని మరియు ఇంద్రనామములతో పరమాత్మ రాజు మున్నగువారి గుణకర్మల వర్ణన యుండుటచే, ఉషానామముతో ప్రకృతి మరియు ఆధ్యాత్మిక ఉషయొక్క వర్ణన యుండుటచే; బ్రహ్మాండము, శరీరము మరియు రాష్ట్రములో సకలదేవతల కర్తృత్వము మున్నగువాని నిరూపణ ముండుటచే ఈ దశతి విషయములకు పూర్వదశతి విషయములతో సాంగత్యముగలదు.

ఐదవప్రపాఠకమునందలి రెండవఅర్ధముయొక్క రెండవదశతి సమాప్తమైనది.

నాలుగవఅధ్యాయమునందలి పదునొకండవ ఖణ్డము సమాప్తము.

456. God in king of all the world and He is Glorious over the whole universe. II10II



తృతీయాదశతిః

౪౫౮. ఋషిః – గృత్సమదః। దేవతా – ఇన్ద్రః। ఛన్దః – అష్టిః। స్వరః – మధ్యమః.

తత్రాద్యే మన్త్రే సూర్యచన్ద్రసమ్బన్ధవర్ణనపూర్వకం

గుణో: సకాశాజ్జ్ఞానరసరూపం సోమం పాతుమాహ.

౪౫౮. త్రికద్రుకేషు మహిషో యవాశిరం తువిశుష్మ
స్తృమ్పత్సోమమపిబద్విష్ణునా సుతం యథావశమ్।
స ఈం మమాద మహి కర్మ కర్తవే మహాముమురుం
సైనం సశ్చద్దేవో దేవం సత్య ఇన్దుః సత్యమిన్ద్రమ్ ॥ ౧ ॥

ప.వి :- త్రికద్రుకేషు – త్రి-కద్రుకేషు । మహిషః । యవాశిరమ్ –యవ-ఆశిరమ్। తువిశుష్మః- తువి-శుష్మః। తృమ్పత్ । సోమమ్ । అపిబత్ । విష్ణునా । సుతమ్ । యథావశమ్ – యథా–వశమ్ । సః । ఈమ్ । మమాద । మహి । కర్మ । కర్తవే । మహామ్। ఉరుమ్ । స – ఏనమ్ । సశ్చత్। దేవః। దేవమ్ । సత్యః। ఇన్దుః । సత్యమ్ । ఇన్ద్రమ్ ॥ ౧ ॥

పదార్థః- ప్రథమః సూర్యచన్ద్రపరః. **త్రికద్రుకేషు** త్రీణి కద్రుకాణి వాయువిద్యుత్పర్జన్యాఖ్యాని యేషు తేషు అన్తరిక్షభాగేషు **మహిషః** మహాన్. మహిష ఇతి మహన్నామ. నిఘం...౩।౩. **తువిశుష్మః** బహుబలః సూర్యరూపః ఇన్ద్రః. తువి ఇతి బహునామ. నిఘం. ౩।౧. శుష్మ ఇతి బలనామ. నిఘం...౨।౯. **యవాశిరమ్** యవైః సంయోగవియోగం ప్రాప్తైః సూర్యకిరణైః ఆశీః పరిపాకః పూర్ణతా యస్య తమ్ **సోమమ్** చన్ద్రమసమ్ **తృమ్పత్** తర్పయతి. తృమ్పు తృప్తౌ, తుదాదిః. చన్ద్రమాశ్చ **విష్ణునా** వ్యాప్తిమతా సూర్యేణ **సుతమ్** ఉత్పాదితం కిరణ సమూహమ్ **యథావశమ్** యథేచ్ఛమ్. వశః అభిలాషః. వశ కాన్తౌ. **అపిబత్** పిబతి. **సః** చన్ద్రమసం ప్రవిష్టః సూర్యకిరణసమూహః **మహామ్** గుణైర్మహాన్తమ్ **ఉరుమ్** విశాలమ్ **ఈమ్** ఏనం చన్ద్రమసమ్. ఈమ ఏనమ్. నిరు. ౧౦।౪౫. **మహి**

మహత్ **కర్మ** ప్రకాశనప్రాణప్రదానచాన్ద్రమాసనిర్మాణాదికం కార్యమ్ **కర్తవే** కర్తుమ్ **మమాద** హర్షయతి. **సః** అసౌ **దేవః** ప్రకాశమానః **సత్యః** సత్యనియమః **ఇన్దుః** చన్ద్రమాః **ఏనమ్** ఇమమ్ **దేవమ్** ప్రకాశకమ్ **సత్యమ్** సత్యనియమమ్ **ఇన్ద్రమ్** సూర్యమ్ సశ్చత్ సేవతే.

అథ ద్వితీయః గురుశిష్యపరః. **త్రికద్రుకేషు** త్రీణికద్రుకాణి సవనాని జ్ఞానకర్మోపాసనాకాణ్డరూపాణి యేషు తేషు శిక్షాయజ్ఞేషు **మహిషః** మహాన్, **తువిశుష్మః** విద్యార్థినః బహుప్రతిభాబలః ఆత్మా **తృమ్పత్** తృప్యన్ **విష్ణునా** వ్యాప్తవిద్యేన ఆచార్యేణ. వేవేష్టి వ్యాప్నోతి సర్వా విద్యాః సర్వాణి శాస్త్రాణి వా యః సవిష్ణుః ఆచార్యః. **సుతమ్** అభిషుతమ్, **యవాశిరమ్** యవైః వ్రతపాలనరూపైః కర్మభిః ఆశిరమ్ పక్వమ్. యవాః కర్మాణి, యు మిశ్రణ మిశ్రణయోః, ఆశిర్ శ్రీఞ్ పాకే. **సోమమ్** జ్ఞానరసమ్ **యథావశమ్** యథేచ్ఛమ్ **అపిబత్** పిబతి. **సః** పీతః జ్ఞానరసః **మహామ్** విద్యయా మహాన్తమ్ **ఉరుమ్** విశాలహృష్టపుష్టశరీరమ్ **ఈమ్** ఏనం విద్యార్థినః ఆత్మానమ్ **మహి** మహత్ **కర్మ** సమాజసుధారాదికార్యమ్ **కర్తవే** కర్తుమ్ **మమాద** హర్షయతి. **సత్యః** అవితథః **దేవః** దివ్యగుణః **సః** అసౌ **ఇన్ద్ర** విద్యారసః **దేవమ్** దివ్యగుణమ్, **సత్యమ్** సత్యప్రియమ్ **ఇన్ద్రమ్** ఆత్మానమ్ **సశ్చత్** నిరన్తరం ప్రాప్నోతి. సశ్చతిః గతికర్మా. నిఘం...౨. ౧౪. సైనమ్ ఇత్యత్ర 'సః ఏనమ్' ఇతి స్థితే 'సోఽచి లోపే చేత్ పాదపూరణమ్'. అ. ౬।౧।౧౩౪ ఇత్యనేన సులోపే వృద్ధిరేకాదేశః. ॥ ౧ ॥

అత్ర శ్లేషాలఙ్కారః. 'దేవో, దేవం' ఇత్యత్ర ఛేకానుప్రాసః. 'సత్య, సత్య' ఇతి యమకమ్. ॥ ౧ ॥

భావార్థః- ఛాత్రస్యాత్మా గురోః సకాశాజ్జ్ఞానరసం పీత్వా తథైవ మహాన్తికర్మాణి కర్తుం యోగ్యో జాయతే యథా చన్ద్రః సూర్యస్య సకాశాత్ ప్రకాశం పీత్వా ప్రాణప్రదానాదీని మహాన్తి కర్మాణి కరోతి. ॥ ౧ ॥

౪౫౭. దీని మొదటి మంత్రములో సూర్యచంద్రుల సంబంధమును వర్ణన పూర్వకముగ గురువు సమీపమున జ్ఞానరసరూప సోమపానమును గురించిన విషయము గలదు.

పదార్థము :-మొదట సూర్యచంద్రుల పక్షములో :- (త్రికద్రుకేషు) వాయువు, విద్యుత్తు మరియు మేఘముల వంటి మూడు పదార్థములతో గూడిన అంతరిక్ష భాగములందు (మహిషః) గొప్ప (తువిశుష్మః) శక్తిమంతుడగు సూర్యరూప ఇంద్రుడు (యవాశిరమ్) కలియుచు, విడిపోవుచుండు సూర్యకిరణములచే పూర్ణత్వమును పొందునట్టి (సోమమ్) చంద్రుని (తృమ్పత్) తృప్తిపరచుచుండును. మరియు చంద్రుడు (విష్ణునా) అట్టి వ్యాప్తమైయున్న సూర్యునిచే (సుతమ్) ఉత్పన్నమొనర్చబడిన కిరణ సమూహమును (యథావశమ్) యథేచ్ఛగా (అపిబత్) పానమొనర్చును (సః) ఆ చంద్రునియందు చేరిపోయిన సూర్యకిరణసమూహమును (ఈమ్) ఈ చంద్రునియొక్క (మహి) మహా (కర్మ) ప్రాణప్రదానమగు చాంద్రమాన మాసముల నిర్మాణము మున్నగు కార్యములు

(కర్తవే) చేయుటకు (మమాద) హర్షమును ప్రకటించును (సః) అట్టి (దేవః) ప్రకాశవంతుడు (సత్యః) సత్యనియమముగల (ఇన్దుః) చంద్రుడు (ఏనమ్) ఈ (దేవమ్) ప్రకాశకుడు (సత్యమ్) సత్య నియమశాలియగు (ఇన్ద్రమ్) సూర్యుని (సశ్చత్) సేవించుచుండును.

రెండవది గురుశిష్యులపక్షమున :- (త్రికద్రుకేషు) జ్ఞానకాండ, కర్మకాండ, ఉపాసనాకాండరూపమగు మూడు యజ్ఞములుగల శిక్షణయజ్ఞములలో (మహిషః) మహాగొప్ప (తువిశుష్మః) విద్యార్థుల అత్యంత ప్రతిభాబలముతో గూడిన ఆత్మ (తృమ్పత్) తృప్తి, లాభములను గలిగించును (విష్ణునా) వ్యాప్తవిద్యగల ఆచార్యులచే (సుతమ్) ఈయబడిన (యవాశిరమ్) వ్రతపాలనరూప కర్మలచే వ్యాప్తమైన విద్యగల ఆచార్యులచే (సుతమ్) అభిషిక్తుడైన (యవాశిరమ్) వ్రతపాలనరూప కర్మలచే పరిపక్వమైన (సోమమ్) జ్ఞానరసమును (యథావశమ్) యథేచ్ఛగా (అపిబత్) పానమొనర్చును (సః) పానమొనర్చబడిన ఆ జ్ఞానరసము (మహామ్) మహావిద్వాంసులు (ఉరుమ్) విశాలమగు, శక్తివంతమగు శరీరముగలవారగు (ఈమ్) విద్యార్థుల ఇట్టి ఆత్మలను (మహి) మహాగొప్ప (కర్మ) సమాజ ఉద్ధరణ మున్నగు కార్యములను (కర్తవే) చేయుటకొరకు (మమాద) హర్షితమొనర్చును (దేవః) దివ్యగుణ సంపన్నులు (సత్యః) సత్యశీలురు (సః) అట్టి (ఇన్దుః) విద్యారసమును (దేవమ్) దివ్యగుణములుగల (సత్యమ్) సత్యప్రియమగు (ఇన్ద్రమ్) ఆత్మను (సశ్చత్) నిరంతరము ప్రత్యక్షపరచుకొనుచుందురు.॥1॥

ఈ మంత్రములో శ్లేషాలంకారము గలదు. 'దేవో, దేవం'లలో ఛేకానుప్రాసము మరియు 'సత్యః, సత్యం'లలో యమకము గలదు.॥1॥

భావార్థము :- విద్యార్థియొక్క ఆత్మ గురువునుండి జ్ఞానరసమును గ్రావి, అట్టి మహాకర్మయొనర్చ యోగ్యమైనదిగ నగును. అనగా ఎటుల సూర్యునినుండి ప్రకాశమును పానమొనర్చి చంద్రుడు ప్రాణప్రదానము మున్నగు మహాకార్యముల నొనర్చునో అటుల విద్యార్థులు కూడ ప్రయత్నించవలెను.॥1॥

457. Great and mighty soul which pleases all. Enjoys barley and other edibles and the juice of devotion commingled with knowledge to its heart's content in the three worlds, as given by Omnipresent God. Thus becoming a mighty hero, a man is rendered cheerful and fit for the performance of mighty acts. Then the faithful enlightened devotee who is full of the wealth of wisdom and truth, attains God, the Lord of all powers on all sides, absolutely True and Resplendent. II1II

ద్వితీయ సంపుటము సమాప్తము

★★★

వేదధర్మ ప్రచారార్థం 'వేదనిధి' యోజన

భారతీయసంస్కృతీ సభ్యతలకు మూలాధారములైన వేదవాఙ్మయాన్ని సంరక్షించి-పరిరక్షించి, ప్రచారం-ప్రసారములతో మరల వేదధర్మాన్ని విశ్వవ్యాప్తం చేయవలసిన అవసరం నేడు ఎంతో ఉన్నది. ఈ పరమ పవిత్రమైన వేదధర్మప్రచారానికి కంకణబద్ధులమై మేము గత 15సంవత్సరాలనుండి అహోరాత్రములు పరిశ్రమిస్తూ శ్రీశ్రీశ్రీ వేదానందసరస్వతీస్వామి (పండిత లోక మలహరి సిద్ధాంతాచార్యుల)వారి సహకారంతో తెలుగులో నాలుగు వేదముల భాష్యములను ముద్రించు కార్యంలో 70శాతం సఫలీకృతులమైనాము. నేటికి యజుస్సామాథర్వవేదభాష్యముల నిర్మాణం-ముద్రణపూర్తయిది. 12వేల పుటలలో 25సంపుటములుగా ఋగ్వేదభాష్యం కంప్యూటరీకరణపూర్తికాగా 5సంపుటములు ముద్రణకు సిద్ధముగా నున్నవి. 1-2రెండు సంవత్సరములలో ఈ వేదముద్రణకార్యం పూర్తి కాగలదు.

వేదసాహిత్యనిర్మాణముతో పాటుగా ఆంధ్రదేశములో విస్తృతముగా వేదధర్మాప్రచారం-ప్రసారం చేయసంకల్పించి "వేదధర్మ ప్రచార ట్రస్టు"ను స్థాపంచినాము. దీనికి కేంద్రస్థానముగా 10సంవత్సరాల క్రితమే (11-11-2000నాడు) మహబూబ్‌నగర్ జిల్లా కొందుర్గు మండలంలో ఎర్రగట్టుకు 'వేదగిరి' అని పేరుపెట్టి 'వేదపీఠము' ను స్థాపించినాము. ఆ పవిత్ర ప్రదేశములో వేదమంత్రములనన్నింటిని శిలలపై చెక్కించి 'వేదమందిరము'ను నిర్మించుటకు శంకుస్థాపనయు చేసినాము. అచ్చట అనేక యజ్ఞయాగములు నిర్వహించి ఆంధ్రదేశములో 'వేదగిరి'గా ప్రసిద్ధిగావించినాము.

'ధనాత్ ధర్మం - తత: సుఖమ్' ధనము వలన ధర్మము, దానివలన సుఖము కలుగుతుందని శాస్త్రవచనము. నేటి ఆధునిక యుగములో, భౌతికవ్యామోహ వాతావరణములో వేదధర్మప్రచారం చేయుట అంతసులభమైన పనికాదు. దీనికెంతో వ్యయ ప్రయాసలవసరము. వేదాభిమానులు, వేదధర్మ ప్రచారాభిలాషులగు దాతలు సహృదయంతో స్పందించి ముందుకువచ్చి భూరి విరాళాల నిచ్చినప్పుడే ఈ వేదప్రచారం సాధ్యపడగలదు. మరియు దాతలు తాము స్వయముగా ఇవ్వడమేగాక తమ బంధుమిత్రులను కూడా ప్రోత్సహించి వారికి వేదాలపట్ల ప్రేరణకలిగించి ఇందులో సభ్యులుగా చేర్పించి ఈ వేదోద్యమానికి జేయూతనందించి వేదమాత కృపకు పాత్రులై తరించగలరని కోరుచున్నాము.

ఈ వేదధర్మ ప్రచారార్థం శాశ్వత 'వేదనిధి' యోజనను ఏర్పాటు చేసినాము. ధార్మికులైన దాతలచే దానము చేయబడిన ధనము జాతీయ బ్యాంకులో 'వేదధర్మప్రచారట్రస్టు వేదనిధి' పేరున ఖాతాను తెరచి అందులో 'స్థిరనిధి' (ఫిక్సడ్ డిపాజిట్)గా జమ చేయబడును. దీనిపై వచ్చు వడ్డీ మాత్రమే ఇందులకై ఉపయోగించబడును.

✦ శాశ్వత పోషకులు	: 1లక్ష మరియు ఆపైన	✦ శాశ్వత పోషకులు	: 10వేలు మరియు ఆపైన
✦ శాశ్వత మహారాజపోషకులు	: 50వేలు మరియు ఆపైన	✦ శాశ్వత సంరక్షకులు	: 5వేలు మరియు ఆపైన
✦ శాశ్వత రాజపోషకులు	: 25వేలు మరియు ఆపైన	✦ శాశ్వత సభ్యత్వము	: 1116/- మరియు ఆపైన

యథాశక్తి తనుమనోధనములతో సహకరించు సహృదయులగు ధార్మిక దాతలకు ఆ వేదేశ్వరుడు పూర్ణాయురారోగ్యములనిచ్చి సదా కాపాడుగాక!

గమనిక:- దాతలు తమ ధనమును 'వేదధర్మ ప్రచారట్రస్టు వేదనిధి' పేర చెక్కు / డి.డి లేదా నగదుగాగాని చెల్లించవచ్చును. వారికి సభ్యత్వపత్రము-రసీదు ఇవ్వబడును.

'వైదిక సాహిత్య ప్రచార సమితి' ఆధ్వర్యంలో ముద్రించబడిన వేద సాహిత్యము

చతుర్వేద సంహిత
ఋగ్యజుస్సామాథర్వవేదముల మూలమంత్రములు. ఋషి, దేవత, ఛందస్సు, స్వరములతో విస్తృతభూమికాసహితము. పుటలు: 4000 వెల: రూ.1600/-

వేదముల యథార్థ స్వరూపం
వేదాలపై కలుగు అనేక సందేహాలకు సంపూర్ణ సమాధానం తెలిపే అపూర్వ గ్రంథం పుటలు:470 వెల: రూ.400/-

యజుర్వేదభాష్యమ్
మూలం, సంస్కృత భాష్యం, ఆంధ్రటీకాతాత్పర్యం, ఆంగ్లభావార్థసహితంగా
పుటలు: 3000 సంపుటములు: 6 వెల:రూ.1200

అథర్వవేదభాష్యమ్
మూలం, ఆంధ్రటీకాతాత్పర్యం, ఆంగ్లభావార్థసహితంగా
పుటలు: 4000 సంపుటములు: 8 వెల: రూ.1600

సామవేదభాష్యమ్
మూలం, సంస్కృత భాష్యం, ఆంధ్రటీకాతాత్పర్యం, ఆంగ్లభావార్థసహితంగా
పుటలు : 3000 సంపుటములు : 6 వెల:రూ.1200

శ్రీమద్దయానంద ప్రకాశం
కావ్యశైలిలో మహర్షి దయానందుని బృహత్ జీవిత చరిత్ర
పుటలు: 550 వెల: రూ. 200

ముద్రణలో ఉన్న బృహద్గ్రంథములు


ఋగ్వేదభాష్యమ్
సంస్కృత భాష్యం, ఆంధ్రటీకాతాత్పర్యం, ఆంగ్లభావార్థసహితంగా
పుటలు: 12,500 సంపుటములు:25 వెల:రూ.7500/-

వైదిక సంపత్తి
విశ్వవేదవిజ్ఞాన సమాహార సంపత్తి
పుటలు: 1000 వెల : 600/-

వైదిక సంపద
వేదస్థ సమస్తవిద్యల ప్రకాశక గ్రంథం
పుటలు:600 రూ:400/-

ఒకేసారి రూ.10,000/- లు చెల్లించినవారి పేరు వేదములో దాతగా ముద్రించబడును. మరియు రూ. 15,000ల విలువగల నాలుగువేదముల భాష్యములతోపాటు ఇతర వేద సాహిత్యము బహూకరించబడును.

కార్యాలయము : వేద ధర్మ ప్రచార ట్రస్టు (రిజిస్టర్డు) - (లేదా) - వైదిక సాహిత్య ప్రచార సమితి (రిజిస్టర్డు)
2-127, ఆర్యసమాజ మందిరం, బాదం కాంప్లెక్స్, చైతన్యపురి క్రాస్ రోడ్డు, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ -60.
ఫోను: 9441200322, 9849583929


వేదమాత
ఋగ్వేదము
అగ్ని మహర్షి
వేదమాత
యజుర్వేదము
వాయు మహర్షి
ఓమ్
వేదమాత
సామవేదము
ఆదిత్య మహర్షి
వేదమాత
అధర్వవేదము
అంగిరస మహర్షి

సామవేద భాష్యకర్త



విద్యామార్తాండ రామనాథవేదాలంకార్



వేదమనే క్షీరమునుండి వెలువడిన మీగడ భారతీయ సంస్కృతి





అనువాదకర్త
వేదభాష్యానువాదభాస్కర, శతాధిక గ్రంథకర్త
శ్రీ వేదానంద సరస్వతీ స్వామి
(పండిత లోక మలహరి సిద్ధాంతాచార్యులు)

వేదభాష్యముల పరిష్కరణ-సంపాదక-ముద్రణకర్త
సిద్ధాంతాలంకార, విద్యాభూషణ, ఆర్షవిద్యావినోద,
వేదగిరి సంస్థాపకాచార్య డా॥ **మల్లి కృష్ణారెడ్డి** M.A, M.Ed, Ph.D

వేదాలవైపు మరలండి - Back to the Vedas